# సర్వోత్తమ స్నేహం, సంబంధం మరియు సేవ ....... 2-1-85

సర్వ స్నేహి, సర్వశక్తివాన్ శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా పిల్లల స్నేహంతో నిండిన బహుమతులు చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క స్నేహ సంపన్న బహుమతి రకరకాలుగా ఉంది. ఒకే బాప్‌దాదాకి అనేక పిల్లల బహుమతులు అనేక సంఖ్యలో లభించాయి. ఇటువంటి బహుమతులు ఇన్ని బహుమతులు విశ్వంలో ఎవ్వరికి లభించవు. ఇవి మనోభిరామునికి మనస్సుతో ఇచ్చే బహుమతులు. మనుష్యాత్మలైతే స్థూల బహుమతులు ఇస్తారు కానీ ఈ సంగమయుగంలో విచిత్ర తండ్రి మరియు విచిత్ర బహుమతులు. కనుక బాప్‌దాదా పిల్లలందరి స్నేహం యొక్క బహుమతి చూసి సంతోషిస్తున్నారు. ఎవరి బహుమతి బాబా దగ్గరికి చేరకుండా ఉండదు. ఆ బహుమతులు రకరకాల విలువలతో ఉంటాయి. కొంతమందివి ఎక్కువ విలువతో ఉంటాయి, కొంతమందివి తక్కువ విలువతో ఉంటాయి. ఎంత బాబాతో తెగిపోని మరియు సర్వసంబంధాల స్నేహం ఉటుందో అదే విలువైన బహుమతి. నెంబర్‌వారీ సంబంధం మరియు స్నేహం ఆధారంగానే మనస్సు యొక్క బహుమతి ఉంటుంది. ఇద్దరు తండ్రులు బహుమతులలో నెంబర్‌వారీ విలువ కలిగిన మాలను తయారుచేస్తున్నారు. మరియు మాలను చూసి ఏ విషయంలో విలువ తేడా ఉంది? అని పరిశీలిస్తున్నారు. ఏమి చూసి ఉంటారు? స్నేహం అందరికి ఉంది, బాబాతో సంబంధం అందరికి ఉంది, సేవ కూడా అందరు చేస్తున్నారు కానీ స్నేహంలో ఆది నుండి ఇప్పటి వరకు సంకల్పంలో అయినా లేక స్వప్నంలో కూడా ఏ వ్యక్తి లేక వైభవం వైపు ఆకర్షితం కాలేదు కదా! ఒకే బాబా యొక్క ఏకీరస, తెగిపోని స్నేహంలో సదా ఇమిడి ఉన్నారా? ఈ ప్రపంచం యొక్క ఏ వ్యక్తి లేక వస్తువు కనిపించనివిధంగా సదా స్నేహమనే అనుభవాల సాగరంలో లీనమై ఉన్నారా? అనంతమైన స్నేహమనే ఆకాశం మరియు అనంతమైన అనుభవాల సాగరం. ఈ ఆకాశం మరియు సాగరం తప్ప ఇంకేదీ ఆకర్షించకూడదు. ఇలా నెంబర్ అనుసరించి తెగిపోని స్నేహం యొక్క బహుమతి విలువైనదిగా ఉంటుంది. ఎన్ని సంవత్సరాలుగా జ్ఞానంలో ముందుకి వెళ్తూ ఉంటారో అంత స్నేహం విలువ స్వతహాగా జమ అవుతూ ఉంటుంది మరియు అంత విలువైన బహుమతి బాబా ముందు ప్రత్యక్షం అయ్యింది. అందరిలో మూడు విషయాల విశేషతలు చూసారు.

1. తెగిపోని స్నేహం - దీనిలో మనస్పూర్వకమైన స్నేహం ఉందా లేక సమయానుసారం, అవసరానికి, స్వార్థంతో స్నేహం చేయటం లేదు కదా! సదా స్నేహస్వరూపం ప్రత్యక్షంలో ఉంటుందా? లేక సమయానికి ప్రత్యక్షం అయ్యి మిగిలిన సమయమంతా గుప్తం అయిపోతుందా? మనస్సును సంతోషపెట్టే స్నేహం ఉందా లేక మనస్సుతో విడదీయలేని స్నేహం ఉందా? స్నేహంలో ఈ విషయాలన్నీ పరిశీలించారు.

2. సంబంధం - దీనిలో మొదటి విషయం - సర్వ సంబంధాలు బాబాతో ఉన్నాయా లేక ఏదైనా విశేష సంబంధమే ఉందా? ఒక సంబంధం యొక్క అనుభూతి లోపంగా ఉన్నా సంపన్నతలో లోపం వస్తుంది. మరియు సమయానుసారం బాబాతో జోడించని ఆ ఒక సంబంధం తన వైపు ఆకర్షించుకుంటుంది. బాబా శిక్షకుడు, సద్గురువు ఈ విశేష సంబంధాన్ని అయితే జోడించారు కానీ చిన్న సంబంధం బాబాని మనవడు, మనవరాలుగా చేసుకోకపోతే ఆ సంబంధం కూడా

Created by Universal Document Converter

ఆకర్షిస్తుంది. కనుక సంబంధంలో సర్వసంబంధాలు జోడించామా? అని పరిశీలించుకోండి. రెండవ విషయం - బాబాతో ప్రతి సంబంధం 100% ఉందా? లేక ఒక సంబంధం 100 శాతం లేదా ఒక సంబంధం 50 శాతం లేదా నెంబర్ అనుసరించి ఉందా? శాతంలో కూడా పూర్తిగా ఉందా? లేక కొద్దిగా అలౌకానికి, కొద్దిగా లౌకికానికి పంచారా? మూడవ విషయం - సర్వ సంబంధాల అనుభూతి యొక్క ఆత్మిక రసం సదా అనుభవం చేసుకుంటున్నారా లేదా అవసరం అయినప్పుడే అనుభవం చేసుకుంటున్నారా? సదా సర్వ సంబంధాల రసం అనుభవం చేసుకునేవారా లేదా అప్పుడప్పుడు అనుభవం చేసుకునేవారా?

3. సేవలో విశేషంగా ఏమి పరిశీలించారు? మొదటి విషయం - స్థూలరూపంలో మనసా, వాచా, కర్మణా మరియు తనువు, మనస్సు, ధనం అన్ని రకాలుగా సేవాఖాతా జమ అయ్యిందా? రెండవ విషయం - తనువు, మనస్సు, ధనం, మనసా, వాచా, కర్మణా ఈ ఆరు విషయాలలో ఎంత చేయాలనుకుంటున్నారో అంత చేస్తున్నారా లేదా ఎంత చేయాలో అంత చేయకుండా శక్తిననుసరించి చేసారా? ఈ రోజు స్థితి మంచిగా ఉంటే సేవా శాతం కూడా మంచిగా ఉంటుంది మరలా రేపు ఏదోక కారణంగా స్థితి బలహీనం అయితే సేవా శాతం కూడా బలహీనం అయిపోతుంది, ఎంత ఉండాలో అంత ఉండటం లేదు, దీని కారణంగా శక్తిననుసరించి నెంబర్‌వారీగా అయిపోతున్నారు. మూడవ విషయం - బాప్‌దాదా ద్వారా జ్ఞాన ఖజానా, శక్తుల ఖజానా, గుణాల ఖజానా, సంతోషాల ఖజానా, శ్రేష్ఠ సమయం యొక్క ఖజానా, శుద్ధ సంకల్పాల ఖజానా ఏవైతే లభించాయో ఈ అన్ని ఖజానాల ద్వారా సేవ చేసారా లేదా కొన్ని, కొన్ని ఖజానాల ద్వారానే సేవ చేసారా? ఒకవేళ ఒక ఖజానాలో అయినా సేవ చేయటంలో లోపం వచ్చింది లేక దయాహృదయంతో ఖజానాలను కార్యంలో ఉపయోగించలేదు, కొద్దిగా చేసారు అంటే ఫలితంలో కూడా తేడా వస్తుంది. నాల్గవ విషయం - మనస్సుతో చేసారా లేక బాధ్యతతో చేసారా? సేవ సదా ప్రవహించే గంగలా ఉందా లేక అప్పుడప్పుడు ప్రవహించటం, అప్పుడప్పుడు ఆగిపోయేలా ఉందా? మూడ్ మంచిగా ఉంటే సేవ చేయటం, మూడ్ మంచిగా లేకపోతే సేవ చేయకపోవటం, ఇలా ఆగిపోయే చెరువులా లేదు కదా?

ఇలా ఈ మూడు విషయాల పరిశీలనతో ప్రతి ఒక్కరి విలువ పరిశీలించారు. ఇలా విధిపూర్వకంగా ప్రతి ఒక్కరు స్వయాన్ని పరిశీలించుకోండి. మరియు ఈ క్రొత్త సంవత్సరంలో లోపాలను సదాకాలికంగా సమాప్తి చేసి సంపన్నం అయ్యి నెంబర్‌వారీ విలువైన బహుమతిని బాబా ముందు పెడతాను అనే ధృడసంకల్పం చేయండి. పరిశీలించుకుంటే పరివర్తన అవ్వటం వస్తుంది కదా? ఫలితంలో చూస్తే ఇప్పుడు ఏదో ఒక విషయంలో ఎక్కువమంది శక్తిననుసరించి ఉన్నారు. సంపన్న శక్తి స్వరూపంగా లేరు. అందువలన ఇప్పుడు జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించి వర్తమానాన్ని మరియు భవిష్యత్తుని సంపన్నంగా, శక్తిశాలిగా చేసుకోండి.

మీ దగ్గర ఏమైనా బహుమతులు ఉంటే ఆ బహుమతులలో ఏవి విలువైనవి అని పరిశీలించుకుంటారు కదా! బాప్‌దాదా కూడా పిల్లలతో ఈ ఆట ఆడుకుంటున్నారు. బహుమతులైతే లెక్కలేనన్ని ఉన్నాయి. ప్రతి ఒక్కరు తమ శక్తిననుసరించి చాలా మంచి ఉత్సాహ,ఉల్లాసాలతో నిండిన, శక్తిశాలి సంకల్పం బాబా ముందు చేశారు. ఇప్పుడు కేవలం శక్తిననుసరించి చేయడానికి బదులు సదా శక్తిశాలిగా చేయాలి అనే దానిలోకి పరివర్తన చేసుకోవాలి.


Created by Universal Document Converter

సదా స్నేహి, మనస్సు యొక్క స్నేహి, సర్వ సంబంధాల స్నేహి, ఆత్మిక రసాన్ని అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకు, సర్వ ఖజానాలతో శక్తిశాలిగా ఉండేవారికి, సదా సేవాధారి, అన్ని విషయాలను శక్తిననుసరించి చేస్తాము అని అనడానికి బదులు సదా శక్తిశాలి స్థితిలోకి పరివర్తన చేసుకునేవారికి, విశేషంగా స్నేహి మరియు సమీప సంబంధ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## క్రొత్త సంవత్సరం యొక్క విశేష సంకల్పం ..... 7-1-85

సదా దాత, భాగ్యవిధాత, అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈ రోజు విధాత బాబా తన మాష్టర్ విధాత పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు. విధాత బాబా ప్రతి బిడ్డ యొక్క చార్ట్ చూస్తున్నారు. విధాత ద్వారా లభించిన ఖజానాలతో ఎంత వరకు విధాత సమానంగా మాస్టర్ విధాతగా అయ్యారు? జ్ఞాన విధాతగా అయ్యారా? స్మృతి ద్వారా శక్తుల విధాతగా అయ్యారా? గుణాల విధాతగా అయ్యారా? ఆత్మిక దృష్టి మరియు ఆత్మిక స్నేహం యొక్క విధాతగా అయ్యారా? సమయానుసారం ప్రతి ఒక్క ఆత్మకి సహయోగం యొక్క విధాతగా అయ్యారా? నిర్బలులకి మీ శ్రేష్ఠ సాంగత్యం యొక్క విధాతగా, సంపర్కం యొక్క విధాతగా అయ్యారా? అప్రాప్తి ఆత్మలను తృప్తి ఆత్మగా చేసే ఉత్సాహ, ఉల్లాసాలతో నిండిన విధాతగా అయ్యారా? ఇలా బాబా ప్రతి ఒక్కరి మాష్టర్ విధాత యొక్క చార్ట్‌ని చూస్తున్నారు.

విధాత అంటే ప్రతి సమయం, ప్రతి సంకల్పం ద్వారా ఇచ్చేవారు. విధాత అంటే విశాల హృదయులు. సాగరుని సమానంగా ఇవ్వటంలో విశాల హృదయం కలిగినవారు. విధాత అంటే బాబాతో తప్ప ఇక ఏ ఆత్మతో తీసుకునేవారు కాదు. సదా ఇచ్చేవారు. ఎవరైనా ఆత్మిక స్నేహం, సహయోగం ఇచ్చినా ఒకటికి బదులుగా కోటానుకోట్లు ఇచ్చేవారు. బాబా ఇచ్చేవారే కానీ తీసుకునేవారు కాదు. ఒకవేళ ఎవరైనా పిల్లలు తమ పాతవి ఇచ్చినా కూడా వాటికి బదులు ఎంత ఇస్తున్నారంటే ఆ ఇవ్వటం కూడా తీసుకోవటంలోకి మారిపోతుంది. ఇలా మాష్టర్ విధాత అంటే ప్రతి సంకల్పం, ప్రతి అడుగులో ఇచ్చేవారు. విధాత అంటే మహాన్ దాత. విధాతలు సదా ఇచ్చేవారిగా ఉంటారు కనుక సదా నిస్వార్థిగా ఉంటారు. స్వ స్వార్థానికి సదా అతీతంగా మరియు బాబా సమానంగా అందరికీ ప్రియంగా ఉంటారు. విధాత ఆత్మ పట్ల స్వతహాగానే అందరికి గౌరవం యొక్క రికార్డ్ ఉంటుంది. విధాతలు స్వతహాగానే అందరి దృష్టిలో దాత అంటే మహాన్‌గా ఉంటారు.ఇలా ఎంత వరకు విధాతగా అయ్యారు? విధాత అంటే రాజ్యవంశీయులు. బాబా సమానంగా సదా స్నేహం మరియు సహయోగం ద్వారా పాలన ఇచ్చేవారు. విధాత అంటే సదా సంపన్నులు. కనుక స్వయాన్ని తీసుకునేలా ఉన్నానా లేక ఇచ్చేటటువంటి మాష్టర్ విధాతనా అని పరిశీలించుకోండి.

ఇప్పుడు సమయానుసారం మాష్టర్ విధాత పాత్ర అభినయించాలి. ఎందుకంటే ఇప్పుడు సమయం సమీపంగా వస్తుంది అంటే బాబా సమానంగా అవ్వాలి. ఇప్పటి వరకు స్వయమే తీసుకునే భావనతో ఉంటే విధాతగా ఎప్పుడు అవుతారు? ఇప్పుడు ఇవ్వటమే తీసుకోవటం.


Created by Universal Document Converter

ఎంత ఇస్తూ ఉంటారో అంత స్వతహాగానే పెరుగుతూ ఉంటుంది. ఏ హద్దు విషయాలలో తీసుకునే వారిగా అవ్వకండి. ఇప్పటి వరకు మీ హద్దు ఆశలను పూర్తి చేసుకునే కోరికతోనే ఉంటే విశ్వంలో సర్వాత్మల ఆశలను ఎలా పూర్తి చేస్తారు? కొద్దిగా పేరు కావాలి, గౌరవం కావాలి, మర్యాద కావాలి, స్నేహం కావాలి, శక్తి కావాలి, ఇలా ఇప్పటి వరకు స్వార్థిగా అంటే స్వయం కోసం కోరికలు కోరేవారిగా ఉంటే ఇచ్ఛామాత్రం అవిద్యా స్థితిని ఎప్పుడు అనుభవం చేసుకుంటారు? ఈ హద్దు కోరికలు మంచిగా అవ్వనివ్వవు. ఈ కోరికలు కూడా రాయల్ భికారి స్థితి యొక్క అంశం. అధికారి వెనుక ఈ అన్ని విషయాలు స్వతహాగానే ముందుకు వచ్చేస్తాయి. కావాలి, కావాలి అనే పాట పాడటం లేదు కదా? లభించింది, తయారైపోయాము ఇదే పాట పాడుతున్నారు కదా! బేహద్ విధాతలకు ఈ హద్దు ఆశలు మరియు కోరికలు నీడలా వెనుకే వస్తాయి. పొందవలసిందంతా పొందాము అని పాట పాడుతున్నారు కదా ఇక మరలా ఈ హద్దు యొక్క పేరు, గౌరవం, మర్యాద కావాలి అని ఎలా అనిపిస్తుంది? లేకపోతే పాట మార్చుకోండి. విధాతలైన మీకు పంచతత్వాలు కూడా దాసి అవుతున్నాయి. ప్రకృతిజీత్‌గా, మాయాజీత్‌గా అవుతున్నారు వీటి ముందు ఈ హద్దు కోరికలు సూర్యుని ముందు దీపం లాంటివి. మీరు సూర్యునిగా అయిపోయినప్పుడు ఇక దీపాల అవసరం ఏముటుంది? మీకు ఏది కావాలో అది ఎక్కువగా ఇస్తూ వెళ్ళండి అప్పుడు ఆ కోరికతో తృప్తిగా అయిపోతారు. గౌవరం ఇవ్వండి, తీసుకోకండి. మర్యాద ఇవ్వండి,తీసుకోకండి. మీకు పేరు కావాలంటే బాబా యొక్క పేరుని దానం చేయండి. అప్పుడు మీకు పేరు స్వతహాగానే వస్తుంది. ఇవ్వటమే తీసుకోవటానికి ఆధారం. భక్తి మార్గంలో కూడా ఏదైనా వస్తువు లోటుగా ఉంటే ఆ వస్తువు యొక్క ప్రాప్తి కోసం ఆ వస్తువుని దానం చేయిస్తారు ఈ ఆచారం భక్తిమార్గంలో కూడా ఉంది.ఆ ఇవ్వటమే తీసుకోవటం అయిపోతుంది అలాగే మీరు కూడా దాత పిల్లలు, ఇచ్చేటటువంటి దేవతగా అయ్యేవారు. మీ అందరిని శాంతిదేవీలు, ఇచ్చేటటువంటి దేవీలు, సంపత్తి దేవీలు అని మహిమ చేస్తున్నారు. తీసుకునేవారు అని మహిమచేయటంలేదు. కనుక ఈ రోజు బాబా ఈ చార్ట్ చూస్తున్నారు. దేవతగా అయ్యేవారు ఎంతమంది మరియు తీసుకునేవారు ఎంతమంది అని. లౌకిక ఆశలు, కోరికలు సమాప్తి అయిపోయాయి ఇప్పుడు ఈ అలౌకిక జీవితం లో బేహద్ కోరికలు జ్ఞానానికి సంబంధించినవే కదా అని అనుకుంటున్నారు ఇవి ఉండాలి కదా అనుకుంటున్నారు కానీ హద్దు కోరికలు ఉన్న వారు మాయను ఎదుర్కోలేరు. ఇవి అడిగితే లభించే వస్తువులు కాదు, ఎవరినైనా మీరు నాకు గౌరవం ఇవ్వండి లేక గౌరవం ఇప్పించండి అని అడిగితే అసలు ఇలా అడిగి తీసుకునే మార్గమే తప్పు. ఇక గమ్యం ఎలా లభిస్తుంది కనుక మాస్టర్ విధాతగా అవ్వండి అప్పుడు స్వతహాగానే అందరు గౌరవం ఇస్తారు. గౌరవం అడిగేవారు అలజడి అవుతారు కనుక మాస్టర్ విధాత యొక్క గౌరవంలో ఉండండి. నాది-నాది అనకండి. అన్నీ నీవే. మీరు నీది అని అంటే అందరు నీది నీది అంటారు. నాది నాది అనటం ద్వారా లభించినది కూడా పోగొట్టుకుంటారు. ఎక్కడ సంతుష్టత ఉండదో అక్కడ ప్రాప్తి కూడా అప్రాప్తిగా అనిపిస్తుంది. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ కొద్దిగా లభించినా అన్నీ లభించినట్లు అనుభవం అవుతుంది. కనుక నీది నీది అనటం ద్వారా ప్రాప్తి స్వరూపంగా అయిపోతారు. మీరు ఇక్కడ నూతిలో ఏ మాట అరిస్తే అదే మాట తిరిగి మీకు వినిపిస్తుంది కదా అలాగే ఈ బేహద్ నూతిలో కూడా మీరు మనస్సుతో నాది అంటే అందరి

Created by Universal Document Converter

నుండి కూడా ఆ నాది అనే మాటే వింటారు. మీరు కూడా నాది అంటారు వారు కూడా నాది అంటారు. కనుక మనస్ఫూర్వక స్నేహంతో (కష్టంతో కాదు) నీది అంటే వారు కూడా మనస్సుతో నీది అంటారు. ఈ విధి ద్వారా నాది-నాది అనే హద్దు బేహద్‌లోకి పరివర్తన అయిపోతుంది మరియు తీసుకునేవారిగా ఉండటానికి బదులు మాష్టర్ విధాత అవుతారు. ఈ సంవత్సరం మాష్టర్ విధాతగా అవుతాము అనే విశేష సంకల్పం చేయండి.

సదా మాష్టర్ విధాతలకు, సదా అందరికీ ఇచ్చే భావనలో ఉండేవారికి, దేవతగా అయ్యేవారికి, సదా నీది - నీది అనే పాట పాడేవారికి, సదా అప్రాప్తి ఆత్మలను తృప్తి పరిచేవారికి, సంపన్న ఆత్మలకు విధాత, వరదాత యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మల ఆత్మిక వ్యక్తిత్వం .... 8-1-85

భాగ్యవిధాత బాబా తన భాగ్యవాన్ పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈ రోజు భాగ్యవిధాత బాబా తన యొక్క శ్రేష్ఠ భాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క భాగ్యరేఖ చాలా శ్రేష్ఠమైనది మరియు అవినాశి. అందరు భాగ్యవంతులైన పిల్లలే ఎందుకంటే భాగ్యవిధాత వారిగా అయ్యారు. అందువలనే భాగ్యం మీ జన్మసిద్ధ అధికారం. జన్మసిద్ధ అధికార రూపంలో అందరికి స్వతహాగానే అధికారం లభించింది. అధికారం అందరికి ఉంది కానీ ఆ అధికారాన్ని స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల జీవితంలో అనుభవం చేసుకోవటం మరియు చేయించటంలో తేడా వస్తుంది. ఈ భాగ్యం యొక్క అధికారానికి అధికారి అయ్యి ఆ సంతోషం మరియు నషాలో ఉండాలి. మరియు ఇతరులను కూడా భాగ్యవిధాత ద్వారా భాగ్యవంతులుగా చేయటం ఇదే అధికారి స్థితి యొక్క నషాలో ఉండటం. ఎలా అయితే స్థూల ధనంతో సంపన్నంగా ఉన్నవారి నడవడిక మరియు ముఖం ద్వారా ఆ ధనం యొక్క అల్పకాలిక నషా కనిపిస్తుంది. అలాగే భాగ్యవిధాత ద్వారా లభించిన అవినాశి శ్రేష్ఠ భాగ్యమనే సంపత్తి యొక్క నషా నడవడిక మరియు ముఖం ద్వారా స్వతహాగానే కనిపిస్తుంది. శ్రేష్ఠభాగ్యం యొక్క మెరుపు మరియు ఆత్మిక నిశ్చయం విశ్వంలో సర్వాత్మల కంటే శ్రేష్ఠమైనది, అతీతమైనది మరియు ప్రియమైనది. శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మ సదా నిండుగా, నషాలో ఉండేవారిగా అనుభవం అవుతుంది. దూరం నుండి శ్రేష్ఠభాగ్యం యొక్క సూర్య కిరణాలు మెరుస్తూ అనుభవం అవుతాయి. భాగ్యవంతుల భాగ్యమనే ఆస్తి యొక్క వ్యక్తిత్వం దూరం నుండే అనుభవం అవుతుంది. శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మ యొక్క దృష్టి ద్వారా సర్వాత్మలకు ఆత్మిక వ్యక్తిత్వం అనుభవం అవుతుంది. విశ్వంలో ఎంత గొప్ప రాయల్టీ లేక వ్యక్తిత్వం కలిగిన వారైనా కానీ శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మ ముందు వినాశీ వ్యక్తిత్వం కలిగిన వారు కూడా ఈ ఆత్మికవ్యక్తిత్వం చాలా శ్రేష్ఠమైనది, అతీతమైనది అని అనుభవం చేసుకుంటారు. ఈ శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మలు అతీతమైనవారు మరియు అలౌకిక ప్రపంచానికి సంబంధించిన వారు అని అనుభవం చేసుకుంటారు. అతీతమైన వ్యక్తులనే భగవంతుని పిల్లలు అంటారు. ఎలా అయితే ఏదైనా కొత్త వస్తువు కనిపిస్తే చాలా స్నేహంతో దానిని చూస్తూనే ఉండి పోతారో అలాగే శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలను చూసి చాలా సంతోషిస్తారు. శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మల


Created by Universal Document Converter

శ్రేష్ఠవృత్తి ద్వారా వీరి ద్వారా ఏదో ప్రాప్తిస్తుంది అనే వాయుమండలం తయారవుతుంది అంటే ప్రాప్తి యొక్క వాతావరణం, వాయు మండలం సహజంగానే అనుభవం చేసుకుంటారు. ఏదో పొందుతున్నాము, లభిస్తుంది అనే అనుభూతిలో లీనమైపోతారు. శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మను చూసి దాహంతో ఉన్న ఆత్మల దగ్గరకు బావి నడిచి వచ్చినట్లుగా అనుభవం చేసుకుంటారు. అప్రాప్తి ఆత్మ ప్రాప్తి యొక్క ఆశలను అనుభవం చేసుకుంటుంది. నలువైపుల నిరాశ యొక్క అంధకారం మధ్య శుభ ఆశ యొక్క వెలిగే దీపంగా అనుభవం అవుతుంది. బలహీన ఆత్మకు మనస్సు యొక్క సంతోషం అనుభవం అవుతుంది. ఇలా శ్రేష్ఠభాగ్యవంతులుగా అయ్యారా? మీ యొక్క ఈ ఆత్మిక విశేషతలను తెలుసుకుంటున్నారా? అంగీకరిస్తున్నారా? అనుభవం చేసుకుంటున్నారా? లేక కేవలం ఆలోచిస్తూ, వింటూ ఉన్నారా? నడుస్తూ ,నడుస్తూ ఈ సాధారణరూపంలో దాగి ఉన్న అమూల్య వజ్రమైన శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మని అని స్వయాన్ని మర్చిపోయి, సాధారణ ఆత్మగా భావించటం లేదు కదా? తనువు పాతది, సాధారణమైనదే కానీ ఆత్మ ఉన్నతమైనది మరియు విశేషమైనది. మొత్తం విశ్వాత్మల భాగ్యం యొక్క జన్మ పత్రాలు చూస్తే మీ వంటి శ్రేష్ఠభాగ్యరేఖ ఎవ్వరికి ఉండదు. ఎంత ధనంతో సంపన్న ఆత్మలైనా శాస్త్రాల ఆత్మ జ్ఞానం యొక్క ఖజానాతో సంపన్న ఆత్మలైనా, వైజ్ఞానిక జ్ఞానశక్తితో సంపన్న ఆత్మలైన కానీ మీ అందరి భాగ్యం యొక్క సంపన్నత ముందు వారు ఏమనిపిస్తారు? వారు ఇప్పుడు మేము బయటకి నిండుగా ఉన్నాము కానీ లోపల ఖాళీగా ఉన్నాము అని అనుభవం చేసుకుంటున్నారు మరియు మీరు లోపల నిండుగా ఉన్నారు కానీ బయటికి సాధారణంగా ఉన్నారు. అందువలన మీ శ్రేష్ఠ భాగ్యాన్ని సదా స్మృతిలో ఉంచుకుంటూ శక్తిశాలి స్థితి యొక్క ఆత్మిక నషాలో ఉండండి. బయటకు సాధారణంగా కనిపించినా కానీ ఆ సాధారణతలో మహానత కనిపించాలి కనుక ప్రతి కర్మలో సాధారణతలో మహానత అనుభవం అవుతుందా అని స్వయాన్ని పరిశీలన చేసుకోండి. ఎప్పుడైతే స్వయం ఇలా అనుభవం చేసుకుంటారో అప్పుడే ఇతరులకు కూడా అనుభవం చేయించగలరు. ఎలా అయితే ఇతరులు కార్యం చేస్తున్నారో అలాగే మీరు కూడా లౌకిక కార్యవ్యవహారాలు చేస్తున్నారా లేదా అలౌకిక భగవంతుని పిల్లలుగా అయ్యి కార్యం చేస్తున్నారా? నడుస్తూ, తిరుగుతూ అందరి సంపర్కంలోకి వస్తూ వీరి దృష్టిలో, ముఖంలో అతీతస్థితి ఉంది అని అందరికీ అనుభవం చేయించండి. స్పష్టంగా వారికి అర్ధం కాకపోయినా ఇది ఏమిటి? వీరు ఎవరు? అనే ప్రశ్న తప్పకుండా వస్తుంది. ఈ ప్రశ్నరూపీ బాణం బాబాకి సమీపంగా తీసుకునేవస్తుంది. అర్ధమైందా? మీరు ఇటువంటి శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మలు. బాప్‌దాదా అప్పుడప్పుడు పిల్లల అమాయకత్వం చూసి నవ్వుతున్నారు. భగవంతుని వారిగా అయ్యారు కానీ స్వయం యొక్క భాగ్యాన్ని మర్చిపోయారు ఇంత అమాయకంగా అయిపోయారు. ఏ విషయాన్నైతే ఎవరూ మర్చిపోరో ఆ విషయాన్ని అమాయక పిల్లలు మర్చిపోయారు. స్వయాన్ని ఎవరైనా మర్చిపోతారా? తండ్రిని మర్చిపోతారా? ఎంత అమాయకులుగా అయిపోయారు? 63 జన్మల వ్యతిరేక పాఠం ఎంత గట్టిగా అయిపోయింది అంటే భగవంతుడు మర్చిపోండి అని చెప్తున్నా మర్చిపోవటం లేదు కానీ శ్రేష్ఠ విషయాన్ని మర్చిపోతున్నారు. ఎంత అమాయకులు! బాబా కూడా డ్రామాలో ఈ అమాయకులతోనే నా పాత్ర ఉంది అంటున్నారు. చాలా సమయం నుండి అమాయకులుగా ఉన్నారు కానీ ఇప్పుడు బాబా సమానంగా మాస్టర్ జ్ఞానసాగరులుగా, మాస్టర్ శక్తిశాలిగా అవ్వండి. మంచిది.


Created by Universal Document Converter

సదా శ్రేష్టభాగ్యవాన్ ఆత్మలకు, సర్వులకి తమ శ్రేష్ట భాగ్యం ద్వారా భాగ్యవంతులుగా అయ్యే శక్తినిచ్చేవారికి, సాధారణతలో మహానతను అనుభవం చేయించేవారికి, అమాయకులనుండి భాగ్యవంతులుగా అయ్యేవారికి, సదా భాగ్యం యొక్క అధికారి నషాలో మరియు సంతోషంతో ఉండే వారికి, విశ్వంలో భాగ్యసితారగా అయ్యి మెరిసేవారికి, ఇటువంటి శ్రేష్ట భాగ్యవాన్ ఆత్మలకు భాగ్యవిధాత బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## భాగ్యవంతమైన యుగంలో భగవంతుని ద్వారా వారసత్వం మరియు వరదానాల యొక్క ప్రాప్తి...... 16-1-85

వరదాత, భాగ్యవిధాత, తండ్రి తన భాగ్యవంతులైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు సృష్టి వృక్షానికి బీజరూపి బాబా తన వృక్షానికి పునాది అయిన పిల్లలను చూస్తున్నారు. ఈ పునాది ద్వారా వృక్షమంతా విస్తారం అవుతుంది. విస్తారం చేసే సార స్వరూప విశేషాత్మలను చూస్తున్నారు అంటే వృక్షానికి ఆధారమూర్తులను చూస్తున్నారు. డైరెక్ట్ బీజరూపి ద్వారా లభించిన సర్వశక్తులను ధారణ చేసే విశేషాత్మలను చూస్తున్నారు. విశ్వమంతటి సర్వాత్మలలో కేవలం కొద్దిమంది ఆత్మలకే ఈ విశేష పాత్ర లభించింది. ఎంతో కొద్ది మంది ఆత్మలకే బీజమైన బాబాతో సంబంధం ద్వారా శ్రేష్ట ప్రాప్తి లభించింది.

ఈరోజు బాప్‌దాదా ఈ విధమైన శ్రేష్టభాగ్యవంతులైన పిల్లల యొక్క భాగ్యాన్ని చూస్తున్నారు. పిల్లలకు కేవటం ఈ రెండు మాటలు స్మృతి ఉండాలి - "భగవంతుడు మరియు భాగ్యం". భాగ్యమనేది స్వయం యొక్క కర్మల లెక్కలతో అందరికీ లభిస్తుంది. ద్వాపరయుగం నుండి ఇప్పటి వరకు మీరు కూడా కర్మ మరియు భాగ్యం ఈ కర్మల ఖాతాలలోకి రావలసే ఉంటుంది. కానీ వర్తమానంలో భాగ్యవంతమైన యుగంలో స్వయం భగవంతుడు భాగ్యాన్ని ఇస్తున్నారు. భాగ్యం యొక్క శ్రేష్ట రేఖను గీసుకునే విధి - " శ్రేష్ట కర్మ రూపి కలం " పిల్లలైన మీకు బాబా ఇస్తున్నారు. దీని ద్వారా ఎంత శ్రేష్టంగా మరియు స్పష్టంగా జన్మజన్మల భాగ్యరేఖను గీసుకోవాలంటే అంతగా గీసుకోవచ్చు మరియు ఇక ఏ సమయానికి ఈ వరదానం లేదు. ఏది కావాలంటే అది, ఎంత కావాలంటే అంత పొందే వరదానం ఈ సమయానికే ఉంది. ఎందుకు? భగవంతుడు భాగ్యం యొక్క ఖజానాను పిల్లలకు విశాల హృదయంతో, శ్రమ లేకుండా ఇస్తున్నారు. తెరిచి ఉన్న ఖజానా, తాళంచెవి లేదు మరియు ఎంత కావాలంటే అంత తీసుకోవచ్చు అంత నిండుగా ఉంటుంది. అనంతమైన, నిండు ఖజానా. బాప్‌దాదా పిల్లలందరికి రోజూ ఇదే స్మృతి ఇప్పిస్తూ ఉంటారు- ఎంత తీసుకోవాలంటే అంత తీసుకోండి అని. శక్తిననుసరించి కాదు, విశాల హృదయంతో తీసుకోండి కానీ తెరచి ఉన్న ఖజానా నుండి నిండుగా ఉన్న ఖజానా నుండి తీసుకోండి అని చెప్తున్నా ఒకవేళ శక్తిననుసరించి తీసుకుంటుంటే బాబా ఏమంటారు? బాబా సాక్షిగా చూస్తూ సంతోషిస్తారు. కొద్దిలోనే సంతోషం అయిపోతున్నారు నా పిల్లలు ఎంత అమాయకులు అని. ఎందుకు? 63 జన్మల నుండి కొద్దిలోనే సంతోషపడే భక్తి సంస్కారం

Created by Universal Document Converter

ఉన్న కారణంగా ఇప్పుడు కూడా సంపన్న ప్రాప్తికి బదులు కొదిగా లభించిన దానినే చాలా లభించినట్లు భావించి దానిలోనే రాజీ అయిపోతున్నారు.

ఈ సమయం అవినాశి బాబా ద్వారా సర్వప్రాప్తుల పొందే సమయం అని మర్చిపోతున్నారు. మరలా బాప్‌దాదా పిల్లలకు స్మృతి ఇప్పిస్తున్నారు, సమర్థంగా చేస్తున్నారు. ఇప్పుడు ఇంకా బాగా ఆలస్యం (టూలేట్) అవ్వలేదు అందువలన ఇప్పుడు కూడా రెండు రూపాల ద్వారా అంటే తండ్రి రూపం ద్వారా వారసత్వం, సద్గురువు రూపం ద్వారా వరదానం లభించే సమయం కనుక వరదానం మరియు వారసత్వరూపంలో సహజ శ్రేష్టభాగ్యాన్ని తయారు చేసుకోండి. ఆ తర్వాత భాగ్యవిధాత భాగ్యం వంచిపెట్టారు, కానీ ఇంతే తీసుకున్నాను అని ఆలోచించకండి. సర్వశక్తివంతుడైన బాబా పిల్లలు శక్తిననుసరించి తయారవ్వరు. ఇప్పుడు ఏది కావాలంటే అది బాబా ఖజానా నుండి అధికారరూపంలో తీసుకునే వరదానం ఉంది. బలహీనంగా ఉన్నా కూడా బాబా ధైర్యంతో సహాయం ద్వారా వర్తమానం మరియు భవిష్యత్తు శ్రేష్టంగా తయారు చేసుకుంటున్నారు. బాబా సహయోగం మరియు బాబా ఇచ్చే భాగ్యం యొక్క విశాల ఖజానా లభించే సమయం కొద్దిగానే ఉంది. ఇప్పుడు స్నేహం కారణంగా తండ్రి రూపంలో ప్రతి సమయం, ప్రతి పరిస్థితిలో సహయోగిగా ఉన్నారు కానీ ఈ కొద్ది సమయం తర్వాత సహయోగికి బదులు సాక్షి అయ్యి చూసే పాత్ర నడుస్తుంది. సర్వశక్తి సంపన్నులు అయినా, శక్తిననుసరించి తయారైనా కానీ ఇద్దరినీ సాక్షి గా చూస్తారు. అందువలన ఈ శ్రేష్ట సమయంలో బాప్‌దాదా ద్వారా వారసత్వం, వరదానం, సహయోగం, తోడు ఇలా భాగ్యం యొక్క ప్రాప్తి ఏది లభిస్తుందో అది పొందండి. ప్రాప్తిని పొందటంలో సోమరిగా కాకూడదు.ఇప్పుడు సృష్టి పరివర్తనకు చాలా సంవత్సరాలు ఉంది అని సృష్టి పరివర్తన సమయాన్ని మరియు ప్రాప్తి సమయాన్ని రెండింటిని కలపకండి. ఈ సోమరితనం యొక్క సంకల్పంతో ఆలోచిస్తూ ఉండకూడదు. సదా బ్రాహ్మణ జీవితంలో సర్వప్రాప్తిని, చాలా సమయం యొక్క ప్రాప్తిని పొందే ఇదే మాటను స్మృతి ఉంచుకోండి – " ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు". భగవంతుడు మరియు భాగ్యం కేవలం ఈ రెండు మాటలే స్మృతి ఉంచుకోండి. అప్పుడు సదా పదమాపద భాగ్యవంతులుగా ఉంటారు. పాత అలవాట్లతో పిల్లలు ఎందుకు బలహీనం అయిపోతున్నారు అని బాప్‌దాదాలు పరస్పరం ఆత్మిక సంభాషణ చేసుకుంటున్నారు. బాబా గట్టిగా తయారు చేస్తున్నారు అయినప్పటికి పిల్లలు బలహీనం అయిపోతున్నారు. ధైర్యమనే కాళ్ళు కూడా ఇస్తున్నారు, రెక్కలు కూడా ఇస్తున్నారు వెనువెంట ఎగిరింపచేస్తున్నారు అయినప్పటికి పైకి, క్రిందకి ఎందుకు అవుతున్నారు? ఆనందాల యుగంలో కూడా అయోమయంలో ఉంటున్నారు. దీనినే పాత అలవాట్లతో బలహీనం అవ్వటం అంటారు. గట్టిగా ఉన్నారా లేదా బలహీనంగా ఉన్నారా? బాబా డబల్ లైట్‌గా చేస్తున్నారు,అన్ని బరువులు స్వయం తీసుకోవడానికి తయారుగా ఉన్నారు కానీ బరువు ఎత్తే అలవాటు అయిపోయి స్వయమే బరువు ఎత్తుతున్నారు. మరలా ఏమి పాట పాడుతున్నారో తెలుసా? ఏమిటి, ఎందుకు అనే పాట పాడుతున్నారు. ఇది భక్తి యొక్క పాట.పొందాము అనే పాట అధికారంతో పాడే పాట కనుక ఏ పాట పాడుతున్నారు? ఈ రోజు ఏమి పాట పాడాము? అని రోజంతటిలో పరిశీలించుకోండి. బాప్‌దాదాకి పిల్లలంటే స్నేహం కనుకనే ప్రతి బిడ్డ సంపన్నంగా అవ్వాలి, సమర్థంగా ఉండాలి, సదా పదమాపద భాగ్యవంతులుగా ఉండాలి అనుకుంటారు. అర్థమైందా! మంచిది.


Created by Universal Document Converter

సదా సమయానుసారం వారసత్వం మరియు వరదానం యొక్క అధికారి ఆత్మలకు, సదా తెరిచి ఉన్న భాగ్య ఖజానా ద్వారా సంపూర్ణ భాగ్యం తయారు చేసుకునేవారికి, శక్తిననుసరించి అనే దానిని సర్వశక్తి సంపన్నంలోకి పరివర్తన చేసేవారికి, శ్రేష్ట కర్మల యొక్క కలం ద్వారా సంపన్న అదృష్టరేఖ గీసుకునేవారికి, సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని సర్వప్రాప్తి స్వరూప శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క సంపన్నంగా చేసే ప్రియస్మృతులు మరియు నమస్తే.

## శుభ చింతకులుగా అవ్వటానికి ఆధారం - స్వచింతన మరియు శుభచింతన........14-1-85

సదా సర్వుల శుభచింతకుడైన అవ్యక్తబాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న విశేష పిల్లలను చూస్తున్నారు. ఏ విశేష పిల్లలను చూస్తున్నారు? సదా స్వచింతన, శుభచింతనలో ఉంటున్న కారణంగా సర్వులకు శుభచింతకులుగా అయిన పిల్లలను చూస్తున్నారు. ఎవరైతే సదా శుభచింతనలో ఉంటారో వారు స్వతహాగానే శుభ చింతకులుగా అవుతారు. శుభచింతన అనేది శుభచింతకులుగా అవ్వటానికి ఆధారం. మొదటి అడుగు-స్వచింతన. స్వచింతన అంటే " నేను ఎవరు?" అనే దానికి బాప్‌దాదా ఏదైతే చెప్పారో దానిని సదా స్మృతిస్వరూపంలో ఉంచుకోవాలి. బాబా మరియు దాదా ఎవరు, ఏవిధంగా ఉంటారో అలా వారిని తెలుసుకోవటమే యదార్ధంగా తెలుసు కోవటం మరియు ఇద్దరినీ తెలుసుకోవటమే తెలుసుకోవటం అలాగే స్వయాన్ని కూడా ఎవరు, ఎలా ఉండేవారు అంటే ఆది, అనాది శ్రేష్ట స్వరూపం ఏదైతే ఉందో ఆ రూపంతో స్వయాన్ని తెలుసుకోవాలి మరియు ఆ స్వచింతనలో ఉండాలి దీనినే స్వచింతన అంటారు. నేను బలహీనుడిని, పురుషార్ధిని, సఫలతాస్వరూపాన్ని కాదు, మాయాజీత్‌ని కాదు ఇలా ఆలోచించటం స్వచింతన కాదు ఎందుకంటే సంగమయుగీ పురుషోత్తమ బ్రాహ్మణ ఆత్మ అంటే శక్తిశాలి ఆత్మ. ఈ బలహీనత లేదా పురుషార్ధహీనత లేదా బలహీన పురుషార్ధం ఇవన్నీ దేహాభిమానం యొక్క రచన. స్వ అంటే ఆత్మాభిమాని. ఈ స్థితిలో ఈ బలహీన విషయాలు రావు. ఈ దేహాభిమానం రచన యొక్క చింతన చేయటం కూడా స్వచింతన కాదు. స్వచింతన అంటే బాబా సమానంగా నేను శ్రేష్ట ఆత్మను అనుకోవటం. ఇటువంటి స్వచింతన ఆత్మలే శుభచింతన చేయగలరు. శుభచింతన అంటే జ్ఞానరత్నాలను మననం చేయటం. రచయిత మరియు రచన యొక్క గుహ్య రమణీక రహస్యాలలో రమించటం. 1. కేవలం పాయింట్‌ని రిపీట్ చేయటం, 2. జ్ఞాన సాగరుని అలలలో తేలియాడటం అంటే జ్ఞాన ఖజానాకు యజమానిని అనే నషాలో ఉండి సదా జ్ఞానరత్నాలతో ఆడుకుంటూ ఉండాలి. జ్ఞానం యొక్క ఒక్కొక్క అమూల్య మాటని అనుభవంలోకి తీసుకురావాలి అంటే స్వయాన్ని అమూల్య రత్నాలతో సదా ఉన్నతంగా చేసుకోవటం.ఇలా జ్ఞానంలో రమించేవారే శుభచింతన చేసేవారు. ఇలా శుభచింతనలో ఉండేవారు స్వతహాగానే వ్యర్ధ చింతన, పరచింతనకు దూరంగా ఉంటారు. స్వచింతన, శుభచింతన చేసే ఆత్మ ప్రతి సెకను తన శుభచింతనలో ఎంత బిజీగా ఉంటుందంటే ఇక ఇతర చింతన చేయటానికి సెకను లేదా శ్వాస కూడా ఖాళీగా ఉండదు. అందువలన సదా పరచింతన మరియు వ్యర్ధచింతన


Created by Universal Document Converter

నుండి సహజంగానే రక్షణగా ఉంటుంది. బుద్ధిలో స్థానం ఉండదు, సమయం ఉండదు. సమయం కూడా శుభచింతనలో నిమగ్నం అయ్యి ఉంటుంది. బుద్ధి సదా జ్ఞానరత్నాలతో అంటే శుభ సంకల్పాలతో సంపన్నంగా అంటే నిండుగా ఉంటుంది. ఇతర ఏ సంకల్పాలు వచ్చే వచ్చే అవకాశమే ఉండదు. వీరినే శుభచింతన చేసేవారు అని అంటారు. ప్రతి జ్ఞానం యొక్క మాటలో రహస్యంలోకి వెళ్ళేవారు. కేవలం పాట యొక్క ఆనందంలో ఉండేవారు కాదు. పాట అంటే మాటల రహస్యాలలోకి వెళ్ళేవారు. ఎలా అయితే స్థూలపాట కూడా వినటానికి చాలా మంచిగా అనిపిస్తుంది కదా! అలాగే జ్ఞానమురళీ యొక్క పాట కూడా చాలా మంచిగా అనిపిస్తుంది కానీ పాటతో పాటు రహస్యం అర్థం చేసుకునేవారు జ్ఞాన ఖజానా యొక్క జ్ఞాన రత్నాలకు యజమాని అయ్యి మననం చేయటంలో నిమగ్నమవుతారు. మగ్నస్థితిలో ఉండే వారి దగ్గరకి ఏ విఘ్నం రాలేదు. ఇలా శుభచింతన చేసేవారు స్వతహాగానే సర్వుల సంపర్కంలో శుభచింతకులుగా అవుతారు. స్వచింతన మరియు శుభచింతనలో ఉండే ఆత్మలే శుభచింతకులుగా అవుతారు. ఎందుకంటే ఎవరైతే స్వయం రాత్రి, పగలు శుభ చింతనలో ఉంటారో వారు ఎప్పుడు ఇతరుల గురించి అశుభం ఆలోచించరు, అశుభం చూడరు. వారి నిజ సంస్కారం లేక స్వభావం శుభంగా ఉన్న కారణంగా వృత్తి, దృష్టి అన్నింటిలో సర్వులలో శుభం చూడటం మరియు ఆలోచించటం స్వతహాగానే అలవాటుగా అయిపోతుంది. అందువలన ప్రతి ఒక్కరి పట్ల శుభ చింతకులుగా ఉంటారు. ఏ ఆత్మ యొక్క బలహీన సంస్కారాలు చూస్తూ కూడా ఆ ఆత్మ పట్ల ఈ ఆత్మ ఇంతే అని అశుభం లేదా వ్యర్థం ఆలోచించరు. కానీ అటువంటి బలహీన ఆత్మకి కూడా సదా ఉత్సాహ, ఉల్లాసాలనే రెక్కలు ఇచ్చి శక్తిశాలిగా చేసి ఉన్నతంగా ఎగిరింప చేస్తారు. సదా ఆ ఆత్మకు శుభ భావన, శుభ కామన ద్వారా సహయోగి అవుతారు. శుభచింతకులు అంటే నిరాశవాదులను ఆశావాదులుగా చేసేవారు. శుభచింతన యొక్క ఖజానాతో బలహీనులను కూడా నిండుగా చేసి ముందుకు తీసుకువెళ్తారు. వీరిలో జ్ఞానమే లేదు, వీరు జ్ఞానానికి పాత్రులు కాదు, వీరు జ్ఞానంలో నడవటం లేదు ఇలా ఆలోచించరు. శుభచింతకులు బాప్‌దాదా ద్వారా తీసుకున్న శక్తుల సహాయమనే కర్ర ద్వారా కుంటివారిని కూడా నడిపించటానికి నిమిత్తమౌతారు. శుభచింతక్ ఆత్మ తన శుభచింతక్ స్థితి ద్వారా బలహీన ఆత్మను కూడా మనస్సు యొక్క సంతోషమనే (దిల్‌కుష్ మిఠాయి) ద్వారా ఆరోగ్యంగా చేస్తుంది. మనస్సు యొక్క సంతోషం అనే మిఠాయి తింటున్నారు కదా! ఇతరులకి తినిపించటం కూడా వస్తుంది కదా! శుభచింతక్ ఆత్మ ఎవరి బలహీనతలు తెలుసుకున్నా కూడా ఆ ఆత్మ యొక్క బలహీనతలు మరిపింపచేసి వారి విశేషత అనే శక్తి యొక్క సమర్థతను స్మృతి ఇప్పిస్తూ వారిని కూడా సమర్థంగా చేస్తుంది. ఎవరి పట్ల అసహ్యదృష్టి ఉండదు. సదా పడిపోయిన ఆత్మని ఉన్నతంగా ఎగిరింపచేసే దృష్టి ఉంటుంది. కేవలం స్వయం శుభచింతనలో ఉండటం మరియు శక్తిశాలి ఆత్మగా అవ్వటం ఇది కూడా మొదటి స్థితి కాదు. వీరిని కూడా శుభచింతకులు అనరు. శుభ చింతకులు అంటే తమ ఖజానాలను మనస్సు ద్వారా, వాచా ద్వారా, తమ ఆత్మిక సంబంధ, సంపర్కాల ద్వారా ఇతరాత్మల పట్ల సేవలో ఉపయోగించాలి. శుభచింతక ఆత్మలు నెంబర్ వన్, సత్యమైన సేవాధారులు, ఇలా శుభచింతకులుగా అయ్యారా? సదా వృత్తి, దృష్టి శుభంగా ఉండాలి అప్పుడు బ్రాహ్మణాత్మల సృష్టి కూడా శుభంగా కనిపిస్తుంది. సాధారణరూపంలో కూడా శుభం మాట్లాడండి అని అంటారు కదా! బ్రాహ్మణాత్మలు అంటేనే శుభ జన్మ తీసుకున్నవారు. శుభ

Created by Universal Document Converter

సమయంలో జన్మించారు. బ్రాహ్మణుల జన్మ ఘడియ అంటే వేళ శుభమైనది కదా! భాగ్యదశ కూడా శుభమైనది. సంబంధం కూడా శుభమైనది. సంకల్పం, కర్మ కూడా శుభమైనది. అందువలన బ్రాహ్మణాత్మలకి సాకారంలో ఏమిటి, కలలో కూడా అశుభం నామమాత్రంగా కూడా ఉండదు. ఈవిధమైన శుభచింతక ఆత్మలు కదా! విశేషంగా స్మృతిదినోత్సవానికి వచ్చారు. స్మృతిదినోత్సవం అంటే సమర్ధదినోత్సవం కనుక విశేషంగా సమర్ధ ఆత్మలు వచ్చారు కదా! బాప్‌దాదా కూడా సదా సమర్ధ ఆత్మలు సమర్ధ దినోత్సవం జరుపుకోవటానికి వచ్చారు అంటున్నారు. సమర్ధుడైన బాప్‌దాదా సమర్ధ పిల్లలకి సదా స్వాగతం చెప్తున్నారు. అర్ధమైందా! మంచిది.

సదా స్వచింతన యొక్క ఆత్మిక నషాలో ఉండేవారికి, శుభచింతన యొక్క ఖజానా ద్వారా సంపన్నంగా ఉండేవారికి, శుభచింతకులుగా అయ్యి సర్వాత్మలని ఎగిరింపచేసేవారికి, సదా బాబా సమానంగా దాత, వరదాతగా అయ్యి సర్వులను శక్తిశాలిగా చేసేవారికి, ఇలా సమర్ధవంతమైన మరియు సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## స్మృతి దినోత్సవంలో అవ్యక్త బాప్‌దాదా యొక్క అమూల్య మహావాక్యాలు ..... 18-1-85

సర్వసమర్ధ శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈ సమర్ధదినోత్సవంలో సమర్ధ బాబా తన యొక్క సమర్ధ పిల్లలను చూస్తున్నారు. ఈరోజు విశేషంగా బ్రహ్మబాబా ద్వారా విశేష పిల్లలకు సమర్ధత యొక్క వరదానం అర్పితం చేసిన రోజు. ఈరోజు బాప్‌దాదా తన శక్తిసేనను విశ్వ వేదిక పైకి తీసుకువస్తూ సాకార రూపంలో శివశక్తులుగా ప్రత్యక్షరూపంలో పాత్ర అభినయించే రోజు. శక్తుల ద్వారా శివబాబా ప్రత్యక్షం అయ్యి స్వయం గుప్తరూపంలో పాత్రను అభినయిస్తూ ఉంటారు. శక్తులను ప్రత్యక్షరూపంలో విశ్వం ముందు విజయీగా ప్రత్యక్షం చేస్తున్నారు. ఈరోజు పిల్లలకు బాప్‌దాదా ద్వారా సమానభవ అనే వరదానం లభించే రోజు. ఈ రోజు విశేషంగా స్నేహి పిల్లలను స్నేహస్వరూపంతో నయనాలలో ఇముడ్చుకునే రోజు. ఈ రోజు బాప్‌దాదా విశేషంగా సమర్ధవంతమైన మరియు స్నేహి పిల్లలకు మధుర కలయిక ద్వారా అవినాశి కలయిక యొక్క వరదానం ఇస్తున్నారు. ఈ రోజు అమృతవేళ నుండి నలువైపుల ఉన్న పిల్లలందరి మనస్సు మధుర కలయిక యొక్క మొదటి సంకల్పం, మధురాతి మధురమైన మనస్సు యొక్క పాటలు,విశేషంగా స్నేహం యొక్క అలల రోజు. ఈరోజు అమృతవేళ నుండి అనేక మంది పిల్లల స్నేహమనే ముత్యాల మాలలు, ప్రతి రత్నం మధ్యలో బాబా, మధురమైన బాబా అనే మాట మెరుస్తూ కనిపిస్తుంది. ఇలా ఎన్ని మాలలు ఉండి ఉంటాయి!ఈ పాత ప్రపంచంలో అయితే అష్టరత్నాల మాల అంటారు కానీ బాప్‌దాదా దగ్గర అనేక అలౌకికమైన, అతీతమైన అమూల్య రత్నాల మాలలు ఉన్నాయి. ఇటువంటి మాలలు సత్యయుగంలో కూడా ధరించరు. ఈ మాలలు కేవలం బాప్‌దాదాయే ఈ సమయంలో బాప్‌దాదాయే పిల్లల ద్వారా ధరిస్తున్నారు. ఈరోజు అనేక బంధనాలలో ఉన్న గోపికల మనస్సు యొక్క వియోగం మరియు స్నేహ సంపన్న మధురపాట వినే రోజు. బాప్‌దాదా ఇలా సంలగ్నతలో నిమగ్నం అయిన స్నేహి, ప్రియమైన



Created by Universal Document Converter

ఆత్మలకు బదులుగా ఇప్పుడు ప్రత్యక్షతా నగాథా మ్రోగనున్నది అనే శుభవార్త వినిపిస్తున్నారు. ఓ సహజయోగి మరియు కలయిక యొక్క వియోగి పిల్లలూ కొద్ది రోజుల్లో సమాప్తి కానున్నది అని చెప్తున్నారు. సాకార మధుర ఇంటిలో అందరి మధుర కలయిక జరుగుతుంది ఈ శుభరోజులు సమీపంగా రానున్నవి.

ఈరోజు ప్రతి బిడ్డ మనస్సుతో ధృఢ సంకల్పం చేసి సహజ సఫలత యొక్క ప్రత్యక్షఫలం పొందే రోజు. ఈ రోజు ఎంత గొప్పదో విన్నారా? ఇటువంటి ఉన్నతమైన రోజున పిల్లలందరు ఎక్కడ ఉన్నా, దూరంగా ఉన్నా కూడా మనస్సుతో సమీపంగానే ఉన్నారు. బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డకు స్నేహం మరియు బాప్‌దాదాని ప్రత్యక్షం చేసే సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలకు బదులుగా స్నేహంతో నిండిన శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే ఎక్కువ మంది పిల్లల ఆత్మిక సంభాషణలో స్నేహం మరియు సేవలో ఉత్సాహం యొక్క అలలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రతిజ్ఞ మరియు ప్రత్యక్షత రెండు విషయాలు విశేషంగా ఉన్నాయి.వీటిని వింటూ బాప్‌దాదా ఏమి చేస్తారు? వినేవారు ఎంతమంది ఉంటారు! కానీ ఒకే సమయంలో అనేకమంది పిల్లల మనస్సు యొక్క మాట మనోభిరాముడైన బాబా వినగలరు. ప్రతిజ్ఞ చేసేవారికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. కానీ సదా ఈ ప్రతిజ్ఞని అమృతవేళ రివైజ్ చేసుకుంటూ ఉండాలి. ప్రతిజ్ఞ చేసి వదిలేయకూడదు. చేయాల్సిందే, తయారవ్వాల్సిందే. ఈ ఉత్సాహ, ఉల్లాసాలను సదా వెంట ఉంచుకోవాలి. వెనువెంట ఎలా అయితే కర్మ చేస్తూ ట్రాఫిక్ కంట్రోల్ యొక్క విధి ద్వారా స్మృతి శక్తిని పెంచుకోవటంలో సఫలత పొందుతున్నారో, అలాగే కర్మ చేస్తూ స్వయాన్ని పరిశీలించుకునేటందుకు సమయం నిర్ణయించుకోండి. ఆ నిర్ణయించుకున్న సమయం ప్రతిజ్ఞని సఫలతాస్వరూపంగా అయ్యేలా చేస్తుంది. ప్రత్యక్షత యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు కలిగిన పిల్లలకు బాప్‌దాదా తన కుడి చేతితో స్నేహమనే కరచాలనం (షేక్‌హ్యాండ్) ఇస్తున్నారు. సదా ప్రియమైన పిల్లల నుండి బాబా సమానంగా అయ్యి ఉత్సాహమనే ధైర్యంతో బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల సహాయానికి పాత్రులు అయ్యారు. సుపుత్రులు అంటే పాత్రులు.

మూడవ రకం పిల్లలు రాత్రి, పగలు స్నేహంలో లీనమై ఉంటున్నారు. స్నేహాన్నే సేవ అని భావిస్తున్నారు. మైదానంలోకి రావటం లేదు కానీ నా బాబా,నా బాబా అనే పాట తప్పకుండా పాడుతున్నారు. ఎలా ఉన్నా, ఏవిధంగా ఉన్నా నీవాడినే అంటూ బాబాను కూడా మధురరూపంతో మోహింపచేస్తూ ఉంటారు.ఇటువంటి విశేష స్నేహి ఆత్మలు కూడా ఉన్నారు. ఇటువంటి స్నేహి పిల్లలకు బాప్‌దాదా తప్పకుండా స్నేహం యొక్క బదులు ఇస్తున్నారు కానీ రాజ్యాధికారి అవ్వాలనే ధైర్యాన్ని ఇప్పిస్తారు. రాజ్యంలోకి వచ్చేవారిగా అవ్వాలి. స్నేహంతో ఉండటం మంచిదే. కానీ రాజ్యాధికారి అవ్వాలంటే స్నేహంతో పాటు చదువు యొక్క శక్తి అంటే జ్ఞానం యొక్క శక్తి, సేవాశక్తి కూడా అవసరం. అందువలన ధైర్యంతో ఉండండి. బాబా సహాయం చేస్తారు. స్నేహానికి బదులుగా సహయోగం లభించవలసిందే. ధైర్యంతో, ధ్యాసతో రాజ్యాధికారి అవుతున్నారు కదా! ఈరోజు ఆత్మిక సంభాషణ యొక్క జవాబు విన్నారా? వతనంలో దేశ, విదేశాల పిల్లల మెరుపు చూసారు. విదేశీ పిల్లలు కూడా చివర వచ్చినా వేగంగా ముందుకు వెళ్ళే ఉత్సాహ ఉల్లాసాలతో మొదటి నెంబర్ తీసుకోవాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. వారు స్థూలంగా విదేశం యొక్క లెక్కతో ఎంత దూరంగా ఉంటున్నారో అంత మనస్సులో సమీపంగా ఉంటామని


Created by Universal Document Converter

భావిస్తున్నారు. ఈరోజు కూడా మంచి ఉత్సాహ, ఉల్లాసాలతో ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. కొంతమంది పిల్లలు చాలా మధురంగా ఉంటున్నారు. బాబాకి కూడా మధురాతిమధురమైన విషయాలు చెప్తున్నారు. చాలా అమాయకంగా చెప్తారు కానీ చతురమైనవారు. మీరు ప్రతిజ్ఞ చేయండి అంటారు. బాబా ఏమంటారు? సంతోషంగా జీవిస్తూ ఉండండి, ముందుకు వెళ్ళండి అంటారు. విషయాలు చాలా ఉంటాయి ఎన్నని చెప్పను, ఎన్నని వింటారు! కానీ ఆ విషయాలను బాబా చాలా మజాతో మంచిగా చేస్తున్నారు. మంచిది.

సదా స్నేహం మరియు సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండేవారికి, సదా సుపుత్రులుగా అయ్యి సర్వ ప్రాప్తులకు పాత్రులుగా అయ్యేవారికి, సదా స్వయం యొక్క కర్మల ద్వారా బాప్‌దాదా యొక్క శ్రేష్ఠ దివ్య కర్మను ప్రత్యక్షం చేసేవారికి, మీ దివ్యజీవితం ద్వారా బ్రహ్మబాబా యొక్క జీవిత కథను స్పష్టం చేసేవారికి, ఇలా బాప్‌దాదా కు సదా సహయోగి పిల్లలకు సమర్థ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఈశ్వరీయ జన్మదినోత్సవం యొక్క స్వర్ణిమ బహుమతి - దివ్యబుద్ధి .......21-1-85

జ్ఞానసాగరుడు, దివ్యబుద్ధి విధాత బాప్‌దాదా తన యొక్క ప్రపంచానికి వెలుగు అయిన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశ్వరచయిత బాబా తన యొక్క ప్రపంచానికి వెలుగైన పిల్లలను చూస్తున్నారు. శ్రేష్ఠాత్మలైన మీరు ప్రపంచానికి వెలుగు అంటే ప్రపంచానికి వెలుగునిచ్చేవారు. స్థూల వెలుగు లేకపోతే ప్రపంచమే లేదు. వెలుగు లేకపోతే అంధకారం కారణంగా ప్రపంచమే లేదు. మీ వెలుగు లేకపోతే ప్రపంచంలో వెలుగే లేదు. మీ వెలుగు కారణంగానే ప్రపంచం ఉంది. కనుక బాప్‌దాదా ఈ విధమైన ప్రపంచానికి వెలుగునిచ్చే పిల్లలను చూస్తున్నారు. ఇటువంటి పిల్లల మహిమ సదా పాడుతున్నారు మరియు పూజిస్తున్నారు. ఇటువంటి పిల్లలే విశ్వరాజ్య భాగ్యానికి అధికారి అవుతారు. బాప్‌దాదా ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డకు జన్మ తీసుకుంటూనే విశేష దివ్య జన్మ దినోత్సవానికి రెండు బహుమతులు ఇస్తున్నారు. ప్రపంచంలో మానవాత్మలు మానవాత్మలకు బహుమతులు ఇస్తారు. కానీ బ్రాహ్మణ పిల్లలకు స్వయం బాబా ఈ సంగమయుగంలో దివ్య బహుమతి ఇస్తున్నారు. ఏమి ఇస్తున్నారు? ఒకటి - దివ్యబుద్ధి మరియు రెండవది - దివ్యనేత్రం అంటే ఆత్మిక వెలుగు. ఈ రెండు బహుమతులు ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డకు పుట్టినరోజు యొక్క బహుమతులు. ఈ రెండు బహుమతులను సదా వెంట ఉంచుకుంటూ వీటి ద్వారా సదా సఫలతా స్వరూపులుగా ఉంటున్నారా? దివ్యబుద్ధియే ప్రతి బిడ్డను దివ్య జ్ఞానం, దివ్య స్మృతి, దివ్య ధారణాస్వరూపంగా చేస్తుంది. దివ్యబుద్ధియే ధారణ చేయటానికి విశేష బహుమతి. కనుక దివ్యబుద్ధి సదా ఉండటం అంటే ధారణా స్వరూపం. దివ్యబుద్ధిలో అంటే సత్వ ప్రధాన స్వర్ణిమ బుద్ధిలో కొద్దిగా అయినా రజో, తమో యొక్క ప్రభావం పడితే ధారణాస్వరూపానికి బదులు మాయా ప్రభావంలోకి వచ్చేస్తారు. అందువలన ప్రతి సహజ విషయం కూడా కష్టంగా అనుభవం


Created by Universal Document Converter

చేసుకుంటారు. సహజ బహుమతి రూపంలో లభించిన దివ్యబుద్ధి బలహీనంగా ఉన్న కారణంగా శ్రమ అనుభవం చేసుకుంటున్నారు. ఎప్పుడైనా కష్టం లేక శ్రమ అనుభవం చేసుకుంటున్నారు అంటే తప్పకుండా దివ్యబుద్ధి ఏదో మాయకు ప్రభావితం అయినట్లే. దివ్యబుద్ధి సెకనులో బాప్‌దాదా శ్రీమతాన్ని ధారణ చేసి సదా సమర్థంగా, సదా అచంచలంగా, సదా మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి యొక్క అనుభవం చేయిస్తుంది. శ్రీమతం అంటే శ్రేష్టంగా తయారు చేసే మతం. వారు ఎప్పుడు కష్టంగా అనుభవం చేసుకోరు. శ్రీమతం అంటే సదా సహజంగా ఎగిరింపచేసే మతం. కానీ ధారణ చేసే దివ్యబుద్ధి తప్పకుండా కావాలి. కనుక జన్మదినోత్సవం యొక్క బహుమతి సదా వెంట ఉందా? అని పరిశీలించుకోండి. అప్పుడప్పుడు మాయ తన వారిగా చేసుకుని దివ్యబుద్ధి యొక్క బహుమతిని లాక్కోవటం లేదు కదా? అప్పుడప్పుడు మాయా ప్రభావంతో పరమాత్మ ఇచ్చిన బహుమతిని పోగొట్టుకునేంత అమాయకంగా అవ్వటం లేదు కదా? మాయకు కూడా ఈ ఈశ్వరీయ బహుమతిని తనదిగా చేసుకునే చతురత వస్తుంది. మాయ చతురంగా అయ్యి మిమ్మల్ని అమాయకంగా చేసేస్తుంది అందువలన అమాయకుడైన బాబాకి పిల్లలైన మీరు అమాయకులుగా అవ్వండి కానీ మాయతో అమాయకులుగా అవ్వద్దు. మాయతో అమాయకులుగా అవ్వటమంటే బాబాని మర్చిపోయేవారిగా అవ్వటం. ఈశ్వరీయ దివ్యబుద్ధి యొక్క బహుమతి సదా ఛత్రఛాయ మరియు మాయ కూడా తన ఛాయను ఎలా వేస్తుంది అంటే ఛత్రం ఎగిరిపోతుంది, ఛాయ ఉండిపోతుంది. అందువలన బాబా బహుమతి స్థిరంగా ఉందా అని పరిశీలించుకోండి. దివ్యబుద్ధి యొక్క బహుమతి లిఫ్ట్‌లా పని చేస్తుంది. శ్రేష్ట సంకల్పమనే స్విచ్ ఆన్ చేయగానే ఆ స్థితిలో సెకనులో స్థితులవ్వాలి. దివ్యబుద్ధి మధ్య మాయ యొక్క ఛాయ వస్తే ఈ బహుమతి యొక్క లిఫ్ట్ పని చేయదు. ఎలా అయితే స్థూల లిఫ్ట్ పాడైయితే ఏమౌతుంది? పైకి వెళ్ళదు, క్రిందకి రాదు. మధ్యలో ఉండిపోతారు. గౌరవంలో ఉండడానికి బదులు అలజడి అయిపోతారు. ఎంతగా స్విచ్ ఆన్ చేసినా కానీ గమ్యానికి చేరుకోలేరు. ఈ బహుమతి యొక్క లిఫ్ట్ పాడు చేసుకుంటున్నారు అందువలనే శ్రమ అనే మెట్లు ఎక్కవలసి వస్తుంది. మరలా ఏమంటున్నారు? ధైర్యమనే కాలు పనిచేయటం లేదు అంటున్నారు. సహజాన్ని కష్టంగా ఎవరు తయారు చేసుకున్నారు మరియు ఎలా తయారు చేసుకున్నారు? స్వయాన్ని సోమరిగా చేసేసుకున్నారు. మాయా ఛాయలోకి వచ్చేసిన కారణంగా సెకను యొక్క సహజ విషయాన్ని చాలా సమయం యొక్క శ్రమను అనుభవం చేసుకుంటున్నారు. దివ్యబుద్ధి యొక్క బహుమతి అలౌకిక విమానం. ఆ దివ్య విమానం ద్వారా సెకనులో స్విచ్ ఆన్ చేయగానే ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకుంటారు. స్విచ్ అంటే సంకల్పం. వైజ్ఞానికులు ఒక లోకమే విహరిస్తారు. మీరు మూడు లోకాలు విహరిస్తున్నారు. సెకనులో విశ్వ కళ్యాణకారి అయ్యి మొత్తం విశ్వానికి ప్రకాశం మరియు శక్తిని ఇస్తున్నారా? దివ్యబుద్ధి అనే విమానంతో ఉన్నత స్థితిలో స్థితులవ్వండి. వైజ్ఞానికులు విమానం ద్వారా హిమాలయాల్లో బూడిద చల్లారు, నదిలో బూడిద చల్లారు, ఎందువలన? నలువైపుల వ్యాపించడానికి అలాగే మీరు దివ్యబుద్ధి రూపి విమానం ద్వారా అందరికంటే ఉన్నత స్థితిలో స్థితులై విశ్వం యొక్క సర్వాత్మలకు ప్రకాశము మరియు శక్తి యొక్క శుభ భావన మరియు శ్రేష్ట కామన అనే సహయోగం యొక్క అల వ్యాపింపచేయండి. విమానం అయితే శక్తిశాలిగా ఉంది కదా? ఉపయోగించటం రావాలి అంతే.

Created by Universal Document Converter

బాప్‌దాదాకు స్వచ్ఛమైన శ్రేష్ఠ మతం యొక్క సాధనాలు కావాలి. ఈరోజుల్లో స్వచ్ఛత కంటే ఉన్నతమైన డబుల్ స్వచ్ఛత నడుస్తుంది కదా! బాప్‌దాదాకి కూడా డబుల్ స్వచ్ఛత ఇదే. దీనిలో కొద్దిగా అయినా మన్మతం లేదా పరమతం యొక్క మురికి ఉంటే ఏమౌతుంది? పైకి వెళ్తారా లేక క్రిందకి వస్తారా? దివ్యబుద్ధి రూపీ విమానంలో డబుల్ స్వచ్ఛత యొక్క సాధనం ఉందా? అని పరిశీలించుకోండి. మధ్యలో ఏ మురికి రావటం లేదు కదా? మురికి లేకపోతే ఈ విమానం సదా సుఖదాయిగా ఉంటుంది. సత్యయుగంలో ఎప్పుడు ఏ ప్రమాదాలు జరగవు. ఎందుకంటే అక్కడ మీ శ్రేష్ఠ కర్మల యొక్క శ్రేష్ఠ ప్రాప్తి ఉంటుంది. కర్మభోగంతో దు:ఖం అనుభవించే విధంగా అక్కడ ఏ కర్మ ఉండదు. అలాగే సంగమయుగీ భగవంతుని బహుమతి అయిన దివ్యబుద్ధి సదా అన్ని రకాల దు:ఖం మరియు మోసం నుండి ముక్తి చేస్తుంది. దివ్యబుద్ధి ఆత్మలు ఎప్పుడు మోసంలోకి రారు. దు:ఖం యొక్క అనుభూతి చేసుకోరు. సదా రక్షణగా ఉంటారు. ఆపదల నుండి ముక్తులుగా ఉంటారు. అందువలన ఈ భగవంతుని బహుమతి యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని ఈ బహుమతిని సదా వెంట ఉంచుకోండి. ఈ బహుమతి యొక్క గొప్పతనం అర్థమైందా? బహుమతి అందరికి లభించిందా లేక ఎవరైనా ఉండిపోయారా? అందరికి లభించింది కదా! దీనిని సంభాళించటం లేదా సంభాళించుకోకపోవటమనేది మీపై ఆధారపడి ఉంటుంది. సదా అమృతవేళ పరిశీలించుకోండి. ఏదైనా లోపం ఉంటే అమృతవేళ మంచిగా చేసుకోవటం ద్వారా మొత్తం రోజంతా శక్తిశాలిగా ఉంటుంది. ఒకవేళ స్వయం మంచిగా చేసుకోలేకపోతే మంచిగా చేయించుకోండి. కానీ అమృతవేళయే మంచిగా చేసుకోండి. మంచిది- దివ్యదృష్టి యొక్క విషయం మరోసారి వినిపిస్తాను. దివ్యదృష్టి, దివ్య నేత్రం, ఆత్మిక వెలుగు ఈ మూడు ఒకటే. ఈ సమయంలో అయితే దివ్యబుద్ధి యొక్క బహుమతి అందరి దగ్గర ఉంది కదా? ఈ దివ్య బుద్ధి బంగారు పాత్ర కదా?

మధువనానికి అందరు దివ్యబుద్ధి రూపి సంపూర్ణ బంగారుపాత్రను తీసుకుని వచ్చారు కదా! సత్యమైన బంగారంలో వెండి మరియు రాగి కలవలేదు కదా? సత్వప్రధానం అంటే సంపూర్ణ బంగారం. దీనినే దివ్యబుద్ధి అంటారు. ఏ వైపు నుండి వచ్చినా, అన్ని వైపుల జ్ఞాన నదులు సాగరంలో కలిసాయి.ఇది నది మరియు సాగరం యొక్క మహామేళా. మహాన్ మేళా జరుపుకోవటానికి వచ్చారు. కలయిక యొక్క మేళా జరుపుకోవటానికి వచ్చారా? బాప్‌దాదా కూడా చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో ఎక్కడెక్కడి నుండో ఈ కలయిక మేళాకి చేరుకున్నారు అని జ్ఞాన నదులను చూసి సంతోషిస్తున్నారు.

సదా దివ్యబుద్ధి యొక్క స్వర్ణిమ బహుమతిని కార్యంలోకి తీసుకు వచ్చేవారికి, సదా బాబా సమానంగా చతురంగా అయ్యి మాయా చతురతను తెలుసుకునేవారికి, సదా బాబా ఛత్రఛాయలో ఉంటూ మాయాత ఛాయకి దూరంగా ఉండేవారికి, సదా జ్ఞానసాగరునితో మధుర కలయిక మేళా జరుపుకునేవారికి, ప్రతి కష్టాన్ని సహజంగా చేసుకునేవారికి, విశ్వ కళ్యాణకారి, శ్రేష్ఠస్థితిలో స్థితులయ్యే శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

## దివ్యజన్మయొక్క బహుమతి - దివ్యనేత్రం ......23-1-85

దివ్యబుద్ధి, దివ్యదృష్టి విధాత త్రికాలదర్శి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు త్రికాలదర్శి బాబా తన త్రికాలదర్శి, త్రినేత్రి పిల్లలను చూస్తున్నారు. బాప్‌దాదా దివ్యబుద్ధి మరియు దివ్యనేత్రం, దీనినే మూడవ నేత్రం, ఆత్మిక నేత్రం అని కూడా అంటారు. ఆ నేత్రం ఎంతవరకు స్పష్టంగా మరియు శక్తిశాలిగా ఉంది అని ప్రతి బిడ్డ యొక్క దివ్యనేత్రం యొక్క శక్తి యొక్క శాతాన్ని చూస్తున్నారు. బాప్‌దాదా అందరికీ 100% శక్తిశాలి దివ్యనేత్రం జన్మ యొక్క బహుమతిగా ఇచ్చారు. బాప్‌దాదా శక్తిశాలి నేత్రాన్ని నెంబర్‌వారీగా ఇవ్వలేదు. కానీ ఈ దివ్యనేత్రాన్ని ప్రతి బిడ్డ తమ నియమానుసారంగా, పత్యం అనుసరించి, ధ్యాస పెట్టుకోవటం ద్వారా ప్రత్యక్షంగా కార్యంలో ఉపయోగించారు. అందువలనే దివ్యనేత్రం యొక్క శక్తి కొందరికి సంపూర్ణ శక్తిశాలిగా, ఉంది మరియు కొందరి శక్తి శాతంలో ఉండిపోయింది. బాప్‌దాదా ద్వారా ఈ మూడవ నేత్రం, దివ్యనేత్రం లభించింది. ఎలా అయితే ఈ రోజుల్లో వైజ్ఞానిక సాధనమైన దూరదర్శిని ద్వారా దూర వస్తువులను సమీపంగా, మరియు స్పష్టంగా అనుభవం చేయిస్తుందో అలాగే ఈ దివ్యనేత్రం కూడా దివ్య దూరదర్శనిలా పనిచేస్తుంది. సెకనులో పరంధామానికి చేరుకుంటారు పరంధామం ఎంత దూరం? పరంధామం ఎన్ని మైళ్ళు అనేది లెక్కపెట్టలేము, మరి అంత దూరదేశమైన పరంధామం ఎంత సమీపంగా మరియు స్పష్టంగా కనిపిస్తుంది. వైజ్ఞానిక సాధనాల ద్వారా ఈ సాకారసృష్టి యొక్క సూర్య, చంద్ర, నక్షత్ర మండలాల వరకు చూడగలం కానీ ఈ దివ్యనేత్రం ద్వారా మూడు లోకాలను మరియు మూడు కాలాలను కూడా చూడగలుగుతున్నాము. ఈ దివ్యనేత్రాన్ని అనుభవీనేత్రం అని కూడా అంటారు. ఈ అనుభవీ నేత్రంతో 5000 సంవత్సరాల విషయం కూడా నిన్నటి జరిగిన విషయంలా స్పష్టంగా చూస్తున్నారు. ఎక్కడ 5000సంవత్సరాలు? ఎక్కడ నిన్న? అంటే దూరవిషయాన్ని సమీపంగా మరియు స్పష్టంగా చూస్తున్నారు కదా? నిన్న నేను పూజ్యదేవాత్మగా ఉండే దానిని, రేపు మరలా అవుతాను అని అనుభవం చేసుకుంటున్నారా! ఈరోజు బ్రాహ్మణులు, రేపు దేవత. కనుక ఇలా ఈరోజు మరియు రేపటి విషయం అంటే సహజం అయిపోయింది కదా? శక్తిశాలి నేత్రం కలిగిన పిల్లలు స్వయం డబుల్ కిరీటంతో అలంకరింపబడిన స్వరూపాన్ని సదా ఎదురుగా స్పష్టంగా చూస్తూ ఉంటారు. ఎలా అయితే అలంకరించబడిన స్థూల శరీరం ఎదురుగా కనిపిస్తుంటే దానిని ఇప్పుడు ధారణ చేయాలి అని సంకల్పం వస్తుందో అలాగే ఈ దేవతా శరీరరూపి వస్త్రం కూడా ఎదురుగా చూస్తున్నారు కదా! కేవలం రేపు ధారణ చేయాలి అంతే. ఇప్పుడు తయారవుతుందా లేక తయారయ్యింది ఎదురుగా కనిపిస్తుందా? ఎలా అయితే బ్రహ్మాబాబాకి తన భవిష్య శరీరం, శ్రీకృష్ణస్వరూపం స్పష్టంగా సదా ఎదురుగా కనిపించేదో అలాగే మీ అందరికి కూడా శక్తిశాలి నేత్రం ద్వారా ఎదురుగా మరియు స్పష్టంగా కనిపిస్తుందా? ఇప్పుడిప్పుడే ఫరిస్తా, ఇప్పుడిప్పుడే ఫరిస్తా నుండి దేవత. నషా కూడా ఉంది మరియు దివ్యనేత్రం ద్వారా సాక్షాత్ దేవతాస్థితి సాక్షాత్కారం కూడా అవుతుంది. ఇలా నేత్రం శక్తిశాలిగా ఉందా లేదా కనిపించే శక్తి కొంచెం తక్కువ అయిపోయిందా? ఎలా అయితే స్థూల నేత్రంలో కూడా కనిపించే శక్తి తక్కువ అయిపోతే స్పష్టమైన వస్తువు కూడా పరదాలో లేక మేఘాలలో ఉన్నట్లు కనిపిస్తుంది. అలాగే మీరు కూడా దేవతగా అవ్వాలి, అయ్యారు కూడా కానీ


Created by Universal Document Converter

ఏమిటి, ఎలా అనే పరదాలో ఆ స్వరూపం కనిపించటంలేదు. స్పష్టంగా ఉందా? నిశ్చయం యొక్క పరదా మరియు స్మృతి యొక్క మణి రెండు శక్తిశాలిగా ఉన్నాయా? లేదా మణి మంచిగా, పరదా బలహీనంగా ఉందా? ఒక బలహీనత ఉండిపోయినా స్పష్టంగా ఉండదు. నేత్రం యొక్క శక్తి బలహీనం కాలేదు కదా అని పరిశీలించుకోండి మరియు పరిశీలన చేయించుకోండి. జన్మ తీసుకుంటూనే శ్రీమతరూపీ పత్యం చేస్తే నేత్రం సదా శక్తిశాలిగా ఉంటుంది. శ్రీమతరూపి పత్యంలో లోపం వస్తే శక్తి కూడా తక్కువ అయిపోతుంది. అప్పుడు శ్రీమతమనే ఆశీర్వాదాలు, మందు, పత్యం చేస్తే శక్తిశాలిగా అయిపోతుంది. ఈ నేత్రమే దివ్యదూరదర్శిని.

ఈ నేత్రం శక్తిశాలి యంత్రం కూడా! దీని ద్వారా ఎవరు ఎలా ఉన్నారో, ఆత్మికరూపాన్ని, ఆత్మ యొక్క విశేషతను సహజంగా మరియు స్పష్టంగా చూడగలరు. ఎలా అయితే స్థూల నేత్రాల ద్వారా స్థూల శరీరం చూస్తున్నారో అలాగే గుప్తంగా శరీరంలో విరాజమానమై ఉన్న ఆత్మను చూడగలరు. ఇలా స్పష్టంగా ఆత్మ కనిపిస్తుందా లేదా శరీరం కనిపిస్తుందా? దివ్యనేత్రం ద్వారా దివ్యసూక్ష్మాత్మయే కనిపిస్తుంది మరియు ప్రతి ఆత్మ యొక్క విశేషతయే కనిపిస్తుంది. నేత్రం దివ్యంగా ఉంటే విశేషత అంటే గుణాలు కూడా దివ్యంగా ఉంటాయి. అవగుణాలు బలహీనత.బలహీన నేత్రం బలహీనతలనే చూస్తుంది. ఎలా అయితే స్థూల నేత్రాలు బలహీనంగా ఉంటే నల్లటి మచ్చలు కనిపిస్తాయో, అలాగే బలహీన నేత్రం అవగుణాల రూపి నల్లటి స్థితినే చూస్తుంది. బాప్‌దాదా బలహీన నేత్రాన్ని ఇవ్వలేదు. స్వయమే బలహీనంగా చేసుకున్నారు. వాస్తవానికి ఈ శక్తిశాలి యంత్రరూపి నేత్రం నడుస్తూ తిరుగుతూ స్వతహాగానే సదా ఆత్మిక రూపాన్నే చూస్తుంది. ఇది శరీరమా లేక ఆత్మయా అని శ్రమ చేయదు. ఇదా లేక అదా? అని అనుకోవటం కూడా ఇది కూడా బలహీన నేత్రానికి గుర్తు.ఎలా అయితే వైజ్ఞానికులు శక్తిశాలి అద్దాల ద్వారా అన్ని కీటాణువులను స్పష్టంగా చూస్తున్నారు మరియు ఆ కీటాణువులు వ్యాపించకుండా అక్కడే సమాప్తి చేసేస్తున్నారు అలాగే ఈ శక్తిశాలి దివ్యనేత్రం ద్వారా మాయ యొక్క అతి సూక్ష్మాతి సూక్ష్మ స్వరూపాన్ని స్పష్టంగా చూడగలుగుతారు మరియు ఏ మాయా జబ్బుని అయినా మొదటి నుండే తెలుసుకుని సమాప్తి చేసి నిరోగిగా ఉంటారు.

దివ్యనేత్రం అంటే ఇంత శక్తిశాలి. ఈ దివ్యనేత్రం దివ్య టీ.వి కూడా. ఈరోజుల్లో టీ.వి అందరికి ఇష్టమనిపిస్తుంది కదా! దీనిని టీ.వి. అనండి లేదా దూరదర్శిని అనండి, దీనిలో మీ స్వర్గం యొక్క అన్ని జన్మల యొక్క అంటే మీ 21 జన్మల యొక్క దివ్య సినిమాను చూడవచ్చు. మీ రాజ్యం యొక్క సుందర దృశ్యాలను చూడవచ్చు. ప్రతి జన్మ యొక్క ఆత్మ కథని చూడవచ్చు. మీ కిరీటం, సింహాసనం, రాజ్యభాగ్యాన్ని చూడవచ్చు. దానిని దివ్యదర్శిని అనండి లేదా దూరదర్శిని అనండి, దివ్యదర్శనం యొక్క నేత్రం శక్తిశాలి కదా! ఖాళీగా ఉన్నప్పుడు ఈ సినిమా చూడండి, ఈరోజుల్లో సినిమా డ్యాన్స్‌లు చూడకండి. అది చాలా ప్రమాదకరమైన డ్యాన్స్. ఫరిస్తాల నృత్యం, దేవతల నృత్యం చూడండి.స్మృతి అనే స్విచ్ మంచిగా ఉంది కదా! స్విచ్ మంచిగా లేకపోతే దృశ్యం కూడా ఏమీ కనిపించదు. ఈ నేత్రం ఎంత శ్రేష్ఠమైనదో అర్థమైందా? ఈ రోజుల్లో ఎక్కువగా ఏ వస్తువుని కనిపెడుతున్నా ఆ వస్తువు రకరకాల కార్యాలలో ఉపయోగపడేలా కనిపెట్టాలనే లక్ష్యం పెట్టుకుంటున్నారు అలాగే ఈ దివ్యనేత్రం కూడా అనేక కార్యాలను సిద్ధి చేసేది. బాప్‌దాదా పిల్లల బలహీనతలనే ఫిర్యాదు విని ఇదే చెప్తారు- దివ్యబుద్ధి, దివ్యనేత్రం


Created by Universal Document Converter

లభించింది వీటిని విధి పూర్వకంగా ఉపయోగించుకుంటూ ఉంటే ఇక ఆలోచించటానికి, చూడటానికి ఖాళీయే ఉండదు. ఇక ఇతర విషయాలు ఆలోచించరు, చూడరు, ఏ ఫిర్యాదు ఉండదు. సంపూర్ణం కాకుండా ఫిర్యాదులు చెప్పటమే ఇతర విషయాలు చూడడానికి, వినడానికి ఆధారం. వాటిని చూస్తూ, వింటూ దివ్యంగా ఆలోచించండి ఎందుకంటే ఎలా ఆలోచిస్తారో అలా చేస్తారు అందువలన ఈ రెండు దివ్యప్రాప్తులను సదా వెంట ఉంచుకోండి. సహజమే కదా! సమర్థులే కానీ ఎలా అవుతున్నారు? ఆదిలో చిన్న,చిన్న పిల్లలు అమాయకులుగా అయ్యి మాట్లాడుతూ ఉండేవారు. సమర్థులే కానీ అమాయకులుగా అయిపోతున్నారు. అమాయకులుగా అవ్వద్దు. సదా సమర్థంగా అవ్వండి మరియు ఇతరులను కూడా సమర్థంగా తయారుచేయండి. అర్థమైందా! మంచిది!

సదా దివ్యబుద్ధి మరియు దివ్యనేత్రాన్ని కార్యంలో ఉపయోగించే వారికి, సదా దివ్యబుద్ధి ద్వారా శ్రేష్ఠ మననంలో, దివ్యనేత్రం ద్వారా దివ్యదృశ్యం చూడటంలో నిమగ్నమై ఉండేవారికి, సదా మీ భవిష్య దేవతాస్వరూపాన్ని స్పష్టంగా అనుభవం చేసుకునేవారికి, సదా ఈరోజు మరియు రేపు ఇంత సమీపంగా అనుభవం చేసుకునేవారికి, ఇలా శక్తిశాలి దివ్యనేత్రం కలిగిన త్రినేత్రి, త్రికాలదర్శి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## విశ్వ సేవాధారి యొక్క సహజం సాధనం - మనసా సేవ ..... 28-1-85

విశ్వ కళ్యాణకారి, సదా పరోపకారి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈ రోజు సర్వశక్తివంతుడైన బాబా తన శక్తిసేన, పాండవ సేన, ఆత్మికసేనను చూస్తున్నారు. సేనలో మహావీరులు తమ ఆత్మిక శక్తితో ఎంతవరకు విజయీగా అయ్యారు అని. విశేషంగా మూడు శక్తులు చూస్తున్నారు. ప్రతి ఒక్క మహావీర్ ఆత్మ మనసాశక్తిని ఎంత వరకు స్వ పరివర్తనలో మరియు సేవలో ధారణ చేసారు అని. అలాగే వాచాశక్తి, కర్మణాశక్తి అంటే శ్రేష్ఠకర్మ యొక్క శక్తి ఎంత వరకు జమ చేసుకున్నారు? అని. విజయీ రత్నాలుగా అయ్యేటందుకు ఈ మూడు శక్తులు అవసరం. మూడు శక్తులలో ఒక శక్తి తక్కువైనా వర్తమాన ప్రాప్తి మరియు ప్రాలబ్ధం తక్కువ అయిపోతుంది. విజయీ రత్నాలు అంటే మూడు శక్తులతో సంపన్నులు. విశ్వసేవాధారి నుండి విశ్వరాజ్యాధికారి అవ్వటానికి ఈ మూడు శక్తుల సంపన్నత కావాలి. సేవాధారిగా అవ్వటం, విశ్వమహారాజుగా అవ్వటం లేదా సత్యయుగీ రాజుగా అవ్వటం దీనిలో కూడా తేడా ఉంటుంది. సేవాధారులు చాలామంది ఉంటారు కానీ విశ్వసేవాధారులు కొద్దిమందే ఉంటారు. సేవాధారులు అంటే మూడు శక్తులను నెంబర్‌వారీగా మరియు శక్తిననుసరించి ధారణ చేసేవారు మరియు విశ్వ సేవాధారులు అంటే మూడు శక్తులతో సంపన్నులుగా ఉండేవారు కనుక ఈరోజు బాబా ప్రతి ఒక్కరి మూడు శక్తుల యొక్క శాతం చూస్తున్నారు.

సర్వశ్రేష్ఠ మనసాశక్తి ద్వారా ఎదురుగా ఉన్న ఆత్మకి అయినా, సమీపంగా ఉన్న ఆత్మకైనా లేదా దూరంగా ఉన్న ఆత్మకైనా సెకనులో ప్రాప్తి యొక్క శక్తి ని అనుభూతి చేయిస్తారు. మనసాశక్తి మానసిక అలజడితో ఉన్న ఆత్మ స్థితిని కూడా అచంచలంగా చేస్తుంది. మనసాశక్తి అంటే శుభ

Created by Universal Document Converter

భావన, శ్రేష్ట కామన ఈ శ్రేష్ట భావన ద్వారా సంశయబుద్ధి ఆత్మను కూడా భావనాత్మక బుద్ధి కలిగిన ఆత్మగా తయారు చేస్తుంది. ఈ శ్రేష్ట శుభభావన ద్వారా ఆత్మ యొక్క వ్యర్థభావనను సమాప్తి చేసి సమర్థభావాన్ని తయారుచేస్తుంది. శ్రేష్ట భావన ద్వారా ఆత్మ యొక్క స్వభావాన్ని కూడా పరివర్తన చేస్తుంది. శ్రేష్ట భావనాశక్తి ద్వారా ఆత్మ యొక్క భావనకు ఫలాన్ని అనుభవం చేయిస్తుంది. శ్రేష్ట భావన ద్వారా భగవంతునికి సమీపంగా తీసుకువస్తుంది. శ్రేష్టభావన ఆత్మ యొక్క భాగ్యరేఖను పరివర్తన చేసేస్తుంది. శ్రేష్ట భావన ధైర్యహీన ఆత్మను ధైర్యవంతులుగా చేస్తుంది. ఈ శ్రేష్ట భావన అనే విధితో మనసాసేవ ఏ ఆత్మకైనా చేయవచ్చు. మనసాసేవ వర్తమాన సమయంలో చాలా అవసరం. ఎవరి మనస్సు అంటే సంకల్పం సర్వాత్మల పట్ల శ్రేష్టంగా, నిస్వార్థంగా ఉంటుందో వారే మనసాసేవ చేయగలరు. సదా పరోపకారి భావన ఉండాలి. అపకారికి కూడా ఉపకారం చేసే శ్రేష్టశక్తి ఉండాలి. సదా దాత స్థితి యొక్క భావన ఉండాలి. సదా స్వపరివర్తన, స్వయం యొక్క శ్రేష్ట కర్మ ద్వారా ఇతరులకి శ్రేష్ట కర్మ యొక్క ప్రేరణ ఇచ్చేవారిగా ఉండాలి. వీరు చేస్తే నేను చేస్తాను, వీరు కొంచెం చేస్తే నేను కొంచెం చేస్తాను, వీరు కూడా కొంచెం చేయాలి అనే భావనకి అతీతంగా ఉండాలి. నేను చేస్తాను, తప్పకుండా చేస్తాను అనాలి. బలహీనంగా ఉండి ఎవరైనా చేయలేకపోతున్నా వారిపై కూడా దయాభావన, సహయోగం యొక్క భావన, ధైర్యాన్ని పెంచే భావన ఉండాలి. వీరినే మనసాసేవాధారి అంటారు. మనసాసేవ ఒకే స్థానంలో ఉంటూ నలువైపుల చేయవచ్చు. వాచా మరియు కర్మణా సేవ చేయాలంటే బయటికి వెళ్ళాలి. మనసాసేవ ఎక్కడ కూర్చుని అయినా చేయవచ్చు.

మనసా సేవ - ఆత్మిక వైర్‌లెస్ సెట్. దీని ద్వారా దూర సంబంధంలో ఉన్నవారిని సమీపంగా తీసుకురావచ్చు. దూరంగా ఉన్నా ఏ ఆత్మనైనా బాబా వారిగా అయ్యే ఉత్సాహ, ఉల్లాసాలు ఇచ్చే సందేశం ఇవ్వగలరు దీని ద్వారా ఆ ఆత్మ నన్నేదో మహాశక్తి పిలుస్తుంది, ఏవో అమూల్య ప్రేరణలు నన్ను ప్రేరేపిస్తున్నాయి అని అనుభవం చేసుకుంటుంది. ఎలా అయితే కొంతమందిని ఎదురుగా తీసుకువచ్చి సందేశం ఇచ్చి ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకువస్తున్నారో అలాగే మనసా శక్తి ద్వారా కూడా ఆ ఆత్మ ఎవరో సన్ముఖంగా వచ్చి మాట్లాడుతున్నట్లుగా అనుభవం చేసుకుంటుంది. దూరంగా ఉన్నా కూడా సన్ముఖంగా అనుభవం చేసుకుంటుంది. విశ్వసేవాధారి అయ్యేటందుకు సహజసాధనమే మనసాసేవ. వైజ్ఞానికులు ఈ సాకారసృష్టికి, భూమికి అతీతంగా అంతరిక్షంలోకి వెళ్ళి తమ కార్యం శక్తిశాలిగా చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు, స్థూలం నుండి సూక్ష్మంగా వెళ్తున్నారు. ఎందుకు? సూక్ష్మం శక్తిశాలిగా ఉంటుంది. మనసాశక్తి కూడా అంతర్ముఖీ నౌక దీని ద్వారా ఎక్కడికి కావాలంటే అక్కడికి, ఎంత త్వరగా కావాలంటే అంత త్వరగా చేరుకోవచ్చు. ఎలా అయితే వైజ్ఞానికులు భూఆకర్షణకి అతీతంగా వెళ్తూ తేలికగా అయిపోతున్నారో అలాగే మనసాశక్తిశాలి ఆత్మ కూడా స్వతహాగానే డబల్‌లైట్ స్వరూపాన్ని అనుభవం చేసుకుంటుంది. అంతరిక్ష నౌకలో ఉన్నవారు బాగా పైన ఉన్న కారణంగా భూమిపై ఎక్కడ చిత్రాలున్నా అవి తీస్తున్నారు అలాగే శాంతిశక్తి యొక్క అంతర్ముఖి నౌకద్వారా, మనసాశక్తి ద్వారా ఏ ఆత్మనైనా చరిత్రవంతులుగా, శ్రేష్టాత్మగా అయ్యేటందుకు ప్రేరణ ఇవ్వగలరు. వైజ్ఞానికులు ప్రతి వస్తువుపై సమయం మరియు ధనం ఎక్కువ ఉపయోగిస్తున్నారు కానీ మీరు ఖర్చు లేకుండా కొద్ది సమయంలో చాలా సేవ చేస్తున్నారు. ఈ రోజుల్లో అక్కడక్కడ ఎగిరే పళ్ళాలు (ఫ్లైయింగ్ సాసర్స్)


Created by Universal Document Converter

చూస్తున్నారు కదా! సమాచారం వింటున్నారు కదా! అవి కేవలం లైట్‌గానే కనిపిస్తాయి అలాగే ముందు ముందు మీ మనసా సేవాధారి ఆత్మలను కూడా ఏదో లైట్ అంటే బిందువు వచ్చింది, విచిత్ర అనుభవం చేయించి వెళ్ళింది అని అనుభవం చేసుకుంటారు. వీరు ఎవరు? ఎక్కడ నుండి వచ్చారు? ఏమి ఇచ్చి వెళ్ళారు? ఈ చర్చ పెరుగుతుంది. ఎలా అయితే ఆకాశ నక్షత్రాలపై అందరి ధ్యాస వెళ్తుందో, అలాగే భూమి యొక్క సితారలను, దివ్యజ్యోతిని నలువైపుల అనుభవం చేసుకుంటారు. మనసా సేవాధారులకు ఇటువంటి శక్తి ఉంటుంది. అర్థమైందా? మహానత చాలా ఉంది కానీ ఈ రోజు ఇంత వరకే వినిపిస్తున్నాను. ఇప్పుడు మనసాసేవను తీవ్రం చేయండి. అప్పుడే 9 లక్షలు తయారౌతారు. ఇప్పుడు గోల్డెన్ జూబ్లీ వరకు ఎంత సంఖ్య తయారయ్యింది? సత్యయుగీ వజ్రతుల్య జూబ్లీకి 9 లక్షలు కావాలి కదా? లేకపోతే విశ్వ మహారాజు ఎవరిపై రాజ్యం చేస్తారు? 9 లక్షల సితారలు అని మహిమ ఉంది కదా! ఆత్మను సితారగా అనుభవం చేసుకున్నారు కనుకనే 9 లక్షల సితారలు అని మహిమ ఉంది అందువలన సితారల యొక్క అనుభవం చేయించండి.మంచిది. నలువైపుల నుండి వచ్చిన పిల్లలందరు మధువన నివాసి అయిన దానికి శుభాకాంక్షలు మరియు కలయిక మేళా యొక్క శుభాకాంక్షలు. ఈ అవినాశి అనుభవం యొక్క శుభాకాంక్షలు సదా వెంట ఉంచుకోండి. అర్థమైందా!

సదా మహావీర్ అయ్యి మనసాశక్తి యొక్క మహానత ద్వారా శ్రేష్ఠ సేవ చేసేవారికి, సదా శ్రేష్ఠ భావన మరియు శ్రేష్ఠ కామన అనే విధి ద్వారా సేవ యొక్క సిద్ధి పొందేవారికి, తమ ఉన్నత స్థితి ద్వారా నలువైపుల ఉన్న ఆత్మలకు శ్రేష్ఠ ప్రేరణ ఇచ్చే విశ్వ సేవాధారులకు, సదా తమ శుభ భావన ద్వారా ఇతరాత్మలకు భావన యొక్క ఫలం ఇచ్చేవారికి, ఇలా విశ్వ కళ్యాణకారి, పరోపకారి, విశ్వసేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మాయని మరియు ప్రకృతిని జయించినవారే స్వరాజ్యాధికారి ..... 30-1-85

మాయ మరియు ప్రకృతిజీత్‌గా చేసేటటువంటి బాబా తన యొక్క స్నేహి, గారాభమైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు నలువైపుల ఉన్న రాజ్యాధికారి పిల్లల యొక్క రాజ్య సభను చూస్తున్నారు. ప్రియమైన, స్నేహి, బేహద్ సేవాధారి అనన్య పిల్లలు నలువైపుల ఉన్నారు. ఈవిధమైన పిల్లలు ఇప్పుడు కూడా స్వరాజ్యాధికారి సభలో ఉన్నారు. బాప్‌దాదా ఆవిధమైన యోగ్య పిల్లలను, సదా యోగి పిల్లలను, చాలా నిర్మాణ భావంతో, ఉన్నత స్వమానతో ఉండే పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. స్వ రాజ్యసభ కల్పమంతటిలో అలౌకికమైనది మరియు అన్ని సభల కంటే అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ప్రతి ఒక్క స్వరాజ్యాధికారి విశ్వ రాజ్యానికి పునాది మరియు క్రొత్త విశ్వ నిర్మాతలు. ప్రతి ఒక్క స్వరాజ్యాధికారి ఆత్మ మెరుస్తూ ఉండే దివ్య తిలకధారులు, సర్వ విశేషతలతో మెరుస్తూ అమూల్యమణులతో అలంకరింపబడిన కిరీటధారులు. సర్వ దివ్యగుణాల మాలను ధారణ చేసి సంపూర్ణ పవిత్రత అనే ప్రకాశ కిరీటంతో శ్రేష్ఠ స్థితి అనే స్వ సింహాసనంపై ఉపస్థితులై ఉన్నారు.


Created by Universal Document Converter

ఇలా అలంకరింపబడి ఉన్న రాజ్యాధికారి సభలో ఉపస్థితులై ఉన్నారు.ఇటువంటి రాజ్యసభ బాప్‌దాదా ఎదురుగా ఉంది. ప్రతి ఒక్క స్వరాజ్యాధికారి ముందు ఎంత మంది దాస, దాసీలుఉన్నారు? ప్రకృతిని మరియు వికారాలను జయిస్తున్నారు. వికారాలు కూడా ఐదు మరియు ప్రకృతి తత్వాలు కూడా ఐదు. ప్రకృతి కూడా దాసిగా అయిపోయింది కదా? శత్రువులు సేవాధారీలుగా అయిపోయాయి. ఇలా ఆత్మిక నషాలో ఉండేవారు వికారాలను కూడా పరివర్తన చేసుకుంటున్నారు. కామ వికారాన్ని శుభకామన మరియు శ్రేష్టకామన అనే స్వరూపంలోకి మార్చుకుని సేవలో ఉపయోగించుకుంటున్నారు. ఇలా శత్రువులను కూడా సేవాధారులుగా చేసుకునేవారు ప్రకృతి యొక్క ఏ తత్వానికి వశీభూతం అవ్వరు కానీ ప్రతి తత్వాన్ని తమోగుణి నుండి సత్వప్రధానంలోకి మారుస్తారు. కలియుగంలో ఈ తత్వాలు దు:ఖం మరియు మోసం చేస్తాయి. సంగమయుగంలో పరివర్తన అయిపోతాయి. రూపాన్ని మార్చుకుంటాయి. సత్యయుగంలో ఈ పంచతత్వాలు దేవతలకు సుఖసాధనంగా అవుతాయి. ఈ సూర్యుడు మీకు భోజనం తయారుచేస్తాడు అంటే బండారీ తయారైపోయింది కదా? ఈ గాలి మీకు స్వతహాగా విసనకర్రగా అవుతుంది. మీ మనోరంజన సాధనంగా అవుతుంది. గాలి వేస్తుంది దానితో వృక్షాలు కదులుతాయి మరియు ఆ కొమ్మలు కదలిక ద్వారా రకరకాలైన పాటలు స్వతహాగానే వినిపిస్తాయి అంటే మనోరంజన సాధనం అయ్యింది కదా! ఈ ఆకాశం మీ కొరకు రాజమార్గంగాఅయిపోతుంది. విమానాలు ఎక్కడ నడిపిస్తారు? ఈ ఆకాశమే మీకు మార్గంగా అయిపోతుంది. ఇంత పెద్ద హైవే ఎక్కడైనా ఉంటుందా? విదేశంలో ఉందా? ఎన్ని మైళ్ళతో హైవే తయారుచేసినా కానీ ఆకాశమార్గం కంటే చిన్నదే కదా? ఇంత పెద్ద మార్గం ఏదైనా ఉందా? అమెరికాలో ఉందా? మరియు ప్రమాదం జరగనటువంటి మార్గం ఎక్కడైనా ఉంటుందా? సత్యయుగంలో ఐదు సంవత్సరాల పిల్లలు విమానాలు నడిపించినా పడిపోరు. అర్ధమైందా! అక్కడి నీరు సుగంధద్రవ్యాలతో, పర్వతాలపై నుండి వస్తుంది కనుక ఇక్కడి నీటి కంటే పవిత్రంగా ఉంటుంది అలాగే సుగంధ ద్రవ్యాలతో ఉన్న కారణంగా నీరు సువాసనగా కూడా ఉంటుంది. ఎలా అయితే ఇక్కడ పాలు శక్తినిస్తాయో అలాగే అక్కడ నీరే శక్తిశాలిగా, స్వచ్ఛంగా ఉంటుంది. అందువలనే స్వర్గంలో పాలనదులు ప్రవహిస్తాయి అని అంటారు. అందరు ఇప్పుడే సంతోషపడిపోతున్నారు కదా! అలాగే ఈ భూమి ఎలాంటి శ్రేష్ట ఫలాన్ని ఇస్తుందంటే మీరు ఏవిధమైన రుచి కావాలనుకుంటే ఆ రుచితో నిండిన ఫలం మీ ముందు హాజరైపోతుంది. అక్కడ ఉప్పు, పంచదార ఉండవు. ఇప్పుడు మీరు పులుపు కోసం టమోటా వాడుతున్నారు కదా! అక్కడైతే అన్నీ తయారైపోయి ఉంటాయి. అక్కడ మీకు ఏ రుచి కావాలంటే ఆ రుచితో నిండిన ఫలం ఉంటుంది. రసం వేయగానే ఆ రుచి వచ్చేస్తుంది.కేవలం నిమిత్తమాత్రంగా కొద్దిగా చేయి వేయవలసి ఉంటుంది అంతే. అలాగే భూమి 1. శ్రేష్ట ఫలంగా శ్రేష్ట అన్నాన్ని ఇచ్చే సేవ చేస్తుంది. 2. స్వతహాగానే సుందర దృశ్యాలు కనిపిస్తాయి. పర్వతాలు కూడా ఉంటాయి. సాధారణమైన పర్వతాలు కాదు, స్వతహాగా అందంతో నిండిన రకరకాల పర్వతాలు ఉంటాయి. కొన్ని పక్షుల రూపంలో, కొన్ని పుష్పాల రూపంలో ఉంటాయి. ఇలా స్వతహా అందం ఉంటుంది. ఇలా పంచతత్వాలు కూడా సేవాధారులుగా అయిపోతాయి కానీ ఎవరికి సేవాధారిగా అవుతాయి? స్వరాజ్యాధికారి ఆత్మలకు సేవాధారి అవుతాయి కనుక పంచ వికారాలు ఇప్పుడు శత్రువుల నుండి సేవాధారి అయ్యాయా? అని స్వయాన్ని చూసుకోండి. అప్పుడే స్వరాజ్యాధికారి అని అంటారు.


Created by Universal Document Converter

క్రోధాగ్ని యోగాగ్నిగా మారిపోతుంది. అలాగే లోభ వికారం, లోభం అంటే కోరిక. హద్దు యొక్క కోరికకు బదులు నేను సదా ప్రతి సంకల్పం ద్వారా, మాట ద్వారా, కర్మ ద్వారా నిస్వార్థ బేహద్ సేవాధారి అవ్వాలి అనే శుభకోరిక వస్తుంది. నేను బాబా సమానంగా అవ్వాలి ఈ శుభకోరిక పెట్టుకోవటం అంటే లోభం యొక్క రూపాన్ని పరివర్తన చేసుకున్నట్లు. వికారాలను శత్రువులకు బదులుగా సేవా కార్యంలో ఉపయోగించుకోండి. అలాగే అందరికీ మోహం కూడా చాలా ఉంటుంది కదా? బాప్‌దాదాపై కూడా మోహం ఉంది కదా? ఒక్క సెకను కూడా దూరంగా ఉండలేకపోతున్నారు. ఇది కూడా మోహం అయ్యింది కదా! కానీ ఈ మోహం సేవ చేయిస్తుంది. ఎవరు మీ నయనాలలో చూసినా మీ నయనాలలో నిండి ఉన్న బాబాను చూస్తారు. నోటితో ఏది మాట్లాడినా బాబా యొక్క అమూల్యమాటలు వింటారు. అంటే మోహ వికారాన్ని కూడా సేవలో ఉపయోగించారు కదా!మారిపోయింది కదా! అలాగే అహంకారం, దేహాభిమాని నుండి ఆత్మాభిమాని అవుతున్నారు. నేను ఆత్మను, విశేషాత్మగా అయ్యాను, ఇది శుద్ధ అహంకారం. పదమాపద భాగ్యశాలి ఆత్మగా అయ్యాను. నిశ్చింత చక్రవర్తిగా అయ్యాను అనే ఈ శుద్ధ అహంకారం అంటే ఈశ్వరీయ నషా సేవకి నిమిత్తంగా అవుతుంది. ఇలా పంచవికారాలు పరివర్తన అయ్యి సేవాసాధనంగా అయ్యాయంటే శత్రువుల నుండి సేవాధారులు అయ్యాయి కదా! కనుక ప్రకృతిజీత్‌గా, మాయాజీత్‌గా ఎంత వరకు అయ్యాను? అని పరిశీలించుకోండి. మొదట దాస,దాసీలు తయారయినప్పుడే రాజుగా అవుతారు.దాసీలకు ఆధీనం అయ్యేవారు రాజ్యాధికారిగా ఎలా అవుతారు?

ఈరోజు భారతవాసీయుల మేళా ప్రోగ్రామ్ ప్రకారం చివరి రోజు. మేళా యొక్క అంతిమ రోజు. ఈరోజుకి గొప్పతనం ఉంటుంది.స్థూల మేళాలలో కూడా అంతిమ రోజున తమలో ఉన్న పాపాన్ని భస్మం చేసుకుని సమాప్తి చేసుకుని వెళ్తారు కనుక మీరు ఈ అంతిమ రోజున సదాకాలికంగా పంచ వికారాలను సమాప్తి చేసుకునే సంకల్పం చేయాలి.అందరు పరివర్తన చేసుకునే ధృడసంకల్పం చేసారా? వదలటం కాదు పరివర్తన అవ్వాలి. శత్రువులు మీ సేవాధారులుగా అయిపోతే శత్రువులు ఇష్టమనిపిస్తారా లేక సేవాధారులు ఇష్టమనిపిస్తారా? ఈరోజు పరిశీలించుకోండి మరియు పరివర్తన చేసుకోండి అప్పుడే కలయిక మేళాకు గొప్పతనం ఉంటుంది. ఏమి చేయాలో అర్థమైందా? నాలుగు మంచిగా ఉన్నాయి ఒకటి లోపంగా ఉన్నా పర్వాలేదు అని అనుకోకండి. కానీ ఆ ఒకటి మిగిలిన నాల్గింటిని తిరిగి తీసుకువస్తుంది వీటికి కూడా పరస్పరం ఐక్యత ఉంటుంది అందువలనే రావణునికి పది తలలు ప్రక్క ప్రక్కనే చూపించారు కలిసే చూపించారు.దశరా జరుపుకుని వెళ్ళాలి. ప్రకృతిజీత్ మరియు వికారాల జీత్ 10 అయ్యాయి కదా! కనుక విజయీ దశమి జరుపుకుని వెళ్ళాలి. సమాప్తి చేసేసి, అంతించేసి బూడిద కూడా వెంట తీసుకువెళ్ళకూడదు.బూడిద తీసుకువెళ్ళినా మరలా వచ్చేస్తాయి. భూతాలుగా అయ్యి వస్తాయి కనుక దానిని కూడా జ్ఞానసాగరంలో కలిపేసి వెళ్ళాలి. మంచిది.

ఈ విధంగా సదా స్వరాజ్యాధికారి పిల్లలకు, అలౌకిక తిలకధారులకు, కిరీటధారులకు, ప్రకృతిని దాసీగా చేసుకునేవారికి, పంచ శత్రువులను సేవాధారిగా చేసుకునేవారికి, సదా నిశ్చింత చక్రవర్తి యొక్క ఆత్మిక నషాలో ఉండేవారికి, బాబా సమానంగా సదా విజయీగా ఉండే పిల్లలకు, బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# శివబాబా యొక్క అవతరణ జయంతి మరియు అవతరిత పిల్లల జయంతి యొక్క శుభాకాంక్షలు...16-2-85

భోళానాధుడు, అమరనాధుడు అయిన శివబాబా తన భాగ్యవంతమైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు భోళానాధుడు (అమాయకుడు) భోళా బండారి అయిన బాబా తన అతి స్నేహి, సదా సహయోగి, సహజయోగి, సర్వఖజానాలకు యజమాని అయిన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఇప్పుడు కూడా యజమానులు మరియు భవిష్యత్తులో కూడా యజమానులు. ఇప్పుడు విశ్వ రచయిత బాబా పిల్లల నుండి యజమానులుగా అవుతున్నారు మరియు భవిష్యత్తులో విశ్వానికి యజమానులుగా అవుతారు. బాప్‌దాదా ఇలా తన యజమాని పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఇలా పిల్లల నుండి యజమానిగా అయ్యే అలౌకిక నషా, అలౌకిక సంతోషం ఉండాలి. ఇలా సదా అదృష్టవతమైన మరియు సదా సంపన్న శ్రేష్టాత్మలు కదా? ఈ రోజు పిల్లలందరు బాబా అవతరణ యొక్క జయంతి (పుట్టినరోజు) జరుపుకోవటానికి ఉత్సాహ, ఉల్లాసాలలో సంతోషంతో ఉన్నారు. బాబా జయంతియే పిల్లల జయంతి అని బాప్‌దాదా చెప్తున్నారు. ఇది అద్భుతమైన జయంతి. ఇలా తండ్రి మరియు పిల్లల జయంతి ఒక్కరోజే ఎక్కడ ఉండదు. ఉంటుందా? ఒకే రోజు తండ్రి మరియు పిల్లలు జన్మించారు అని ఎక్కడైనా విన్నారా? ఇదే అలౌకిక జయంతి. ఏ ఘడియలో బ్రహ్మాబాబాలో శివబాబా అవతరించారో ఆ రోజు ఆ ఘడియలోనే బ్రహ్మాబాబా కూడా అలౌకిక జన్మ తీసుకున్నారు అంటే ఇద్దరు కలిసే జన్మించారు కదా! మరియు బ్రహ్మాబాబాతో పాటు అనన్య పిల్లల జన్మ కూడా జరిగింది. దివ్య జన్మ యొక్క తిథి, వేళ, రేఖ బ్రహ్మాబాబాది మరియు శివబాబా అవతరణ సమయం ఒక్కటే అయిన కారణంగా శివబాబా మరియు బ్రహ్మాబాబా అంటే పరమాత్మ మరియు మహాన్ ఆత్మ అయినప్పటికి బ్రహ్మాబాబాని శివబాబా తన సమానంగా చేసారు. సమానత వలనే కంబైండ్‌రూపంగా అయ్యారు. బాప్‌దాదాలిద్దరు కలిసే మాట్లాడుతారు. వేర్వేరుగా కాదు. అలాగే అనన్య బ్రాహ్మణాత్మలు కూడా బాప్‌దాదాతో పాటు వెనువెంట బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారుల రూపంలో అవతరించారు. కనుక బ్రహ్మా మరియు కుమారులు, కుమారీలు అంటే ఇది కూడా బాబా మరియు పిల్లల కంబైండ్ స్మృతి యొక్క పేరు. బాప్‌దాదా పిల్లలందరి బ్రాహ్మణజీవితం యొక్క అవతరణ జయంతి జరపటానికి వచ్చారు. మీరందరు కూడా అవతరిత ఆత్మలు కదా! అవతారం అంటే నేను దివ్య జన్మ కలిగిన బ్రాహ్మణాత్మను అనే శ్రేష్టస్మృతిలో ఉండటం అంటే క్రొత్తజన్మ అయ్యింది కదా! ఉన్నత స్మృతితో ఈ సాకార శరీరంలో అవతరించారు. విశ్వకళ్యాణకార్యానికి నిమిత్తం అయ్యారు. కనుక అవతరణ అయ్యింది కదా! ఎలా అయితే బాబా అవతరించారో అలాగే మీరందరు విశ్వపరివర్తన కోసం అవతరించారు. పరివర్తన అవ్వటమే అవతరించటం. ఇది అవతరిత ఆత్మల సభ. బాబాతో పాటు బ్రాహ్మణపిల్లలైన మీ యొక్క అలౌకిక పుట్టినరోజు. బాబా పిల్లల పుట్టినరోజు జరుపుతారు మరియు పిల్లలు బాబా పుట్టినరోజు జరుపుతారు అందరు కలిసి ఒకరి పుట్టినరోజు ఒకరు జరుపుకుంటున్నారు. భక్తులు కేవలం స్మృతిచిహ్నంగా జరుపుకుంటారు కానీ మీరు బాబా సమ్ముఖంగా మరియు బాబాతో కలిసి జరుపుకుంటున్నారు. ఇటువంటి శ్రేష్ఠ భాగ్యం కల్పకల్పం యొక్క భాగ్యరేఖను అవినాశీగా


Created by Universal Document Converter

గీసేసింది. మాకు భగవంతుడితో కలిసి ఉండే భాగ్యం ఉంది అని సదా స్మృతి ఉంచుకోండి. డైరెక్ట్ భాగ్యవిధాతతో భాగ్యం పొందే పాత్ర లభించింది. ఇలా డబుల్ హీరో అంటే హీరో పాత్రధారులు మరియు వజ్రతుల్యజీవితం కలిగినవారు. అంటే డబుల్‌హీరో అయిపోయారు కదా! విశ్వంలో అందరి దృష్టి హీరో పాత్రధారులైన మీపైనే ఉంది. భాగ్యవాన్ ఆత్మలైన మిమ్మల్ని అంతిమజన్మలో కూడా అంటే కల్పం యొక్క అంతిమసమయంలో కూడా ఎంతో స్మృతి చేస్తున్నారు మరియు స్మృతిచిహ్నా రూపంలో కూడా తయారుచేసారు. బాబా యొక్క మరియు బ్రాహ్మణుల మాట స్మృతిచిహ్నా రూపంలో శాస్త్రంగా తయారైపోయింది. ఇప్పుడు కూడా అందరు రెండు మాటలు అయినా వినటానికి దాహంతో ఉంటున్నారు. రెండు మాటలు వింటే చాలు సుఖ,శాంతులను అనుభవం చేసుకుంటున్నారు.

భాగ్యవంతులైన మీ యొక్క శ్రేష్ఠకర్మ చరిత్రరూపంలో ఇప్పటి వరకు మహిమ చేయబడుతుంది. భాగ్యవంతులైన మీ శ్రేష్ఠభావన, శ్రేష్ఠ కామన, శ్రేష్ఠ సంకల్పం ఆశీర్వాదాల రూపంలో మహిమ చేయబడుతుంది. ఏ దేవత దగ్గరకైనా ఆశీర్వాదాలు అడగటానికే వెళ్తారు. శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలైన మీ యొక్క శ్రేష్ఠ స్మృతి స్మరణ రూపంలో ఇప్పుడు కూడా స్మృతిచిహ్నాంగా నడుస్తుంది. స్మరణకి ఎంత మహిమ చేస్తారు? పేరుని స్మరిస్తారు లేదా మాల రూపంలో స్మరిస్తారు. స్మృతికి స్మృతిచిహ్నాం స్మరణరూపంలో నడుస్తుంది.ఇంత భాగ్యవంతులుగా ఎలా అయ్యారు? ఎందుకంటే భాగ్యవిధాతతో కలిసి ఉన్నారు కనుక భాగ్యవంతులుగా అయ్యారు. కనుక ఎంత భాగ్యవంతమైన దివ్య జన్మయో అర్థమైందా? స్వయంగా భగవంతుడు భాగ్యవాన్ పిల్లలకు దివ్యజన్మ యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. సదా శుభాకాంక్షలే శుభాకాంక్షలు. ఇవి కేవలం ఒక రోజు యొక్క శుభాకాంక్షలు కాదు. ఈ భాగ్యవాన్ జన్మ ప్రతి సెకను, ప్రతి సమయం శుభాకాంక్షలతో నిండి ఉంటుంది. మీ శ్రేష్ఠ జన్మను తెలుసుకుంటున్నారు కదా? ప్రతి శ్వాసలో సంతోషం యొక్క పాట పాడుతున్నారు. శ్వాస నడవకపోయినా కానీ సంతోషం యొక్క పాట అయితే నడుస్తుంది కదా! పాట వినిపిస్తుందా! ఈ స్వతహ సిద్ధమైన పాట ఎంతో శ్రేష్ఠమైనది. ఈ దివ్య జన్మ యొక్క ఈ సంతోషకరమైన పాట అంటే శ్వాసయే దివ్య జన్మ యొక్క శ్రేష్ఠ బహుమతి. బ్రాహ్మణజన్మ లభించగానే ఈ సంతోషం యొక్క పాట బహుమతిగా లభించింది కదా? పాటలో కూడా వ్రేళ్ళు పైకి, క్రిందకి కదుపుతూ ఉంటారు కదా? శ్వాస కూడా పైకి, క్రిందకి అవుతూ ఉంటుంది. శ్వాస పీల్చుకోవటం అంటే పాట పాడటం. శ్వాస బంద్ అవ్వటం అంటే పాట కూడా బంద్ అవ్వటం. అందరికి సంతోషం యొక్క పాట మంచిగా పాడటం వస్తుందా? డబుల్ విదేశీయులు ఏమని భావిస్తున్నారు? భోళా బండారి బాబా నుండి అన్ని ఖజానాలు తీసుకుని స్వయం యొక్క ఖజానాను నిండుగా చేసుకున్నారు కదా? దీని ద్వారా 21 జన్మలకు నిండుగా ఉంటుంది. నింపుకునే శ్రమ చేయాల్సిన అవసరం ఉండదు. విశ్రాంతిగా ప్రాప్తి లభిస్తుంది. ఇప్పటి పురుషార్థం 21 జన్మల ప్రాప్తిని ఇస్తుంది. 21 జన్మలు సదా సంపన్న స్వరూపంలో ఉంటారు కనుక ఏమి పురుషార్థం చేసారు? శ్రమ అనిపిస్తుందా? పురుషార్థి అంటే స్వయాన్ని ఈ రథంలో విరాజమానమై ఉన్న పురుషునిగా అంటే ఆత్మగా భావించండి దీనినే పురుషార్థం అంటారు. ఈ పురుషార్థం చేసారు కదా! ఈ పురుషార్థానికి ఫలస్వరూపంగా 21 జన్మలు సంతోషంలో మరియు ఆనందంలో ఉంటారు. ఇప్పుడు సంగమయుగం కూడా ఆనందాల యుగం. అయోమయయ్యే యుగం కాదు, ఆనందాల


Created by Universal Document Converter

యుగం. ఏ విషయంలోనైనా అయోమయం అవుతున్నారు అంటే సంగమయుగం నుండి పాదం కొద్దిగా కలియుగం వైపు వెళ్ళినట్లే. సంకల్పం మరియు బుద్ధిరూపి పాదం సంగమయుగంలో ఉంటే సదా ఆనందంలో ఉంటారు. సంగమయుగం అంటే ఇద్దరి కలయిక జరుపుకునే యుగం. బాబా మరియు పిల్లల కలయిక జరుపుకునే యుగం సంగమయుగం. ఎక్కడ కలయిక ఉంటుందో అక్కడ ఆనందం ఉంటుంది. కనుక ఇది ఆనందం జరుపుకునే జన్మ కదా? అయోమయం అయ్యే గుర్తులే ఉండవు. ఈ ఆనందాల సమయంలో ఎక్కువగా ఆత్మిక ఆనందంలో ఉండండి. డబుల్ విదేశీయులు డబుల్ ఆనందంలో ఉండేవారు కదా? ఇలా ఆనందాల జన్మ యొక్క శుభాకాంక్షలు. అయోమయం అవ్వటానికి విశ్వంలో అనేకాత్మలు ఉన్నారు. మీరు అవ్వకండి.వారు మొదటి నుండే చాలా మంది ఉన్నారు కానీ ఆనందం పొందే మీరు కొద్దిమందే ఉన్నారు. మీ ఈ శ్రేష్ఠ జయంతిని అర్థం చేసుకున్నారా? ఈరోజుల్లో జ్యోతిష్యులు రోజు, తిథి మరియు వేళ ఆధారంగా భాగ్యం గురించి చెప్తారు. మీ అందరి వేళ ఏమిటి? తిథి ఏమిటి? బాబాతో పాటూ బ్రాహ్మణుల జన్మ కూడా జరిగింది కదా! కనుక భగవంతుని తిథియే మీ తిథి. భగవంతుని అవతరణ అంటే భగవంతుని దివ్య జన్మ వేళయే మీ అందరి వేళ అయ్యింది. ఎంత ఉన్నత వేళ! ఎంత ఉన్నతరేఖ! దీనినే దశ అని అంటారు. మనస్సులో బాబాతో పాటూ మేము జన్మించాము అనే ఉత్సాహ, ఉల్లాసాలు ఉండాలి. బ్రహ్మ కూడా బ్రాహ్మణులు లేకుండా ఏమీ చేయలేరు. శివబాబా కూడా బ్రహ్మ లేకుండా ఏమీ చేయలేరు. కనుక వెనువెంటే ఉన్నారు కదా? కనుక జన్మతిథి, జన్మ వేళ యొక్క మహత్వాన్ని స్మృతి ఉంచుకోండి. ఏ తిథిలో భగవంతుడు భూమిపైకి వచ్చారో ఆ తిథిలోనే మన ఆత్మ కూడా అవతరించింది. బ్రహ్మ - బ్రాహ్మణులు ఇలా పేరు, రాశి కూడా చూడండి, బ్రహ్మాకుమారులు మరియు బ్రహ్మాకుమారీలు ఇలా మీ పేరు మరియు రాశికూడా శ్రేష్ఠమైనది కదా! ఇలా శ్రేష్ఠజన్మ యొక్క జీవితం కలిగిన పిల్లలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బాబా ఓహో! పిల్లలు అంటున్నారు. ఓహో! బాబా అని పిల్లలు అంటున్నారు. ఇటువంటి పిల్లలు ఏ తండ్రికి లభించరు. ఈ స్మృతి దినోత్సవం యొక్క విశేష బహుమతిగా బాప్‌దాదా స్నేహి పిల్లలందరికీ రెండు స్వర్ణిమ మాటలు చెప్తున్నారు. 1. సదా స్వయాన్ని బాబాకి కంటి రత్నాలుగా భావించండి. కంటిరత్నాలు అంటే సదా నయనాలలో ఇమిడి ఉండేవారు. నయనాలలో బిందువే ఇమిడి ఉంటుంది. నయనాలలో బిందువే అద్భుతం. కంటి రత్నాలు అంటే నయనాలలో బిందు బాబాని ఇముడ్చుకున్నవారు. స్నేహంలో ఇమిడి ఉండేవారు కనుక ఒకటి - నేను బాబా యొక్క కంటి రత్నాన్ని ఈ స్వర్ణిమ మాట స్మృతి ఉంచుకోవాలి.రెండు - సదా బాబా "తోడు మరియు చేయి" నా పై ఉంది. తోడు మరియు చేయి. సదా ఆశీర్వాదాల చేయి, సహయోగం యొక్క తోడు. వెంట ఉండటం అంటే చేయి పెట్టటమని కాదు. సదా మనపై చేయి ఉండనే ఉంది. కనుక రెండవ స్వర్ణిమ మాట - సదా తోడు మరియు సదా చేయి. ఇది ఈరోజు దివ్య జన్మ యొక్క బహుమతి. మంచిది.

నలువైపుల ఉన్న శ్రేష్ఠ భాగ్యవంతులైన పిల్లలకు, సదా ప్రతి శ్వాసలో సంతోషం యొక్క పాటను అనుభవం చేసుకునే పిల్లలకు, డబుల్ హీరో పిల్లలకు, సదా భగవంతుడు మరియు భాగ్యం యొక్క స్మృతి స్వరూపంలో ఉండే పిల్లలకు, సదా సర్వ ఖజానాలతో నిండుగా ఉండే పిల్లలకు, భోళానాథుడు, అమరనాథుడు, వరదాత అయిన బాబా యొక్క చాలా-చాలా దివ్య జన్మ యొక్క శుభాకాంక్షలతో పాటు ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# సంగమయుగం - తనువు, మనస్సు, ధనం మరియు సమయాన్నిసఫలం చేసుకునే యుగం ...... 18-2-85

విశ్వ కళ్యాణకారి బాప్‌దాదా సఫలతామూర్తి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశ్వ కళ్యాణకారి బాబా తన సహయోగి పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ మనస్సులో బాబాని ప్రత్యక్షం చేయాలనే సంలగ్నత ఉంది. అందరికి ఒకే శ్రేష్ఠ సంకల్పం ఉంది మరియు అందరు ఇదే కార్యంలో ఉత్సాహ, ఉల్లాసాలతో నిమగ్నమై ఉన్నారు. ఒకే బాబాతో సంలగ్నత ఉన్న కారణంగా సేవతో కూడా సంలగ్నత ఉంది. రాత్రి, పగలు సాకార కర్మలో మరియు కలలో కూడా బాబా మరియు సేవయే కనిపిస్తుంది. బాబాకి సేవతో ప్రేమ ఉంది అందువలనే స్నేహి, సహయోగి పిల్లలకు కూడా సేవ అంటే ప్రేమ ఉంది. ఇదే స్నేహం యొక్క ఋజువు. ఇటువంటి సహయోగి పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. తమ తనువు, మనస్సు, ధనం, సమయాన్ని ఎంతో ప్రేమతో సఫలం చేసుకుంటున్నారు అని. పాపఖాతాకి బదులు పుణ్యఖాతాలో జమ చేసుకుని వర్తమానం మరియు భవిష్యత్తుని కూడా శ్రేష్ఠంగా చేసుకుంటున్నారు. సంగమయుగం అంటే ఒకటికి కోటానుకోట్ల రెట్లు జమ చేసుకునే యుగం.శరీరాన్ని బాబా సేవలో ఉపయోగించండి మరియు 21 జన్మలకు సంపూర్ణ నిరోగి శరీరాన్ని పొందండి. బలహీన శరీరం అయినా, అనారోగ్యంగా ఉన్నా కానీ వాచా, కర్మణా సేవ చేయలేకపోయినా మనసాసేవ అంతిమ ఘడియ వరకు చేయవచ్చు. మీ అతీంద్రియ సుఖాన్ని, శాంతిశక్తిని ముఖం ద్వారా నయనాల ద్వారా చూపించవచ్చు. మీ సంపర్కంలోకి వచ్చిన వారు మిమ్మల్ని చూసి వీరు అద్భుతమైన రోగి అంటారు. వైద్యులు కూడా రోగులను చూసి సంతోషపడాలి.వైద్యులు రోగులకు సంతోషాన్ని కలిగిస్తారు కానీ ఇక్కడ వారు సంతోషం ఇవ్వటానికి బదులు మీ నుండి సంతోషం అనుభవం చేసుకోవాలి. ఎంత అనారోగ్యంగా ఉన్నా దివ్యబుద్ధి శక్తిశాలిగా ఉంటే అంతిమఘడియ వరకు సేవ చేయవచ్చు. ఎందుకంటే ఈ తనువు ద్వారా చేసిన సేవకి ఫలం 21 జన్మలు తింటూ ఉంటారు. ఇలా తనువుతో మరియు మనస్సుతో స్వయం సదా మనస్సుతో శాంతి స్వరూపంగా అయ్యి, సదా ప్రతి సంకల్పంలో శక్తిశాలిగా అయ్యి, శుభభావన, శుభకామన ద్వారా దాత గా అయ్యి సుఖం,శాంతి,శక్తి కిరణాలను వాయుమండలంలో వ్యాపింపచేస్తూ ఉండండి. మీ రచన అయిన సూర్యుడు నలువైపుల ప్రకాశ కిరణాలను వ్యాపింపచేస్తుంటే మాస్టర్ రచయిత, మాస్టర్ సర్వశక్తివాన్, విధాత వరదాత, భాగ్యవాన్ ఆత్మలు ప్రాప్తి యొక్క కిరణాలను వ్యాపింపచేయలేరా? సంకల్పశక్తి అంటే మనస్సు ద్వారా ఒకే స్థానంలో ఉంటూ కూడా నలువైపుల తరంగాల ద్వారా వాయుమండలం తయారుచేస్తున్నారు. కొద్ది సమయం ఈ జన్మలో మనస్సు ద్వారా సేవ చేయటం ద్వారా 21 జన్మలు మనస్సు సదా సుఖం, శాంతి యొక్క ఆనందంలో ఉంటుంది. మరలా అర్థకల్పం భక్తి ద్వారా, చిత్రాల ద్వారా మనస్సుకి శాంతి ఇవ్వటానికి నిమిత్తం అవుతారు. మీ చిత్రం కూడా శాంతి మరియు శక్తి ఇచ్చేదిగా తయారవుతుంది.ఇలా ఒక జన్మ యొక్క మనసాసేవ ద్వారా కల్పమంతా చైతన్య స్వరూపంతో మరియు చిత్రం ద్వారా శాంతి స్వరూపంగా అవుతారు.


Created by Universal Document Converter

అలాగే ధనం ద్వారా సేవ చేసేవారు 21 జన్మలు లెక్కలేనంత ధనానికి యజమానిగా అవుతారు వెనువెంట ద్వాపరయుగం నుండి ఇప్పటి వరకు ఆ ఆత్మ ఎప్పుడు కూడా ధనం యొక్క బికారిగా అవ్వదు. 21 జన్మలు రాజ్యభాగ్యం పొందుతారు అక్కడ ధనం మట్టి సమానంగా ఉంటుంది అంటే అంత సహజంగా మరియు దాసీగా ఉంటుంది. మీ ప్రజలకు కూడా ప్రజలు అంటే ప్రజల సేవాధారులు కూడా లెక్కలేనంత ధనానికి యజమానిగా ఉంటారు. 63 జన్మలలో ఏ జన్మలో కూడా ధనం యొక్క బికారిగా అవ్వరు. ఆనందంతో పప్పు, రొట్టె తినేవారిగా ఉంటారు. ఎప్పుడు రొట్టెను అడుక్కునే వారిగా అవ్వరు. ఒక జన్మ దాత అయిన బాబా కోసం ధనం ఉపయోగిస్తే దాత కూడా ఏమి చేస్తారు? సేవలో ఉపయోగిస్తారు కదా! మీరు బాబా బండారీలో వేస్తున్నారు కదా! బాబా మరలా సేవలో ఉపయోగిస్తున్నారు. సేవార్థం లేదా దాత కోసం ధనం ఉపయోగించటం అంటే పూర్తి కల్పం బికారి స్థితి నుండి రక్షించుకోవటం. ఎంతగా ధనాన్ని ఉపయోగిస్తే అంత ద్వాపరయుగం నుండి కలియుగం వరకు కూడా విశ్రాంతిగా తింటారు. కనుక తనువు, మనస్సు, ధనం మరియు సమయాన్ని సఫలం చేసుకోవాలి.

అలాగే సమయాన్ని బాబా సేవలో ఉపయోగించేవారు సృష్టిచక్రంలో అన్నింటి కంటే శ్రేష్ట సమయం అయిన సత్యయుగంలో వస్తారు. సత్వ ప్రధానయుగంలో వస్తారు. ఆ సమయాన్ని భక్తులు ఇప్పుడు కూడా మహిమ చేస్తున్నారు. స్వర్గం యొక్క మహిమ చేస్తారు కదా! సత్వప్రధానంలో కూడా 1-1-1లో అంటే సత్యయుగం మొదటి జన్మలో, శ్రేష్ట సమయం యొక్క అధికారంతో మొదటి నెంబర్ ఆత్మతో జీవితాన్ని గడిపేవారిగా ఉంటారు. ఆ ఆత్మతో చదివుకునేవారిగా, ఆడుకునేవారిగా, తిరిగేవారిగా ఉంటారు. ఎవరైతే సంగమయుగంలో తమ సమయాన్ని సఫలం చేసుకుంటారో దానికి శ్రేష్ట ఫలంగా సంపూర్ణ,స్వర్ణిమ, శ్రేష్ట సమయం యొక్క అధికారాన్ని పొందుతారు. ఒకవేళ సమయాన్ని ఉపయోగించటంలో సోమరిగా అయితే మొదటి నెంబర్ ఆత్మ అంటే శ్రీకృష్ణుని దగ్గరగా అంటే స్వర్గంలో మొదటి సంవత్సరంలో రాకుండా వెనుక నెంబర్‌లోకి వస్తారు. ఇదే సమయాన్ని సఫలం చేసుకున్న దానికి మహత్యం. మీరు బాబాకి ఏమి ఇస్తున్నారు మరియు బాబా నుండి ఏమి తీసుకుంటున్నారు? అందువలన నాలుగు విషయాలను సదా పరిశీలించుకోండి - తనువు, మనస్సు, ధనం మరియు సమయం ఈ నాలుగు ఎంత ఉపయోగించాలో అంత ఉపయోగిస్తున్నానా? అని. ఎంత ఉపయోగించాలో అంత ఉపయోగించటం లేదు అనేలా ఉండకూడదు. శక్తిననుసరించి ఉపయోగిస్తే ప్రాప్తి కూడా శక్తిననుసరించే పొందుతారు. సంపూర్ణ ప్రాప్తి ఉండదు. బ్రాహ్మణాత్మలైన మీరు అందరికీ సందేశంలో ఏమి చెప్తున్నారు? సంపూర్ణ సుఖ,శాంతి మీ జన్మ సిద్ధాధికారం అని చెప్తున్నారు కదా! శక్తిననుసరించి అధికారం లభిస్తుంది అని చెప్పటం లేదు కదా! సంపూర్ణం అంటారు కదా! సంపూర్ణ అధికారం, అంటే సంపూర్ణ ప్రాప్తిని పొందటమే బ్రాహ్మణజీవితం. సగమే తీసుకుంటే క్షత్రియులు. చంద్రవంశీయులు సగంలోనే వస్తారు కదా! శక్తిననుసరించి అంటే సగం పొందటం తమరియు బ్రాహ్మణజీవితం అంటే ప్రతి విషయంలో సంపూర్ణంగా పొందటం. బాప్‌దాదా పిల్లల యొక్క సహయోగం ఇచ్చే చార్ట్ చూస్తున్నారు. అందరు సహయోగులే. సహయోగిగా అయిన తర్వాతే సహజయోగిగా అవుతారు. అందరు సహయోగి, సహజయోగి, శ్రేష్టాత్మలు. బాప్‌దాదా ప్రతి బిడ్డను సంపూర్ణ అధికారి ఆత్మగా తయారు చేస్తున్నారు. మరలా శక్తిననుసరించి ఎందుకు అవుతున్నారు? లేక ఎవరో తయారవుతారు అని ఆలోచిస్తున్నారా!


Created by Universal Document Converter

ఇలా తయారయ్యేవారు చాలా మంది ఉన్నారు అని ఆలోచిస్తున్నారా? మీరు కాదా? ఇప్పుడు కూడా సంపూర్ణ అధికారం పొందే సమయం. ఇప్పుడు బాగా ఆలశ్యం అనే బోర్డు పెట్టలేదు అని చెప్పాను కదా! ఆలస్యం అయ్యింది అంటే వెనుక వచ్చినవారు ముందుకు వెళ్తున్నారు. అందువలన ఇప్పుడు కూడా స్వర్ణిమ అవకాశం ఉంది. ఎప్పుడైతే బాగా అలశ్యం అనే బోర్డ్ పెడతారో అప్పుడు స్వర్ణిమ అవకాశానికి బదులు వెండి అవకాశం లభిస్తుంది కనుక ఏమి చేయాలి? స్వర్ణిమ అవకాశం తీసుకునేవారు కదా! స్వర్ణిమయుగంలోకి రాకపోతే బ్రాహ్మణులు అయ్యి ఏమి చేసినట్లు? అందువలన బాప్‌దాదా స్నేహి పిల్లలకు మరలా స్మృతి ఇప్పిస్తున్నారు- ఇప్పుడు బాబా స్నేహం కారణంగా ఒకటికి కోటిరెట్లు ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పుడు ఎంత ఇస్తే అంత ఇవ్వటంలేదు. ఒకటికి కోటిరెట్లు ఇస్తున్నారు. తర్వాత ఇక ఎంత ఇస్తే అంత అనే లెక్క వచ్చేస్తుంది కానీ ఇప్పుడు భోళానాథుని నిండు బండారా తెరిచి ఉంది. ఎంత కావాలంటే అంత తీసుకోవచ్చు. తర్వాత ఇక సత్యయుగం యొక్క మొదటి నెంబర్ సీటు ఖాళీ లేదు అని చెప్పేస్తారు. అందువలన బాబా సమానంగా సంపూర్ణంగా అవ్వండి. మహత్వాన్ని తెలుసుకుని మహాన్‌గా అవ్వండి. డబుల్ విదేశీయులు స్వర్ణిమ అవకాశం తీసుకునేవారు కదా! ఎంతో సంలగ్నతతో ముందుకి వెళ్తున్నారు, స్నేహి ఆత్మలు, సహయోగులు కనుక ప్రతి విషయంలో సంపూర్ణ లక్ష్యం ద్వారా సంపూర్ణత యొక్క లక్షణాలను ధారణ చేయండి. సంలగ్నత లేకపోతే ఇక్కడికి ఎలా చేరుకుంటారు? ఎలా అయితే ఎగురుతూ ఇక్కడకు చేరుకున్నారో అలాగే ఎగిరే కళలో ఎగురుతూ ఉండండి. శరీరంతో కూడా ఎగిరే అభ్యాసిగా ఉండాలి. ఆత్మ కూడా సదా ఎగురుతూ ఉండాలి. ఇదే బాప్‌దాదా యొక్క స్నేహం.

సదా సఫలతాస్వరూపులుగా అయ్యి సంకల్పం మరియు సమయాన్ని సఫలం చేసుకునే వారికి, ప్రతి కర్మలో సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు ఉంచుకునే వారికి, సదా స్వయాన్ని సంపన్నంగా చేసుకుని సంపూర్ణ అధికారం పొందేవారికి, సదా స్వర్ణిమ అవకాశాన్ని తీసుకునేవారికి, ఇలా తండ్రిని అనుసరించే సుపుత్రులకి, మొదటి నెంబర్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## శీతలతా శక్తి...... 21-2-85

జ్ఞాన సూర్యుడు అయిన శివబాబా తన అదృష్టవంతమైన సితారలతో మాట్లాడుతున్నారు

ఈరోజు జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు తన అదృష్టవంతమైన మరియు ప్రియమైన సితారలను చూస్తున్నారు. ఈ ఆత్మిక నక్షత్ర మండలాన్ని కల్పమంతటిలో ఎవరు చూడలేరు. ఆత్మిక సితారలైన మీరు మరియు జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుడే ఈ అతీతమైన మరియు ప్రియమైన నక్షత్ర మండలాన్ని చూడగలరు. ఈ ఆత్మిక నక్షత్ర మండలాన్ని వైజ్ఞానికులు చూడలేరు. శాంతి శక్తి ఉన్నవారే ఈ నక్షత్రమండలాన్ని చూడగలరు మరియు తెలుసుకోగలరు. ఈరోజు ఆత్మిక నక్షత్రమండలాన్ని వైజ్ఞానికులు చూడలేరు. కనుక ఈరోజు బాప్‌దాదా ఆత్మిక నక్షత్రమండలంలో విహరిస్తూ రకరకాలైన సితారలను చూసి సంతోషిస్తున్నారు. ప్రతి ఒక సితార జ్ఞాన సూర్యుని


Created by Universal Document Converter

ద్వారా సత్యత ప్రకాశాన్ని, శక్తిని తీసుకుని బాబా సమానంగా సత్యతా శక్తి సంపన్నంగా, ఎంత వరకు సత్య స్వరూపంగా అయ్యారు అని చూస్తున్నారు మరియు జ్ఞాన చంద్రుని ద్వారా శీతలతా శక్తిని ధారణ చేసి చంద్రుని సమానంగా ఎంత వరకు శీతలంగా అయ్యారు? సత్యత మరియు శీతలత ఈ రెండు శక్తులు సదా సహజంగా సఫలతను తీసుకువస్తాయి. ఒక వైపు సత్యతాశక్తి యొక్క ఉన్నత నషా ఉండాలి మరియు రెండవ వైపు ఎంత ఉన్నత నషాయో అంతగానే శీతలతాశక్తితో ఎటువంటి వ్యతిరేక నషాతో లేక క్రోధంతో ఉన్న ఆత్మనైనా శీతలంగా చేయాలి. అహంకార నషాతో నేను, నేను అనేవారిని శీతలతా శక్తితో నేను, నేను అనే దానికి బదులు బాబా, బాబా అనేలా చేయాలి.. సత్యతను కూడా శీతలతా శక్తితో సిద్ధి చేస్తేనే సిద్ధి లభిస్తుంది. శీతలతాశక్తి లేకుండా సత్యతను సిద్ధి చేసినా అది సిద్ధించదు కానీ అజ్ఞాని ఆత్మలు అలా సిద్ధి చేయటాన్ని మొండితనంగా భావిస్తారు. అందువలన సత్యత మరియు శీతలత రెండు శక్తులు సమానంగా ఉండాలి మరియు వెనువెంట ఉండాలి ఎందుకంటే ఈ రోజుల్లో విశ్వంలో ప్రతి ఒక మానవాత్మ ఏదో ఒక అగ్నిలో కాలిపోతుంది అలా అగ్నిలో కాలిపోతున్న ఆత్మని మొదట శీతలతాశక్తి ద్వారా అగ్నిని శీతలం చేయండి అప్పుడు ఆ శీతలతతో సత్యతను తెలుసుకోగలుగుతారు.

శీతలతా శక్తి అంటే ఆత్మిక స్నేహ శక్తి. చంద్రుడు స్నేహం యొక్క శీతలతతో పాడైపోయిన పిల్లలని కూడా పరివర్తన చేస్తాడు. స్నేహం అంటే శీతలతా శక్తి ఏదోక అగ్నిలో కాలిపోతున్న ఆత్మను శీతలంగా చేసి సత్యతను ధారణ చేసే యోగ్యంగా చేస్తుంది. మొదట చంద్రుని శీతలత శక్తితో యోగ్యంగా అవుతారు తర్వాత జ్ఞాన సూర్యుని సత్యతాశక్తి ద్వారా యోగిగా అవుతారు. జ్ఞానచంద్రుని శీతలతాశక్తి ముందుకి వెళ్ళే యోగ్యంగా చేస్తుంది. యోగ్యత లేకపోతే యోగిగా కూడా కాలేరు. కనుక సత్యతను తెలుసుకునే ముందు శీతలంగా అవ్వాలి. సత్యతను ధారణ చేసే శక్తి ఉండాలి. శీతలతా శక్తి కలిగిన ఆత్మ స్వయం కూడా సంకల్పాల వేగంలో, మాటలో, సంపర్కంలో, ప్రతి పరిస్థితిలో శీతలంగా ఉండాలి. సంకల్పాల వేగం తీవ్రంగా ఉన్నప్పుడే ఎక్కువ వ్యర్థం కూడా అవుతుంది మరియు సమయం కూడా ఎక్కువ పడుతుంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు అదుపు చేసుకోవటంలో మరియు పరివర్తన చేసుకోవటంలో సమయం మరియు శక్తి ఎక్కువ పడుతుంది. యదార్ధంగా నడిచేవారు అంటే శీతలతా శక్తి స్వరూపంగా ఉండేవారు వ్యర్ధం నుండి రక్షింపబడతారు. ప్రమాదం నుండి రక్షింపబడతారు. ఇది ఎందుకు, ఏమిటి, ఇలా కాదు, అలా కాదు అనే ఈ వ్యర్ధతీవ్రత నుండి విడిపింపబడతారు.ఎలా అయితే వృక్షం యొక్క నీడ ఏ బాటసారికైనా విశ్రాంతినిచ్చేదిగా ఉంటుందోఅలాగే శీతలతాశక్తి ఉన్నవారు ఇతరాత్మలకు కూడా తమ శీతలత యొక్క నీడతో సదా సహయోగమనే విశ్రాంతిని ఇస్తారు. ప్రతి ఒక్కరు ఈ ఆత్మ దగ్గరకు వెళ్ళి రెండు సెకనులు శీతలతా నీడలో సుఖం, ఆనందం తీసుకోవాలి అని ఆకర్షించబడతారు. ఎలా అయితే చాలా ఎండగా ఉంటే నీడ కోసం వెతుకుతారు కదా! అలాగే ఆత్మల ఆకర్షణ మరియు దృష్టి శీతలతా ఆత్మలవైపు వెళ్తుంది ఇప్పుడు విశ్వంలో వికారాల అగ్ని ఇంకా పెరగనున్నది.ఎక్కడైనా నిప్పు అంటుకుంటే ప్రజలు అరుస్తారు కదా! అలాగే మానవులు శీతలత అనే బిందువు ఇవ్వండి అని శీతలతా ఆత్మలైన మీ దగ్గరకు తపిస్తూ వస్తారు, అరుస్తారు. ఒకవైపు వినాశన అగ్ని, రెండవ వైపు వికారాల అగ్ని, మూడవవైపు దేహం మరియు దేహ సంబంధీకులు, పదార్ధాల తగుల్పాటు యొక్క అగ్ని, నాల్గోవైపు పశ్చాత్తాప అగ్ని ఇలా నలువైపుల


Created by Universal Document Converter

అగ్నియే అగ్ని కనిపిస్తుంది. అటువంటి సమయంలో ఆత్మలు ఒక సెకను శీతలత అనుభవం చేయించండి అని శీతలతాశక్తి ఉన్న మీ దగ్గరకు పరుగు పెడుతూ వస్తారు. అటువంటి సమయంలో నలువైపుల వెలుగుతున్న ఆ అగ్ని యొక్క సెగ స్వయానికి తగలకుండా ఉండేంత శీతలతా శక్తిని మీరు జమ చేసుకోవాలి. నలువైపుల అగ్ని తొలగించే మరియు శీతలత యొక్క వరదానం ఇచ్చేవారిగా అవ్వండి. ఒకవేళ ఏ అగ్ని అయినా అంశమాత్రంగా ఉన్నా ఆ అగ్నిలో చిక్కుకుంటారు. అగ్ని అగ్నిని పట్టుకుంటుంది కదా! కనుక పరిశీలన చేసుకోండి.

వినాశ జ్వాల అనే అగ్ని నుండి రక్షించుకునే సాధనం - నిర్భయతా శక్తి. నిర్భయతాశక్తి వినాశన జ్వాలలో అలజడి చేయదు. అలజడిలోకి తీసుకురాదు. నిర్భయత ఆధారంగానే వినాశన జ్వాలలో భయపడే ఆత్మలకు శీతలతా శక్తిని ఇవ్వగలరు. ఆత్మ భయం అనే అగ్ని నుండి రక్షించుకుని సంతోషంతో నాట్యం చేస్తుంది. వినాశనం చూస్తూ కూడా స్థాపనా దృశ్యాలు చూస్తారు. వారి నయనాలలో ఒక కంటిలో ముక్తిధామం అంటే మధురమైన ఇల్లు మరియు రెండవ కంటిలో జీవన్ముక్తి అంటే స్వర్గం నిండి ఉంటుంది. వారికి తమ ఇల్లు మరియు తమ రాజ్యమే కనిపిస్తుంది. ప్రజలు అయ్యో! అయిపోయింది! అయ్యో! చనిపోతున్నాము అని అరుస్తారు మరియు మీరు మా మధుర ఇంటికి, మధురరాజ్యంలోకి వెళ్తున్నాము అంటారు. క్రొత్తదేమీ కాదు, మా ఇంటికి, మా రాజ్యానికి వెళ్ళిపోతున్నాము అనే ఈ సంతోషంతో నాట్యం చేస్తూ, పాడుతూ బాబా వెంట వెళ్ళిపోతారు. వారు అరుస్తారు మీరు వెంట వెళ్ళిపోతారు. ఇలా ఇవన్నీ వింటుంటేనే అందరు సంతోషపడుతుంటే ఆ సమయంలో ఇంకెంత సంతోషంగా ఉంటుంది! నలువైపుల అగ్నితో శీతలం అయిపోయారు కదా! వినాశన జ్వాల నుండి రక్షించుకునే సాధనం - నిర్భయత. విన్నారు కదా! అలాగే వికారాల అంశం యొక్క అగ్ని నుండి రక్షించుకునే సాధనం - అనాది, ఆది వంశాన్ని స్మృతి చేయండి. అనాదిగా బాబా వంశంలో సంపూర్ణ సత్వప్రధాన ఆత్మను, ఆది వంశ దేవాత్మను. దేవాత్మలు అంటే 16కళా సంపన్నులు మరియు సంపూర్ణ నిర్వికారులు. ఇలా మీ ఆది, అనాది వంశాన్ని స్మృతిచేస్తే వికారాల అంశం కూడా సమాప్తి అయిపోతుంది.

అలాగే మూడవది - దేహం, దేహ సంబంధీకులు మరియు పదార్థాల కోరిక యొక్క అగ్ని. ఈ అగ్ని నుండి రక్షించుకునేటందుకు సాధనం - బాబాని ప్రపంచంగా చేసుకోండి. బాబానే ప్రపంచంగా చేసుకుంటే మిగిలినవన్నీ అసారంగా అనిపిస్తాయి కానీ ఏమి చేస్తున్నారు అనేది మరో రోజు చెప్తాను. బాబాయే ప్రపంచం అనే స్మృతి ఉంటే దేహం, సంబంధాలు, పదార్థాలు ఇవేమీ ఉండవు. అన్నీ సమాప్తి అయిపోతాయి. నాల్గవది - పశ్చాత్తాప అగ్ని. దీని నుండి రక్షించుకునే సహజ సాధనం- సర్వ ప్రాప్తి స్వరూపంగా అవ్వాలి. అప్రాప్తి అనేది పశ్చాత్తాపాన్ని ఇస్తుంది. ప్రాప్తి పశ్చాత్తాపాన్ని తొలగిస్తుంది. కనుక ఇప్పుడు ప్రతి ప్రాప్తిని ఎదురుగా పెట్టుకుని పరిశీలించుకోండి. ఏ ప్రాప్తిని అనుభవం చేసుకోవటంలో లోటు లేదు కదా! ప్రాప్తుల లిస్ట్ ఉంది కదా! అప్రాప్తి సమాప్తి అవ్వటం అంటే పశ్చాత్తాపాన్ని సమాప్తి చేసుకోవటం. ఇప్పుడు ఈ నాలుగు విషయాలు పరిశీలించుకోండి అప్పుడే శీతలతాస్వరూపంగా అవుతారు. ఇతరుల తపనను ఆర్పేటటువంటి శీతలయోగి, శీతలదేవి అయిపోతారు. శీతలతాశక్తి అంటే ఏమిటో అర్థమైందా? సత్యతాశక్తి గురించి కూడా చెప్పాను కదా! మరలా తర్వాత కూడా చెప్తాను. నక్షత్రమండలంలో ఏమి చూసారో విన్నారా? దాని విస్తారం మరలా చెప్తాను.

Created by Universal Document Converter

సదా చంద్రుని సమానంగా శీతలతాశక్తి స్వరూప పిల్లలకు, సత్యతాశక్తి ద్వారా సత్యయుగం తీసుకువచ్చేవారికి, సదా శీతలత అనే నీడ ద్వారా అందరి మనస్సుకి విశ్రాంతి ఇచ్చే పిల్లలకు, సదా నలువైపుల ఉన్న అగ్ని నుండి సురక్షితంగా ఉండే శీతలయోగి, శీతలదేవీ పిల్లలకు జ్ఞాన సూర్యుడు, జ్ఞానచంద్రుని యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం - సర్వశ్రేష్ఠ ప్రాప్తుల యుగం .....24-2-85

సదా మహాదాని, వరదాని బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న ప్రాప్తి స్వరూప విశేషాత్మలను చూస్తున్నారు. ఒక వైపు అనేక అల్పకాలిక ప్రాప్తిని పొందే ఆత్మలు. వీరికి ప్రాప్తితో పాటూ అప్రాప్తి కూడా ఉంటుంది. ఈ రోజు ప్రాప్తి, రేపు అప్రాప్తి. ఇలా ఒకవైపు అనేక ప్రాప్తుల లభిస్తున్నప్పటికీ అప్రాప్తి తో ఉండేవారు మరియు రెండవైపు చాలా కొద్దిమంది సదాకాలిక ప్రాప్తి స్వరూప విశేషాత్మలు. ఇద్దరిలో మహాన్ తేడాను చూస్తున్నారు. బాప్‌దాదా ప్రాప్తి స్వరూప పిల్లలను చూసి ఎంత పదమాపద భాగ్యశాలి ఆత్మలు అని చాలా సంతోషిస్తున్నారు. ఎంత ప్రాప్తి పొందారంటే - విశేషాత్మలైన మీ ప్రతి అడుగులో కోట్లు. లౌకికంలో కూడా ప్రాప్తి స్వరూప జీవితం అంటే విశేషంగా నాలుగు విషయాల ప్రాప్తి ని కోరుకుంటారు. 1. సుఖమయ సంబంధం,2. స్వభావం మరియు సంస్కారం సదా శీతలంగా మరియు స్నేహీగా ఉండాలి, 3. సత్యమైన సంపాదన యొక్క సంపత్తి 4. శ్రేష్ఠ కర్మ మరియు శ్రేష్ఠ సంపర్కం ఉండాలి అని.ఈ నాలుగు విషయాలు ఉంటే లౌకికజీవితంలో కూడా సఫలత మరియు సంతోషం ఉంటుంది కానీ లౌకిక జీవిత ప్రాప్తులు అల్పకాలిక ప్రాప్తులు. ఈరోజు సుఖమయ సంబంధమే, రేపు దు:ఖమయ సంబంధంగా అవుతుంది. ఈరోజు సఫలత ఉంటుంది మరలా రేపు ఉండదు.దీనితో చూస్తే ప్రాప్తి స్వరూప శ్రేష్ఠాత్మలైన మీకు ఈ అలౌకిక శ్రేష్ఠ జీవితంలో ఈ నాలుగు సదా లభించాయి. ఎందుకంటే డైరెక్ట్ సుఖధాత, సర్వప్రాప్తుల దాతతో మీకు అవినాశీ సంబంధం ఉంది. అవినాశీ సంబంధం ఎప్పుడు దు:ఖం ఇచ్చేది, మోసం చేసేది కాదు. వినాశీ సంబంధంలో వర్తమాన సమయం దు:ఖం మరియు మోసం ఉంది. అవినాశి సంబంధంలో సత్యమైన స్నేహం, సుఖం ఉంటుంది. కనుక సదా స్నేహం మరియు సుఖం యొక్క సర్వ సంబంధాలు బాబాతో లభిస్తున్నాయి. ఒక సంబంధం కూడా లోటు లేదు. ఏ సంబంధంతో కావాలంటే ఆ సంబంధంతో ప్రాప్తిని అనుభవం చేసుకోండి. ఏ ఆత్మకి ఏ సంబంధం ఇష్టమైతే ఆ సంబంధంతో భగవంతునితో ప్రీతి యొక్క రీతిని నిలుపుకుంటుంది. భగవంతుడిని సర్వసంబంధీగా చేసుకున్నారు. ఇటువంటి శ్రేష్ఠ సంబంధం కల్పమంతటిలో ఇక ఎప్పుడు లభించదు. సంబంధం కూడా లభిస్తుంది మరియు వెనువెంట ఈ అలౌకిక దివ్యజన్మలో సదా స్వభావం సదా శ్రేష్ఠంగా, ఈశ్వరీయ సంస్కారం ఉన్న కారణంగా స్వభావ, సంస్కారాలు ఎప్పుడు దు:ఖాన్ని ఇవ్వవు. బాప్‌దాదా సంస్కారాలే పిల్లల సంస్కారాలు.బాప్‌దాదా స్వభావమే పిల్లల స్వభావం. స్వభావం అంటే ప్రతి ఆత్మ పట్ల స్వ అంటే ఆత్మభావంతో ఉండటం. స్వ అని శ్రేష్ఠతను కూడా అంటారు. స్వయం యొక్క భావం మరియు శ్రేష్ఠ భావంతో ఉండటమే స్వభావం. సదా మహాదాని,


Created by Universal Document Converter

దయాహృదయుడు, విశ్వకళ్యాణకారి ఇవి బాబా సంస్కారాలే ఈ సంస్కారాలే మీ సంస్కారాలుగా ఉండాలి. అప్పుడే స్వభావం లేదా సంస్కారాలు సంతోషాన్ని ఇస్తాయి. అలాగే సత్యమైన సంపాదన మరియు సుఖమయ సంపత్తి. మీకు ఎన్ని అవినాశి ఖజానాలు లభించాయి? ప్రతి ఖజానా యొక్క గనికి మీరు యజమానులు. కేవలం ఖజానాయే కాదు, లెక్కలేనంత మరియు తరగని ఖజానా లభించింది. ఈ ఖజానా ఎంత ఖర్చు పెడితే అంత పెరుగుతుంది. అనుభవీలు కదా? స్థూల ధనం కూడా ఎందుకు సంపాదిస్తారు? పప్పు, రొట్టె సుఖంతో తినడానికే కదా! పరివారం సుఖంగా ఉండాలి, ప్రపంచంలో మంచి పేరు ఉండాలి అని సంపాదిస్తున్నారు. మరి మీకు ఎంత సుఖం మరియు సంతోషంతో పప్పు రొట్టె లభిస్తుంది, పప్పు, రొట్టె తినండి మరియు భగవంతుని మహిమ చేయండి అని మహిమ కూడా ఉంది కదా! అలా మహిమ చేయబడిన విధంగానే మీరు పప్పు రొట్టె తింటున్నారు. బ్రాహ్మణ పిల్లలకు బాప్‌దాదా ఇచ్చే గ్యారంటీ ఏమిటంటే – బ్రాహ్మణ పిల్లలు ఎప్పుడు పప్పు, రొట్టె నుండి వంచితం అవ్వరు. ఆసక్తితో ఉండే భోజనం లభించదు కానీ పప్పు రొట్టె తప్పకుండా లభిస్తుంది. పప్పు రొట్టె లభించింది, పరివారం కూడా మంచిగా ఉంది మరియు పేరు ఎంత పైకి వస్తుంది. మీకు ఎంత పేరుంది అంటే ఈ అంతిమ జన్మ వరకు కూడా మీకు పేరు ఉంది. కానీ మీ జడచిత్రాల పేరుతో అనేకాత్మలు తమ పనిని నడిపించుకుంటున్నారు. దేవీదేవతల పేరుతో తమ పని చేసుకుంటున్నారు. మీకు ఇంత ఉన్నతమైన పేరు ఉంది. ఒక జన్మ పేరు పైకి రాకపోయినా కల్పమంతటిలో మీపేరు ప్రఖ్యాతి అవుతుంది. కనుక సుఖమయ,సత్యమైన ధనవంతులు కదా! అలాగే సంపర్కం, బాబా సంపర్కంలోకి రావటం ద్వారా మీ సంపర్కం కూడా సుఖమయంగా అయిపోయింది కదా! ఒక సెకను శ్రేష్ఠ సంపర్కం కోసం ఆత్మలు మీ జడచిత్రాల దగ్గర దాహంతో ఉన్నారు ఇలా మీ సంపర్కం అంత ఉన్నతమైనది. కేవలం దర్శనం కోసం ఎంత దాహంతో ఉన్నారు? ఎన్నో రాత్రులు జాగరణ చేస్తున్నారు. కేవలం ఒక సెకను దర్శనం యొక్క సంపర్కం కోసం పిలుస్తున్నారు, అరుస్తున్నారు లేక కేవలం ఎదురుగా వెళ్ళటం కోసం ఎంతో సహిస్తున్నారు అది చిత్రమే అటువంటి చిత్రం ఇంటిలో కూడా ఉంటుంది అయినప్పటికి ఒక సెకను సమ్ముఖంగా సంపర్కం కోసం ఎంత దాహంతో ఉన్నారు! బేహద్ బాబా వారిగా అయిన కారణంగా విశ్వాత్మల అందరి సంపర్కం లభించింది, బేహద్ పరివారంవారిగా అయ్యారు. విశ్వాత్మల అందరి సంపర్కం లభించింది. కనుక నాలుగు విషయాలు అవినాశిగా లభించాయి అందువలన సదా సుఖీజీవితం మరియు ప్రాప్తిస్వరూప జీవితం. బ్రాహ్మణుల జీవితంలో అప్రాప్తి వస్తువు అనేది ఏదీ లేదు. ఇదే మీ పాట. ఇటువంటి ప్రాప్తి స్వరూపులేనా లేక అవ్వాలా? ఈరోజు ప్రాప్తి స్వరూపపిల్లలను చూస్తున్నాను అని చెప్పాను కదా! ఈ శ్రేష్ఠ జీవితం కోసం ప్రపంచంవారు ఎంత శ్రమ చేస్తున్నారు? మరియు మీరు ఏమి చేసారు? శ్రమ చేసారా లేక ప్రేమతో పొందారా? ప్రేమతోనే బాబాని మీవారిగా చేసుకున్నారు. ప్రపంచంవారు శ్రమ చేసారు మరియు మీరు ప్రేమతో పొందారు. బాబా అన్నారు అంతే అనగానే ఖజానాల తాళంచెవి లభించింది. ప్రపంచంవారిని అడిగితే ఏమంటారు? ఈ ప్రపంచంలో నడవటం, సంపాదించటం కష్టం అంటారు మరి మీరేమంటున్నారు? ప్రతి అడుగులో కోట్లు సంపాదించుకుంటున్నాము అంటున్నారు మరియు దీనిలో నడవటం కూడా ఎంత సహజం! ఎగిరేకళలోకి వచ్చేసారు కనుక నడవటం నుండి కూడా రక్షించుకున్నారు. మీరు నడవటం


Created by Universal Document Converter

ఏమిటి ఎగురుతున్నాము అంటారు కదా! ఎంత తేడా వచ్చింది? బాప్‌దాదా ఈరోజు విశ్వంలో పిల్లలందరిని చూస్తున్నారు.అందరు తమ ప్రాప్తి యొక్క సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉన్నారు కానీ ఫలితం ఏమిటి? అందరు పరిశోధనలో లీనమై ఉన్నారు. వైజ్ఞానికులు తమ పరిశోధనలో ఎంతగా నిమగ్నమైపోయారంటే ఇక ఏమీ కనిపించటం లేదు. మహానాత్మలు ప్రభువుని పొందాలనే పరిశోధనలో ఉన్నారు కానీ వారిలో ఉన్న చిన్న భ్రాంతి కారణంగా ప్రాప్తి నుండి వంచితం అయిపోతున్నారు. ఆత్మయే పరమాత్మ మరియు పరమాత్మ సర్వవ్యాపి అనే భ్రాంతి కారణంగా పరిశోధనలోనే ఉండిపోయారు. ప్రాప్తి నుండి వంచితం అయిపోయారు. వైజ్ఞానికులు కూడా ఇప్పుడు ఇంకా ముందుకు, ఇంకా ముందుకు, అంటూ చంద్రుడు, సితారలలో కూడా ప్రపంచాన్ని తయారుచేస్తాము అని పరిశోధనలలో లీనం అయ్యి ఉన్నారు. శాస్త్రవాదులను చూడండి, శాస్త్రాల అర్థాలలో చక్రం యొక్క విస్తారంలో లీనమయ్యి ఉన్నారు. శాస్త్రార్థం యొక్క లక్ష్యం పెట్టుకుని అర్థం నుండి వంచితం అయిపోయారు. రాజకీయవేత్తలను చూడండి, కుర్చీ కోసం పరుగు పెట్టటంలో ఉన్నారు మరియు ప్రపంచం అజ్ఞానీ ఆత్మలను చూడండి, వినాశీ ప్రాప్తి యొక్క ఆధారాన్ని చూసి అదే అసలైన ఆధారం అని భావించి కూర్చున్నారు. మరియు మీరు ఏమి చేసారు? వారు పోగొట్టుకున్నది మీరు పొందారు. భ్రాంతి తొలగించుకున్నారు. ప్రాప్తి స్వరూపం అయ్యారు. అందువలన మీరు సదా ప్రాప్తి స్వరూప శ్రేష్టాత్మలు.

బాప్‌దాదా డబుల్ విదేశీ పిల్లలకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. విశ్వంలో అనేకాత్మల మధ్యలో ఉంటూ శ్రేష్టాత్మలైన మీ యొక్క గ్రహింపు అనే నేత్రం శక్తిశాలిగా ఉంది అని. గ్రహించారు మరియు పొందారు. కనుక డబల్ విదేశీ పిల్లల గ్రహింపు అనే నేత్రం చూసి బాప్‌దాదా పిల్లల గుణాలు పాడుతున్నారు- ఓహో పిల్లలూ! అని. దూరదేశంలో ఉంటూ, రకరకాల విధానాలలో ఉంటూ అసలైన తండ్రికి దూరంగా ఉంటూ కూడా సమీపంగా గ్రహించారు. సమీప సంబంధంలోకి వచ్చారు. బ్రాహ్మణ జీవితం యొక్క ఆచార,వ్యవహారాలను తమ ఆది ఆచార,వ్యవహారాలుగా భావించి సహజంగా తమ జీవితంలోకి తీసుకువచ్చారు. వీరినే విశేషంగా ప్రియమైన మరియు అదృష్టవంతమైన పిల్లలు అని అంటారు. పిల్లలకు కూడా విశేషంగా సంతోషం ఉంది అలాగే బాప్‌దాదాకి కూడా విశేషంగా సంతోషంగా ఉంది. బ్రాహ్మణ పరివారంలో ఆత్మలందరు విశ్వం యొక్క కోనకోనలలోకి వెళ్ళిపోయారు కోనకోనలో ఉన్న ఆత్మలందరు మరల తమ పరివారంలోకి చేరుకున్నారు. బాబా వెతికారు మరియు మీరు గ్రహించారు అందువలన ప్రాప్తికి అధికారిగా అయ్యారు.

ఇలా అవినాశి ప్రాప్తిస్వరూప పిల్లలకు, సదా సర్వసంబంధాలు అనుభవం చేసుకునే పిల్లలకు, సదా అవినాశి ధనవంతులైన పిల్లలకు, సదా బాబా సమాన శ్రేష్ట సంస్కారం మరియు స్వ భావంలో ఉండేవారికి, సర్వప్రాప్తుల బండారీగా మరియు సర్వ ప్రాప్తుల మహాదానిగా అయ్యే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# శివశక్తులు మరియు పాండవసేన యొక్క విశేషతలు ...... 27-2-85

అవ్యక్తబాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా అమృతవేళ నుండి విశేషంగా ఎదురుగా వచ్చినవారిని మరియు దూరదేశంలో ఉంటూ మనస్సుతో సమీపంగా ఉండే డబుల్ విదేశీ పిల్లలను చూస్తున్నారు. బాప్‌దాదాల ఇరువురికి ఈ రోజు మధురమైన ఆత్మిక సంభాషణ నడుస్తుంది. ఏ విషయంపై? బ్రహ్మాబాబా విశేషంగా డబుల్ విదేశీ పిల్లలను చూసి సంతోషిస్తూ పిల్లలు దూరదేశంలో ఉంటూ కూడా సదా స్నేహంతో ఒకే సంలగ్నతలో ఉంటూ అందరికీ ఏదోక రూపంలో సందేశం అందిస్తున్నారు అద్భుతం! అనుకుంటున్నారు. దీని కొరకు కొంతమంది పిల్లలు లౌకికం మరియు అలౌకికం అనే రెండు కార్యాలు చేస్తూ, రెండు రకాలుగా బిజీగా ఉంటూ కూడా తమ విశ్రాంతిని కూడా చూసుకోకుండా రాత్రి, పగలు ఇదే సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉంటున్నారు. స్వయం తినటం, త్రాగటం యొక్క విషయంలో కూడా చింతించకుండా సేవ యొక్క ధ్యాసలో ఉంటున్నారు. ఈ పవిత్రత విషయాన్ని కూడా స్వతహా జీవితంగా భావిస్తున్నారు. అపవిత్రతను త్యాగం చేసే ధైర్యంతో, ధృఢ సంకల్పంతో, బాబాపై స్నేహంతో, స్మృతియాత్ర ద్వారా, శాంతి యొక్క ప్రాప్తి ఆధారంగా, చదువు మరియు పరివారం యొక్క సాంగత్యంతో తమ జీవితంలో పవిత్రతను ధారణ చేస్తున్నారు. దేనిని కష్టం అనుకుంటున్నారో దానిని సహజంగా చేసుకున్నారు. బ్రహ్మాబాబా విశేషంగా పాండవసేనను చూసి పిల్లల మహిమ చేస్తున్నారు. ఏ విషయంలో మహిమ చేస్తున్నారు? ప్రతి ఒక్కరి మనస్సులో పవిత్రతయే యోగి అవ్వటానికి సాధనం, పవిత్రతయే బాబా స్నేహాన్ని అనుభవం చేసుకునే సాధనం, పవిత్రతయే సఫలతకు ఆధారం ఇదే శుభ సంకల్పం పక్కాగా ఉంది మరియు పాండవుల అద్భుతం ఏమిటంటే శక్తులను ముందు పెడుతూ కూడా స్వయం ముందుకు వెళ్ళే ఉత్సాహ, ఉల్లాసాలలో నడుస్తున్నారు. పాండవులలో తీవ్ర పురుషార్థం యొక్క వేగం, మంచిగా ఉన్నతి పొందే స్థితి కనిపిస్తుంది. ఎక్కువ మంది ఇదే వేగంతో ముందుకు వెళ్తున్నారు.

శివబాబా చెప్పారు - పాండవులు విశేషంగా గౌరవం ఇచ్చే రికార్డు మంచిగా చూపించారు. వెనువెంట నవ్వు వచ్చే విషయం కూడా చెప్పారు. మధ్య మధ్యలో సంస్కారాల ఆట కూడా ఆడుతున్నారు. కానీ ఉన్నతి యొక్క ఉత్సాహం ఉన్న కారణంగా, బాబాపై స్నేహం కారణంగా స్నేహంతో ఈ పరివర్తనయే బాబాకి ఇష్టమని భావించి మరలా బాబాకి బలిహారం అయిపోతున్నారు. బాబా ఏది చెప్తే, ఏది కోరుకుంటే అది చేస్తాము. ఈ సంకల్పంతో స్వయాన్ని పరివర్తన చేసుకుంటున్నారు. ప్రేమ ఉన్న కారణంగా శ్రమ, శ్రమగా అనిపించటం లేదు. స్నేహం ఉన్న కారణంగా సహించటం సహించటంలా అనిపించటం లేదు. అందువలన బాబా, బాబా అంటూ ముందుకు వెళ్తున్నారు. ఈ జన్మ యొక్క శరీర సంస్కారం పురుషత్వం అంటే హద్దు రచయిత అయినప్పటికీ కూడా స్వయాన్ని మంచిగా పరివర్తన చేసుకున్నారు. రచయిత బాబాని ఎదురుగా ఉంచుకున్న కారణంగా నిరహంకారి మరియు నమ్రతాభావం ధారణ చేసే లక్ష్యం మరియు లక్షణాలు మంచిగా ధారణ చేసారు మరియు చేస్తున్నారు. ప్రపంచ వాతావరణం మధ్య ఆత్మల సంపర్కంలోకి వస్తూ కూడా స్మృతి సంలగ్నత యొక్క ఛత్రఛాయలో ఉన్న కారణంగా రక్షణగా ఉండే ఋజువు మంచిగా చూపిస్తున్నారు. పాండవుల విషయాలు విన్నారా? బాప్‌దాదా ఈరోజు ప్రియుడికి


Created by Universal Document Converter

బదులు ప్రేయసి అయిపోయారు అందువలన పాండవులను చూసి సంతోషిస్తున్నారు. ఇద్దరి పిల్లలతో విశేషమైన స్నేహం ఉంది కదా! ఈ రోజు అమృతవేళ నుండి పిల్లల విశేషతలు మరియు గుణాల మాలని స్మరిస్తున్నారు. మీరు 63 జన్మలలో అనేక మాలలు త్రిప్పారు మరియు దానికి ఫలితంగా బాబా ఇప్పుడు మీ మాల స్మరణ చేసి బదులు ఇస్తున్నారు.

శక్తుల ఏ మాల స్మరణ చేస్తున్నారు? శక్తి సేన యొక్క విశేషత ఏమిటంటే - స్నేహంతో ప్రతి సమయం ఒకే బాబాలో లవలీనమై ఉంటూ , సర్వ సంబంధాల అనుభవాలలో మంచి సంలగ్నతతో ముందుకి వెళ్తున్నారు. ఒక కంటిలో బాబా, రెండవ కంటిలో సేవ ఈ రెండు నయనాలలో సదా ఇవే ఇమిడి ఉంటున్నాయి. శక్తుల విశేష పరివర్తన ఏమిటంటే - సోమరితనం మరియు నాజూకుతనం త్యాగం చేసారు. ధైర్యంతో శక్తిస్వరూపంగా అయ్యారు. బాప్‌దాదా ఈరోజు చిన్న ఆయుష్షు కలిగిన శక్తులను చూస్తున్నారు. ఈ యువ స్థితిలో అనేక రకాల అల్పకాలిక ఆకర్షణలు వదిలి ఒకే బాబా ఆకర్షణలో మంచి ఉత్సాహ, ఉల్లాసాలతో నడుస్తున్నారు. ఈ ప్రపంచాన్ని అసార ప్రపంచంగా అనుభవం చేసుకుని బాబాని ప్రపంచంగా చేసుకున్నారు. తమ తనువు, మనస్సు, ధనాన్ని బాబా సేవలో ఉపయోగించటం ద్వారా ప్రాప్తి యొక్క అనుభవం చేసుకుని ఎగిరే కళలో వెళ్తున్నారు. సేవ అనే బాధ్యతా కిరీటం మంచిగా ధారణ చేసారు. అప్పుడప్పుడు అలసట అనుభవం అవుతున్నా, బుద్ధిపై బరువు అనుభవం అవుతున్నా బాబాని అనుసరించాలి, బాబాని ప్రత్యక్షం చేయాలి అనే దృఢతతో అన్ని విషయాలను సమాప్తి చేసి మరలా సఫలత పొందుతున్నారు. అందువలనే బాప్‌దాదా పిల్లల ప్రేమను చూసి మాటిమాటకి ఇదే వరదానం ఇస్తున్నారు - " ధైర్యం ఉంటే బాబా సహాయం చేస్తారు" అని. సఫలత మీ జన్మసిద్ధాధికారం అని. బాబా తోడు ఉంటే ప్రతి పరిస్థితిని వెన్నలో వెంట్రుక తీసినంత తేలికగా, సహజంగా దాటగలరు. సఫలత మీ కంఠహారం. సఫలతమాల మిమ్మల్ని స్వాగతిస్తుంది. పిల్లల త్యాగం, తపస్య మరియు సేవకి బాప్‌దాదా కూడా బలిహారం అయిపోతున్నారు. స్నేహం కారణంగా ఏ కష్టం అనుభవం చేసుకోవటం లేదు. ఇలా ఉన్నారు కదా? ఎక్కడ స్నేహం ఉంటుందో, స్నేహ ప్రపంచంలో మరియు బాబా ప్రపంచంలో, బాబా భాషలో కష్టం అనే మాట ఉండదు. శక్తి సేన యొక్క విశేషత కష్టాన్ని సహజం చేసుకోవటం. ప్రతి ఒక్కరి మనస్సులో ఇదే ఉత్సాహం ఉంది - ఎక్కువగా మరియు త్వరగా సందేశం ఇవ్వటానికి నిమిత్తం అయ్యి బాబా ముందు ఆత్మిక గులాబీల యొక్క పుష్పగుచ్ఛాన్ని తీసుకురావాలి అని. బాబా మనల్ని ఎలా తయారుచేసారో అలాగే మనం కూడా ఇతరులను తయారుచేసి బాబా ముందుకి తీసుకురావాలి. శక్తిసేన ఒకరికొకరి సహయోగం ద్వారా సంఘటిత రూపంలో భారతదేశంలో కంటే ఏదో ఒక విశేష క్రొత్తదనం విదేశంలో చేయాలనే శుభ ఉత్సాహంలో ఉన్నారు. ఎక్కడ సంకల్పం ఉంటుందో అక్కడ సఫలత తప్పకుండా లభిస్తుంది. శక్తిసేన ప్రతి ఒక్కరు తమ భిన్న భిన్న స్థానాలలో వృద్ధి మరియు సిద్ధిని పొందటంలో సఫలం అవుతున్నారు మరియు అవుతూ ఉంటారు. కనుక ఇద్దరి స్నేహం, సేవ యొక్క ఉత్సాహం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఒక్కొక్కరి గుణాలు ఎలా వర్ణన చేయను! కానీ బాప్‌దాదా వతనంలో ఒక్కొక్కరి గుణాలు వర్ణన చేస్తున్నారు. భారతవాసీయులు ఆలోచిస్తూ ఆలోచిస్తూ ఉండిపోతున్నారు కానీ విదేశీయులు గ్రహించి అధికారి అయిపోయారు. వారు చూస్తూ ఉండిపోతారు మరియు మీరు బాబా వెంట ఇంటికి వెళ్ళిపోతారు. వారు అరుస్తారు మరియు మీరు వరదానాల దృష్టి

Created by Universal Document Converter

ద్వారా బిందువు ఇస్తారు. ఈరోజు బాప్‌దాదా ఏమి చేసారో విన్నారా? సంఘటన అంతా చూస్తూ బాప్‌దాదా భాగ్యవాన్ పిల్లల భాగ్యం తయారుచేసే మహిమను పాడుతున్నారు. దూరంగా ఉండేవారు సమీపంగా అయిపోయారు మరియు సమీప ఆబూలో ఉండేవారు ఎంత దూరంగా ఉన్నారు! దగ్గర ఉంటున్నా కూడా దూరం మరియు మీరు దూరంగా ఉంటున్నా కూడా దగ్గరగా ఉన్నారు. వారు చూసేవారు మరియు మీరు సదా బాబా హృదసింహాసనంలో ఉండేవారు. ఎంతో స్నేహంతో మధువనం రావటానికి సాధనాలు తయారుచేసుకుంటున్నారు. ప్రతి నెల బాబాని కలుసుకోవాలి, వెళ్ళాలి, అనే పాట పాడుతున్నారు. జమ చేసుకోవాలి అనే సంలగ్నతయే మాయాజీత్‌గా అవ్వటానికి సాధనం.సహజంగా టికెట్ దొరికితే సంలగ్నతలో ఎక్కువ విఘ్నాలు వచ్చి ఉండేవి కానీ బిందువు, బిందువే చెరువు అవుతుంది. బిందువు, బిందువు జమ చేసుకోవటంలో బాబా స్మృతి నిండి ఉంది. అందువలన డ్రామాలో ఏది జరిగినా కళ్యాణమే ఉంటుంది. ఎక్కువ డబ్బులు ఉన్నా మాయ వచ్చేసి బాబా సేవ మర్చిపోతారు. అందువలనే ధనవంతులు బాబాకి అధికారి పిల్లలు అవ్వరు.

సంపాదించుకుంటున్నారు మరియు జమ చేసుకుంటున్నారు. మీ సత్య సంపాదనను జమ చేసుకోవటంలోనే బలం ఉంది. సత్యమైన సంపాదన యొక్క ధనం బాబా కార్యంలో జమ అవుతుంది. ఒకవేళ సాధారణంగా ధనం వచ్చేస్తే దానిలో తనువు ఉపయోగించరు మరియు తనువు ఉపయోగించకపోతే మనస్సు కూడా పైకి, క్రిందకు అవుతుంది అందువలనే తనువు, మనస్సు, ధనం మూడు సేవలో ఉపయోగిస్తున్నారు. సంగమయుగంలో సంపాదించుకోవటం మరియు ఈశ్వరీయ బ్యాంకులో జమ చేసుకోవటం ఈ జీవితమే నెంబర్ వన్ జీవితం. సంపాదించుకున్నారు మరియు ఆ ధనాన్ని లౌకిక వినాశీ బ్యాంకులో జమ చేసుకున్నారంటే అది సఫలం అవ్వదు. సంపాదించుకున్నారు మరియు అవినాశి బ్యాంకులో జమ చేసుకుంటే ఒకటికి కోటి రెట్లు లభిస్తుంది. 21 జన్మలకు జమ అవుతుంది. మనస్సుతో చేసినది మనోభిరాముడి దగ్గరకు చేరుకుంటుంది. ఎవరైనా పైపైకి చూపించడానికి చేస్తే అది కేవలం చూపించడంలోనే సమాప్తి అయిపోతుంది. మనోభిరాముడి వరకు చేరుకోదు. అందువలన మీరు మనస్సుతో చేసేవారు. మనస్సుతో రెండు రూపాయలు ఇచ్చేవారు కూడా కోటానుకోట్లకు అధిపతి అయిపోతారు మరియు చూపించటానికి వేల రూపాయలు ఇచ్చినా వారు కోటాను కోట్లకు అధిపతి కాలేరు. మనస్సు యొక్క సంపాదన, స్నేహం యొక్క సంపాదనయే సత్యమైన సంపాదన. ఎందువలన సంపాదిస్తున్నారు? సేవ కొరకే కదా లేక మీ విశ్రాంతి కోసమా? ఇది సత్యమైన మనస్సు యొక్క సంపాదన. ఒకటి కోటానుకోట్లు అయిపోతుంది. ఒకవేళ మీ విశ్రాంతి కోసం సంపాదించు కుంటున్నారు లేక జమ చేసుకుంటున్నారు అంటే భలే ఇక్కడ విశ్రాంతి తీసుకునేవారు అక్కడ ఇతరులకు విశ్రాంతినివ్వటానికి నిమిత్తం అవుతారు. దాస,దాసీలు ఏమి చేస్తారు? ఉన్నత కుటుంబీకులకి విశ్రాంతి ఇవ్వటానికి ఉంటారు కదా! ఇక్కడ విశ్రాంతి తీసుకుంటే అక్కడ విశ్రాంతి ఇవ్వటానికి నిమిత్తం అవుతారు. అందువలన ఏదైతే ప్రేమతో, సత్యమైన మనస్సుతో సంపాదిస్తున్నారో, సేవలో ఉపయోగిస్తారో వారే సఫలం చేసుకుంటారు. వారే అనేక ఆత్మల ఆశీర్వాదాలు తీసుకుంటారు. మీరు ఎవరికైతే నిమిత్తమౌతారో వారే మరలా మీ భక్తులుగా అయ్యి పూజలు చేస్తారు.ఎందుకంటే మీరు ఆ ఆత్మలకు సేవ చేసారు కదా ఆ సేవకి బదులుగా వారు మీ జడచిత్రాలకు సేవ చేస్తారు మరియు పూజ చేస్తారు. 63 జన్మలు సేవకి బదులు ఇస్తారు.

Created by Universal Document Converter

బాబా ద్వారా కూడా లభిస్తుంది మరియు ఆత్మల ద్వారా కూడా లభిస్తుంది. ఏ ఆత్మలకైతే మీరు సందేశం ఇస్తారో వారు అధికారి అవ్వరో వారు ఈ రూపంలో బదులు ఇస్తారు.అధికారిగా అయ్యేవారు మీ సంబంధంలోకి వస్తారు. కొందరు సంబంధంలోకి వస్తారు మరియు కొందరు భక్తులవుతారు. కొందరు ప్రజలు అవుతారు. రకరకాల ఫలితం వస్తుంది. అర్థమైందా? మీరు సేవ వెనుక ఎందుకు పడుతున్నారు అని ప్రజలు అడుగుతారు కదా! తినండి, త్రాగండి, ఆనందంగా ఉండండి అంతే కానీ రాత్రి, పగలు ఈ సేవ వెనుక పడితే ఏమి వస్తుంది? అని అడుగుతారు. మరి మీరేమంటారు? మాకు లభించేది మీరు కూడా అనుభవం చేసుకోండి అని చెప్పండి. అనుభవీలే ఈ సుఖాన్ని తెలుసుకోగలరు అని పాడతారు కదా!

నదా స్నేహంలో ఇమిడి ఉండే ఆత్మలకి, నదా త్యాగాన్ని భాగ్యంగా అనుభవం చేసుకునేవారికి, సదా ఒకటికి కోటానుకోట్లు భాగ్యం తయారుచేసుకునేవారికి, సదా బాప్‌దాదాను అనుసరించేవారికి, సదా బాబాని ప్రపంచంగా అనుభవం చేసుకునే హృదయ సింహాసనాధికారి పిల్లలకు మనోభిరాముడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## వర్తమాన ఈశ్వరీయ జన్మ - అమూల్య జన్మ...... 2-3-85

రత్నాల సాగరుడైన బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు రత్నాల సాగరుడైన బాబా తమ అమూల్య రత్నాలను చూస్తున్నారు. ఇది అలౌకిక అమూల్యరత్నాల యొక్క సభ. ఒక్కొక్క రత్నం అమూల్యమైనది. ఈ వర్తమాన సమయంలో విశ్వమంతటి ఆస్తిని మరియు విశ్వం యొక్క మొత్తం ఖజానాను కలిపినా దాని కంటే ఒక్కొక్క ఈశ్వరీయ రత్నం చాలా రెట్లు విలువైనది. మీ ఒక రత్నం ముందు విశ్వం యొక్క మొత్తం ఖజానా ఏమీ లేదు. ఇంత అమూల్య రత్నాలు. ఈ అమూల్య రత్నాలు ఈ సంగమయుగంలో తప్ప మొత్తం కల్పంలో లభించవు. సత్యయుగీ దేవాత్మ యొక్క పాత్ర ఈ ఈశ్వరీయ సంగమయుగీ అమూల్యరత్నాలుగా అయ్యే పాత్ర ముందు రెండవ నెంబర్ అయిపోతుంది. ఇప్పుడు మీరు ఈశ్వరుని సంతానం, సత్యయుగంలో దైవీ సంతానంగా అవుతారు. ఎలా అయితే ఈశ్వరునికి ఉన్నతమైన పేరు, మహిమ, జన్మ, కర్మ ఉందో అలాగే ఈశ్వరీయ రత్నాలకు మరియు ఈశ్వరీయ సంతానమైన ఆత్మల విలువ సర్వశ్రేష్టమైనది. ఈ శ్రేష్ట మహిమ మరియు శ్రేష్ట విలువకు యొక్క స్మృతి చిహ్నమే ఇప్పుడు కూడా అష్టరత్నాలరూపంలో మహిమ మరియు పూజ జరుగుతుంది. మరియు అష్టరత్నాలనే రకరకాల విఘ్న వినాశక రత్నాలుగా కూడా మహిమ చేస్తారు. ఎటువంటి విఘ్నమో అటువంటి విశేషత కలిగిన రత్నం యొక్క ఉంగరం ధరిస్తారు లేదా లాకెట్‌లో వేసుకుంటారు లేక ఏదోక రూపంలో ఆ రత్నాన్ని ఇంటిలో ఉంచుకుంటారు. ఇప్పుడు అంతిమ జన్మ వరకు కూడా విఘ్న వినాశకరూపంలో మీ స్మృతిచిహ్నం చూసుకుంటున్నారు. అందరు నెంబర్‌వారీగా ఉంటారు కానీ నెంబర్‌వారీగా ఉంటున్నప్పటికీ కూడా అందరూ అమూల్యమైనవారు మరియు విఘ్నవినాశకులు. ఈరోజు వరకు కూడా శ్రేష్ట స్వరూపంతో రత్నాలైన మిమ్మల్ని ఆత్మలు స్వమానంతో చూస్తున్నారు. చాలా ప్రేమతో, స్వచ్ఛతతో సంభాళిస్తున్నారు. మీరు స్వయాన్ని


Created by Universal Document Converter

అంత యోగ్యంగా భావించటం లేదు కానీ బాబాయే మిమ్మల్ని యోగ్యంగా భావించి తనవారిగా చేసుకున్నారు. నేను నీవాడిని, నీవు నావాడివి అని స్వీకరించారు. ఏ ఆత్మపై అయితే బాబా దృష్టి పడిందో ప్రభు దృష్టి పడిన కారణంగా వారు అమూల్యంగా అయిపోయారు. పరమాత్మ దృష్టి పడిన కారణంగా ఈశ్వరీయ సృష్టి యొక్క మరియు ఈశ్వరీయ ప్రపంచం యొక్క శ్రేష్ట ఆత్మగా అయిపోయారు. పారసనాథుని సంబంధంలోకి వచ్చారు కనుక బంగారం యొక్క రంగు తప్పకుండా అంటుకుంటుంది. పరమాత్మ ప్రేమ యొక్క దృష్టి లభించిన కారణంగా కల్పమంతా చైతన్య దేవతలరూపంలో, అర్ధకల్పం జడచిత్రాల రూపంలో మరియు రకరకాల స్మృతిచిహ్నాల రూపంలో, రత్నాల రూపంలో కూడా మీకు స్మృతిచిహ్నం ఉంది మరియు నక్షత్రాల రూపంలో కూడా మీకు స్మృతిచిహ్నం ఉంది. ఏ రూపంలో స్మృతిచిహ్నం ఉన్నా కల్పమంతా సర్వుల ప్రేమకి అధికారిగా చేస్తుంది. అందువలనే భక్తులు దృష్టి ద్వారా అద్భుతం చేయండి అని ఒక అరఘడియ లేదా ఒక ఘడియ దృష్టి కోసం భ్రమిస్తున్నారు. ఈ సమయంలో ప్రేమ యొక్క దృష్టియే అవినాశి ప్రేమకి యోగ్యంగా చేస్తుంది. అవినాశి ప్రాప్తి స్వతహాగానే లభిస్తుంది. ప్రేమతో స్మృతి చేస్తున్నారు, ప్రేమతో ఉంటున్నారు,మరియు ప్రేమతో చూస్తున్నారు.

రెండవ విషయం - స్వచ్ఛత అంటే పవిత్రత. మీరు ఈ సమయంలో బాబా ద్వారా పవిత్రత యొక్క జన్మ సిద్ధ అధికారాన్ని పొందుతున్నారు. పవిత్రత మరియు స్వచ్ఛత మీ స్వధర్మం అని తెలుసుకుని పవిత్రతను ధారణ చేస్తున్న కారణంగా ఎక్కడ మీ స్మృతిచిహ్నం ఉన్నా అక్కడ పవిత్రత మరియు స్వచ్ఛత కూడా స్మృతిచిహ్నరూపంలో నడుస్తున్నాయి. అర్ధకల్పం పవిత్రపాలనలో, పవిత్ర ప్రపంచంలోనే ఉంటారు కనుక అర్ధకల్పం పవిత్రతతోనే జన్మిస్తారు, పవిత్రతతోనే పాలింపబడతారు మరియు అర్ధకల్పం పవిత్రతతోనే పూజింపబడతారు.

మూడవ విషయం - మనస్సుతో శ్రేష్టంగా భావించి, అమూల్యంగా భావించి సంభాళిస్తున్నారు ఎందుకంటే ఈ సమయంలో స్వయం భగవంతుడు తల్లి, తండ్రి రూపంలో పిల్లలను సంభాళిస్తున్నారు అంటే పాలన చేస్తున్నారు. అవినాశి పాలన కారణంగా అవినాశి స్నేహంతో సంభాళిస్తున్న కారణంగా కల్పమంతా చాలా వ్యక్తిత్వంతో, స్నేహంతో, గౌరవంతో పాలించబడుతున్నారు. ఇలా ప్రేమ, స్వచ్ఛత, పవిత్రత మరియు స్నేహంతో పాలన పొందే పాత్రులుగా అవుతున్నారు కనుక ఎంత అమూల్యమైనవారో అర్ధమైందా? ప్రతి ఒక్క రత్నానికి ఎంత విలువ ఉందో అర్ధమైందా? ఈరోజు రత్నాల సాగరుడైన బాబా ప్రతి ఒక్క రత్నం యొక్క విలువను చూస్తున్నారు. మొత్తం ప్రపంచం యొక్క 100 ఆత్మలు ఒక వైపు, పంచపాండవులైన మీరు ఒకవైపు ఉన్నా మీరు ఆ 100 మంది కంటే శక్తిశాలి ఆత్మలు. ఆ 100 మంది మీ ముందు ఒక్కరికి కూడా సరిపోరు. కనుక మీరు ఇంత శక్తిశాలి ఆత్మలు. ఇంత విలువైన ఆత్మలు కనుక మీ విలువను తెలుసుకుంటున్నారా? అప్పుడప్పుడు స్వయాన్ని మర్చిపోతున్నారా? స్వయాన్ని మర్చిపోతేనే అలజడి వస్తుంది.స్వయాన్ని మర్చిపోకండి. సదా స్వయాన్ని అమూల్యంగా భావించి నడవండి. కానీ చిన్న పొరపాటు కూడా చేయకూడదు. అమూల్యమే కానీ బాబా వెంట ఉన్న కారణంగా అమూల్యంగా అయ్యారు. బాబాని మర్చిపోయి స్వయాన్ని అమూల్యంగా భావించటం కూడా తప్పు అవుతుంది. తయారు చేసినవారిని మర్చిపోకండి. తయారయ్యారు కానీ తయారుచేసిన వారి కారణంగా అలా తయారయ్యారు ఇది సరైన విధి. ఈ విధిని మర్చిపోతే తెలివి, తెలివి


Created by Universal Document Converter

తక్కువలోకి మారిపోతుంది. ఆ తర్వాత నాది అనే భావన వస్తుంది. విధిని మర్చిపోతున్న కారణంగా సిద్ధి అనుభవం అవ్వటంలేదు. అందువలన విధి పూర్వకంగా మీ విలువను తెలుసుకుని విశ్వానికి పూర్వీకులుగా అవ్వండి. నేను ఏమి చేయలేను అని అలజడి అవ్వకండి. నేనే అన్నీ చేయగలను అని ఆలోచించకండి మరియు నేను ఏమీ చేయలేను అని కూడా అనుకోకండి ఈ రెండూ తప్పే! నేను తయారయ్యాను కానీ తయారుచేసే వారు ఇలా తయారుచేసారు. బాబాని తొలగిస్తే పాపం వస్తుంది. బాబా ఉంటే పాపం ఉండదు. బాబా పేరు ఉన్న చోట పాపం నామమాత్రంగా కూడా ఉండదు. పాపం ఉంటే బాబా నామమాత్రంగా కూడా ఉండరు. కనుక మీ విలువ అర్థమైందా?

భగవంతుని దృష్టికి పాత్రులుగా అయ్యారు ఇది సాధారణ విషయం కాదు. పాలనకి పాత్రులుగా అయ్యారు. అవినాశి పవిత్రత యొక్క జన్మసిద్ధ అధికారానికి అధికారిగా అయ్యారు జన్మ సిద్ధాధికారం ఎప్పుడు కష్టంగా అనిపించదు. సహజంగా లభిస్తుంది. అలాగే అధికారి పిల్లలకు పవిత్రత కష్టం అనిపించదు. పవిత్రత కష్టం అనిపించిన వారు ఎక్కువగా అలజడి అవుతారు. పవిత్రత స్వధర్మం, జన్మసిద్ధాధికారం అనుకుంటే సహజంగా అనిపిస్తుంది. ప్రపంచంవారు కూడా మన నుంచి దూరంగా పారిపోతున్నారు? ఎందువలన? పవిత్రత నియమం కష్టంగా అనిపిస్తుంది. అధికారి ఆత్మలు కాని వారికి కష్టంగానే అనిపిస్తుంది. అధికారి ఆత్మ బాబా దగ్గరకు వస్తూనే పవిత్రత బాబా యొక్క అధికారం అందువలన పవిత్రంగా అవ్వాలి అనే దృఢసంకల్పం చేసుకుంటుంది. పవిత్రత మనస్సుని సదా ఆకర్షిస్తూ ఉంటుంది. ఒకవేళ మాయ స్వప్నంలో అయినా, సంకల్పంలో అయినా పరిక్ష తీసుకున్నా కానీ అధికారి ఆత్మ జ్ఞానస్వరూపంగా ఉన్న కారణంగా భయపడదు కానీ జ్ఞానశక్తితో సంకల్పాన్ని పరివర్తన చేసుకుంటుంది. ఒక సంకల్పంతో అనేక సంకల్పాలు రానివ్వదు. అంశాన్ని వంశంరూపంలోకి తీసుకురాదు. ఏమయ్యింది, ఇది అయ్యింది ..... ఇలా ఆలోచించటమే వంశం. ఎందుకు అనే దానితో నే క్యూ ఉంటుంది అని చెప్పాను కదా? ఇది వంశాన్ని ఉత్పత్తి చేస్తుంది. వచ్చింది మరియు సదాకాలికంగా వెళ్ళిపోయింది. పరిక్ష పెట్టడానికి వచ్చింది, పాస్ అయ్యాము, వెళ్ళిపోయింది. మాయ ఎందుకు వచ్చింది,ఎక్కడి నుండి వచ్చింది? అక్కడి నుండి వచ్చింది,ఇక్కడి నుండి వచ్చింది, రాకూడదు, ఎందుకు వచ్చింది? ఇలా ఈ వంశం ఉండకూడదు. సరే అది వచ్చింది దానిని మీరు కూర్చోపెట్టకండి. తరిమేయండి. ఎందుకు వచ్చింది...అని ఆలోచిస్తూ ఉంటే అది కూర్చుండిపో తుంది. ముందుకు తీసుకువెళటానికి, పేపర్ ఇవ్వటానికి వచ్చింది. క్లాసులో ముందుకు తీసుకువెళ్ళటానికి అనుభవీగా చేయటానికి వచ్చింది. ఎందుకు వచ్చింది, ఎలా వచ్చింది, ఇలా వచ్చింది అని ఆలోచించకండి. మరలా మాయ యొక్క రూపం ఇలా కూడా ఉంటుందా అని ఆలోచిస్తున్నారు. ఎర్రగా ఉంది, పచ్చగా ఉంది, నీలంగా ఉంది ఇలా విస్తారంలోకి వెళ్ళిపోతున్నారు. దీనిలోకి వెళ్ళకండి. ఎందుకు భయపడుతున్నారు! దానిని దాటేయండి. పాస్‌విత్ ఆనర్‌గా అయిపోండి. జ్ఞానశక్తి శస్త్రంలాంటిది. మీరు మాస్టర్ సర్వశక్తివంతులు, త్రికాలదర్శులు, త్రివేణీలు. ఇంక లోపం ఏముంది? తొందరగా భయపడకండి. చీమ వచ్చినా భయపడిపోతున్నారు. ఎక్కువ ఆలోచిస్తున్నారు. ఆలోచించటం అంటే మాయకి ఆతిథ్యం ఇవ్వటం. మాయకు ఆధిత్యం ఇచ్చిన తర్వాత అది తన ఇంటిగా చేసేసుకుంటుంది. మార్గంలో వెళ్తున్నప్పుడు ఏదైనా మురికి వస్తువు కనిపిస్తే ఏమి చేస్తారు? నిల్చుని ఇది ఎవరు పారేశారు? ఎందుకు పారేశారు? అని ఆలోచిస్తారా?


Created by Universal Document Converter

ఇలా పడేయకూడదు అని ఆలోచిస్తారా లేదా దానిని దాటి ముందుకు వెళ్ళిపోతారా? ఎక్కువ వ్యర్థ సంకల్పాల యొక్క వంశాన్ని ఉత్పన్నం కానివ్వకండి. అంశరూపంలోనే సమాప్తి చేసేయండి. మొదట అది సెకను విషయంగానే ఉంటుంది తర్వాత దానిని రోజుల్లోకి, నెలల్లోకి పెంచేసుకుంటున్నారు. ఒక నెల తర్వాత ఏమయ్యింది అని అడిగితే అది ఒక సెకను విషయం ఉంటుంది అంతే అందువలన భయపడకండి. లోతులకి వెళ్ళండి. జ్ఞానం యొక్క లోతులకి వెళ్ళండి, విషయాలు యొక్క లోతులకి కాదు. బాప్‌దాదా ఇంత శ్రేష్ఠ అమూల్య రత్నాలైన పిల్లలు మట్టికణాలతో ఆడుకోవటం చూసి వీరు రత్నాలు, రత్నాలతో ఆడుకోవటానికి బదులు మట్టికణాలతో ఆడుకుంటున్నారు అని అనుకుంటున్నారు మీరు రత్నాలు కనుక రత్నాలతో ఆడుకోండి.

బాప్‌దాదా ఎంతో ప్రేమతో పాలన చేస్తున్నారు అయినా మరలా మట్టి కణాలతో ఆడుకోవటం ఎలా చూడగలరు! మరలా మురికి అయిపోయి మరలా శుభ్రం చేయండి, శుభ్రం చేయండి అంటున్నారు.ఇప్పుడు ఏమి చేయము,ఎలా చేయము అని భయపడిపోతున్నారు కూడా! క్రింద పడి ఉండే మట్టితో ఎందుకు ఆడుకుంటున్నారు, కనుక సదా మీ విలువను తెలుసుకోండి. మంచిది.

ఈ విధంగా కల్పమంతటిలో విలువైన ఆత్మలకు, ప్రభు ప్రేమకి పాత్రులైన ఆత్మలకు, పవిత్రత యొక్క జన్మసిద్ధ అధికార అధికారి ఆత్మలకు, సదా బాబా మరియు నేను ఈ విధి ద్వారా సిద్ధి పొందే ఆత్మలకు, సదా అమూల్యరత్నాలుగా అయ్యి రత్నాలతో ఆడుకునే రాయల్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## హోలీ యొక్క ఆధ్యాత్మిక రహస్యం .....6-3-85

పతిత పావనుడైన శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు పవిత్రుడు మరియు ఉన్నతుడైన బాబా తన యొక్క పవిత్రమైన మరియు సంతోషవంతమైన హంసలతో హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. త్రిమూర్తి బాబా మూడు రకాలుగా హోలీ యొక్క దివ్యరహస్యాన్ని వినిపించటానికి వచ్చారు. సంగమయుగం అంటేనే హోలీ (పవిత్ర) యుగం. సంగమయుగం అంటే ఉత్సవం యొక్క యుగం. శ్రేష్ఠాత్మలైన మీకు ప్రతి రోజు, ప్రతి సమయం ఉత్సాహంతో నిండిన ఉత్సవం. అజ్ఞానీ ఆత్మలు స్వయం ఉత్సాహంగా ఉండేటందుకు ఉత్సవం జరుపుకుంటారు కానీ శ్రేష్ఠాత్మలైన మీకు బ్రాహ్మణజీవితమంతా ఉత్సాహం యొక్క జీవితమే. ఉత్సాహంతో మరియు సంతోషంతో నిండిన జీవితం. అందువలన సంగమయుగమే ఉత్సవం యొక్క యుగం. ఈశ్వరీయ జీవితం అంటే సదా ఉత్సాహ ఉల్లాసాలు కలిగిన జీవితం. సదా సంతోషాలతో నాట్యం చేస్తూ, జ్ఞానమనే శక్తిశాలి అమృతాన్ని త్రాగుతూ, సుఖం యొక్క మరియు మనస్ఫూర్వకమైన స్నేహం యొక్క పాట పాడుతూ మీ శ్రేష్ఠ జీవితాన్ని గడుపుతున్నారు. అజ్ఞానీ ఆత్మలు ఒక రోజు జరుపుకుంటూ అల్పకాలిక ఉత్సాహంలోకి వస్తారు మరలా ఎలా ఉన్నవారు అలా అయిపోతున్నారు. మీరు ఉత్సవం జరుపుకుంటూ స్వయం పవిత్రంగా అవుతున్నారు మరియు ఇతరులని కూడా పవిత్రంగా చేస్తున్నారు. వారు కేవలం జరుపుకుంటారు

Created by Universal Document Converter

మరియు మీరు జరుపుకుంటూ తయారైపోతున్నారు. ప్రజలు మూడు రకాలుగా హోలీ జరుపుకుంటారు. 1. అంటించేటువంటి హోలీ 2. రంగు చల్లుకునే హోలీ 3. మంగళ కలయిక జరుపుకునే హోలీ. ఈ మూడు రకాలైన హోలీకి ఆధ్యాత్మిక రహస్యం ఉంది కానీ వారు స్థూలరూపంలో జరుపుకుంటున్నారు. ఈ సంగమయుగంలో మీరు ఎప్పుడైతే బాబావారిగా అవుతున్నారో అంటే పవిత్రంగా అవుతున్నారో అప్పుడు మొదట ఏమి చేస్తున్నారు? మొదట పాత స్వభావసంస్కారాలను యోగాగ్నిలో భస్మం చేసుకుంటున్నారు అంటే అంటిస్తున్నారు దీని తర్వాతే స్మృతి ద్వారా బాబా సాంగత్యమనే రంగు అంటుకుంటుంది. మీరు కూడా మొదట అంటించేటటువంటి హోలీ జరుపుకుంటున్నారు తర్వాత ప్రభు సాంగత్యం యొక్క రంగు అంటుకుంటుంది అంటే బాబా సమానంగా అవుతున్నారు.బాబా జ్ఞానసాగరుడు కనుక బాబా సాంగత్యమనే రంగుతో పిల్లలు కూడా జ్ఞానస్వరూపంగా అవుతున్నారు.బాబా గుణాలు మీ గుణాలుగా అయిపోతున్నాయి. బాబా యొక్క శక్తులు మీ ఖజానాగా అవుతున్నాయి. మీ ఆస్తిగా అవుతున్నాయి కనుక సాంగత్యమనే రంగు ఎంతగా అంటుకుంటుందంటే జన్మ జన్మాంతరాలకు అవినాశిగా అంటుకుంటుంది. ఇలా ఎప్పుడైతే ఈ సాంగత్యం యొక్క రంగు అంటుకుంటుందో అప్పుడు ఈ రంగు యొక్క హోలీ జరుపుకుంటారు. దీని ద్వారా ఆత్మ మరియు పరమాత్మ యొక్క హోలీ మరియు బాబా మరియు పిల్లల యొక్క శ్రేష్ఠ కలయిక సదా జరుగుతూ ఉంటుంది. అజ్ఞానీ ఆత్మలు మీ ఆత్మిక హోలీని స్మృతిచిహ్నరూపంలో జరుపుకోవటం ప్రారంభించారు. ఉత్సాహంతో నిండిన మీ ప్రత్యక్ష జీవితాన్ని ప్రజలు రకరకాల స్మృతిచిహ్నాలుగా జరుపుకుని అల్పకాలికంగా సంతోషపడుతున్నారు. ప్రతీ అడుగులో మీ శ్రేష్ఠ జీవితంలో లభించిన విశేషతలను స్మృతి చేసుకుని కొద్ది సమయం ఆనందంగా జరుపుకుంటున్నారు. ఈ స్మృతిచిహ్నాలను చూస్తూ ఇవి మా విశేషతల స్మృతిచిహ్నాలే అని సంతోషపడుతున్నారా? మీరు మాయని అంటించారు మరియు వారు హోలికను తయారుచేసి అంటిస్తారు. ఎంత రమణీయక కథలు తయారుచేసారంటే అది విని మా విషయాలు ఇలా తయారుచేసారు అని మీకు నవ్వు వస్తుంది కదా! హోలీ యొక్క ఉత్సవాన్ని మీ యొక్క రకరకాల ప్రాప్తుల స్మృతిచిహ్నంగా జరుపుకుంటున్నారు. ఇప్పుడు మీరు సదా సంతోషంగా ఉంటున్నారు. ఈ సంతోషమనే ప్రాప్తికి స్మృతిచిహ్నంగా చాలా సంతోషంగా వారు హోలీ జరుపుకుంటున్నారు. ఆ సమయంలో అన్ని దు:ఖాలు మర్చిపోతారు. మీరు సదాకాలికంగా దు:ఖాలను మర్చిపోయారు ఇలా మీ సంతోషం యొక్క ప్రాప్తికి వారు స్మృతిచిహ్నంగా జరుపుకుంటున్నారు మరియు జరుపుకునే సమయంలో కూడా చిన్నవారు, పెద్దవారు అందరు తేలికగా అయ్యి తేలికరూపంలో జరుపుకుంటున్నారు. ఆ రోజు అందరి మూడ్ కూడా తేలికగా ఉంటుంది. ఇది మీరు డబుల్‌లైట్ అయిన దానికి స్మృతిచిహ్నం. మీరు ప్రభు సాంగత్యమనే రంగుతో రంగరించబడినప్పుడు డబుల్‌లైట్‌గా అవుతున్నారు కదా! కనుక అది ఈ విశేషతకి స్మృతిచిహ్నం. మరొక విషయం ఏమిటంటే ఆ రోజు చిన్నవారు, పెద్దవారు ఏ సంబంధంవారైనా కానీ సమాన స్వభావంలో ఉంటారు. చిన్న మనవడు కూడా ఆ రోజు తన తాతకి రంగు అంటించేస్తాడు. అన్ని సంబంధాలను, ఆయుష్షను మర్చిపోతారు. సమాన భావంలోకి వచ్చేస్తారు. ఇది కూడా మీ యొక్క విశేష సమానభావం అంటే సోదరుల స్థితికి గుర్తు మరియు ఏ దేహసంబంధం యొక్క దృష్టి ఉండదు. ఇది అందరు సోదరులు అనే సమానస్థితికి స్మృతిచిహ్నం. మరొక విషయమేమిటంటే ఈ రోజు


Created by Universal Document Converter

రకరకాల రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. ఇది కూడా ఈ సమయంలో మీ సేవకి స్మృతిచిహ్నం. మీ దృష్టి యొక్క పిచికారి ద్వారా ప్రేమ స్వరూపంగా తయారుచేసే రంగు, ఆనందస్వరూపంగా తయారుచేసే రంగు, సుఖం, శాంతి, శక్తులు ఇలా ప్రతి ఆత్మకు ఎన్ని రంగులు అంటిస్తున్నారు? సదా అంటుకుని ఉండే రంగు అంటిస్తున్నారా? అది తొలగించబడ కూడదు. శ్రమ అనిపించకూడదు మరియు ప్రతి ఆత్మ ఆ రంగుతోనే రండరించబడి ఉండాలి అని కోరుకోవాలి. అందరి దగ్గర ఈ ఆత్మిక రంగుల యొక్క ఆత్మికదృష్టి అనే పిచికారి ఉంది కదా! ఈ ఆత్మిక హోలీ మీ అందరి జీవితం యొక్క స్మృతిచిహ్నం అలాగే బాప్‌దాదా ద్వారా మంగళ కలయిక జరుపుకున్నారు. మరియు కలయిక జరుపుకుంటూ బాబా సమానంగా అయిపోయారు. బాబాతో కంబైండ్‌గా ఉండిపోయే మంగళ కలయిక జరుపుకున్నారు ఇక మిమ్మల్ని ఎవరు వేరు చేయలేరు.

మరొక విషయం ఏమిటంటే – ఈ రోజు జరిగిపోయిన విషయాలను మర్చిపోయే రోజు. 63 జన్మల నుంచి జరిగిపోయింది మర్చిపోతున్నారు కదా! జరిగిపోయిన వాటికి బిందువు పెడుతున్నారు కదా! అందువలనే హోలీ అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది అనే అర్థం కూడా చెప్తారు. మనకి ఎంత కఠినమయిన శత్రువు అయినా కానీ ఆ శత్రుత్వాన్ని మర్చిపోయి కలుపుకునే రోజుగా జరుపుకుంటారు. మీరు కూడా ఆత్మకి శత్రువులైన అయిన ఆసురీ సంస్కారాలను, ఆసురీ స్వభావాలను మర్చిపోయి ప్రభు కలయిక జరుపుకున్నారు కదా! సంకల్పంలో కూడా ఈ పాత సంస్కారాలు స్మృతిలోకి రాకూడదు. ఇలా మీరు మరిచిపోయే విశేషతకు కూడా స్మృతిచిహ్నం జరుపుకుంటున్నారు. మీ విశేషతలు ఎన్ని ఉన్నాయో విన్నారా? మీ ప్రతి గుణానికి, ప్రతి విశేషతకు, కర్మకు వేర్వేరుగా స్మృతిచిహ్నం తయారు చేసారు. ఎవరి ప్రతి కర్మ స్మృతిచిహ్నంగా అవుతుందో, దానిని జ్ఞాపకం చేసుకుని అందరు సంతోషిస్తారో వారు ఎంత గొప్ప ఆత్మలు? స్వయం మీరు ఎవరు అనేది మీకు అర్థమైందా?

డబుల్ విదేశీయులు మీ శ్రేష్టత యొక్క స్మృతిచిహ్నాన్ని తెలుసుకోకపోయినా కానీ మీ స్మృతి యొక్క మహత్యాన్ని ప్రపంచంవారు గుర్తుంచుకుని స్మృతిచిహ్నాన్ని తయారుచేసారు. హోలీ అంటే ఏమిటో అర్థమైందా? మీరందరు రంగుతో రంగరించబడి ఉన్నారు కదా! బాబా ప్రేమ అనే రంగుని ఎంతగా రంగరించుకున్నారంటే బాబా తప్ప ఎవరూ కనిపించటం లేదు. స్నేహంతోనే తింటున్నారు, త్రాగుతున్నారు, నడుస్తున్నారు, పాడుతున్నారు, నాట్యం చేస్తున్నారు. ఇలా పక్కాగా (గట్టిగా) రంగు అంటిందా? లేక చెరిగిపోతుందా? జరిగిపోయిందేదో జరిగిపోయింది అని అనుకుంటున్నారా? పొరపాటున కూడా పాత విషయం జ్ఞాపకం రాకూడదు. ఏం చేయము వచ్చేసింది అంటారు కదా! ఇది పొరపాటుతో వచ్చేస్తుంది. క్రొత్త జన్మ, క్రొత్త విషయాలు, క్రొత్త సంస్కారాలు, క్రొత్త ప్రపంచం, బ్రాహ్మణుల ప్రపంచం కూడా క్రొత్తదే. బ్రాహ్మణుల భాష కూడా క్రొత్తదే. ఆత్మ భాష క్రొత్తది కదా! వారు ఏమి చెప్తారు? మరియు మీరేమి చెప్తారు? పరమాత్మ గురించి కూడా క్రొత్త విషయాలు చెప్తారు. భాష కూడా క్రొత్తది మరియు ఆచార,వ్యవహారాలు కూడా క్రొత్తవే. సంబంధ, సంపర్కాలు కూడా క్రొత్తవే. అన్నీ క్రొత్తవే. పాతవి సమాప్తి అయిపోయాయి, క్రొత్తవి ప్రారంభం అయ్యాయి కనుక క్రొత్త పాట పాడుతున్నారా? ఎందుకు? ఏమిటి? అనేది పాత పాట. ఆహా! ఓహో! ఓహో హో! అనేది క్రొత్త పాట మరి ఏ పాట పాడుతున్నారు? అయ్యో,


Created by Universal Document Converter

అయ్యో అనేవారు ప్రపంచంలో చాలా మంది ఉన్నారు. మీరు అలా అనకూడదు కనుక అవినాశి హోలీ జరుపుకున్నారు అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించి సంపూర్ణ పవిత్రంగా అయ్యారు. బాబా సాంగత్యమనే రంగులో రంగరించబడి ఉన్నారు అంటే హోలీ జరుపుకున్నారు కదా!

సదా బాబా మరియు నేను కలిసి ఉన్నాము మరియు సంగమయుగంలో సదా కలిసే ఉంటాము, ఎప్పుడూ వేరు కాము, నేను మరియు నా బాబా కలిసే ఉంటాము అనే ఉత్సాహ, ఉల్లాసాలు మనస్సులో ఉన్నాయి కదా! పరదా వెనుక మూడవ వారు ఎవరైనా ఉన్నారా? అప్పుడప్పుడు ఎలుక, అప్పుడప్పుడు పిల్లి ఇలా బయటకు రావటం లేదు కదా! అన్నీ సమాప్తి అయిపోయాయి కదా! బాబా లభించారు అంటే అన్నీ లభించినట్లే. ఇక ఏదీ ఉండకూడదు. సంబంధం, ఖజానా, శక్తి, గుణం,జ్ఞానం ఏదీ లోటు లేదు ఏ ప్రాప్తి లోటు లేదు మరి ఇంకేమి కావాలి? దీనినే హోలీ జరుపుకోవటం అంటారు. అర్ధమైందా!

మీరు ఎంత ఆనందంలో ఉంటున్నారు! నిశ్చింతా చక్రవర్తులు. గుడ్డి గవ్వలు కూడా లేకుండా చక్రవర్తులుగా అయ్యారు.నిశ్చింతాచక్రవర్తులు. ఇలాంటి ఆనందంలో ఎవరు ఉండరు. ఈ ప్రపంచంలో షావుకారులకి షావుకారులు అయినా లేదా ప్రపంచంలో ఉన్నత వ్యక్తులైనా, శాస్త్రవాదులైనా, వేదాలు చదివేవారైనా, ఎక్కువ భక్తి చేసేవారైనా, నెంబర్‌వన్ వైజ్ఞానికులైనా ఏ వృత్తి చేసేవారైనా ఇటువంటి జీవితం యొక్క ఆనందంలో ఉండలేరు. ఈ జీవితంలో శ్రమ ఉండదు. ప్రేమయే ప్రేమ. చింత ఉండదు కానీ శుభచింతకులుగా,శుభచింతనలో ఉంటారు. విశ్వమంతా చక్రం తిరిగి ఇటువంటి ఆనందమయ జీవితం కలిగిన వారు ఎవరైనా కనిపిస్తే తీసుకురండి. అందువలనే మధువనంలో మరియు బాబా ప్రపంచంలో ఆనందమే ఆనందం అని పాట పాడతారు కదా! తింటున్నా ఆనందమే, నిద్రపోతున్నా ఆనందమే. ట్యాబ్లెట్స్ వేసుకుని నిద్రపోవాల్సిన అవసరం ఉండదు. బాబాతో కలిసి నిద్రపోతే మందు వేసుకోవాల్సిన అవసరం ఉండదు. ఒంటరిగా నిద్రపోతే అయ్యో, బ్లడ్ ప్రెషర్ జబ్బు ఉంది అనే ఆలోచనలో ఉంటారు అప్పుడు మందు వేసుకోవాల్సి ఉంటుంది. బాబా తోడుగా ఉన్నారు, బాబా వెంట నిద్రపోతున్నాను అనుకుంటే ఇదే మందు. ఆదిలో మందులుండేవి కాదు, అలాంటి సమయం ఇప్పుడు మరలా వస్తుంది. ఆది సమయం జ్ఞాపకం ఉంది కదా! ఆదిలో ఎంత సమయం మందులు లేవు ! కొద్దిగా మీగడ మరియు వెన్న తినేవారు మందు వేసుకునే వారు కాదు. ఆదిలో అభ్యాసం చేయించారు కదా! ఇది పాత శరీరం, అంతిమంలో మరలా ఆదిలో రోజులే పునరావృత్తం అవుతాయి.అందరు చాలా విచిత్రమైన సాక్షాత్కారాలు కూడా చేసుకునేవారు. ఒక్కసారి సాక్షాత్కారం జరగాలి అనే కోరిక అందరికీ ఉంది కదా! అంతిమం వరకు ఎవరైతే పక్కాగా ఉంటారో వారికే సాక్షాత్కారాలు జరుగుతాయి మరియు అటువంటి ఆత్మల సంఘటనతో బట్టీ ఉంటుంది. సేవ పూర్తి అయిపోతుంది. ఇప్పుడు సేవ కారణంగా అక్కడికి, ఇక్కడికి వెళ్ళిపోయారు తర్వాత నదులన్నీ సాగరంలో కలిసిపోతాయి. కానీ సమయం నాజూకుగా ఉంటుంది. సాధనాలు ఉన్నప్పటికీ పనిచేయవు అందువలన బుద్ధి లైన్ చాలా స్పష్టంగా ఉండాలి. అప్పుడే ఆ సమయంలో ఏమి చేయాలి అనేది టచ్ అవుతుంది. ఒక్క సెకను ఆలస్యం అయినా ఆ సంకల్పం గ్రహించలేరు. ఎలా అయితే స్థూలంగా కూడా బటన్ నొక్కటంలో ఒక్క సెకను ఆలస్యం చేస్తే ఫలితం ఏమి వస్తుంది? అలాగే ఇక్కడ కూడా ఈ ప్రేరణ పొందటంలో ఒక్క


Created by Universal Document Converter

సెకను ఆలస్యం అయినా చేరుకోవటం కష్టమైపోతుంది. వారు కూడా ఎంత ధ్యాసతో కూర్చుంటారు. ఇది బుద్ధికి అందే ప్రేరణ. ఎలా అయితే ఆదిలో ఇంటిలో ఉండగానే ఫలానా చోటికి రండి అనే ఆహ్వానం వచ్చేది,ఇప్పుడే రండి అని పిలుపు వచ్చేది, వెంటనే వెళ్ళిపోయేవారు అలాగే అంతిమంలో కూడా బాబా యొక్క ప్రేరణ అందుతుంది. ఎలాగైతే సాకారంలో బాబా పిల్లలందరిని పిలిపించేవారో అలాగే ఆకారి రూపం ద్వారా పిల్లలందరినీ రండి, రండి అని ఆహ్వానిస్తారు. అప్పుడు వెంటనే రావాలి మరియు వెంటనే బాబాతో కలిసి ఇంటికి వెళ్ళిపోవాలి కనుక సదా మీ బుద్ధి లైన్ చాలా స్పష్టంగా ఉండాలి. ఎక్కడికైనా వెళ్ళింది అంటే బాబా ప్రేరణ, బాబా ఆహ్వానం మిస్ అయిపోతారు. ఇవన్నీ జరగనున్నాయి.

టీచర్స్ మేము చేరిపోతాము అని ఆలోచిస్తున్నారు కానీ బాబా ద్వారా మీకు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండే ఆజ్ఞ లభిస్తుంది. అక్కడే మీ ద్వారా ఏదో విశేష కార్యం చేయిస్తారు మరియు అక్కడే ఉండి మీరు ఇతరులకి శక్తినిచ్చే కార్యం చేయాల్సి ఉంటుంది. కొంతమందిని వెంట తీసుకువెళ్ళాల్సి ఉంటుంది, ఇది కూడా జరుగుతుంది కానీ బాబా ఆజ్ఞానుసారం జరుగుతుంది. మన్మతంతో కాదు, తగుల్పాటుతో కాదు. అయ్యో నా సెంటర్ అని జ్ఞాపకం రాకూడదు. ఫలానా జిజ్ఞాసువుని కూడా తీసుకువెళ్ళాలి, వీరు అనన్య పిల్లలు, సహాయకారులు ఇలా అనుకోకండి ఇలా మీరు ఎవరి కోసమైనా ఆగిపోతే మీరు కూడా ఇక్కడే ఉండిపోతారు ఇలా తయారై ఉన్నారు కదా! వీరినే ఎవరెడి అంటారు. అన్నీ సర్దుకునే ఉండాలి. ఆ సమయంలో ఇది చేయాలి, ఇది చేయాలి అని సర్దుకునే సంకల్పం రాకూడదు. సాకారంలో బ్రహ్మాబాబా ఉన్నప్పుడు సేవాధారి పిల్లల స్థూల బ్యాగులు సదా తయారుగా ఉండేవి. ట్రైన్ 5 నిముషాల్లో వస్తుందనగా బాబా ఆజ్ఞ ఇచ్చేవారు,వెళ్ళిపోయేవారు. ఇలా వారు బ్యాగ్‌లు సదా తయారుగా ఉంచుకునేవారు. ట్రైన్ వెళ్ళిపోతే మరలా ప్రక్క స్టేషన్‌కి కూడా వెళ్ళి ఎక్కేవారు కదా! ఇలా అనుభవం అయ్యింది కదా! అలాగే ఇప్పుడు మనస్సు యొక్క స్థితి అనే పెట్టె, బెడ్డింగ్ తయారుగా ఉండాలి. బాబా పిలవగానే పిల్లలు తయారుగా ఉండాలి. వీరినే ఎవరెడి అంటారు. మంచిది.

ఈ విధంగా సదా సాంగత్యం అనే రంగుతో రంగరించబడి ఉండే ఆత్మలకు, సదా జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించి వర్తమానాన్ని మరియు భవిష్యత్తుని శ్రేష్టంగా చేసుకునేవారికి, సదా పరమాత్మ కలయిక జరుపుకునే వారికి, సదా ప్రతి కర్మ స్మృతిలో ఉండి చేసేవారికి అంటే ప్రతి కర్మను స్మృతిచిహ్నంగా తయారుచేసుకునేవారికి, సదా సంతోషంతో నాట్యం చేస్తూ, పాడుతూ సంగమయుగాన్ని ఆనందంగా గడిపేవారికి, ఇలా బాబా సమానంగా బాబా యొక్క ప్రతి సంకల్పాన్ని గ్రహించే వారికి, సదా బుద్ధిని శ్రేష్టంగా మరియు స్పష్టంగా ఉంచుకునే వారికి, ఇలా పవిత్రమైన, సంతోషకరమైన హంసలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# గోల్డెన్ జూబ్లీ ద్వారా స్వర్ణిమయుగం వచ్చేసూచన ......7-3-85

స్వర్ణిమయుగం యొక్క స్థాపకుడైన శివబాబా తన విజయీరత్నాలతో మాట్లాడుతున్నారు:-

ఈ రోజు బాప్‌దాదా పిల్లలందరి పురుషార్థం యొక్క సంలగ్నతని చూస్తున్నారు. ప్రతి బిడ్డ ధైర్యంతో మరియు ఉల్లాసాలతో ముందుకు వెళ్తున్నారు. ధైర్యం కూడా అందరిలో ఉంది మరియు ఉత్సాహ, ఉల్లాసాలు కూడా అందరిలో ఉన్నాయి. మేము బాప్‌దాదా యొక్క సమీప రత్నాలుగా, కంఠి రత్నాలుగా, హృదయసింహాసనాధికారులుగా, మనోభిరామునికి ప్రియంగా అవ్వాలి అనే శ్రేష్టసంకల్పం అందరిలో ఉంది. అందరికి సంపన్నంగా అయ్యే లక్ష్యం కూడా ఉంది. పిల్లలందరి మనస్సులో స్నేహానికి బదులుగా మేము సంపన్నంగా మరియు సమానంగా అవ్వాలనే సంకల్పం ఉంది. మరియు ఈ లక్ష్యంతో ముందుకు వెళ్ళటంలో సఫలం కూడా అవుతున్నారు. ఎవరినైనా ఎలా అవ్వాలనుకుంటున్నారు? అని అడిగితే అందరికీ సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలనే ఒకే ఉత్సాహం ఉంది అని చెప్తారు. బాప్‌దాదా అందరి ఉత్సాహం మరియు సంపూర్ణంగా మరియు సంపన్నంగా అవ్వాలి అనే శ్రేష్ట లక్ష్యం చూసి సంతోషిస్తున్నారు. పిల్లలందరు ఒకే బాబా, ఒకే మతం, ఒకే లక్ష్యం, ఒకే ఇల్లు,ఒకే రాజ్యంలో నడుస్తున్నారు మరియు ఎగురుతున్నారు. ఒకే బాబా మరియు యోగీ మరియు యోగ్య పిల్లలు ప్రతి ఒక్కరు ఒకరికంటే ఒకరు విశేషతలతో విశేషంగా ముందుకి వెళ్తున్నారు. కల్పమంతటిలో ఇటువంటి తండ్రి మరియు పిల్లలు ఎక్కడ ఉండరు. ఏ బిడ్డ ఉత్సాహ, ఉల్లాసాలలో తక్కువ కాదు. విశేషతా సంపన్న ఆత్మలు. ఒకే సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉన్నారు. ఇలా ఎక్కడ ఉండరు అందువలనే బాప్‌దాదాకి కూడా ఇటువంటి పిల్లలను చూసి గర్వంగా ఉంది అలాగే పిల్లలకి కూడా బాబా గురించి గర్వంగా ఉంది. ఎక్కడ చూసినా అందరి మనస్సులో బాబా మరియు సేవ ఇదే సంలగ్నత ఉంది. ఎంత బాబాపై స్నేహం ఉందో అంత సేవపై కూడా స్నేహం ఉంది. ఈ రెండు స్నేహాలు బ్రాహ్మణజీవితానికి ప్రాణం. దీనిలోనే సదా బిజీగా ఉంటున్న కారణంగా మాయాజీత్‌గా అవుతున్నారు.

బాప్‌దాదా దగ్గరకి పిల్లలందరి సేవా ఉత్సాహ, ఉల్లాసాల ప్లాన్స్ చేరుతున్నాయి. అందరు ప్లాన్స్ చాలా మంచిగా వేస్తున్నారు. డ్రామానుసారం ఆది నుండి ఇప్పటి దరకు ఏ విధి ద్వారా వృద్ధి పొందుతూ వచ్చారో అది చాలా మంచిగానే ఉంది. ఇప్పుడు సేవ యొక్క మరియు బ్రాహ్మణులు విజయీరత్నంగా అవ్వటంలో మరియు సఫలతలో చాలా సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు గోల్డెన్ జూబ్లీ వరకు చేరుకున్నారు. గోల్డెన్ జూబ్లీ ఎందుకు జరుపుకుంటున్నారు? ప్రపంచం యొక్క స్థూల లెక్కతో జరుపుకుంటున్నారా? లేక సమయానుసారం విశ్వానికి తీవ్ర వేగంలో సందేశం ఇచ్చే ఉత్సాహంతో జరుపుకుంటున్నారా? నలువైపుల ధ్వనితో నిద్రపోతున్న ఆత్మలను మేల్కొల్పటానికి సాధనం తయారుచేస్తున్నారు. ఎక్కడ విన్నా మరియు ఎక్కడ చూసినా నలువైపుల ఇదే ప్రతిధ్వనిస్తూ వినిపించాలి- సమయానుసారం ఇప్పుడు స్వర్ణిమయుగం, స్వర్ణిమ సమయం వస్తుంది అని స్వర్ణిమ సందేశం ద్వారా శుభవార్త అందాలి. ఈ గోల్డెన్ జూబ్లీ ద్వారా స్వర్ణిమ యుగం వస్తుంది అనే విశేష సూచన మరియు సందేశం ఇవ్వటానికి తయారవుతున్నారు కదా! ఇప్పుడు స్వర్ణిమసమయం వచ్చేస్తుంది అనే అల నలువైపుల రావాలి. నలువైపుల ఇటువంటి దృశ్యం కనిపించాలి. ఎలా అయితే అంధకారం తర్వాత సూర్యుడు ఉదయిస్తే ఎలా ఉంటుందో


Created by Universal Document Converter

అలాగే సూర్యుడు ఉదయించటం మరియు వెలుగు రావటం ఈ శుభవార్త నలువైపుల వ్యాపించాలి అప్పుడు అంధకారం మర్చిపోయి వెలుగులోకి వస్తారు అలాగే విశ్వాత్మలు దు:ఖం, అశాంతి యొక్క సమాచారం విని, వినాశనం యొక్క భయంతో భయభీతులై, బలహీనమైపోయారు, నిరాశ అయిపోయారు అటువంటి ఆత్మలకు ఇప్పుడు ఈ గోల్డెన్ జూబ్లీ ద్వారా శుభ ఆశల సూర్యుడు ఉదయించారు అనే అనుభవం చేయించండి. ఎలా అయితే ఇప్పుడు వినాశనం యొక్క అల వ్యాపించి ఉందో అలాగే స్థాపన యొక్క శుభవార్త అల నలువైపుల వ్యాపింపచేయండి. అందరి మనస్సులలో ఈ ఆశాసితార మెరిపించండి. ఏమౌతుంది? ఏమౌతుంది? అనే దానిక బదులు ఇది జరుగుతుంది అని తెలుసుకోవాలి. ఇటువంటి అల వ్యాపింపచేయండి. గోల్డెన్ జూబ్లీ స్వర్ణిమ యుగం వచ్చే శుభవార్తకు సాధనం. ఎలా అయితే మీకు దు:ఖధామాన్ని చూస్తూ కూడా సుఖధామం స్వతహాగానే స్మృతిలో ఉంటుంది మరియు సుఖధామం యొక్క స్మృతి దు:ఖధామాన్ని మరిపింపచేస్తుంది మరియు సుఖధామం లేదా శాంతిధామం వెళ్ళే ఏర్పాట్లలో నిమగ్నం అయ్యి ఉన్నారు. పరంధామానికి వెళ్ళాలి మరియు సుఖధామంలోకి రావాలి. వెళ్ళాలి మరియు రావాలి ఈ స్మృతి శక్తివంతంగా కూడా తయారుచేస్తుంది మరియు సంతోషంగా సేవకి కూడా నిమిత్తంగా చేస్తుంది. ఇప్పుడు ప్రజలు దు:ఖం యొక్క వార్తలు చాలా వింటున్నారు. ఇప్పుడు ఈ శుభవార్త ద్వారా దు:ఖధామం నుండి సుఖధామం వెళ్ళటానికి సంతోషంగా తయారుచేయండి. మేము కూడా వెళ్ళాలి అనే అల వారిలో వ్యాపింపచేయండి. నిరాశ ఆత్మలకు ఆశను కలిగించండి. బలహీన ఆత్మలకు శుభవార్త వినిపించండి. ఇటువంటి ప్లాన్స్ తయారు చేయండి. విశేషంగా సమాచార పత్రాలలో లేదా ఏదైనా ధ్వని వ్యాపింపచేసే సాధనంతో ఒకే సమయంలో ఒకే శుభవార్త మరియు సందేశం నలువైపులకు అందాలి. ఎక్కడనుండి ఎవరు వచ్చినా ఒకే విషయం అందరికీ తెలియాలి. ఈ పద్ధతితో నలువైపుల ఒకే మాట వినిపిస్తుంది, నవీనత కూడా చేయాలి. మీ జ్ఞానస్వరూపాన్ని కూడా ప్రత్యక్షం చేయాలి. ఇప్పుడు మిమ్మల్ని శాంతి స్వరూప ఆత్మలుగా, శాంతి యొక్క సహజమార్గం చెప్పేవారిగా భావిస్తున్నారు. ఈ స్వరూపం ప్రత్యక్షం అయ్యింది మరియు అవుతుంది కూడా కానీ జ్ఞానసాగరుని బాబా యొక్క జ్ఞానం ఇదే. ఈ ధ్వని ఉండాలి. ఎలా అయితే ఇప్పుడు శాంతి స్థానం ఇదే అంటున్నారో అలాగే అందరి నోటినుండి సత్యజ్ఞానం ఇదే అనే ధ్వని రావాలి. ఎలా అయితే ఇప్పుడు శాంతి మరియు స్నేహం యొక్క శక్తిని అనుభవం చేసుకుంటున్నారో అలాగే సత్యత సిద్ధి అవ్వాలి అప్పుడు మిగిలినవి ఏమిటి అనేది స్వతహాగానే సిద్ధి అవుతుంది. చెప్పవలసిన అవసరం ఉండదు. ఇప్పుడు ఆ సత్యతాశక్తిని ఎలా ప్రత్యక్షం చేయాలి? విధి ఏమిటి? అనేది ఆలోచించండి ఇక మీరు చెప్పవలసిన అవసరం ఉండదు కానీ వారు స్వయమే ఇదే సత్యజ్ఞానం, పరమాత్మ జ్ఞానం, శక్తిశాలి జ్ఞానం అని. దీనికి విధి మరోసారి చెప్తాను. మీరు కూడా దీని గురించి ఆలోచించండి. దీని గురించి మరోసారి చెప్తాను. స్నేహం మరియు శాంతి యొక్క భూమి అయితే తయారైపోయింది కదా ఇప్పుడు జ్ఞానం యొక్క యొక్క బీజం పడాలి. జ్ఞానబీజానికి ఫలంగానే స్వర్గవారసత్వానికి అధికారిగా అవుతారు.

బాప్‌దాదా ఏమేమి ఆత్మిక సంభాషణ చేస్తున్నారు అని అన్నీ చూస్తూ ఉంటారు మరియు వింటూ ఉంటారు. చాలా ప్రేమతో కూర్చుంటున్నారు మరియు ఆలోచిస్తున్నారు, మననం కూడా


Created by Universal Document Converter

మంచిగా చేస్తున్నారు. వెన్న తినటానికి మననం కూడా చేస్తున్నారు. ఇప్పుడు గోల్డెన్ జూబ్లీ యొక్క మననం చేస్తున్నారు కనుక దీని ద్వారా శక్తిశాలి వెన్నయే లభిస్తుంది. అందరి మనస్సులో మంచి అల ఉంది మరియు ఈ మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాల అలయే వాయుమండలాన్ని తయారుచేస్తుంది. వాయుమండలం తయారవుతూ ఉంటే ఆత్మలలో సమీపంగా వచ్చే ఆకర్షణ కూడా పెరుగుతూ ఉంటుంది. ఇప్పుడు వెళ్ళాలి, చూడాలి అనే అల వ్యాపిస్తూ వస్తుంది. మొదట్లో ఏమిటో తెలియదు అనేవారు. ఇప్పుడు మంచిది, వెళ్ళాలి, చూడాలి అంటున్నారు. చివరికి ఇదే అంటారు. ఇప్పుడు మీ మనస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసాలు వారి మనస్సులో కూడా ఉత్సాహ, ఉల్లాసాలు కలిగిస్తున్నాయి.

ఇప్పుడు మీ మనస్సు నాట్యం చేస్తుంది కనుక వారి పాదాలు కదలటం ప్రారంభిస్తున్నాయి. ఎలా అయితే ఇక్కడ ఎవరైనా మంచిగా నాట్యం చేస్తుంటే దూరంగా ఉన్నవారికి కూడా కాళ్ళు కదలటం ప్రారంభమవుతాయి కదా! అలాగే ఉత్సాహ, ఉల్లాసాల వాతావరణం అనేకుల పాదం కదిలించటానికి నిమిత్తం అవుతుంది.

సదా స్వయాన్ని స్వర్ణిమ ప్రపంచానికి అధికారిగా అనుభవం చేసుకునేవారికి, సదా మీ స్వర్ణిమ స్థితిని తయారుచేసుకునే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండేవారికి, సదా దయాహృదయులుగా అయ్యి సర్వాత్మలకు స్వర్ణిమయుగం యొక్క మార్గం చెప్పే సంలగ్నతలో నిమగ్నమై ఉండేవారికి, సదా బాబా యొక్క ప్రతి ఒక్క స్వర్ణిమ మహావాక్యాన్ని జీవితంలో ధారణ చేసేవారికి, ఈ విధంగా సదా బాప్‌దాదా యొక్క హృదయసింహాసనాధికారులకు, సదా స్నేహంలో ఇమిడి ఉండే విజయీరత్నాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సత్యతాశక్తి..... 12-3-85

సత్యమైన తండ్రి, సత్య శిక్షకుడు, సద్గురువైన శివబాబా సత్యతా శక్తి స్వరూప పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు సత్యమైన తండ్రి, సత్య శిక్షకుడు, సద్గురువు తన యొక్క సత్యతాశక్తి స్వరూప పిల్లలను చూస్తున్నారు. సత్య జ్ఞానం మరియు సత్యతా శక్తి ఎంత గొప్పది? దీని అనుభవీ ఆత్మలే కదా? దూరదేశీ పిలలందరు రకరకాలైన ధర్మాలు, రకరకాలైన మాన్యతలు, రకరకాలైన ఆచార,వ్యవహారాలలో ఉంటూ కూడా ఈశ్వరీయ విశ్వవిద్యాలయానికి మరియు రాజయోగానికి ఎందుకు ఆకర్షితం అయ్యారు? సత్యబాబా యొక్క సత్య పరిచయం లభించింది అంటే సత్య జ్ఞానం లభించింది.సత్యమైన పరివారం లభించారు. సత్యమైన స్నేహం లభించింది. సత్యమైన ప్రాప్తి యొక్క అనుభవం అయ్యింది కనుకనే సత్యతాశక్తికి ఆకర్షితం అయ్యారు. లౌకిక జీవితంలో ప్రాప్తి కూడా ఉంది, శక్తిననుసరించి జ్ఞానం కూడా ఉంది కానీ సత్యజ్ఞానం లేదు కనుక సత్యతాశక్తి సత్య బాబా వారిగా చేసింది.

సత్యానికి రెండు అర్ధాలున్నాయి - సత్యం అంటే 1.సత్యత మరియు 2.అవినాశి. సత్యతాశక్తి అవినాశి అందువలనే దీని ద్వారా అవినాశి ప్రాప్తి, అవినాశి సంబంధం, అవినాశి


Created by Universal Document Converter

స్నేహం, అవినాశి పరివారం లభించాయి. ఈ పరివారమే మరలా 21 జన్మలు రకరకాల నామరూపాలతో మనతో ఉంటుంది కానీ తెలియదు కానీ ఇప్పుడు తెలిసింది, మనమే రకరకాల సంబంధాలతో ఒకే కుటుంబ సభ్యులుగా అవుతాము అని. ఈ అవినాశి ప్రాప్తి మరియు గ్రహింపు ద్వారానే దూరదేశంలో ఉంటున్నా కూడా మీ సత్య పరివారానికి, సత్యమైన తండ్రికి, సత్య జ్ఞానానికి ఆకర్షితం అయ్యారు. ఎక్కడ సత్యత మరియు అవినాశి స్థితి ఉంటుందో అక్కడే పరమాత్మ గ్రహింపు కూడా ఉంటుంది. ఎలా అయితే మీరందరు ఈ విశేషతతో ఆకర్షితం అయ్యారో అలాగే సత్యతాశక్తిని,సత్యజ్ఞానాన్ని విశ్వంలో ప్రత్యక్షం చేయాలి. 50 సం॥లు భూమిని తయారుచేసారు. స్నేహంలోకి,సంపర్కంలోకి తీసుకువచ్చారు, రాజయోగం యొక్క ఆకర్షణలోకి తీసుకువచ్చారు, శాంతి యొక్క అనుభూతితో ఆకర్షణలోకి తీసుకువచ్చారు. ఇప్పుడిక ఏమి మిగిలి ఉంది? ఎలా అయితే పరమాత్మ ఒక్కరే కానీ రకరకాల ధర్మాల వారి మాన్యతలు వేరుగా ఉంటాయి అలాగే యదార్థ సత్యజ్ఞానం ఒకే బాబాది మరియు మార్గం కూడా ఒక్కటే ఈ ధ్వని ప్రత్యక్షం కానంత వరకు ఆత్మలు అనేక గమ్యాల కోసం భ్రమించటం సమాప్తి అవ్వదు. ఇప్పుడు ఇది కూడా ఒక మార్గం, మంచి మార్గం అని భావిస్తున్నారు కానీ చివరికి ఒకే బాబా యొక్క పరిచయం, ఒకే మార్గం ప్రత్యక్షమై అనేకత యొక్క భ్రాంతిని సమాప్తి చేయటమే విశ్వశాంతికి ఆధారం. ఈ సత్యత యొక్క పరిచయం మరియు సత్యజ్ఞానశక్తి యొక్క అల ఎప్పటి వరకు నలువైపుల వ్యాపించదో అప్పటి వరకు ప్రత్యక్షతా జెండా క్రింద ఆత్మలందరు తోడుని అనుభవం చేసుకోలేరు. గోల్డెన్ జూబ్లీలో అందరినీ ఆహ్వానించి బాబా ఇంటికి పిలుస్తారు కదా! కనుక ఆ ఆత్మలకు శ్రేష్ట వాతావరణం మరియు స్వచ్ఛ బుద్ధి యొక్క ప్రభావం, స్నేహం యొక్క భూమి, పవిత్ర పాలన ఇటువంటి వాయుమండలం మధ్య మీ సత్యజ్ఞానాన్ని ప్రసిద్ధం చేయటమే మీ సత్యజ్ఞానం యొక్క ప్రత్యక్షత ప్రారంభం అయినట్లు. మ్యూజియం మరియు ప్రదర్శినీల ద్వారా ఎక్కడైనా సేవ ప్రారంభించినప్పుడు ఏమి చేస్తారు? ముఖ్యంగా జ్ఞాన ప్రశ్నల యొక్క ఫారం నింపిస్తారు కదా! పరమాత్మ సర్వవ్యాపియా లేక కాదా? గీతాభగవానుడు ఎవరు? ఈ ఫారం నింపిస్తారు కదా! వారి మనస్సులో మాట వ్రాయిస్తారు కదా! మొదట ఇలా ప్రారంభించారు కానీ తర్వాత, తర్వాత ఈ విషయాలను గుప్తంగా ఉంచుతూ స్నేహ సంపర్కంతో సమీపంగా తీసుకువస్తున్నారు. ఈసారి మరలా మధువన భూమికి వచ్చినప్పుడు సత్యపరిచయం స్పష్టంగా ఇవ్వండి. ఇది కూడా మంచిదే అనటం రాజీ చేసుకునే విషయం కానీ ఒకే బాబా యొక్క యదార్థపరిచయాన్ని అందివ్వటమే సమయాన్ని సమీపంగా తీసుకురావటం. స్వయం బాబా జ్ఞానం చెప్తున్నారు, బాబా వచ్చారు అని స్పష్టంగా చెప్తుంటే వారు అంగీకరించి వెళ్ళి మరలా ఇదే పరమాత్మ జ్ఞానమా? పరమాత్మ కర్తవ్యం నడుస్తుందా? అని అంటున్నారు.జ్ఞానం యొక్క కొత్తదనాన్ని అనుభవం చేయిస్తున్నారా? ఇలాంటి వర్క్‌షాపు ఎప్పుడైనా పెట్టారా? దీనిలో పరమాత్మ సర్వవ్యాపియా లేక కాదా, ఒకే సమయంలో వస్తారా లేక మాటిమాటికి వస్తారా? ఇలా పరిచయం స్పష్టంగా లభిస్తే ప్రపంచంలో ఎక్కడ వినని విషయాలు ఇక్కడ విన్నాము అని వారు అనుభవం చేసుకుంటారు.ఇలా విశేష స్పీకర్‌గా వచ్చిన వారికి ఈ జ్ఞాన రహస్యాలతో ఆత్మిక సంభాషణ చేయటం ద్వారా వారి బుద్ధికి జ్ఞానం అర్థం అవుతుంది. వెనువెంట ఉపన్యాసంలో స్వయం పరివర్తన యొక్క అనుభవం వినిపిస్తూ ఒక్కొక్క స్పీకర్ ఒక్కొక్క క్రొత్తజ్ఞాన విషయాన్ని స్పష్టం చేయాలి. పరమాత్మ సర్వవ్యాపికాదు అని స్పష్టంగా చెప్పకండి కానీ ఒకే బాబాని ఒకే


Created by Universal Document Converter

రూపం ద్వారా తెలుసుకోవటం ద్వారా ఏమేమి విశేష ప్రాప్తులు లభిస్తాయి అని ఆ ప్రాప్తులను వినిపిస్తూ అప్పుడు సర్వవ్యాపి అనే విషయాలను స్పష్టం చేయండి పరంధామ నివాసిగా భావించి బాబాని స్మృతి చేయటం ద్వారా బుద్ధి ఎలా ఏకాగ్రం అవుతుంది? మరియు తండ్రి సంబంధంతో ఏమేమి ప్రాప్తులు అనుభవం అవుతాయి? ఇలా సత్యత మరియు నిర్మానత ఈ రెండు రూపాల ద్వారా సిద్ధి చేయండి. దీని ద్వారా వీరు వారి మహిమ చేసుకుంటున్నారు అనే అభిమానం కూడా వారికి రాదు. నమ్రత మరియు దయాభావన వారికి అభిమానం యొక్క అనుభవం చేయించదు. ఎలా అయితే మురళి చెప్పేటప్పుడు అందరు అధికారంతో చెప్తారు కానీ అది అభిమానంగా అనిపించదు. భలే మురళీలో మాటలు ఎంత కఠినంగా ఉన్నా అవి చెప్పేటప్పుడు అభిమానంగా చెప్తున్నట్లు అనిపించదు. అధికారంగా అనుభవం చేసుకుంటారు. ఇలా ఎందుకు అనిపిస్తుంది? ఎంత అధికారి స్థితియో అంత నమ్రత మరియు దయాభావం ఉండాలి. బాబా ఎలా అయితే పిల్లల ముందు చెప్తారో అలాగే మీరందరు కూడా ఈ విశేషత ద్వారా స్టేజ్‌పై జ్ఞానాన్ని స్పష్టం చేయండి. తర్వాత సర్వవ్యాపి యొక్క విషయాలు చెప్పాలి, నామ,రూపాలకు అతీతుడనే విషయాలు, డ్రామా పాయింట్స్ చెప్పాలి. ఆత్మ యొక్క క్రొత్త విశేషతలను బుద్ధిలో కూర్చోపెట్టాలి. విశేష టాపిక్స్‌ని లక్ష్యంగా పెట్టుకుని అనుభవం మరియు ప్రాప్తి ఆధారంగా స్పష్టం చేయండి దీని ద్వారా సత్య జ్ఞానం ద్వారానే సత్యయుగ స్థాపన అవుతుంది వారు అర్ధం చేసుకోవాలి. భగవానువాచ యొక్క విశేషత ఏమిటంటే అది భగవంతుడు తప్ప ఇంకెవ్వరు చెప్పలేరు అలాగే మానవులు సద్గురువుగా,సత్య తండ్రిగా అవ్వరు, మానవులు పరమాత్మ అవ్వరు ఇలా విశేష పాయింట్స్ బాబా సమాయానుసారం ఏవైతే చెప్తూ వచ్చారో వాటి రూపురేఖను విశేష సూక్తులుగా తయారుచేసి పెట్టండి వీటి ద్వారా సత్యజ్ఞానం స్పష్టం అవ్వాలి. క్రొత్త ప్రపంచానికి సంబంధించిన క్రొత్త జ్ఞానం ఇది అని నవీనత మరియు సత్యత రెండు అనుభవం అవ్వాలి. కాన్ఫ్రెన్స్‌లు చేస్తున్నారు, సేవ మంచిగా చేస్తున్నారు.వాటిలో కొన్ని చార్టులు, కొన్ని సాధనాలు తయారుచేస్తున్నారు.సంపర్కం పెంచేటందుకు సాధనాలను తయారుచేస్తున్నారు.ఇది కూడా మంచిదే ఎందుకంటే మరలా తర్వాత కూడా కలుసుకునేటందుకు అవకాశం లభిస్తుంది.ఇప్పుడు ఎవరు వచ్చినా ఇది చాలా మంచి విషయం, ప్లాన్ బావుంది, చార్ట్ బావుంది, సేవా సాధనాలు కూడా బావున్నాయి అంటున్నారు కానీ ఈరోజు క్రొత్త జ్ఞానం స్పష్టంగా తెలిసింది అనే మాట అనాలి.ఇలా 5గురు, 6 గురిని విశేషంగా తయారుచేయండి.....ఎందుకంటే అందరి మధ్య ఈ ఆత్మిక సంభాషణ జరగటంలేదు.వారిని టికెట్ తీసి తీసుకువెళ్తున్నారు,విశేష పాలన కూడా దొరుకుతుంది, వారిలో కూడా విశేషంగా ప్రసిద్ధమైనవారితో ఆత్మికసంభాషణ చేసి వారి బుద్ధికి స్పష్టంగా అర్ధం చేయించండి. ఇలా ఏదైనా ప్లాన్ తయారుచేయండి.దీని ద్వారా అది వారికి మన నషాగా కాకుండా సత్యంగా అనిపించాలి. దీనినే బాణం వేయాలి కానీ బాధగా అనిపించకూడదు, అరవకూడదు అని అంటారు.వారు సంతోషంలో నాట్యం చేయాలి.ఉపన్యాసం యొక్క పద్ధతి కూడా క్రొత్తగా ప్రారంభించండి.విశ్వశాంతి గురించి ఉపన్యాసాలు చాలా చెప్పారు. ఇప్పుడు ఆధ్యాత్మికత అవసరం, ఆధ్యాత్మిక శక్తి లేకుండా ఏదీ జరుగదు అని వార్తాపత్రికలలో కూడా వస్తుంది కానీ ఆధ్యాత్మికత అంటే ఏమిటి? ఆధ్యాత్మిక జ్ఞానం ఏమిటి? అనే దాని వరకు ఇప్పుడు చేరుకోలేదు.భగవంతుని కార్యం నడుస్తుంది అని వారు తెలుసుకోవాలి. ఇప్పుడు మాతలు చాలా మంచి కార్యం చేస్తున్నారు

Created by Universal Document Converter

అని అంటున్నారు.సమయానుసారం ఇప్పుడు ఈ భూమి కూడా తయారుచేయాల్సి ఉంటుంది. ఎలా అయితే పిల్లలు తండ్రిని ప్రత్యక్షం చేస్తున్నారో అలాగే తండ్రి కూడా పిల్లలను ప్రత్యక్షం చేస్తారు. ఇప్పుడు తండ్రి పిల్లలను ప్రత్యక్షం చేస్తున్నారు. ఇప్పుడు ఈ ధ్వని ద్వారా ప్రత్యక్షతా జెండా ఎగురవేయగలరు.

గోల్డెన్ జూబ్లీలో ఏమి చేయాలో అర్ధమైంది కదా? ఇతర స్థానాలలో అయితే వాతావరణాన్ని చూడాల్సివస్తుంది కానీ బాబా ఇంటిలో, మీ ఇల్లు, మీ స్థానం కనుక ప్రత్యక్షతా ధ్వనిని ప్రసిద్ధం చేయగలుగుతారు. కొద్దిమంది అయినా ఈ విషయంలో నిశ్చయబుద్ధి అయితే వారే ధ్వనిని ప్రత్యక్షం చేస్తారు. ఇప్పుడు ఏమి ఫలితం వచ్చింది? సంపర్కం మరియు స్నేహంలోకి వచ్చినవారే సేవ చేస్తున్నారు ఇతరులను కూడా స్నేహం మరియు సంపర్కంలోకి కూడా తీసుకువస్తున్నారు. స్వయం ఎంతగా తయారవుతున్నారో అంతగా సేవ చేస్తున్నారు.దీనిని కూడా సఫలత అనే అంటారు కదా! కానీ ఇప్పుడు మరింత ముందుకు వెళ్ళాలి. ఇప్పుడు చెడుపేరు నుండి మంచి పేరుగా ప్రసిద్ధి అయ్యింది. మొదట్లో రావడానికే భయపడేవారు, ఇప్పుడు రావాలనుకుంటున్నారు. అంటే తేడా వచ్చింది కదా! మొదట్లో పేరు కూడా వినడానికి ఇష్టపడేవారు కాదు ఇప్పుడు పేరు ఇచ్చే కోరిక వరకు వచ్చారు. 50 సంవత్సరాలలో ఇంత సఫలత వచ్చింది. భూమి తయారుచేయటంలోనే సమయం పడుతుంది. దీనికే 50 సంవత్సరాలు పడితే ఇక తర్వాతే ఏమౌతుంది? అని ఆలోచించకండి. మొదట భూమిని దున్ని, యోగ్యంగా చేయటంలోనే సమయం పడుతుంది, బీజం వేయటానికిసమయం పట్టదు.శక్తిశాలి బీజానికి ఫలం శక్తిశాలిగానే వస్తుంది. ఇప్పటి వరకుఏది జరిగిందో అది యదార్ధంగా జరిగింది.అర్ధమైందా!

(విదేశీ పిల్లలతో మాట్లాడుతున్నారు) వీరు ఛాత్రకులు. బ్రహ్మాబాబా చాలా సమయం ఆహ్వానం తర్వాత మీకు జన్మనిచ్చారు. విశేష ఆహ్వానంతో జన్మ తీసుకున్నారు. ఆలస్యం అయ్యింది కానీ ఆరోగ్యంగా మరియు మంచిగా జన్మించారు. బాబా ధ్వని చేరుతూ ఉంది కానీ సమయం వచ్చేసరికి సమీపంగా చేరుకున్నారు. విశేషంగా బ్రహ్మాబాబా సంతోషిస్తున్నారు. బాబా సంతోషిస్తే పిల్లలు కూడా సంతోషం అవుతారు కానీ విశేషంగా బ్రహ్మాబాబాకి విశేషమైన స్నేహం ఉంది అందువలనే చాలా మంది బ్రహ్మాబాబాని చూడనప్పటికీ చూసినట్లే అనుభవం చేసుకుంటారు. చిత్రంలో కూడా చైతన్యతను అనుభవం చేసుకుంటున్నారు. ఇదే విశేషత. మీకు బ్రహ్మాబాబా యొక్క స్నేహమనే విశేష సహయోగం ఉంది. భారతవాసీయులు ఇది ఎందుకు? బ్రహ్మా ఎందుకు? ఇలా ప్రశ్నలు వేస్తారు కానీ విదేశీయులు వస్తూనే బ్రహ్మాబాబా యొక్క ఆకర్షణతో విశేషంగా స్నేహానికి బంధీ అయిపోతారు. ఇది విశేషంగా సహయోగం యొక్క వరదానం అందువలనే బాబాని చూడనప్పటికీ పాలన ఎక్కువగా అనుభవం చేసుకుంటారు. మనస్సుతో బ్రహ్మాబాబా అంటారు. ఇది విశేషమైన సూక్ష్మ, స్నేహం యొక్క సంబంధం. బాబా వీరు నా వెనుక ఎందుకు వెనుక వస్తున్నారు అని ఆలోచించటంలేదు, మీరు కూడా ఆలోచించటంలేదు. బాబా ఎదురుగానే ఉన్నారు. ఆకార రూపంలో కూడా సాకార సమానంగా పాలన ఇస్తున్నారు. ఈ అనుభవం చేసుకుంటున్నారు కదా! కొద్ది సమయంలో ఎంతమంది టీచర్స్ తయారైపోయారు! విదేశీ సేవలో ఎంత సమయం గడిచింది? ఎంతమంది టీచర్స్ తయారయ్యారు? బాప్‌దాదా సేవా సంలగ్నతను చూస్తూ ఉంటారు. ఎందుకంటే విశేషంగా సూక్ష్మపాలన లభిస్తుంది కదా! బ్రహ్మాబాబా యొక్క


Created by Universal Document Converter

విశేష సంస్కారం ఏమిటి? సేవ లేకుండా ఉండేవారా?విదేశంలో దూరంగా ఉండేవారికి ఈ సేవా సహయోగం ఉన్న కారణంగా సేవా ఉత్సాహం ఎక్కువగా ఉంటుంది.

గోల్డెన్ జూబ్లీలో ఇంకేమి చేసారు? స్వయం కూడా గోల్డెన్ మరియు జూబ్లీ కూడా గోల్డెన్. స్వయం మరియు సేవ రెండింటి సమానత యొక్క ధ్యాస తప్పకుండా పెట్టుకోవాలి. స్వ ఉన్నతి మరియు సేవా ఉన్నతి రెండింటి సమానత ఉంచుకోవటం ద్వారా స్వయంతో పాటు ఇతరాత్మలకు కూడా ఆశీర్వాదాలు ఇవ్వడానికి నిమిత్తం అవుతారు. సేవా పద్ధతులు తయారుచేస్తూ మొదట స్వ స్థితిపై ధ్యాస పెట్టుకోండి అప్పుడే ప్లాన్‌లో శక్తి నిండుతుంది. ప్లాన్ అనేది బీజం, బీజం శక్తిశాలిగా లేకపోతే ఎంత శ్రమ చేసినా శ్రేష్టఫలాన్ని ఇవ్వదు అందువలన ప్లాన్‌తో పాటు స్వ స్థితి యొక్క శక్తి తప్పకుండా నింపుకుంటూ ఉండాలి. అర్థమైందా! మంచిది...

ఈ విధంగా సత్యతను ప్రత్యక్షం చేసేవారికి, సదా సత్యత మరియు నిర్మాణత యొక్క సమానత ఉంచుకునేవారికి, ప్రతి మాట ద్వారా ఒకే బాబా యొక్క పరిచయాన్ని సిద్ధి చేసేవారికి, సదా స్వ ఉన్నతి ద్వారా సఫలత పొందేవారికి, సేవలో బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగురవేసే వారికి, ఈ విధంగా సద్గురువు యొక్క సత్య బాబా యొక్క సత్య పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంతుష్టత......18-3-85

మనోభిరాముడైన బాప్‌దాదా తన హృదయసింహాసనాధికారి పిల్లలతో మాట్లాడుతున్నారు

ఈరోజు మనోభిరాముడైన బాబా తన యొక్క స్నేహి, హృదయసింహాసనాధికారి పిల్లలతో మనస్సుతో ఆత్మిక సంభాషణ చేసేటందుకు వచ్చారు. మనోభిరాముడు సత్యమైన మనస్సు కలిగిన పిల్లలకు సత్యమైన మనస్సును ఇవ్వటానికి మరియు పిల్లల మనస్సు తీసుకోవటానికి మరియు మనస్సు యొక్క పరిస్థితి వినటానికి వచ్చారు. ఆత్మిక తండ్రి ఆత్మలతో ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ఈ ఆత్మిక సంభాషణ కేవలం ఈ సమయంలోనే అనుభవం చేసుకుంటారు. ఆత్మలైన మీలో ఎంత స్నేహశక్తి ఉంది అంటే ఆత్మల రచయిత అయిన బాబాని ఆత్మిక సంభాషణ కోసం నిర్వాణ స్థితి (మాటలకు అతీతమైన స్థితి) నుండి మాటలలోకి తీసుకువస్తున్నారు. బంధనముక్తుడైన బాబాని కూడా స్నేహ బంధనలోకి బంధిస్తున్నారు. మీరు ఇంత శ్రేష్టాత్మలు. ప్రపంచంవారు బాబాను బంధనముక్తుడని మహిమ చేస్తూ పిలుస్తున్నారు. మరి ఇలా బంధనముక్తుడైన బాబా పిల్లల యొక్క స్నేహంలో సదా బంధింపబడి ఉంటున్నారు. పిల్లలు బంధించటంలో తెలివైనవారు. మీరు ఎప్పుడు స్మృతి చేసినా బాబా హాజరవుతున్నారు కదా! ఈరోజు విశేషంగా డబుల్ విదేశీయులతో ఆత్మిక సంభాషణ చేయటానికి వచ్చాను. ఈ సీజన్‌లో విశేషంగా ఇది డబుల్ విదేశీయుల యొక్క టర్న్. ఎక్కువ మంది డబుల్ విదేశీయులే వచ్చారు. మధువనం నివాసీయులైతే మధువనం యొక్క శ్రేష్ట సానం యొక్క నివాసీయులు ఒకే స్థానంలో కూర్చుని విశ్వంలో రకరకాల ఆత్మల యొక్క కలయిక మేళా చూసేవారు. ఎవరు వచ్చినా వారు తిరిగి వెళ్ళిపోతారు కానీ మధువన నివాసీయులు సదా ఉంటారు.


Created by Universal Document Converter

ఈరోజు డబుల్ విదేశీ పిల్లలను అడుగుతున్నారు- అందరు సంతుష్టమణులుగా అయ్యి బాప్‌దాదా కిరీటంలో మెరుస్తున్నారా? అందరు సంతుష్ట మణులేనా? సదా సంతుష్టంగా ఉన్నారా? అప్పుడప్పుడు స్వయంతో అసంతుష్టంగా,అప్పుడప్పుడు బ్రాహ్మణ పరివారంతో అసంతుష్టంగా, అప్పుడప్పుడు స్వయం యొక్క సంస్కారాలతో అసంతుష్టంగా మరియు అప్పుడప్పుడు వాయుమండలం యొక్క ప్రభావంతో అసంతుష్టంగా అవ్వటం లేదు కదా! సదా అన్ని విషయాలలో సంతుష్టంగా ఉన్నారా? అప్పుడప్పుడు సంతుష్టంగా,అప్పుడప్పుడు అసంతుష్టంగా ఉండేవారిని సంతుష్టమణి అని అంటారా? మీరందరు 'మేము సదా సంతుష్టమణులం' అని చెప్పారు కదా! మరలా మేము సంతుష్టంగానే ఉన్నాము కానీ ఇతరులు మమ్మల్ని అసంతుష్టం చేస్తున్నారు అని అనరు కదా! ఏది ఏమైనా కానీ సంతుష్టమణులు అంటే ఎప్పుడు కూడా తమ సంతుష్టత యొక్క విశేషతను వదలరు. సంతుష్టత బ్రాహ్మణ జీవితం యొక్క విశేష గుణం మరియు ఖజానా మరియు ఈ విశేష జీవితం యొక్క శృంగారం. ఎలా అయితే ఏదైనా ఇష్టమైన వస్తువు ఉంటే ఆ ఇష్టమైన వస్తువుని ఎప్పుడు వదలరు. సంతుష్టతయే విశేషమైనది. సంతుష్టత బ్రాహ్మణ జీవితం యొక్క విశేష పరివర్తనా దర్పణం. సాధారణ జీవితానికి మరియు బ్రాహ్మణ జీవితానికి తేడా ఏమిటంటే, సాధారణ జీవితంలో అప్పుడప్పుడు సంతుష్టత, అప్పుడప్పుడు అసంతుష్టత కానీ బ్రాహ్మణ జీవితంలో సంతుష్టత అనే విశేషత చూసి అజ్ఞానీ ఆత్మలు కూడా ప్రభావితం అవుతారు. ఈ పరివర్తన అనేకాత్మల పరివర్తనకు నిమిత్తం అవుతుంది. అందరినోటి నుండి వీరు సదా సంతుష్టంగా, సంతోషంగా ఉంటారు అనే మాట వస్తుంది. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ సంతోషం తప్పకుండా ఉంటుంది. అసంతుష్టత సంతోషాన్ని మాయం చేస్తుంది. ఇదే బ్రాహ్మణ జీవితం యొక్క మహిమ.సదా సంతుష్టంగా లేకపోతే అది సాధారణజీవితం అవుతుంది. సంతుష్టత సహజ సఫలతకి ఆధారం. సంతుష్టత సర్వ బ్రాహ్మణ పరివారానికి స్నేహిగా అవ్వడానికి సహజ సాధనం. ఎవరైతే సంతుష్టంగా ఉంటారో వారి పట్ల స్వతహాగానే అందరికి స్నేహం ఉంటుంది. సంతుష్ట ఆత్మను సమీపంగా తీసుకువచ్చి శ్రేష్ట కార్యంలో సహయోగిగా చేసే ప్రయత్నం చేస్తారు. నన్ను సమీపంగా తీసుకురండి అని వారు శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. నన్ను సహయోగిగా చేసుకోండి లేక నన్ను విశేషాత్మల లిస్ట్‌లోకి తీసుకురండి అని ఆలోచించవలసిన అవసరం ఉండదు. చెప్పవలసిన అవసరం కూడా ఉండదు. సంతుష్టత యొక్క విశేషత వారిని ప్రతి కార్యంలో స్వర్ణిమ అవకాశధారులుగా చేస్తుంది. నిమిత్త ఆత్మలకు స్వతహాగానే సంతుష్ట ఆత్మల పట్ల సంకల్పం వస్తుంది మరియు వారికి అవకాశం లభిస్తూ ఉంటుంది. సంతుష్ట ఆత్మలు సదా సర్వుల స్వభావ సంస్కారాలను కలుపుకుంటారు, వీరు ఎవరి స్వభావ, సంస్కారాలకు భయపడరు. ఇటువంటి సంతుష్ట ఆత్మగా అయ్యారు కదా! ఎలా అయితే భగవంతుడు మీ దగ్గరకు వచ్చారు కానీ మీరు భగవంతుని దగ్గరకు వెళ్ళలేదు అలాగే భాగ్యం స్వయంగా మీ దగ్గరకు వచ్చింది. ఇంట్లో కూర్చుని ఉండగానే భగవంతుడు మరియు భాగ్యం లభించింది. ఇంట్లో కూర్చుని ఉండగానే సర్వ ఖజానాల తాళం చెవి లభించింది. ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఏది కావాలంటే ఆ ఖజానా మీదే. ఎందుకంటే అధికారిగా అయిపోయారు కదా!ఇలా సర్వులకి సమీపంగా ఉండేటువంటి మరియు సేవలో సమీపంగా వచ్చేటటువంటి అవకాశం స్వతహాగానే లభిస్తుంది. విశేషతయే ముందుకు తీసుకు వెళ్తుంది. సదా సంతుష్టంగా ఉండేవారితో అందరికి


Created by Universal Document Converter

స్వతహాగానే మనస్ఫూర్వకమైన ప్రేమ ఉంటుంది. పైపైకి ప్రేమ కాదు. ఒకటి వారిని రాజీ చేసుకోవటానికి పైపైకి చూపించే ప్రేమ మరియు రెండవది, మనస్ఫూర్వకమైన ప్రేమ. వారు కోపగించుకోకుండా ఉండటానికి కూడా ప్రేమ చూపిస్తారు కానీ వారు సదా ప్రేమను పొందే పాత్రులుగా అవ్వరు. సంతుష్టాత్మకు సదా అందరి నుండి మనస్ఫూర్వకమైన ప్రేమ లభిస్తుంది. క్రొత్తవారైనా, పాతవారైనా పరిచయం ద్వారా తెలిసినా తెలియకపోయినా కానీ సంతుష్టత అనేది ఆ ఆత్మకి గుర్తింపుని ఇస్తుంది. ప్రతి ఒక్కరు మనస్సులో వీరితో కూర్చోవాలి, వీరితో మాట్లాడాలి అని అనుకుంటారు. ఇలా సంతుష్టంగా ఉన్నారు కదా! పక్కాయే కదా! తయారవుతున్నాము అని చెప్పరు కదా! తయారైపోయాం అని చెప్పాలి.

సంతుష్టాత్మలు సదా మాయాజీత్‌గానే ఉంటారు. ఇది మాయాజీత్ ఆత్మల సభ కదా! మాయతో భయపడేవారు కాదు కదా? మాయ ఎవరి దగ్గరకు వస్తుంది? అందరి దగ్గరకు వస్తూనే ఉంటుంది కదా! మాయ రావటంలేదు అని అనేవారు ఎవరైనా ఉన్నారా కొందరు భయపడుతున్నారు మరియు కొందరు గ్రహించి జాగ్రత్తగా ఉంటున్నారు. మర్యాదారేఖలో ఉండే బాబా యొక్క ఆజ్ఞాకారి పిల్లలు మాయను దూరంనుండే గ్రహిస్తారు. గ్రహించటంలో ఆలస్యం చేస్తే మరియు పొరపాటు చేస్తే అప్పుడు మాయతో భయపడతారు. స్మృతిచిహ్న కథ విన్నారు కదా! సీత ఎందుకు మోసపోయింది? ఎందుకంటే గ్రహించలేదు. మాయా రూపాన్ని గ్రహించలేని కారణంగా మోసపోయింది. ఒకవేళ ఇతడు బ్రాహ్మణుడు కాదు, బికారి కాదు, రావణుడు అని గ్రహించి ఉంటే శోక వాటికను అనుభవం చేసుకొనేది కాదు. కానీ ఆలస్యంగా గ్రహించిన కారణంగా మోసపోయింది మరియు మోసపోయిన కారణంగా దు:ఖం అనుభవించాల్సి వచ్చింది. యోగి నుండి వియోగి అయ్యింది. సదా వెంట ఉండటం నుండి కూడా దూరం అయిపోయింది. ప్రాప్తి స్వరూప ఆత్మ నుండి పిలిచే ఆత్మగా అయిపోయింది. కారణం ఏమిటి? గ్రహింపు యొక్క లోపం. మాయారూపాన్ని గ్రహించే శక్తి తక్కువగా ఉన్న కారణంగా మాయను పారద్రోలడానికి బదులు స్వయం భయపడిపోతున్నారు. గ్రహింపు ఎందుకు తక్కువవుతుంది? సమయానికి ఎందుకు గ్రహించలేకపోతున్నారు? వెనుక ఎందుకు గ్రహించగలుగుతున్నారు? దీనికి కారణం ఏమిటి? ఎందుకంటే సదా బాబా యొక్క శ్రేష్ట మతంపై నడవటం లేదు. కొన్ని సమయాలలో నడుస్తున్నారు, కొన్ని సమయాలలో నడవటం లేదు. సదా నడవటం లేదు. ఒక్కొక్కసారి స్మృతి చేస్తున్నారు మరియు ఒక్కొక్కసారి చేయటం లేదు. ఒక్కో సమయంలో ఉత్సాహ ఉల్లాసాలలో ఉంటున్నారు మరియు ఒక్కో సమయంలో ఉండటం లేదు. ఎవరైతే బాబా ఆజ్ఞని ఉల్లంఘన చేస్తారో అంటే ఆజ్ఞ యొక్క రేఖలో ఉండరో దాని కారణంగా మాయ సమయానికి మోసం చేస్తుంది. మాయకి పరిశీలించే శక్తి చాలా ఎక్కువ. మాయ ఏ సమయంలో మీరు బలహీనంగా ఉన్నారు అని చూస్తుంది ఆ బలహీనతతో మిమ్మల్ని తనవారిగా చేసుకుంటుంది. మాయ రావటానికి మార్గమే - బలహీనత. కొద్దిగా మార్గం దొరికినా వెంటనే వచ్చేస్తుంది. ఎలా అయితే ఈరోజుల్లో దొంగలు తలుపులు మూసి ఉన్నా కిటికీల ద్వారా కూడా వచ్చేస్తున్నారు. అలాగే ఇక్కడ కూడా మనం కొద్దిగా సంకల్పంలో అయినా బలహీనం అయ్యాము అంటే మాయకి మార్గం ఇచ్చినట్లే. అందువలన మాయాజీత్ అవ్వటానికి సహజ సాధనం - సదా బాబా వెంట ఉండండి. వెంట ఉండటం అంటే స్వతహాగానే మర్యాదా రేఖ లోపల ఉండటం. అప్పుడిక ఒక్కొక్క వికారంతో


Created by Universal Document Converter

విజయీ అయ్యే శ్రమ చేయటం నుండి విడిపించబడతారు. బాబా వెంట ఉంటే స్వతహాగానే బాబా ఎలా ఉన్నారో మీరు కూడా అలాగే అయిపోతారు. సాంగత్యమనే రంగు స్వతహాగానే అంటుకుంటుంది. బీజాన్ని వదిలి కేవలం కొమ్మలను త్రెంచే శ్రమ చేయకండి. ఈరోజు కామజీత్‌గా అవుతాము మరలా రేపు క్రోధజీత్‌గా అవుతాము అని ఇలా పురుషార్థం చేయటం కాదు. సదా విజయీగా అవ్వండి. ఎప్పుడైతే బీజరూపి బాబా ద్వారా బీజాన్ని సమాప్తి చేసుకుంటారో అప్పుడిక మాటిమాటికి శ్రమ చేయటం నుండి స్వతహాగానే విడిపించబడతారు. కేవలం బీజరూపుడిని వెంట ఉంచుకోండి అంతే. అప్పుడు ఇక మరలా ఆ బీజం నుండి అంశం కూడా రాకుండా ఆ మాయా బీజం సమాప్తి అయిపోతుంది. అగ్నిలో వేసిన బీజం నుండి తిరిగి ఫలితం రాదు. కనుక సదా బాబా వెంట ఉండండి, సంతుష్టంగా ఉండండి, ఇక మాయ ఏమి చేస్తుంది? సమర్పణ అయిపోతుంది.మాయని సమర్పణ చేసుకోవటం రావటంలేదా? స్వయం సమర్పణ అయితే మాయ మీ ముందు సమర్పణ అయిపోతుంది. మాయని సమర్పణ చేసుకున్నారా లేక ఇప్పుడు తయారవుతున్నారా? పరిస్థితి ఎలా ఉంది? ఎలా అయితే మీరు సమర్పణ సమారోహం జరుపుకున్నారో అలాగే మాయని సమర్పణ చేసే ప్రోగ్రామ్ జరుపుకున్నారా లేక జరుపుకోవాలా? హోలీ జరుపుకున్నారు అంటే ప్రోగ్రామ్ అయిపోయింది అంటే అన్నీ అంతించేసారు. ఇక మరలా అక్కడికి వెళ్ళి మాయ వచ్చేసింది, ఏం చేయము అని ఉత్తరాలు వ్రాయరు కదా! శుభవార్తతో ఉత్తరం వ్రాస్తారు కదా? ఎన్ని సమర్పణ సమారోహాలు జరుపుకున్నారు? మీకు మాయ సమర్పణ అయిపోయింది కానీ ఇతరాత్మల ద్వారా కూడా మాయని సమర్పణ చేయించాలి. ఇలాంటి సమాచారం వ్రాస్తారు కదా?

ఎంత ఉత్సాహ ఉల్లాసాలతో బాబా దగ్గరకు వచ్చారో అలాగే బాప్‌దాదా కూడా అటువంటి ఉత్సాహ ఉల్లాసాలు నిండిన సంతుష్టాత్మల రూపంలో చూడాలి అనుకుంటున్నారు. సంలగ్నత అయితే ఉంది. సంలగ్నతకి గుర్తు – అంత దూరం నుండి సమీపంగా చేరుకున్నారు. సంలగ్నతతో రాత్రి, పగలు లెక్కపెట్టుకుంటూ ఇక్కడికి చేరుకున్నారు. సంలగ్నత లేకపోతే చేరుకోవటం కూడా కష్టమైపోతుంది. సంలగ్నతలో పాస్ అయిపోయారు,పాస్ యొక్క సర్టిఫికెట్ అందరికి లభించింది. ప్రతీ సబ్జక్టులో పాస్ అయ్యారు. అయినప్పటికి బాప్‌దాదా అందరికి అవకాశం ఇస్తున్నారు, ఎందుకంటే గ్రహించే దృష్టి తీవ్రంగా ఉంది. దూరంగా ఉంటూ కూడా బాబాని గ్రహించారు. దగ్గరగా అంటే దేశంలో ఉండే వారు గ్రహించలేదు, కానీ మీరు దూరంగా ఉండి కూడా బాబాని గ్రహించారు. గ్రహించి బాబాని మీ వారిగా చేసుకున్నారు అంటే బాబా వారిగా అయ్యారు. దీనికొరకు బాప్‌దాదా విశేషంగా అవకాశం ఇస్తున్నారు. ఎలాగయితే గ్రహించటంలో ముందుకు వెళ్ళిపోయారో అలాగే మాయాజీత్ అవ్వటంలో కూడా మొదటి నెంబర్ అయ్యి సదా బాప్‌దాదా నుండి అవకాశం తీసుకునే యోగ్యంగా అవ్వండి. ఎవరైనా మాయతో భయపడే ఆత్మ వస్తే మీ దగ్గరకు పంపించి ఈ పిల్లలను అడగండి మాయాజీత్ అయ్యే అనుభవం చెప్పమని బాప్‌దాదా పంపిస్తారు ఇటువంటి ఉదాహరణగా అయ్యి చూపించాలి. ఎలాగైతే మోహాజీత్ పరివారం ప్రసిద్ధి అయ్యిందో అలాగే మాయాజీత్ సెంటర్ అని ప్రసిద్ధి అవ్వాలి. మాయా యుద్ధం లేని సెంటర్‌గా అవ్వాలి. రావటమనేది వేరే విషయం మరియు యుద్ధం చేయటమనేది వేరే విషయం. దీనిలో కూడా నెంబర్ తీసుకోవాలి. దీనిలో మొదటి నెంబర్ ఎవరు అవుతారు? లండన్ వారా లేక

Created by Universal Document Converter

ఆస్ట్రేలియా వారా లేక అమెరికా వారా? ఎవరు అవుతారు? ఫారిన్ వారా లేక జర్మనీ వారా? లేక బ్రెజిల్ వారా? ఎవరు అవుతారు? బాప్‌దాదా ఈవిధమైన చైతన్య మ్యూజియం గురించి చెప్పాలనుకుంటున్నారు. ఎలా అయితే ఆబూలో మ్యూజియం సేవలో మరియు అలంకరణలో కూడా మొదటి నెంబర్ కదా అలాగే మాయాజీత్ పిల్లల చైతన్య మ్యూజియం ఉండాలి. ధైర్యం ఉందా? దీని కొరకు ఇప్పుడు ఎంత సమయం కావాలి? గోల్డెన్ జూబ్లీలో ఎవరైతే ఈ విషయంలో మొదటే చేసి చూపిస్తారో వారికి బహుమతి ఇస్తాను. చివర వచ్చినా ముందుకి వెళ్ళి చూపించండి. భారతదేశం వారు కూడా పరుగుపెడుతున్నారు కానీ మీరు వారి కంటే ముందుకు వెళ్ళండి. బాప్‌దాదా అందరికి ముందుకు వెళ్ళే అవకాశం ఇస్తున్నారు. 8వ నెంబర్‌లోకి రండి అప్పుడు 8 మందికే బహుమతి లభిస్తుంది.లండన్ వారు మరియు ఆస్ట్రేలియా వారు పాతవారు మేము క్రొత్తపిల్లలం అని ఆలోచించకండి. అన్నింటికంటే చిన్నది మరియు క్రొత్త సేవాకేంద్రం ఏది? చిన్న సేవాకేంద్రం అందరికి ప్రియంగా అనిపిస్తుంది.పెద్దవారు, పెద్దవారే కానీ చిన్నవారిని బాబా సమానం అని అంటారు కదా! అందరు చేయగలరు, పెద్ద విషయమేమీ కాదు.గ్రీస్, టెంపో, రోమ్ ఇవన్నీ చిన్న సేవాకేంద్రాలు.వీరు చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో ఉంటున్నారు.టెంపో వారు ఏమి చేస్తారు? టెంపుల్ (దేవస్థానం) తయారుచేస్తారా? రమణీయక పిల్లలు వచ్చారు కనుక టెంపోని టెంపుల్‌గా తయారుచేయండి. ఎవరు టెంపో వచ్చినా ప్రతి ఒక్క చైతన్య మూర్తిని చూసి సంతోషించాలి. మీరు శక్తిశాలిగా తయారైపోండి.మీరు రాజులుగా అయిపోతే ప్రజలు వెంటనే వచ్చేస్తారు. ఉన్నత కుటుంబీకులు తయారవ్వటంలోనే సమయం పడుతుంది. ఇప్పుడు ఉన్నత కుటుంబం మరియు రాజధాని తయారవుతుంది తర్వాత ప్రజలు చాలా మంది వచ్చేస్తారు. ఎంత మంది వచ్చేస్తారంటే వారిని చూసి మీరు విసిగిపోతారు, బాబా ఇక చాలు అని మీరే అంటారు కానీ ఇప్పుడు రాజ్యాధికారిగా, సింహాసనాధికారిగా అవ్వాలి కదా! సింహాసనాధికారిగా, కిరీటధారిగా అయిపోతే ప్రజలు కూడా హాజరైపోతారు మిమ్మల్ని రాజుగా అంగీకరిస్తారు. మీరు కిరీటధారిగా కాకపోతే ప్రజలు మిమ్మల్ని రాజుగా ఎలా అంగీకరిస్తారు? ఉన్నతకుటుంబం తయార్వటంలోనే సమయం పడుతుంది.మీరు మంచి సమయానికి వచ్చారు, ఉన్నతకుటుంబాకులుగా అయ్యే అధికారం ఉంది. ఇప్పుడు ప్రజలు వచ్చే సమయం రానున్నది. రాజాగా అయ్యే గుర్తు తెలుసు కదా! ఇప్పటి నుండి స్వరాజ్యాధికారులుగా ఉన్నవారే విశ్వరాజ్యాధికారిగా అవుతారు.ఇప్పుడు రాజ్యాధికారికి సమీపంగా మరియు సహయోగిగా ఉండేవారు అక్కడ కూడా సమీపంగా ఉంటారు రాజ్యం నడిపంచడంలో సహయోగి అవుతారు. ఇప్పుడు సేవలో సహయోగి అవుతాఉన్నారు మరియు అక్కడ రాజ్యం నడిపంచటంలో సహయోగి అవుతారు. సదా రాజుగా ఉంటున్నారా లేక అప్పుడప్పుడు రాజుగా మరియు అప్పుడప్పుడు ప్రజలుగా అవుతున్నారా? అప్పుడప్పుడు ఆధీనంగా మరియు అప్పుడప్పుడు అధికారిగా అవుతున్నారా! సదా రాజుగా ఉంటున్నారా? మీరు ఎంత అదృష్టవంతులు? మేము వెనుక వచ్చాము అని ఆలోచించకండి ఇది మీ కంటే వెనుక వచ్చేవారు ఆలోచించాలి. మీరు మంచి సమయానికి చేరుకున్నారు కనుక అదృష్టవంతులు. మేము వెనుక వచ్చాము కనుక రాజుగా అవుతామా, లేదా? అని ఆలోచించకండి. ఉన్నతకుటుంబంలోకి వస్తామా,లేదా? అని ఆలోచించకండి. మేము రాకపోతే ఎవరు వస్తారు? అని ఆలోచించండి. రావల్సిందే. ఇది చేయగలమా? లేదా?ఇది అవుతుందో లేదో తెలియదు...ఇలా ఆలోచించకండి.

Created by Universal Document Converter

మనమే ప్రతి కల్పం చేసాము, ఇప్పుడు చేస్తున్నాము మరియు సదా చేస్తాము అని అనుకోవాలి. అర్థమైందా! మేము విదేశీయులం, వీరు దేశవాసీయులు అని కూడా ఆలోచించకండి. మా పద్ధతి మాది, వీరి పద్ధతి వీరిది అని అనుకోకండి.కేవలం పరిచయం కోసం మాత్రమే డబుల్‌విదేశీయులు అని చెప్తారు.కర్ణాటక. యూ.పి అని కూడా చెప్తాము కదా కానీ అందరు బ్రాహ్మణులే కదా! భారతవాసీయులైనా, విదేశీయులైనా అందరు బ్రాహ్మణులే. మేము విదేశీయులం అని ఆలోచించటమే తప్పు. మీరు క్రొత్త జన్మ తీసుకోలేదా? మీ పాత జన్మ విదేశంలో జరిగింది కానీ క్రొత్త జన్మ బ్రహ్మ ఒడిలో జరిగింది కదా! ఇది కేవలం పరిచయం కోసమే చెప్తారు కానీ సంస్కారాలలో, అర్థం చేసుకోవటంలో తేడా రాకూడదు.మీరు బ్రాహ్మణ వంశీయులు కదా! అమెరికా మరియు ఆఫ్రికా వంశీయులు కాదు కదా! మీ అందరి పరిచయంలో ఏమి చెప్తారు? శివవంశీ బ్రహ్మాకుమారీ, కుమారులు అని చెప్తారు కదా అంటే ఒకే వంశం అయిపోయింది కదా! కనుక ఎప్పుడు చెప్పటంలో తేడాగా చెప్పకండి.భారతవాసీయులు ఇలా చేస్తారు, విదేశీయులు ఇలా చేస్తారు అని అనకండి. మేమంతా ఒకటే, మా తండ్రి ఒక్కరే, మా మార్గం ఒకటే, ఆచార,వ్యవహారాలు ఒకటే, స్వభావ సంస్కారాలు ఒకటే అని చెప్పాలి. ఇక దేశం,విదేశం అని తేడా ఎక్కడి నుండి వచ్చింది? స్వయాన్ని విదేశీగా అనుకోవటం ద్వారా దూరం అయిపోతారు. మేము బ్రహ్మావంశీ బ్రాహ్మణులం అని అనుకోవాలి. మేము విదేశీయులం, గుజరాతీయులం ... ఇలా అనుకుంటున్న కారణంగానే ఇలా అవుతుంది. అలా కాదు కానీ అందరు ఒకే తండ్రి పిల్లలం. రకరకాల సంస్కారాలు కలిగిన వారు ఇక్కడ ఒక్కటిగా అయ్యాము ఇదే విశేషత. రకరకాల ధర్మాలు, రకరకాల జాతులు అన్నీ సమాప్తి అయిపోయాయి. ఒకని వారిగా అయిపోయాము అంటే ఒకటిగా అయిపోయాము. అర్థమైందా! ఆత్మిక సంభాషణ అయ్యింది కదా! బాప్‌దాదాకి ఈ వెలుగు మంచిగా అనిపిస్తుంది. మీరు మధువనానికి వెలుగు. ఇంటికి వెలుగు పిల్లలే. మీరు ఎంత మంచి వెలుగు! మీతో మధువనం అలంకరించబడుతుంది. మీలో ఒక విశేషత చాలా మంచిగా ఉంది. సేవలో మంచి సంలగ్నత ఉంది. చదువులో కూడా సంలగ్నత ఉంది కానీ దీనిలో అప్పుడప్పుడు కొద్దిగా సోమరిగా అయిపోతున్నారు. సేవా సంలగ్నత అయితే చాలా మందికి మంచిగా ఉంది మరియు ఆ సేవా సంలగ్నతయే నిర్విఘ్నంగా చేస్తుంది. బిజీగా ఉంటున్న కారణంగా అనేక రకాలైన మాయ నుండి విడిపించుకున్నారు. ఎవరు వచ్చారో వారందరు సంగటనగా ఉన్నవారు వచ్చారు. అంతకు ముందు సంవత్సరాల కంటే ఈ సంవత్సరం ఫలితం బావుంది. సేవా వృద్ధి యొక్క రికార్డ్ కూడా బావుంది. అనుభవీ ఆత్మలుగా అనిపిస్తున్నారు. అనుభవీలు త్వరగా అలజడిలోకి రారు. అనుభవం లేనివారు చాలా త్వరగా పైకి వెళ్ళిపోతారు మరియు చాలా త్వరగా క్రిందికి కూడా వచ్చేస్తారు. కానీ ఈ సంవత్సరం చాలా మంది యొక్క ఫలితం నిర్విఘ్నంగా ఉంది. ఇప్పుడిక మాయాజీత్‌గా అవ్వటంలో నెంబర్ తీసుకోవటం మిగిలి ఉంది. మంచిది.

సదా సంతుష్టత యొక్క విశేషత కలిగిన విశేషాత్మలకు, సదా సంతుష్టత ద్వారా సేవలో సఫలత పొందే పిల్లలకు, సదా స్వరాజ్యాధికారుల నుండి విశ్వ రాజ్యాధికారులయ్యే శ్రేష్టాత్మలకు, సదా నిశ్చయం ద్వారా ప్రతి కార్యంలో మొదటి నెంబర్ తీసుకునే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# శ్రమ నుండి విడిపించుకునే సహజ సాధనం - నిరాకారి స్వరూపం యొక్కస్థితి .....15-3-85

అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

బాప్‌దాదా పిల్లల స్నేహంతో మాటలకు అతీతమైన నిర్వాణ స్థితి నుండి మాటలలోకి వస్తున్నారు. ఎందువలన? పిల్లలకు తన సమానంగా నిర్వాణ స్థితి యొక్క అనుభవం చేయించటానికి మరియు నిర్వాణ స్వీట్‌హోంకి (మధుర ఇంటికి) తీసుకువెళ్ళటానికి వస్తున్నారు. నిర్వాణ స్థితియే నిర్వికల్ప స్థితి. నిర్వాణ స్థితియే నిర్వికారి స్థితి. నిర్వాణ స్థితి అంటే సదా నిరాకారి స్థితి నుండి సాకార స్వరూపధారియై మాటలలోకి వస్తున్నారు. సాకారంలోకి వస్తూ కూడా నిరాకారి స్వరూపం యొక్క స్మృతి స్మృతిలో ఉంటుంది. నేను నిరాకార ఆత్మను సాకారాన్ని ఆధారంగా తీసుకుని మాట్లాడుతున్నాను. ఇలా సాకారంలో కూడా నిరాకారీ స్థితి స్మృతిలో ఉండటాన్నే నిరాకారి నుండి సాకారం ద్వారా వాణీలోకి మరియు కర్మలోకి రావటం అంటారు. అసలైన స్వరూపం నిరాకారమే కానీ సాకారమనేది ఆధారం. నిరాకారి నుండి సాకారి ఇలా ఈ రెండు స్వరూపాల స్థితియే శక్తిశాలి స్థితి. సాకారాన్ని ఆధారంగా తీసుకుని నిరాకారి స్వరూపాన్ని మర్చిపోకండి కానీ మర్చిపోతున్న కారణంగానే స్మృతి చేయటానికి శ్రమ చేయవలసి వస్తుంది. ఎలాగైతే లౌకిక జీవితంలో స్వయం యొక్క శారీరక స్వరూపం అంటే నేను ఫలానా, ఫలానా, ఈ సమయంలో ఈ కార్యం చేస్తున్నాను అని సదా మరియు స్వతహాగా స్మృతి ఉంటుంది కార్యం మారుతుంది కానీ నేను ఫలానా అనేది మారదు, దానిని మర్చిపోరు అలాగే నేను నిరాకారి ఆత్మను అనే మీ అసలైన స్వరూపం ఏ కార్యం చేస్తున్నా సదా మరియు స్వతహాగా స్మృతి ఉండాలి. మీకు నేను నిరాకారి ఆత్మను అనే స్మృతి వచ్చింది మరియు పరిచయం లభించింది, పరిచయం అంటే జ్ఞానం అంటే జ్ఞాన శక్తి ద్వారా మీ స్వరూపాన్ని తెలుసుకున్నారు మరి తెలుసుకున్న తర్వాత మరలా ఎలా మర్చిపోతారు? జ్ఞాన శక్తితో శరీరం యొక్క అభిమానాన్ని మర్చిపోవాలనుకున్నా మర్చిపోలేకపోతున్నారు మరి ఈ ఆత్మిక స్వరూపాన్ని ఎలా మర్చిపోతున్నారు? ఇలా స్వయాన్ని అడగండి మరియు అభ్యాసం చేయండి. నిరాకారి స్థితి నుండి సాకార శరీరాన్ని ఆధారంగా తీసుకుని కార్యం చేస్తున్నామా? అని స్వయాన్ని నడుస్తూ, తిరుగుతూ పరిశీలించుకోండి. నిరాకారి స్థితి ద్వారా స్వతహాగానే నిర్వికల్పస్థితి, నిరాకారి స్థితి, నిర్విఘ్నస్థితి సహజంగా వచ్చేస్తాయి. శ్రమ నుండి విడిపించబడతారు. మాటిమాటికి మర్చిపోయినప్పుడే శ్రమ అనిపిస్తుంది. తర్వాత మరలా స్మృతి చేసే శ్రమ చేస్తున్నారు. అసలు ఎందుకు మర్చిపోతున్నారు? మీరు ఎవరు? అని బాప్‌దాదా అడుగుతున్నారు. సాకార స్వరూపులా లేక నిరాకారి ఆత్మలా? నిరాకారి కదా? నిరాకారిగా ఉంటూ ఎందుకు మర్చిపోతున్నారు? అసలైన స్వరూపాన్ని మర్చిపోతున్నారా? ఆధారం జ్ఞాపకం ఉంటుందా? మేము ఏం చేస్తున్నాము? అని స్వయంపై నవ్వు రావటంలేదా! ఇప్పుడు నవ్వు వస్తుంది కదా! అసలైన దానిని మర్చిపోతున్నారు, నకిలీ వస్తువు జ్ఞాపకం ఉంటుందా? బాప్‌దాదాకి అప్పుడప్పుడు పిల్లలను చూసి ఆశ్చర్యమనిపిస్తుంది. స్వయాన్ని మర్చిపోతున్నారు మరియు మర్చిపోయి మరలా ఏం చేస్తున్నారు? మర్చిపోయి స్వయం అలజడి అయిపోతున్నారు. ఎలా అయితే బాబాపై స్నేహంతో నిరాకారి బాబాను సాకారంలోకి ఆహ్వానం చేస్తున్నారు మరి ఎవరిపై స్నేహం ఉందో వారి సమానంగా


Created by Universal Document Converter

నిరాకారి స్థితిలో స్థితులు కాలేకపోతున్నారా? బాప్‌దాదా పిల్లల శ్రమను చూడలేకపోతున్నారు. మాస్టర్ సర్వశక్తివంతులు అంటే శ్రమ చేస్తారా? మాస్టర్ సర్వశక్తివంతులు అంటే సర్వ శక్తులకు యజమానులు. ఏ శక్తిని ఏ సమయంలో శుభసంకల్పంతో ఆహ్వానించినా ఆ శక్తి యజమానులైన మీ ముందు హాజరవుతుంది. ఇలా యజమానులు అంటే శ్రమ చేస్తారా లేక శుభ సంకల్పంతో ఆజ్ఞాపిస్తారా? ఏమి చేస్తారు? మీరందరు రాజులు కదా! ప్రజలా? యోగ్య పిల్లలను ఏమంటారు? రాజా పిల్లలు అంటారు కదా? మీరు ఎవరు? రాజా పిల్లలా లేక ఆధీన పిల్లలా? అధికారి ఆత్మలు కదా? ఈ శక్తులు, మరియు గుణాలు అన్నీ మీ సేవాధారులు. ఆహ్వానిస్తే చాలు హాజరైపోతాయి. బలహీనంగా ఉండేవారు శక్తిశాలి శస్త్రాలున్నా కూడా బలహీనత కారణంగా ఓడిపోతారు. మీరు బలహీనులా ఏమిటి? బలవంతమైన పిల్లలు కదా? సర్వశక్తివంతుని పిల్లలు బలహీనంగా ఉంటే ప్రజలు ఏమంటారు? మంచిగా అనిపిస్తుందా? కనుక ఆహ్వానం చేయటం మరియు ఆజ్ఞాపించటం నేర్చుకోండి కానీ సేవాధారులు ఎవరి ఆజ్ఞ అంగీకరిస్తారు? యజమానిగా ఉన్నవారి ఆజ్ఞనే అంగీకరిస్తారు. యజమానులు స్వయం సేవాధారులు అయిపోతున్నారు.శ్రమ చేసేవారు సేవాధారులే కదా! ఇప్పుడు మీరు మనస్సు యొక్క శ్రమ నుండి అయితే విడిపించుకున్నారు కదా! శారీరక శ్రమతో యజ్ఞ సేవ చేయటం అనేది వేరే విషయం దీనిలో కూడా యజ్ఞసేవ యొక్క గొప్పతనాన్ని తెలుసుకుంటే ఈ సేవ కూడా శ్రమ అనిపించదు. మధువనానికి వచ్చిన వారు ఇంతమంది ఆత్మలకి వీరు భోజనం తయారు చేస్తున్నారు మరియు అన్ని పనులు చేస్తున్నారు, వీరింత శ్రమ ఎలా చేస్తున్నారని వారికి ఆశ్చర్యమనిపిస్తుంది కదా! ఇంత పెద్ద కార్యం ఎలా అవుతుంది? వారికి ఆశ్చర్యంగా అనిపిస్తుంది కానీ చేసేవారు అంత పెద్దకార్యాన్ని కూడా ఏమని భావిస్తారు? సేవ యొక్క గొప్పతనం తెలిసిన కారణంగా వారికి అది ఆటలా అనిపిస్తుంది. శ్రమ అనిపించదు. ఆ గొప్పతనాన్ని తెలుసుకున్న కారణంగా మరియు బాబాపై ప్రేమ ఉన్న కారణంగా రూపం మారిపోతుంది అలాగే ఇప్పుడు మనస్సు యొక్క శ్రమ నుండి తొలగిపోయే సమయం వచ్చింది. ద్వాపరయుగం నుండి వెతకడం, పిలవటం మరియు తపించడం అనే మనస్సు యొక్క శ్రమ చేస్తూ వచ్చారు. మనస్సు యొక్క శ్రమతో ధనం సంపాదన యొక్క శ్రమ కూడా పెరిగిపోయింది. ఈరోజు ఎవరిని అడిగినా ధనం సంపాదించటం చిన్నమ్మగారింటికి వెళ్ళినంత తేలిక కాదు అంటారు. మనస్సు యొక్క శ్రమ ధన సంపాదన యొక్క శ్రమను కూడా పెంచింది మరియు శరీరం కూడా రోగిగా అయిపోయింది. అందువలన తనువు యొక్క కార్యంలో కూడా శ్రమ, మనస్సు యొక్క శ్రమ, ధనంలో కూడా శ్రమ వచ్చేసింది. ఇవే కాదు, పరివారంలో ప్రేమ నిలుపుకోవటంలో కూడా శ్రమ అయిపోతుంది. ఒకోసారి ఒకరు అలుగుతారు, మరోసారి ఇంకొకరు అలుగుతారు.... వారి అలక మానిపించడానికి శ్రమ పడతారు. ఈరోజు నీది అంటారు మరలా రేపు నీది కాదు అంటూ వలయంలో చిక్కుకుంటారు. ఇలా అన్ని రకాలుగా శ్రమ పడి అలసిపోయారు కదా! తనువుతో, మనస్సుతో, ధనంతో, సంబంధంతో అన్నింటితో అలసిపోయారు.

బాప్‌దాదా మొదట మనస్సు యొక్క శ్రమను సమాప్తి చేస్తున్నారు ఎందుకంటే మనసే బీజం, మనస్సు యొక్క శ్రమయే తనువు మరియు ధనం యొక్క శ్రమను అనుభవం చేయిస్తుంది. మనస్సు మంచిగా లేకపోతే ఏ పని చెప్పినా అది ఈ రోజు అవ్వదు అంటారు. జ్వరం ఉండదు కానీ 103 జ్వరం ఉంది అంటారు అంటే మనస్సు యొక్క శ్రమ తనువు యొక్క శ్రమను అనుభవం


Created by Universal Document Converter

చేయిస్తుంది. ధనంలో కూడా అలాగే ఉంటుంది. మనస్సు కొద్దిగా పాడైనా చాలా పని చేయాల్సి వస్తుంది అని అంటారు. సంపాదించటం చాలా కష్టం అంటారు. వాతావరణం పాడైపోయింది కదా అంటారు కానీ మనస్సు సంతోషంగా ఉంటే మాత్రం ఇదేమీ పెద్ద విషయం కాదు అంటారు. పని అదే ఉంటుంది కానీ మనస్సు యొక్క శ్రమ ధన సంపాదన విషయంలో కూడా శ్రమని అనుభవం చేయిస్తుంది. మనస్సు యొక్క బలహీనత వాయుమండలాన్ని కూడా బలహీనతలోకి తీసుకువస్తుంది. బాప్‌దాదా పిల్లల మనస్సు యొక్క శ్రమను చూడలేకపోతున్నారు. 63 జన్మలు శ్రమ చేసారు ఒక జన్మ ఆనందాల జన్మ, ప్రేమ యొక్క జన్మ, ప్రాప్తుల యొక్క జన్మ మరియు వరదానాల యొక్క జన్మ. సహాయం తీసుకునే మరియు సహాయం లభించే జన్మ అయినప్పటికి ఈ జన్మలో కూడా శ్రమ ఎందుకు? కనుక ఇప్పుడు శ్రమను ప్రేమలోకి పరివర్తన చేసుకోండి. సమయం యొక్క గొప్పతనంతో శ్రమను సమాప్తి చేసుకోండి.

ఈరోజు బాప్‌దాదాలిద్దరు పరస్పరం పిల్లల శ్రమ గురించి సంభాషణ చేసుకుంటున్నారు. మనస్సు యొక్క శ్రమతో పిల్లలు ఏమౌతున్నారు? ఏమి చేస్తున్నారు? అనేది చూసి బాప్‌దాదాలు నవ్వుకుంటున్నారు. వంకర పిల్లలు పుడతారు కదా, వారికి ఒకరికి ముఖం ఉండదు, ఒకరికి కాళ్ళు ఉండవు, ఒకరికి చేతులు ఉండవు ఇటువంటి వ్యర్థ వంశావళి ఇప్పుడు చాలా జరుగుతుంది మరియు మరలా ఆ పిల్లలను ఏమి చేస్తారు? వారిని పాలన చేయటానికి శ్రమ చేసి అలసిపోతున్నారు మరియు బలహీనం కూడా అయిపోతున్నారు. చాలా కష్టంగా అనిపిస్తుంది. వారిని వదలలేకపోతున్నారు కనుక వారితో నడవలసి వస్తుంది అలాగే మీరు కూడా వ్యర్ధరచన రచించుకుని దానిని నడిపించుకోవటంలో శ్రమ పడిపోతున్నారు మరలా ఏం చేయము? నడిపించాలి కదా అంటున్నారు. అందువలన ఇప్పుడు బలహీన రచన సమాప్తి చేస్తే, మనస్సు యొక్క శ్రమ నుండి తొలగిపోతారు. అందువలన ఇప్పుడు ఈ బలహీన రచనను బంద్ చేస్తే శ్రమ నుండి విడిపంచబడతారు మరలా ఇటువంటి రచన ఎందుకు రచిస్తున్నారు అని అడుగుతుంటే ఈ రోజుల్లో ప్రజలు కూడా ఇటువంటి పిల్లలను ఈశ్వరుడు ఇస్తున్నాడు ఏం చేయము అని అంటున్నారు కదా? దోషమంతా ఈశ్వరుడు మీదే పెడుతున్నారు అలాగే ఈ వ్యర్థ రచన విషయంలో కూడా పిల్లలు ఏమి చెప్తున్నారు? మేము అనుకోవటం లేదు కానీ మాయ వచ్చేస్తుంది,అయిపోతుంది అంటున్నారు. మీరు సర్వశక్తివంతుని బాబా పిల్లలు కనుక యజమానిగా అవ్వండి, రాజా అవ్వండి. బలహీనులు అంటే ఆధీన ప్రజలు. యజమాని అంటే శక్తిశాలి రాజు కనుక యజమానియై ఆహ్వానం చేయండి. స్వస్థితి అనే శ్రేష్ఠ సింహాసనంపై కూర్చోండి. సింహాసనంపై కూర్చుని శక్తిరూపి సేవాధారులను ఆహ్వానం చేయండి. ఆజ్ఞ ఇవ్వండి. అప్పుడు మీ సేవాధారులు మీ ఆజ్ఞపై నడవకపోవటమనేది ఉండదు. అప్పుడిక ఇక సహనశక్తి లేని కారణంగా శ్రమ చేయవలసి వస్తుంది అని అనరు. ఎదుర్కొనే శక్తి తక్కువగా ఉంది అందువలన ఇలా అయ్యింది అనరు. మీ సేవాధారి సమయానికి కార్యంలో ఉపయోగ పడకపోతే ఇక సేవాధారులు ఎలా అవుతారు? పని పూర్తయి పోయిన తర్వాత సేవాధారులు వస్తే ఏమౌతుంది? ఎవరికైతే స్వయం, సమయం యొక్క గొప్పతనం తెలుస్తుందో వారికి వారి సేవాధారులు కూడా సమయం యొక్క గొప్పతనం తెలుసుకుని సమయానికి హాజరవుతారు. ఒకవేళ ఏ శక్తి లేదా గుణం అయినా సమయానికి రావటం లేదు అంటే దీని ద్వారా యజమాని సమయానికి గొప్పతనం ఇవ్వటంలేదు అని తెలుస్తుంది. కనుక ఏమి చేయాలి? సింహాసనంపై


Created by Universal Document Converter

కూర్చోవటం మంచిదా లేక శ్రమ చేయటం మంచిదా? ఇప్పుడు దీనిలో సమయం ఉపయోగించ వలసిన అవసరం లేదు. శ్రమ చేయటం మంచిగా అనిపిస్తుందా? లేదా యజమానిగా అవ్వటం మంచిగా అనిపిస్తుందా? దీని కొరకు  నిరాకారి నుండి సాకారాన్ని ఆధారం తీసుకుని కార్యం చేస్తున్నాను అనే అభ్యాసం సదా ఉండాలి అని బాబా చెప్పారు కదా!  చేయించేవారిగా అయ్యి కర్మేంద్రియాల ద్వారా చేయించండి. మీ నిరాకారి వాస్తవిక స్వరూపాన్ని స్మృతిలో ఉంచుకుంటే వాస్తవిక స్వరూపం యొక్క గుణాలు, శక్తులు స్వతహాగానే ప్రత్యక్షం అవుతాయి. ఎటువంటి స్వరూపమో అటువంటి గుణాలు మరియు శక్తులు స్వతహాగానే కర్మలోకి వస్తాయి. కన్య మాతగా అయినప్పుడు ఆ మాత స్వరూపంలో ఉండే సేవాభావం, త్యాగం, స్నేహం, అలసిపోని సేవ, ఈ గుణాలు మరియు శక్తులు స్వతహాగానే ప్రత్యక్షం అయిపోతాయి కదా! అలాగే మీ అనాది మరియు అవినాశి స్వరూపం స్మృతి ఉండటం ద్వారా స్వతహాగానే ఈ గుణాలు మరియు శక్తులు ప్రత్యక్షం అవుతాయి. స్వరూపం యొక్క స్మృతి స్థితిని స్వతహాగానే తయారు చేస్తుంది. కనుక ఏమి చేయాలో అర్థమైందా? శ్రమ అనే మాటను జీవితంలో సమాప్తి చేయండి. శ్రమ కారణంగానే కష్టం అనిపిస్తుంది కనుక శ్రమని సమాప్తి చేస్తే కష్టం అనే మాట కూడా స్వతహాగానే సమాప్తి అయిపోతుంది.

సదా కష్టాన్ని సహజంగా చేసుకునేవారికి, శ్రమని ప్రేమలోకి మార్చుకునే వారికి, సదా స్వ స్వరూపం యొక్క స్మృతి ద్వారా శ్రేష్ఠ శక్తులు మరియు గుణాలను అనుభవం చేసుకునేవారికి, సదా బాబా యొక్క స్నేహానికి బదులు ఇచ్చేవారికి, బాబా సమానంగా అయ్యేవారికి, సదా శ్రేష్ఠ స్మృతి అనే శ్రేష్ఠ ఆసనంపై స్థితులై, యజమానియై సేవాధారుల ద్వారా కార్యం చేయించే రాజా పిల్లలకు, యజమాని పిల్లలకు, బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## స్వదర్శన చక్రం ద్వారా విజయీ చక్రం యొక్క ప్రాప్తి..... 21-3-85

సర్వశక్తివంతుడు, జ్ఞాన సాగరుడైన శివబాబా తన స్వదర్శన చక్రధారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా ఆత్మిక సేనాధిపతి రూపంలో తన ఆత్మికసేనని చూస్తున్నారు. ఈ ఆత్మికసేనలో ఎవరెవరు మహావీరులు, ఎవరెవరు శక్తిశాలి శస్త్రాలను ధారణ చేసి ఉన్నారు అని. ఎలా అయితే శారీరక శస్త్రధారులు రోజురోజుకి చాలా సూక్ష్మమైన మరియు తీవ్రగతితో శక్తి, సంపన్న సాధనాలను తయారు చేస్తున్నారో అలాగే ఆత్మిక సేన అయిన మీరు అతి సూక్ష్మ,శక్తిశాలి శస్త్రధారిగా అయ్యారా? వినాశకారి ఆత్మలు ఒకే స్థానంలో కూర్చుని ఆ వినాశకారి కిరణాల ద్వారా ఎన్ని మైళ్ళ దూరం అయినా వినాశనం చేయటానికి సాధనాలు తయారుచేసారు అక్కడికి వెళ్ళవలసిన అవసరం కూడా ఉండదు,దూరంగా ఉండే గురి చూసి వినాశనం చేసేస్తున్నారు అలాగే ఆత్మిక సేన అంటే  స్థాపనాకారి సేన. వారు వినాశనకారులు, మీరు స్థాపనాకారులు. వారు వినాశనం యొక్క ప్లాన్స్ ఆలోచిస్తారు మరియు మీరు విశ్వ పరివర్తన యొక్క ప్లాన్స్ ఆలోచిస్తారు. స్థాపనాసేన అయిన మీరు ఈ విధమైన తీవ్రతతో ఆత్మిక సాధనను ధారణ చేసారా? ఒకే స్థానంలో కూర్చుని ఎక్కడకి కావాలంటే అక్కడకి ఆత్మిక స్మృతి కిరణాల ద్వారా ఏ ఆత్మకైనా ప్రేరణ

Created by Universal Document Converter

ఇవ్వగలుగుతున్నారా? ఇంత తీవ్రగతి యొక్క పరివర్తన శక్తితో సేవ చేయటానికి తయారుగా ఉన్నారా? జ్ఞానం అంటే శక్తి అందరికి లభిస్తుంది కదా? జ్ఞానశక్తితో ఈ విధమైన శక్తిశాలి శస్త్రధారిగా అయ్యారా? మహావీరులుగా అయ్యారా లేక వీరులుగా అయ్యారా? విజయీ చక్రాన్ని పొందారా? శారీరక సేనకి అనేక రకాలైన చక్రాలు బహుమతిగా లభిస్తాయి. మీ అందరికి సఫలత అనే బహుమతి యొక్క విజయీచక్రం లభించిందా? విజయం లభించే ఉంది. ఇలా నిశ్చయబుద్ధి మహావీర్ ఆత్మలే విజయీచక్రానికి అధికారులు.

బాప్‌దాదా విజయీ చక్రం ఎవరికి లభించింది? అని చూస్తున్నారు. స్వదర్శనచక్రం ద్వారా విజయీచక్రం పొందుతున్నారా? అందరు శస్త్రధారులుగా అయ్యారు కదా! ఈ ఆత్మిక శస్త్రాలకు స్మృతిచిహ్నంగానే స్థూలరూపంలో మీ స్మృతిచిహ్నాలలో దేవీల చిత్రాలను శస్త్రధారులుగా చూపిస్తారు. పాండవులను కూడా శస్త్రధారిగా చూపించారు. ఈ ఆత్మిక శస్త్రాలను అంటే ఆత్మిక శక్తులనే స్థూలశస్త్రాల్త రూపంలో చూపించారు. వాస్తవానికి పిల్లలందరికి బాప్‌దాదా ద్వారా ఒకే సమయంలో, ఒకేవిధంగా జ్ఞానశక్తి లభిస్తుంది. వేర్వేరుగా జ్ఞానం ఇవ్వటం లేదు కానీ నెంబర్ ఎందుకు తయారవుతుంది? బాప్‌దాదా ఎప్పుడైనా ఎవరినైనా వేరుగా చదివించారా? అందరిని కలిపే చదివిస్తున్నారు కదా! అందరికి ఒకే చదువు చదివిస్తున్నారు కదా! ఒక గ్రూపుకి ఒకటి, ఒక గ్రూపుకి ఒకటి చదివించటం లేదు కదా!

ఇక్కడ 6 నెలల భగవంతుని విద్యార్థి అయినా లేక 50 సంవత్సరాల విద్యార్థులైనా ఒకే క్లాసులో కూర్చుంటారు. వేర్వేరుగా కూర్చుంటున్నారా? బాప్‌దాదా ఒకే సమయంలో, ఒకే చదువు మరియు అందరికి కలిపే చదివిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా వెనుక వచ్చినా మొదట చదివించిన చదువే మీరందరు ఇప్పుడు కూడా చదువుకుంటున్నారు కదా! ఏదైతే రివైజ్ కోర్స్ నడుస్తుందో అదే మీరు కూడా చదువుకుంటున్నారు కదా లేక పాతవారి కోర్స్ వేరుగా, మీ కోర్సు వేరుగా ఉందా? ఒకే కోర్సు కదా! 50 సం॥ల వారికి వేరే మురళి మరియు 6 నెలలవారికి వేరే మురళి ఇలా లేదు కదా! ఒకే మురళి కదా! చదువు ఒక్కటే, చదివించేవారు ఒక్కరే అయినా నెంబర్ ఎందుకు తేడా వస్తుంది? లేదా అందరు నెంబర్‌వారీగా ఉన్నారా? నెంబర్ ఎందుకు తయారౌతుంది? ఎందుకంటే, చదువు అందరు చదువుకుంటున్నారు కానీ చదువు యొక్క అంటే జ్ఞానం యొక్క ఒక్కొక్క విషయాన్ని శస్త్రంగా మరియు శక్తిరూపంలో ధారణ చేయటంలో మరియు జ్ఞానం యొక్క విషయాన్ని పాయింట్ రూపంలో ధారణ చేయటంలో తేడా వస్తుంది కొంతమంది జ్ఞానాన్ని విని కేవలం పాయింట్ రూపంలో బుద్ధిలో ధారణ చేస్తున్నారు మరియు ఆ ధారణ చేసిన విషయాలను చాలా మంచిగా వర్ణన కూడా చేస్తున్నారు. ఉపన్యాసం చెప్పటంలో మరియు కోర్సు చెప్పటంలో అందరు తెలివైనవారు.బాప్‌దాదా కూడా పిల్లల ఉపన్యాసం మరియు కోర్సు చెప్పటం విని చాలా సంతోషిస్తారు. కొంతమంది పిల్లలైతే బాప్‌దాదా కంటే కూడా చాలా మంచిగా ఉపన్యాసాలు చెప్తున్నారు. పాయింట్స్ కూడా చాలా మంచిగా వర్ణన చేస్తున్నారు కానీ జ్ఞానాన్ని పాయింట్ రూపంలో ధారణ చేయటం మరియు జ్ఞానం యొక్క ఒక్కొక్క పాయింట్‌ని శక్తిరూపంలో ధారణ చేయటంలో తేడా వస్తుంది. డ్రామా యొక్క పాయింట్స్ తీయండి. ఈ పాయింట్స్ విజయం పొందటానికి శక్తిశాలి శస్త్రాలు. ఈ డ్రామా పాయింట్స్ ఎవరైతే ప్రత్యక్షజీవితంలో ధారణ చేస్తారో వారు ఎప్పుడు అలజడిలోకి రారు. సదా ఏకీరసంగా, అచంచలంగా, స్థిరంగా ఉండటానికి


Created by Universal Document Converter

మరియు ఇతరులను తయారుచేయటానికి ఈ డ్రామా పాయింట్స్ విశేషంగా శక్తిరూపంలో ఉపయోగపడతాయి. ఈ పాయింట్స్‌ను శక్తి రూపంలో ధారణ చేసేవారు ఎప్పుడు ఓడిపోరు కానీ కేవలం పాయింట్స్ రూపంలో ధారణ చేసేవారు ఏమి చేస్తున్నారు? డ్రామా పాయింట్స్‌ని వర్ణన కూడా చేస్తారు. అలజడిలోకి కూడా వస్తారు మరలా డ్రామా పాయింట్స్‌ని కూడా చెప్తుంటారు. అప్పుడప్పుడు కళ్ళ నుండి నీళ్ళు కూడా వస్తాయి. ఏమయ్యిందో తెలియదు అంటారు మరలా డ్రామా, డ్రామా అని అంటూ డ్రామా పాయింట్స్‌ని చెప్తూ ఉంటారు. విజయీగా అవ్వాల్సిందే. నేను విజయీ రత్నాన్ని అని అనుకుంటారు మరలా డ్రామా అనే స్మృతి కూడా ఉంటుంది కానీ మరలా ఏమయ్యిందో తెలియదు అని అంటారు. ఇటువంటి వారిని ఏమంటారు? వీరు పాయింట్‌ని శక్తిరూపంలో మరియు శస్త్రరూపంలో ధారణ చేసినట్లా లేక కేవలం పాయింట్ రూపంలో ధారణ చేసినట్లా? అలాగే ఆత్మ అనే పాయింట్‌లో కూడా నేను శక్తిశాలి ఆత్మను, సర్వశక్తివంతుని పిల్లవాడిని అని చెప్తారు కానీ మరలా ఏదైనా విషయం వస్తే ఈ విషయం చాలా పెద్దది అంటారు. ఇలాంటి విషయం వస్తుందని ఎప్పుడు ఆలోచించలేదు అంటారు. మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మ ఈ మాట మాట్లాడతారా? ఈ మాట మాట్లాడటం బావుంటుందా? వీరిని ఏమంటారు? ఇలా ఆత్మ పాఠం, పరమాత్మ పాఠం, డ్రామా పాఠం, 84 జన్మల పాఠం ఎన్ని పాఠాలు ఉన్నాయి? వీటన్నింటిని శక్తి రూపంలో అంటే శస్త్రరూపంలో ధారణ చేయటం అంటే విజయీగా అవ్వటం. కేవలం పాయింట్స్ రూపంలో ధారణ చేస్తే ఒక్కోసారి పాయింట్ పనిచేస్తుంది, ఒక్కోసారి పనిచేయదు కానీ పాయింట్‌రూపంలో ధారణ చేసేవారు సేవలో బిజీగా ఉన్న కారణంగా మరియు పాయింట్స్‌ను మాటి,మాటికి వర్ణన చేయటం వలన మాయ నుండి రక్షణగా ఉంటారు కానీ ఎప్పుడైనా ఏదైనా పరిస్థితి లేక మాయ యొక్క రాయల్‌రూపం ఎదురుగా వస్తే విజయీగా కాలేరు అవే పాయింట్స్‌ని వర్ణన చేస్తూ ఉంటారు కానీ శక్తి లేని కారణంగా సదా మాయాజీత్‌గా అవ్వలేరు కనుక నెంబర్‌వారీగా ఎందుకు అవుతున్నారో అర్థమైందా? ప్రతి జ్ఞానం యొక్క పాయింట్‌ని శక్తిరూపంలో మరియు శస్త్రరూపంలో ధారణ చేస్తున్నానా? అని పరిశీలించుకోండి. కేవలం జ్ఞానవంతులుగా అయ్యారా లేక శక్తిశాలిగా కూడా అయ్యారా? జ్ఞానస్వరూపులుతో పాటు శక్తిశాలిగా కూడా అయ్యారా లేక కేవలం జ్ఞానస్వరూపులుగానే అయ్యారా? యదార్థజ్ఞానం అంటే లైట్ మరియు మైట్ స్వరూపం. ఇలా ధారణ చేసారా? సమయానుసారం జ్ఞానం ద్వారా విజయీగా అవ్వటంలేదు అంటే జ్ఞానాన్ని శక్తిరూపంలో ధారణ చేయనట్లే. ఎవరైనా వీరుడు సమయానికి శస్త్రాలు కార్యంలో ఉపయోగించక పోతే వారిని ఏమంటారు? మహావీర్ అని అంటారా? ఈ జ్ఞానశక్తి ఎందుకు లభించింది? మాయని జయించటానికే లభించింది కదా! సమయం అయిపోయిన తర్వాత ఇది చేయాలి, ఇది ఆలోచించాలి అని పాయింట్స్‌ని జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఇప్పుడు శక్తి యొక్క కోర్సు ఎంత వరకు చేసాను? అని పరిశీలించుకోండి. కోర్సు చేయటానికి అందరు తయారుగా ఉన్నారు కదా! కోర్సు చెప్పలేనివారు ఎవరైనా ఉన్నారా? అందరూ చెప్తారు మరియు చాలా ప్రేమతో మరియు బాగా చెప్తున్నారు మరియు బాప్‌దాదా చూస్తున్నారు చాలా ప్రేమగా, అలసిపోనివారిగా అయ్యి సంలగ్నతతో చెప్తున్నారు మరియు వారి చేత చేయిస్తున్నారు. చాలా మంచి ప్రోగ్రామ్స్ చేస్తున్నారు. తనువు, మనస్సు, ధనం ఉపయోగిస్తున్నారు కనుకనే ఇంత వృద్ధి అయ్యింది. ఇలా చాలా మంచిగా చేస్తున్నారు కానీ ఇప్పుడు సమయానుసారం ఇది దాటేసారు. చిన్నతనం పూర్తయిపోయింది కదా! ఇప్పుడు మీరు

Created by Universal Document Converter

యవ్వనావస్థలో ఉన్నారా లేక వానప్రస్థ స్థితిలో ఉన్నారా? ఎక్కడి వరకు చేరుకున్నారు? ఈ గ్రూపులో చాలా మంది క్రొత్తవారు ఉన్నారు. కానీ విదేశీ సేవ ప్రారంభించి కూడా 11-12 సం॥లు పూర్తయ్యాయి కదా! కనుక ఇప్పుడిక చిన్నతనం కాదు. ఇప్పుడు యువస్థితి వరకు చేరుకున్నారు. ఇప్పుడు శక్తి యొక్క కోర్సు చేయండి మరియు చేయించండి.

అలాగే యువకులలో చాలా శక్తి ఉంటుంది. యువకుల ఆయుష్షు కూడా చాలా శక్తిశాలిగా ఉంటుంది. ఏది కావాలంటే అది చేయగలరు. అందువలనే ఈ రోజుల్లో గవర్నమెంట్ కూడా యువకులు అంటే భయపడుతుంది. ఎందుకంటే యువకుల గ్రూపులో లౌకికంలో కూడా బుద్ధి యొక్క శక్తి కూడా ఎక్కువగా ఉంటుంది మరియు శారీరక శక్తి కూడా ఎక్కువగా ఉంటుంది. అందరినీ తయారుచేస్తారు. లౌకిక ప్రపంచంలో యువకులు ఆవేశంతో ఉంటారు కానీ ఇక్కడ శాంతిస్వరూప ఆత్మలు. పాడైపోయిన వారిని మంచిగా చేస్తారు.వారు దు:ఖాన్ని ఇచ్చేవారు మరియు మీరు దు:ఖాన్ని దూరం చేసేవారు. దు:ఖహర్త, సుఖకర్తలు. ఎలాంటి తండ్రియో అలాంటి పిల్లలు. సదా ప్రతి సంకల్పం, ప్రతి ఆత్మ పట్ల మరియు స్వయం పట్ల సదా సుఖదాయిగా ఉండాలి. ఎందుకంటే మీరు దు:ఖప్రపంచం నుండి తొలగిపోయారు. ఇప్పుడు దు:ఖ ప్రపంచంలో లేరు. దు:ఖధామం నుండి సంగమయుగంలోకి చేరుకున్నారు. పురుషోత్తమయుగంలో కూర్చున్నారు. వారు కలియుగీ యువకులు. మీరు సంగమయుగీ యువకులు. అందువలన ఇప్పుడు సదా మీరు జ్ఞానాన్ని శక్తిరూపంలో ధారణ చేయండి మరియు ఇతరులచే చేయించండి. స్వయం ఎంతగా శక్తి యొక్క కోర్సు చేస్తారో అంత గా ఇతరులచే కూడా చేయించగలరు లేకపోతే కనుక కేవలం పాయింట్స్ యొక్క కోర్స్ చెప్పగలరు అంతే. ఇప్పుడు కోర్సు మరల రివైజ్ చేయాలి. ఒక్కొక్క పాయింట్ యొక్క శక్తి ఏమిటి? ఏ సమయంలో ఏ శక్తిని ఏ రూపంలో ఉపయోగించాలి? ఈ ట్రైనింగ్ స్వయానికి స్వయమే ఇచ్చుకోవాలి. ఆత్మ అనే పాయింట్ రూపి శక్తిశాలి శస్త్రాన్ని రోజంతటిలో ప్రత్యక్ష కార్యంలోకి తీసుకువచ్చానా? కనుక అని పరిశీలించుకోండి. మీకు మీరే ట్రైనింగ్ (శిక్షణ) ఇచ్చుకోవాలి. ఎందుకంటే జ్ఞానస్వరూపులే కదా! ఆత్మ గురించి పాయింట్స్ చెప్పమంటే ఎన్ని పాయింట్స్ చెప్తారు! చాలా ఉన్నాయి కదా! ఉపన్యాసం చెప్పటంలో అయితే తెలివైనవారు కానీ ఒక్కొక్క పాయింట్‌ని పరిస్థితి సమయంలో ఎంత వరకు కార్యంలో ఉపయోగిస్తున్నాను అనేది చూసుకోండి. నేను మంచిగానే ఉంటున్నాను కానీ అలా అయిపోయింది, పరిస్థితి వచ్చింది కనుక అలా అయిపోయింది అని అనకండి. శస్త్రాలు ఎందుకు ఉంటాయి? శత్రువు వచ్చేటప్పటికి కావాలా లేక శత్రువు వచ్చాడు కనుక మేము ఓడిపోయాం అంటారా? మాయ వచ్చేసింది కనుక అలజడి అయిపోయాము అని అంటున్నారు కానీ శస్త్రాలు మాయ కోసమే కదా! శక్తులు ఎందువలన ధారణ చేసారు? సమయానికి విజయిగా అవ్వటానికే శక్తిశాలిగా అయ్యారు కదా! కనుక ఏమి చేయాలో అర్థమైందా? పరస్పరం మంచిగా ఆత్మిక సంభాషణ చేసుకుంటున్నారు. బాప్‌దాదాకి అన్ని సమాచారాలు లభిస్తాయి. బాప్‌దాదా పిల్లల ఈ ఉత్సాహం చూసి సంతోషిస్తారు. చదువుతో, బాబాతో ప్రేమ ఉంది మరియు సేవతో కూడా ఉంది కానీ అప్పుడప్పుడు నాజుకుగా అయిపోతున్నారు, శస్త్రాలను వదిలేస్తున్నారు ఆ సమయంలో వారి ఫోటో తీసి వారికే చూపించాలి. అది కొద్ది సమయమే ఉంటుంది, ఎక్కువ సమయం కూడా కాదు కానీ సదా నిర్విఘ్నంగా ఉండటంలో మరియు కొద్ది సమయం విఘ్నాలతో నడవటం మరియు కొద్ది సమయం నిర్విఘ్నంగా ఉండటంలో


Created by Universal Document Converter

తేడా ఉంటుంది కదా! దారంలో ఎన్ని ముడులు ఉంటాయో అంత దారం బలహీనంగా అయిపోతుంది. జోడింపబడి ఉన్న వస్తువుకి, చిక్కుపడిన వస్తువుకి తేడా ఉంటుంది కదా! అలాగే విఘ్నం వచ్చింది, నిర్విఘ్నంగా అయ్యారు, మరలా విఘ్నం వచ్చింది ఇలా తెగిపోతూ, జోడించబడుతూ ఉంటే దీని ప్రభావం స్థితిపై పడుతుంది.

కొంతమంది చాలా మంచి తీవ్రపురుషార్థులుగా కూడా ఉన్నారు. జ్ఞానస్వరూపులు, సేవాధారులు కూడా, బాప్‌దాదా దృష్టిలో మరియు పరివారం దృష్టిలో కూడా ఉన్నారు కానీ జోడిస్తూ, త్రెంచుకుంటూ ఉండే ఆత్మ సదా శక్తిశాలిగా ఉండదు. చిన్న, చిన్న విషయాలలో వారికి శ్రమ చేయాల్సి వస్తుంది. అప్పుడప్పుడు సదా తేలికగా, సంతోషంతో నాట్యం చేసేవారిలా ఉంటారు. కానీ అలా సదా కనిపించరు. మహారథీల లిస్ట్‌లో ఉంటారు కానీ ఇటువంటి సంస్కారం ఉన్నవారు బలహీనంగా ఉంటారు. దీనికి కారణం ఏమిటి? ఇలా త్రెంచడం మరియు జోడించటం, ఈ సంస్కారం వారిని బలహీనంగా చేసేస్తుంది. బయటకు ఏ విషయం ఉండదు. చాలా మంచిగా కనిపిస్తారు. కనుక ఎప్పుడు ఈ సంస్కారాన్ని తయారుచేసుకోకూడదు. మాయ వస్తుంది అయినా నడుస్తున్నాము అని ఇలా ఆలోచించకండి. కానీ ఇలా అప్పుడప్పుడు త్రెంచుతూ, అప్పుడప్పుడూ జోడిస్తూ నడవటం వలన ఏమౌతుంది? సదా జోడింపబడే ఉండాలి, నిర్విఘ్నంగా ఉండాలి మరియు సదా హర్షితంగా, సదా ఛత్రఛాయలో ఉండాలి ఇలా ఆ జీవితానికి, ఈ జీవితానికి చాలా తేడా ఉంటుంది కదా! అందువలనే కొంతమంది జీవితపత్రం అనే కాగితం సదా స్వచ్ఛంగా ఉంది అని బాప్‌దాదా చెప్తారు. కొంతమందికి మధ్య,మధ్యలో మచ్చ ఉంది. మచ్చ తొలగిస్తున్నారు కానీ అది కూడా కనిపిస్తుంది కదా! స్వచ్ఛంగా ఉన్న కాగితం మరియు మచ్చను తొలగించిన కాగితం ఏది బావుంటుంది? కాగితాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవటానికి చాలా సహజమైన సాధనం ఉంది. ఇది చాలా కష్టం అని భయపడకండి.చాలా సహజం. ఎందుకంటే సమయం సమీపంగా వస్తుంది.ఇప్పటి సమయానికి కూడా విశేష వరదానం లభించింది మరియు ఇంకా వెనుక వచ్చేవారికి సమయానుసారం ఇంకా ఎక్కువ లిఫ్ట్ యొక్క బహుమతి లభిస్తుంది. ఇప్పుడు అవ్యక్తరూపం యొక్క పాత్రయే వరదాని పాత్ర. ఇప్పుడు సమయం కూడా మీకు సహాయం చేస్తుంది. అవ్యక్తపాత్ర యొక్క అవ్యక్త సహయోగం యొక్క సహాయం కూడా లభిస్తుంది. తీవ్రవేగం యొక్క సహాయం కూడా లభిస్తుంది. మొదట ప్రారంభించటంలో సమయం పట్టేది. ఇప్పుడు అన్నీ తయారైపోయి ఉన్నాయి. మీరు అన్నీ తయారైపోయిన తర్వాత వచ్చారు. ఈ వరదానం కూడా తక్కువైనది కాదు. మొదట వచ్చినవారు వెన్న తీసారు కానీ మీరు కేవలం వెన్న తినే సమయంలో చేరుకున్నారు. వరదానీ ఆత్మలు కదా! ఇప్పుడు కొద్దిగా ధ్యాస పెట్టుకోండి చాలు ఇక ఏమీ పెద్ద విషయం కాదు. అన్ని రకాలుగా సహాయం మీకు లభిస్తుంది. ఇప్పుడు మీకు మహారథీ ఆత్మల ద్వారా లభిస్తున్న పాలన మొదటివారికి లభించలేదు. ఒక్కొక్కరికి ఎంతో శ్రమ చేస్తూ సమయాన్ని ఉపయోగించేవారు. మొదట సాధారణ పాలన లభించింది కానీ మీరు గారాభమైన పిల్లలుగా అయ్యి పాలింపబడు తున్నారు. పాలనకు బదులు కూడా ఇచ్చేవారు కదా! కష్టమేమీ కాదు, కేవలం ఒక్కొక్క విషయాన్ని శక్తిరూపంలో ఉపయోగించటంలో ధ్యాస పెట్టుకోండి.అర్థమైందా! మంచిది.

సదా మహావీర్ ఆత్మలకు, విజయీ చక్రధారి ఆత్మలకు, సదా జ్ఞానం యొక్క శక్తిని సమయానికి కార్యంలోకి తీసుకువచ్చేవారికి, సదా స్థిరమైన,అచంచలమైన, అఖండస్థితి ధారణ


Created by Universal Document Converter

చేసేవారికి, సదా స్వయాన్ని మాస్టర్ సర్వశక్తివంతులుగా అనుభవం చేసుకునేవారికి, ఈవిధంగా శ్రేష్టమైన, సదా మాయాజీత్, విజయీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు.......24-3-85

శ్రేష్ట భాగ్యం యొక్క అధికారం ఇచ్చేటటువంటి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు లవ్‌ఫుల్ (ప్రేమసాగరుడు) మరియు లాఫుల్ (నియమాన్ని చెప్పేటువంటి) బాప్‌దాదా పిల్లలందరి ఖాతాను చూస్తున్నారు ప్రతీ ఒక్కరి జమాఖాతా ఎంత ఉంది అని. బ్రాహ్మణులుగా అవ్వటం అంటేనే ఖాతాను జమ చేసుకోవటం. ఎందుకంటే ఒక్క జన్మ ఖాతాని జమ చేసుకోవటం ద్వారానే 21 జన్మలకు ప్రాప్తి లభిస్తుంది. కేవలం 21 జన్మల ప్రాప్తియే కాదు, ఎంత పూజ్యులుగా అవుతారో, అంటే రాజ్య పదవికి అధికారిగా అవుతారో దాని ద్వారానే అర్థకల్పం భక్తిమార్గంలో పూజ కూడా రాజ్యభాగ్యం యొక్క అధికారం జరుగుతుంది. రాజ్యపదవి శ్రేష్టంగా ఉంటే పూజ్యస్వరూపం కూడా అంతే శ్రేష్టంగా ఉంటుంది.అంతే సంఖ్యలో ప్రజలు కూడా తయారవుతారు. ప్రజలు తమ రాజ్యాధికారి విశ్వమహారాజు లేక విశ్వ మహారాణిని తల్లి మరియు తండ్రి రూపంలో ప్రేమిస్తారు. అంతే కాక భక్తి ఆత్మలు కూడా అలాగే ఆ శ్రేష్టాత్మని లేక రాజ్యాధికారి మహాన్ ఆత్మని తమ ప్రియమైన ఇష్టదేవతగా భావించి పూజ చేస్తారు. ఎవరయితే అష్టరత్నాలుగా అవుతారో వారే ఇష్టదేవతగా కూడా అంతే ఉన్నతంగా అవుతారు. ఆ లెక్కతోనే ఈ బ్రాహ్మణజీవితంలో రాజ్యపదవి, పూజ్య పదవి పొందుతారు. అర్థకల్పం రాజ్య పదవి పొందేవారిగా అవుతారు మరియు అర్థకల్పం పూజ్యపదవి పొందేవారిగా అవుతారు. ఈ జన్మ లేక జీవితం లేక యుగం మొత్తం కల్పం ఖాతా జమ చేసుకునే యుగం లేక జీవితం అందువలనే మీ అందరికీ ఒక సూక్తి తయారయ్యి ఉంది. అది జ్ఞాపకం ఉందా? **ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు.** ఇది ఈ సమయంలో, ఈ జీవితం యొక్క మహిమ. బ్రాహ్మణాత్మలకు కూడా ఈ సూక్తి అవసరం మరియు అజ్ఞాని ఆత్మలను మేల్కొల్పటానికి కూడా ఈ సూక్తి అవసరం. బ్రాహ్మణాత్మలు ప్రతి కర్మ చేసే ముందు ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు అనే స్మృతితో శ్రేష్ట సంకల్పం చేస్తే ఏమి జరుగుతుంది. సదా ప్రతి శ్రేష్ట కార్యంలో తీవ్రంగా ముందుకు వెళ్తారు. వెనువెంట ఈ సూక్తి సదా ఉత్సాహ, ఉల్లాసాలు ఇప్పిస్తుంది. ఆత్మిక జాగృతి స్వతహాగానే వస్తుంది. తర్వాత చేస్తాము, చూస్తాము, చేయాల్సిందే, నడవాల్సిందే, తయారవ్వాల్సిందే ఇలాంటి సాధారణ పురుషార్థం యొక్క సంకల్పాలు స్వతహాగానే సమాప్తి అయిపోతాయి. ఎందుకంటే స్మృతి వచ్చింది కదా! ఎప్పుడో కాదు, ఇప్పుడే చేయాలి అని. ఏది చేయాలో అది ఇప్పుడే చేయండి. దీనినే తీవ్ర పురుషార్థం అంటారు.

సమయం మారటం ద్వారా అప్పుడప్పుడు శుభ సంకల్పాలు కూడా మారిపోతుంటాయి.ఏ ఉత్సాహ,ఉల్లాసాలతో శుభకార్యం చేయాలనుకుంటారో అది కూడా మారిపోతుంది. అందువలన బ్రహ్మాబాబాలో మొదటి నెంబర్‌లోకి వెళ్ళటానికి ఏమి విశేషత చూసారు? ఎప్పుడో కాదు, ఇప్పుడే చేయాలి అనేవారు. తక్షణమే దానం చేసిన దానినే మహాపుణ్యం అని అంటారు. ఆలోచించారు,


Created by Universal Document Converter

సమయం పట్టింది, ప్లాన్ తయారుచేసారు దాని తర్వాత ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారు అంటే దీనిని తక్షణ దానం అని అనరు. దానం అంటారు. తక్షణమే దానం చేయటంలో మరియు దానం చేయటంలో తేడా ఉంది. తక్షణమే దానం అంటే మహాదానం.మహాదానం యొక్క ఫలం ఉన్నతంగా ఉంటుంది. ఎందుకంటే ఎప్పటివరకు అయితే ప్రత్యక్షంలోకి తీసుకురావటానికి ఆలోచిస్తారో, "చేస్తాము, ఇప్పుడు కాదు, కొద్ది సమయం తర్వాత చేస్తాము, ఇప్పుడు ఇంతే చేస్తాము" ఈ ఆలోచించటం మరియు చేయటం దీని మధ్యలో ఏదైతే చేయటం మధ్యలో ఏదైతే సమయం పట్టిందో ఆ సమయంలో మాయకి అవకాశం కూడా లభిస్తుంది. బాప్‌దాదా చాలా సార్లు పిల్లల ఖాతాని చూస్తే ఆలోచించటం మరియు చేయటం దీని మధ్యలో ఏదయితే సమయం పడుతుందో ఆ సమయంలో మాయ వచ్చేస్తుంది. మరియు విషయం కూడా మారిపోతుంది. తనువు ద్వారా, మనస్సు ద్వారా, ఇది చేస్తాము అని ఆలోచిస్తున్నారు. కానీ సమయం పట్టడం ద్వారా ఏదైతే 100% ఆలోచిస్తున్నారో అది మారిపోతుంది. సమయం పట్టడం ద్వారా మాయ యొక్క ప్రభావం పడిన కారణంగా 8 గంటలు ఉపయోగిద్దాం అనుకునేవారు 6 గంటలలోకి వచ్చేస్తున్నారు. 2గంటలు కట్ అయిపోతుంది. పరిస్థితులే అలా తయారుచేస్తాయి. ధనంలో కూడా 100 ఇవ్వాలి అని ఆలోచిస్తున్నారు. 50 ఇస్తున్నారు. ఇంత తేడా వచ్చేస్తుంది. ఎందుకంటే మధ్యలో మాయకి అవకాశం లభిస్తుంది. తర్వాత అనేక సంకల్పాలు వస్తున్నాయి. ఇప్పుడు 50 ఇద్దాం, తర్వాత 50 ఇద్దాం బాబాకే కదా అనుకుంటున్నారు. కానీ తనువు, మనస్సు, ధనం మూడింటిలో తక్షణమే దానం చేసేవారికే మహాపుణ్యం ఉంటుంది. బలి చేసేటప్పుడు కూడా వెంటనే బలి అయితేనే దానిని మహాప్రసాదం అంటారు. ఒకే దెబ్బతో బలి అయిన దానినే మహాప్రసాదం అంటారు. బలిలో ఆలోచిస్తూ అరుస్తూ ఉంటే అది మహాప్రసాదం అవ్వదు. అక్కడ మేకను బలి ఇస్తున్నారు, అది చాలా అరుస్తుంది. ఇక్కడ ఏమి చేస్తున్నారు? ఇలా చేయమా వద్దా? అని ఆలోచిస్తున్నారు. అలా చేసేటటువంటివారిది కూడా ఎప్పుడు మహాప్రసాద రూపంలో స్వీకరించరు. అలాగే ఇక్కడ కూడా తక్షణమే దానం మహాపుణ్యం అనే మహిమ ఈ సమయానిదే. అంటే ఆలోచించటం మరియు చేయటం తక్షణమే జరగాలి. ఆలోచిస్తూ ఆలోచిస్తూ ఉండిపోకూడదు. ఒకోసారి అనుభవం కూడా వినిపిస్తారు కదా! నేను ఇది చేద్దాం అని అనుకున్నాను కానీ వారు చేసేసారు, నేను చేయలేదు అంటారు. ఎవరు చేస్తే వారు పొందుతారు. ఎవరైతే ఆలోచిస్తూ ఆలోచిస్తూ ఉండిపోతారో వారు త్రేతాయుగంలోకి చేరుకుంటారు. అలోచిన్నూ, ఆలోచిన్నూ ఉండిపోతారు. ఈ వ్యర్ధసంకల్పాలను వెంటనే చేయకండి. శుభసంకల్పాలు మరియు శుభకార్యానికే వెంటనే దానం చేస్తే మహాపుణ్యం ఉంటుంది అని మహిమ ఉంది. అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు చాలా పెద్ద ఆట చూపిస్తున్నారు. వ్యర్ధ సంకల్పాలు ఎంత ఫోర్స్‌గా వస్తున్నాయంటే వాటిని అదుపులో పెట్టుకోలేకపోతున్నారు. మరలా ఆ సమయంలో ఏమి చేయము? అయిపోయింది, ఆగటం లేదు అంటారు. ఏదయితే వచ్చిందో దానిని చేసారు. కాని వ్యర్ధాన్ని అదుపులో పెట్టుకునే శక్తి ఉండాలి. ఒక సమర్ధ సంకల్పానికి కోటి రెట్లు ఫలితం లభిస్తుంది. అలాగే ఒక వ్యర్ధ సంకల్పం యొక్క కర్మలఖాతా ఉదాసీనంగా అవ్వటం, బలహీనంగా అవ్వటం, సంతోషం మాయం అవ్వటం, లేక స్వయానికి స్వయం ఎలా అయిపోతున్నారో వారికే అర్ధం కాదు. ఇది కూడా ఒకటికి చాలా రెట్లు అనుభవం అవుతుంది. మరలా ఆలోచిస్తే ఏమి ఉండదు. ఎందుకు సంతోషం మాయం


Created by Universal Document Converter

అయిపోయిందో తెలియటం లేదు అంటారు. విషయం పెద్దది కాదు. కానీ చాలా రోజులు సంతోషం తక్కువ అయిపోయింది. ఒంటరితనం మంచిగా అనిపిస్తుంది ఎందుకో తెలియటం లేదు అంటారు. ఎక్కిడికయినా వెళ్ళిపోవాలి అనుకుంటారు, కానీ ఎక్కడికి వెళ్తారు? ఒంటరిగా అంటే బాబా తోడు లేకుండా ఒంటరిగా ఎక్కడికి వెళ్ళరు కదా! ఇలా ఒంటరిగా అవ్వండి కానీ బాబాతో ఎప్పుడూ ఒంటరిగా అవ్వకండి. ఒకవేళ బాబా తోడుతో ఒంటరిగా అయిపోయారు, వైరాగిగా అయిపోయారు, ఉదాసీనంగా అయిపోయారు. ఇది రెండవ మతం. బ్రాహ్మణజీవితం కాదు. కంబైండ్‌గా ఉన్నారు కదా! సంగమయుగం కంబైండ్‌గా ఉండే యుగం. ఇటువంటి అద్భుతమైన జోడి మొత్తం కల్పంలో లభించదు. లక్ష్మీ,నారాయణులుగా అయినా ఇటువంటి జోడి అవ్వరు కదా? అందువలన సంగమయుగం యొక్క కంబైండ్ రూపంగా అవ్వండి. ఒక్క సెకను కూడా వేరు కాకండి. వేరుగా అయ్యారు అంటే పడిపోయినట్లే. ఇది అనుభవమే కదా!మరలా అప్పుడప్పుడు సాగరం ఒడ్డుకి, పర్వతాల పైకి వెళ్ళిపోతున్నారు. మననం చేయటానికి వెళ్ళటం అది వేరే విషయం కానీ బాబా లేకుండా ఒంటరిగా వెళ్ళకండి. ఎక్కడకి వెళ్ళినా వెంట వెళ్ళండి. ఇది బ్రాహ్మణజీవితం యొక్క ప్రతిజ్ఞ. జన్మతోనే ఈ ప్రతిజ్ఞ చేసారు కదా! వెంటే ఉంటాము, వెంటే నడుస్తాము అని. కాబట్టి అడవులలోకి, సముద్రం దగ్గరకి వెళ్ళిపోకండి. వెంటే ఉండాలి, వెంటే నడవాలి అనే ఈ ప్రతిజ్ఞ అందరికి పక్కాగా ఉంది కదా! దృఢసంకల్పం ఉన్నవారు సదా సఫలత పొందుతారు. దృఢత సఫలతకి తాళం చెవి. ఎక్కడ దృఢత ఉంటుందో అక్కడ సఫలత సదా ఉంటుంది. దృఢత తక్కువయితే సఫలత కూడా తక్కువ ఉంటుంది.

బ్రహ్మాబాబా యొక్క విశేషత ఏమిటి? తక్షణమే దానం చేసారు. ఎప్పుడైనా ఏమౌతుంది? అని ఆలోచించారా? మొదట ఆలోచించి తర్వాత చేయటం కాదు. వెంటనే దానం చేసి మహాపుణ్యం సంపాదించుకున్న కారణంగా నెంబర్ వన్, మహాన్ ఆత్మగా అయ్యారు. అందువలన మొదటి నెంబర్ మహాన్ ఆత్మగా అయిన కారణంగా కృష్ణుని రూపంలో పూజ జరుగుతుంది. ఒకే మహానాత్మకి బాలరూపంలో కూడా పూజ జరుగుతుంది, బాలరూపం చూసారు కదా! మరియు యువరూపంలో రాధా,కృష్ణుల రూపంలో కూడా పూజ జరుగుతుంది మరియు మూడవది, గోప,గోపికల రూపంలో కూడా మహిమ మరియు పూజ జరుగుతుంది. నాల్గవది,లక్ష్మీ,నారాయణుల రూపంలో పూజ జరుగుతుంది. ఒకే ఉన్నతాత్మకి రకరకాల ఆయుష్షు రూపంలో మరియు రకరకాల చరిత్ర రూపంలో మహిమ మరియు పూజ జరుగుతుంది. రాధకి మహిమ ఉంది కాని రాధని చిన్నతనంలో ఎప్పుడు ఊయలలో ఊపలేదు. కృష్ణుడిని ఊపుతారు. కృష్ణుడినే ప్రేమిస్తారు. రాధ కృష్ణుడివెంట ఉన్న కారణంగా పేరు తప్పకుండా ఉంటుంది. అయినప్పటికి రెండవ నెంబర్‌కి మరియు మొదటి నెంబర్‌కి తేడా ఉంటుంది కదా? మొదటి నెంబర్ అవ్వటానికి కారణం ఏమిటి? మహాపుణ్యం. మహాపుణ్యాత్మ నుండి మహాపూజ్యాత్మగా అయ్యారు. మీ యొక్క పూజలో కూడా తేడా ఉంటుంది అని ముందే వినిపించాను కదా! మరియు కొంతమందికి అప్పుడప్పుడు పూజ జరుగుతుంది మరియు కొంతమందికి పని అయిపోయింది అనిపించుకోవడానికి కూడా పూజ చేస్తారు. దీనికి కూడా చాలా విస్తారముంది. పూజకి కూడా చాలా విస్తారముంది. కానీ ఈ రోజు అందరి జమాఖాతాను చూస్తున్నాను. జ్ఞాన ఖజానా, శక్తుల ఖజానా, శ్రేష్ఠ సంకల్పాల ఖజానా, సమయం యొక్క ఖజానా ఎంత వరకు జమ చేసుకున్నారు? ఈ నాలుగు ఖజానాలు ఎంత వరకు జమ


Created by Universal Document Converter

చేసుకున్నారు అనే ఈ ఖాతాను చూస్తున్నారు. ఈ నాలుగు విషయాల స్వయం యొక్క ఖాతాను పరిశీలించుకోండి. బాప్‌దాదా కూడా దీని ఫలితం ఏమి చూసారో తర్వాత వినిపిస్తారు. ప్రతి ఖజానాను పరిశీలించుకోవటం ద్వారా ఏమి ప్రాప్తి ఉంది మరియు ఎలా జమ చేసుకోవాలి? ఈ విషయాలు తర్వాత వినిపిస్తాను.

సమయం హద్దుగా ఉంది కదా! హద్దులోకే వస్తున్నాను, నాకు శరీరం లేదు. అద్దెకు తీసుకున్న శరీరం మరియు తాత్కాలిక పాత్ర కొరకు తీసుకున్న శరీరం. అందువలన సమయం కూడా చూడవలసివస్తుంది. బాప్‌దాదాకు ప్రతి బిడ్డను కలుసుకోవటంలో,ప్రతి బిడ్డ యొక్క మధురాతి మధురమైన ఆత్మిక సంభాషణ యొక్క సువాసన తీసుకోవటంలో ఆనందం వస్తుంది. బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క మూడు కాలాలు తెలుసుకుంటారు కదా! మరియు పిల్లలు కేవలం తమ వర్తమానమే తెలుసుకుంటున్నారు. అందువలన అప్పుడప్పుడు ఒక విధంగా, అప్పుడప్పుడు ఒక విధంగా ఉంటున్నారు కానీ బాప్‌దాదాకి మూడు కాలాలు తెలుసు కనుక వీరు కల్పపూర్వం యొక్క హక్కుదారులు అనే దృష్టితో చూస్తున్నారు. అధికారులు అని. ఇప్పుడు కేవలం కొద్దిగా అలజడిలోకి వచ్చినా కానీ ఇప్పుడిప్పుడే అలజడి, ఇప్పుడిప్పుడే అచంచలం అయిపోతున్నారు. బాప్‌దాదా భవిష్యత్తు యొక్క శ్రేష్టతని చూస్తున్నారు. అందువలన వర్తమానాన్ని చూస్తూ కూడా చూడటం లేదు. ప్రతి బిడ్డలో విశేషత చూస్తున్నారు. విశేషత లేకుండా ఎవరు లేరు. ఇక్కడికి చేరుకున్నారు. ఇదే మొదటి విశేషత. ఏ విశేషత లేకపోయినా బాబాని సన్ముఖంగా కలుసుకోవటం ఈ భాగ్యం కూడా తక్కువ కాదు. ఇది విశేషతే కదా! ఇది విశేషాత్మల సభ. అందువలనే విశేషాత్మల విశేషతను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు.

సదా తక్షణమే దానం చేసి మహాపుణ్యం యొక్క శ్రేష్ట సంకల్పం చేసుకునేవారికి, సదా ఎప్పుడో అనేదానిని ఇప్పుడే అనేదానిలోకి పరివర్తన చేసుకునేవారికి, సదా సమయం యొక్క వరదానం తెలుసుకుని వరదానాలతో జోలెను నింపుకునే వారికి, సదా బ్రహ్మాబాబాని అనుసరించి బ్రహ్మాబాబాతో శ్రేష్టరాజ్యాధికారి మరియు శ్రేష్ట పదవికి అధికారి అయ్యేవారికి, సదా బాబాతో కంబైండ్‌గా ఉండేవారికి, ఈ విధమైన సదా సహయోగి, సదా తోడుని నిలుపుకునే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## కర్మాతీత స్థితి ....27-3-85

సదా కర్మాతీతుడైన శివబాబా తన యొక్క అతీతమైన మరియు ప్రియమైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా విశేషంగా నలువైపుల ఉన్న పిల్లలను చూడటానికి చక్రం తిరగుతూ వచ్చారు. ఎలా అయితే భక్తి మార్గంలో మీరందరు చాలా సార్లు పరిభ్రమణ చేసారు. అలాగే ఈ రోజు బాప్‌దాదా కూడా నలువైపుల ఉన్న సత్యమైన బ్రాహ్మణుల స్థానాలను పరిభ్రమణ చేస్తున్నారు. పిల్లలందరి స్థానం చూసారు మరియు స్థితిని కూడా చూసారు. స్థానం రకరకాలుగా విధిపూర్వకంగా అలంకరింపబడి ఉంది. కొంతమందిది స్థూల సాధనాలతో ఆకర్షణ చేసేదిగా ఉంది. కొంతమంది


Created by Universal Document Converter

స్థానం తపస్య యొక్క వైబ్రేషన్స్‌తో ఆకర్షితం చేస్తుంది. కొంతమందిది త్యాగం మరియు భాగ్యం అంటే స్వచ్ఛత మరియు శ్రేష్ఠ వాయుమండలంతో ఆకర్షించేదిగా ఉంది. కొంతమందిది సాధారణ స్వరూపంలో కూడా కనిపిస్తుంది. ఇలా అన్ని ఈశ్వరీయ స్మృతి స్థానాలు రకరకాల రూపాలలో చూసారు. స్థితి ఏమి చూసారు? దీనిలో కూడా రకరకాల బ్రాహ్మణ పిల్లల యొక్క స్థితిని రకరకాలుగా చూసారు. సమయానుసారం పిల్లలు ఎంత వరకు తయారయ్యారు అనేది చూడటానికి బ్రహ్మాబాబా వెళ్ళారు. బ్రహ్మాబాబా అడిగారు - పిల్లలు సర్వబంధనాల నుండి బంధనముక్తులుగా, యోగయుక్తులుగా, జీవన్ముక్తులుగా, ఎవరెడిగా అయ్యారా? అని. కేవలం సమయం యొక్క నిరీక్షణలో ఉన్నారా లేక ఇలా తయారైపోయారా? లేక సమయం కోసం నిరీక్షిస్తున్నారా? ఇలా బాప్‌దాదాల యొక్క ఆత్మిక సంభాషణ నడుస్తుంది. శివబాబా చెప్పారు చక్రం తిరిగితే బంధనముక్తులుగా, యోగయుక్తులుగా ఎంతవరకు అయ్యారో తెలుస్తుంది అని. ఎందుకంటే బంధనముక్త ఆత్మయే జీవన్ముక్తి స్థితిని అనుభవం చేసుకుంటుంది. ఏ హద్దు యొక్క తోడు ఉండకూడదు అంటే బంధనాలకి అతీతంగా ఉండాలి. ఒకవేళ ఏ రకంగా అయినా చిన్నదైనా, పెద్దదైనా, స్థూలంగా అయినా లేక సూక్ష్మంగా అయినా మనస్సు ద్వారా అయినా లేక కర్మ ద్వారా అయినా హద్దు యొక్క ఆధారం ఉంటే అది బంధనాల నుండి తొలగనివ్వదు. ఇది చూపించటానికి బ్రహ్మాబాబాని ఈ రోజు విశేషంగా షైర్ చేయించాను. ఏమి చూసారు?

చాలా మంది పిల్లలు పెద్ద పెద్ద బంధనాల నుండి ముక్తి అయిపోయారు. స్పష్టంగా కనిపించేటటువంటి బంధనాలు లేక త్రాళ్ళు ఏవైతే ఉన్నాయో వాటి నుండి తొలగిపోయారు. కానీ ఇప్పుడు ఏవైతే కొన్ని కొన్ని అతి సూక్ష్మ బంధనాలు లేక త్రాళ్ళు ఉండిపోయాయో వీటిని లోతైన బుద్ధి లేకుండా చూడలేరు మరియు తెలుసుకోలేరు. ఈరోజులల్లో వైజ్ఞానికులు కూడా సూక్ష్మ వస్తువులను శక్తిశాలి అద్దం ద్వారా చూస్తున్నారు. సాధారణంగా చూడలేకపోతున్నారు. అలాగే సూక్ష్మంగా పరిశీలించే శక్తిద్వారా ఆ సూక్ష్మ బంధనాలను చూడగలరు మరియు లోతైన బుద్ధి ద్వారా తెలుసుకోగలరు. ఒకవేళ పైపైరూపాన్ని చూస్తే లోతైన వాటిని చూడని కారణంగా, తెలుసుకోని కారణంగా స్వయాన్ని బంధనముక్తులుగానే అనుకుంటున్నారు. బ్రహ్మాబాబా అటువంటి సూక్ష్మ ఆధారాన్ని పరిశీలించారు. అన్నింటికంటే ఎక్కువగా రెండు రకాలైన ఆధారాలను చూసారు.
1. అతి సూక్ష్మ స్వరూపంతో ఎవరో ఒకరిని సేవలో సూక్ష్మంగా సహయోగిగా చేసుకుంటున్నారు. దీనిలో కూడా అనేక రకాలుగా చూసారు. సేవలో సహయోగి అయిన కారణంగా, సేవలో వృద్ధి చేయటానికి నిమిత్తమయిన కారణంగా లేదా విశేషంగా ఏదో ఒక విశేషత ఉన్న కారణంగా, విశేషగుణం ఉన్న కారణంగా, విశేషంగా కొన్ని సంస్కారాలు కలిసిన కారణంగా మరియు సమయానుసారం వారి నుండి ఎక్కువ సహాయం లభిస్తున్న కారణంగా ఇలాంటి కారణాలతో అంటే వారు సేవలో తోడుగా ఉండే సహయోగులే కానీ విశేషంగా లొంగుపాటులోకి వచ్చేసి సూక్ష్మ తగుల్పాటులోకి వచ్చేస్తున్నారు. దీని పరిణామంగా అది బాబా ఇచ్చినది అనేది మర్చిపోతున్నారు. వీరు చాలా మంచి సహయోగులు అని భావిస్తున్నారు. మంచి విశేషతా స్వరూపులు, గుణవంతులు అని భావిస్తున్నారు. కానీ సమయానుసారం బాబా వారిని అలా మంచిగా తయారుచేసారు అనేది మర్చిపోతున్నారు. సంకల్పమాత్రంగా అయినా ఏ ఆత్మతో అయినా బుద్ధి యొక్క లొంగుపాటు ఉంటే ఆ తగుల్పాటు ఆధారంగా అయిపోతుంది. సాకార

Created by Universal Document Converter

రూపంలో సహయోగి అయిన కారణంగా సమయానికి బాబాకి బదులు మొదట వారు జ్ఞాపకం వస్తారు. రెండు, నాలుగు నిముషాలు అయినా స్థూల ఆధారం స్మృతిలోకి వస్తే ఆ సమయంలో బాబా ఆధారం స్మృతిలోకి వస్తుందా? రెండవ విషయం- ఒకవేళ రెండు నిమిషాలు అయినా, నాలుగు నిమిషాలు అయినా స్మృతి యాత్ర యొక్క లింక్ (సంబంధం) తెగిపోతే తెగిపోయిన తర్వాత మరలా జోడించటానికి శ్రమ చేయవలసి వస్తుంది. ఎందుకంటే నిరంతరంలో తేడా వచ్చేసింది కదా! మనస్సులో మనోభిరాముడికి బదులు ఏదో ఒక వైపు, ఏదో ఒక కారణంగా మనస్సు యొక్క తగుల్పాటు ఉంటుంది. వీరితో మాట్లాడటం మంచిగా అనిపిస్తుంది. వీరితో కూర్చోవటం మంచిగా అనిపిస్తుంది.“ వీరితోనే” ఈ మాట వచ్చింది అంటే మనస్సులో నలుపు ఉన్నట్లే. వీరితోనే అనే సంకల్పం వచ్చింది అంటే బలహీనతలోకి వచ్చేసినట్లే. అందరు మంచిగా అనిపించాలి కానీ వీరే ఎక్కువగా మంచిగా అనిపిస్తున్నారు అనకూడదు. అందరిపై ఆత్మిక స్నేహం పెట్టుకోవటం, మాట్లాడటం లేక సేవలో సహయోగం తీసుకోవటం లేక ఇవ్వటం ఇది వేరే విషయం. విశేషత చూడండి, గుణం చూడండి కానీ వీరిదే ఈ గుణం చాలా మంచిది అని మధ్యలోకి తీసుకురాకండి. “ వీరిదే” అనే మాట అలజడి చేస్తుంది. దీనినే తగుల్పాటు అంటారు. బయటికి సేవా రూపంగానే ఉంటుంది, ఎంత జ్ఞానీ అయినా యోగీ అయినా అని వీరితోనే యోగం చేయాలి, వీరి యోగం మంచిది అనే మాట రాకూడదు. వీరే సేవలో సహయోగి అవుతారు, వీరే సహయోగిగా కావాలి... అనకూడదు. తగుల్పాటు యొక్క గుర్తు అర్థమైందా? అందువలన ఈ మాటను తొలగించండి. అందరూ మంచి వారే. విశేషతలను చూడండి. సహయోగి అవ్వండి మరియు అందరిని సహయోగిగా చేయండి. కానీ మొదట ఈ తగుల్పాటు అనేది కొద్దిగానే ఉంటుంది ఆ తర్వాత పెరుగుతూ, పెరుగుతూ విరాటరూపం అవుతుంది. తర్వాత స్వయమే దాని నుండి తొలగించుకోవాలన్నా తొలగించుకోలేరు. ఎందుకంటే గట్టి దారంగా అయిపోతుంది. మొదట చాలా సూక్ష్మంగా ఉంటుంది, తర్వాత గట్టిగా అయిపోతుంది. ఆ తర్వాత త్రెంచటం కూడా కష్టం అయిపోతుంది. మనకి బాబా ఒక్కరే ఆధారం, ఏ మానవాత్మల ఆధారం ఉండ కూడదు. బాబా ఏ సహయోగిని నిమిత్తంగా చేసినా కానీ తయారు చేసిన వారిని మర్చిపోకండి. బాబా తయారుచేసారు ఇలా బాబా మధ్యలోకి రావటం ద్వారా ఎక్కడ బాబా ఉంటారో అక్కడ పాపం ఉండదు. బాబా మధ్యలో తొలగిపోతే పాపం వస్తుంది.

రెండవ విషయం - ఏవోక సాధనాలని ఆధారంగా చేసుకుంటున్నారు. సాధనాలు ఉంటే సేవ చేస్తారు, సాధనాలలో కొద్దిగా పైకి, క్రిందకి అయినా సేవ కూడా పైకి, క్రిందకి అవుతుంది. సాధనాలను కార్యంలో ఉపయోగించటమనేది వేరే విషయం. కానీ సాధనాలకు వశమై సేవ చేయటమనేది సాధనాలను ఆధారంగా తీసుకోవటం. సాధనాలు సేవ యొక్క వృద్ధి కోసం ఉన్నాయి. అందువలన ఆ సాధనాలను అలాగే కార్యంలోకి తీసుకురండి. సాధనాలను ఆధారం తీసుకోకండి. ఆధారం ఒకే బాబా. సాధనాలు వినాశి. వినాశీ సాధనాలను ఆధారంగా తీసుకోవటం అంటే ఎలా అయితే సాధనాలు వినాశీయో అలాగే స్థితి కూడా అప్పుడప్పుడు చాలా ఉన్నతంగా, అప్పుడప్పుడు మధ్యంగా, అప్పుడప్పుడు క్రిందకి మారిపోతుంది. అవినాశిగా, ఏకీరస స్థితి ఉండదు. కనుక వినాశీ సాధనాలను ఆధారంగా, తోడుగా చేసుకోకండి. ఇవి నిమిత్తమాత్రంగా, సేవ కోసం ఉన్నాయి. సేవార్థం కార్యంలో ఉపయోగించాలి మరలా అతీతం అయిపోవాలి. సాధనాల ఆకర్షణలో


Created by Universal Document Converter

మనస్సు ఆకర్షితం కాకూడదు. ఈ రెండు రకాల సూక్ష్మ ఆధారాలను బాబా చూసారు. కర్మాతీతస్థితి పొందాలంటే ప్రతి వ్యక్తికి, వస్తువుకి మరియు కర్మబంధనకి అతీతం అవ్వాలి. అతీతం అవ్వటాన్నే కర్మాతీత స్థితి అంటారు. కర్మాతీతమంటే కర్మకు అతీతం అవ్వటంకాదు. కర్మ బంధనాలకు అతీతం అవ్వటం. అతీతంగా అయ్యి కర్మచేయాలి. కర్మాతీత స్థితి అంటే బంధనముక్త, యోగయుక్త, జీవన్ముక్తి స్థితి. విశేషంగా బాబా మరొక విషయం ఏమి చూసారంటే, సమయానుసారం ఇప్పుడు కొంతమంది పిల్లలు పరిశీలనాశక్తిలో చాలా బలహీనంగా ఉన్నారు. పరిశీలించలేకపోతున్నారు అందువలనే మోసపోతున్నారు. పరిశీలనాశక్తి బలహీనంగా ఉన్న కారణంగా బుద్ధి యొక్క సంలగ్నత ఏకాగ్రంగా ఉండటంలేదు. ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ పరిశీలనాశక్తి స్వతహాగానే పెరుగుతుంది. ఏకాగ్రత అంటే ఒకే బాబా యొక్క సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉండటం. ఏకాగ్రతకి గుర్తు - సదా ఎగిరేకళ యొక్క అనుభూతి యొక్క ఏకీరసస్థితి ఉంటుంది. ఏకీరసం అంటే ఒకే వేగంతో ఉండటం అని కాదు. ఏకీరసస్థితి అంటే సదా ఎగిరేకళ యొక్క అనుభూతి ఉండాలి. దీనిలో ఏకీరసం అవ్వాలి. నిన్న ఉన్నదాని కన్నా ఈరోజు శాతం పెరగాలి దీనినే ఎగిరేకళ అని అంటారు. స్వఉన్నతకి మరియుసేవాఉన్నతికి పరిశీలనాశక్తి చాలా అవసరం. పరిశీలనాశక్తి బలహీనంగా ఉన్న కారణంగా తమ బలహీనతలను బలహీనతగా భావించటం లేదు. ఇంకా ఈ బలహీనతలను దాచుకోవటానికి, సిద్ధి చేయటానికి మొండిగా అవుతారు. ఈ రెండు విషయాలు దాచుకోవడానికి సాధనాలు. లోపల అనుభవం అవుతూ ఉంటుంది కానీ పూర్తి పరిశీలనాశక్తి లేని కారణంగా స్వయాన్ని సత్యంగా, తెలివైనవారిగా సిద్ధి చేసుకుంటారు. కర్మాతీతంగా అవ్వాలి కదా! నెంబర్ అయితే తీసుకోవాలి కదా! అందువలన పరిశీలించుకోండి. యోగయుక్తంగా అయ్యి మంచిగా పరిశీలనాశక్తిని ధారణ చేయండి. ఏకాగ్రబుద్ధితో పరిశీలించుకోండి. అప్పుడు ఏదైనా సూక్ష్మ లోపం ఉంటే అది స్పష్టంగా కనిపిస్తుంది. నేను చాలా సత్యంగా ఉన్నాను, చాలా మంచిగా నడుస్తున్నాను, నేను కర్మాతీతంగా అవుతాను అని భావించకండి. సమయం వచ్చినప్పుడు ఈ సూక్ష్మబంధనాలు ఎగరనీయకుండా చేస్తాయి. తమ వైపు ఆకర్షితం చేసుకుంటాయి. ఆ సమయంలో ఏమి చేస్తారు? బంధింపబడిన వ్యక్తి ఒకవేళ ఎగరాలనుకున్నా ఎగురుతాడా లేక క్రిందకు వచ్చేస్తాడా? ఈ సూక్ష్మ బంధన సమయానికి నెంబర్ తీసుకోవటంలో, వెంట నడవటంలో,ఎవరెడి అవ్వటంలో బంధన అవ్వకూడదు. అందువలన బ్రహ్మాబాబా పరిశీలిస్తున్నారు - ఎవరైతే ఈ ఆధారాన్ని ఆధారంగా భావిస్తున్నారో అది ఆధారం కాదు రాయల్ దారం. బంగారు లేడి యొక్క ఉదాహరణ ఉంది కదా! అది సీతను ఎక్కడకు తీసుకువెళ్ళింది? ఈ బంధన కూడా బంగారు లేడి వంటిది. దీనిని బంగారంగా భావించటం అంటే మీ శ్రేష్ఠ భాగ్యాన్ని పోగొట్టుకోవటం. బంగారం కాదు, పోగొట్టుకోవటం. సీత రాముడిని పోగొట్టుకుంది. అశోకవాటికను పోగొట్టుకుంది.

బ్రహ్మాబాబాకు పిల్లలపై విశేషమైన ప్రేమ ఉంది, అందువలనే బ్రహ్మాబాబా సదా పిల్లలను తన సమానంగా ఎవరెడీగా బంధనముక్తులుగా చూడాలనుకుంటున్నారు. బ్రహ్మాబాబా బంధనముక్తంగా అయిన యొక్క దృశ్యం చూసారు కదా? ఎంత సమయంలో ఎవరెడి అయ్యారు? ఏ బంధనలో అయినా బంధింపబడ్డారా? బ్రహ్మాబాకి ఫలానా వారు అక్కడ ఉన్నారు, ఫలానా వారు ఇక్కడ ఉన్నారు, ఫలానా వారు సేవా సహయోగులు అని జ్ఞాపకం వచ్చిందా? కనుక ఎవరెడి యొక్క పాత్ర మరియు కర్మాతీత స్థితి యొక్క పాత్ర చూసారు కదా! ఎంత పిల్లలపై అతి


Created by Universal Document Converter

ప్రేమ ఉండేదో అంతగానే అతీతస్థితి చూసారు కదా! బాబా పిలవగానే పిల్లలు వచ్చేవారు, మరలా వెళ్ళిపోయేవారు. అందరి కంటే పిల్లలపై బ్రహ్మాబాబాకి చాలా ఎక్కువ ప్రేమ ఉండేది. ఎంత ప్రేమయో అంత అతీతం. అతీతం అవ్వటం చూసారు కదా! ఏదైనా వస్తువు లేదా భోజనం తయారు చేస్తున్నప్పుడు అది తయారైపోయిన తర్వాత హద్దులను వదిలేస్తుంది కదా! అలాగే సంపూర్ణం అవ్వటం అంటే హద్దులను వదిలేయటం. హద్దులను వదిలేయటం అంటే అతీతంగా అయిపోవటం. ఒకే అవినాశీ ఆధారం ఉండాలి. ఏ వ్యక్తిని, వైభవాన్ని, వస్తువుని ఆధారంగా చేసుకోకూడదు. దీనినే కర్మాతీత స్థితి అంటారు. ఎప్పుడు దాయకండి. దాయటం ద్వారా మరింత వృద్ధి అవుతూ ఉంటుంది. విషయమేమి పెద్దగా ఉండదు కానీ ఎంత దాస్తారో అంత విషయాన్ని పెంచుకుంటారు. ఎంత స్వయాన్ని సత్యంగా ఋజువు చేసుకోవటానికి ప్రయతిస్తారో అంత విషయం పెరుగుతూ ఉంటుంది. ఎంత మొండిగా ప్రయత్నిస్తారో అంతగా విషయం పెరుగుతూ ఉంటుంది. అందువలన విషయాన్ని పెద్దది చేయకండి. చిన్న రూపంతోనే సమాప్తి చేయండి. అప్పుడు సహజమవుతుంది మరియు సంతోషం ఉంటుంది. ఈ విషయం వచ్చింది. ఇది దాటేసాను, విజయీ అయ్యాను అనే సంతోషం ఉంటుంది. విదేశీయులు కర్మాతీత స్థితి పొందాలి అనే ఉత్సాహ ఉల్లాసాలలో ఉన్నారు కదా! డబుల్ విదేశీ పిల్లలకు బ్రహ్మాబాబా విశేషంగా సూక్ష్మ పాలన ఇస్తున్నారు. ఇది ప్రేమ యొక్క పాలన. శిక్షణ కాదు. ఎందుకంటే బ్రహ్మాబాబా విశేషంగా మీకు విశేష ఆహ్వానంతో జన్మ ఇచ్చారు. బ్రహ్మాబాబా యొక్క సంకల్పంతో విశేషంగా మీరు జన్మ తీసుకున్నారు. బ్రహ్మ సంకల్పంతో సృష్టి రచించాడు అంటారు కదా! బ్రహ్మ సంకల్పం ద్వారానే ఇంత మంది బ్రాహ్మణుల యొక్క సృష్టి రచింపబడింది. మీరు బ్రహ్మ సంకల్పం ద్వారా, ఆహ్వానం ద్వారా రచింపబడిన విశేషాత్మలు. గారాభమైవారు అయిపోయారు కదా? మీరు తీవ్రపురుషార్థం చేసి మొదటి నెంబర్‌లోకి వచ్చే ఉత్సాహ ఉల్లాసాలతో ఉండాలని బ్రహ్మాబాబా భావిస్తున్నారు. విదేశీ పిల్లలకు విశేషతల ద్వారా విశేష శృంగారం చేసే విషయాలు నడుస్తున్నాయి. ప్రశ్న వేస్తారు, మరలా తొందరగా అర్థం చేసుకుంటారు కూడా,తెలివైనవారు. అందువలనే బాబా తన సమానంగా సర్వబంధనాలకు అతీతంగా మరియు ప్రియంగా అయ్యే సైగ చేస్తున్నారు. ఎదురుగా ఉన్నవారికే చెప్తున్నాను అనుకోకండి. అందరికీ చెప్తున్నాను. బాబా ముందు దేశ,విదేశ బ్రాహ్మణ పిల్లలందరు ఉంటారు. ఈరోజు ఆత్మిక సంభాషణ చేస్తున్నాను. ముందు సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఫలితం చాలా మంచిగా ఉంది అని చెప్పాను కదా! దీని ద్వారా వృద్ధి పొందేవారు అని ఋజువు అవుతుంది. మీరు ఎగిరేకళలోకి వెళ్ళేవారు అని ఋజువు అవుతుంది. యోగ్యతను చూసి సంపూర్ణ యోగి అయ్యే సైగ చేస్తున్నారు. మంచిది.

సదా కర్మ బంధన ముక్తులకు, యోగయుక్తంగా ఉండే ఆత్మలకు, సదా ఒకే బాబాను ఆధారంగా చేసుకునే పిల్లలకు, సదా సూక్ష్మ బలహీనతలను కూడా తొలగించుకునే పిల్లలకు, సదా ఏకాగ్రత ద్వారా పరిశీలించే శక్తిశాలి ఆత్మలకు, సదా వ్యక్తి మరియు వస్తువు యొక్క వినాశీ ఆధారాలకు అతీతంగా ఉండే పిల్లలకు, ఈ విధంగా బాబా సమానంగా జీవన్ముక్తులుగా, కర్మాతీత స్థితిలో ఉండే విశేష పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# మూడు, మూడు విషయాల యొక్క పాఠం ..... 30-3-85

బాప్‌దాదా వీడ్కోలు ఇచ్చే రోజు తెలియచేసిన అమూల్య మహావాక్యాలు :-

ఈరోజు బాప్‌దాదా తన సదా సహయోగి పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు. పిల్లలే బాబాకి సదా తోడు మరియు సహయోగులు, ఎందుకంటే అతి స్నేహి. ఎక్కడ స్నేహం ఉంటుందో వారికే సదా సహయోగిగా, తోడుగా అవుతారు. స్నేహి పిల్లలు అయిన కారణంగా బాబా పిల్లలు లేకుండా ఏ కార్యం చేయరు మరియు పిల్లలు కూడా బాబా లేకుండా ఏ కార్యం చేయలేరు. అందువలనే స్థాపనా ఆది నుండి శివబాబా బ్రహ్మాబాబాతో పాటు బ్రాహ్మణ పిల్లలను కూడా రచించారు. ఒంటరిగా బ్రహ్మా లేరు. బ్రహ్మాతో పాటు బ్రాహ్మణ పిల్లలు కూడా జన్మ తీసుకున్నారు. ఎందుకు? పిల్లల సహయోగి మరియు తోడు ఎవరు? అందువలనే బాబా జయంతి జరిపేటప్పుడు ఏమంటారు? శివజయంతి నుండి బ్రహ్మాజయంతి మరియు బ్రహ్మాజయంతి నుండి బ్రాహ్మణుల జయంతి. బాప్‌దాదా మరియు పిల్లలు కూడా ఆది రచన, మరియు ఆది నుండే బాబాకి సహయోగిగా మరియు తోడుగా అయ్యారు. ఈరోజు బాప్‌దాదా తన సహయోగీ, తోడుగా ఉండే పిల్లలను కలుసుకుంటున్నారు. సహయోగి అంటే ప్రతి అడుగులో, ప్రతి సంకల్పంలో, ప్రతి మాటలో తోడుని నిలుపుకునేవారు. అనుసరించటం అంటే తోడుని నిలుపుకోవటం. ఇలా ప్రతి అడుగులో తోడుని నిలుపుకునేవారు అంటే తండ్రిని అనుసరించే సత్యమైన సహయోగులు. అవినాశి సహయోగులు. సత్యమైన సహయోగులు ప్రతి అడుగు స్వతహాగానే బాబా సమానంగా నడుస్తూ ఉంటారు. అక్కడ, ఇక్కడ వేయరు. సత్యమైన సహయోగులకు శ్రమ చేయాల్సిన అవసరం ఉండదు. ఈ అడుగు ఇలా వేయనా, అలా వేయనా అని. స్వతహాగా వారి ప్రతి అడుగు బాబా అడుగుపై ఉంటుంది, కొంచెం కూడా అటు, ఇటు ఉండదు. ఇటువంటి సత్యమైన సహయోగుల మనస్సులో. బుద్ధిలో, హృదయంలో ఏమి నిండి ఉంటుంది? నేను బాబా వాడిని మరియు బాబా నావాడు అనేది ఉంటుంది. బుద్ధిలో బాబా యొక్క బేహద్ ఖజానాల వారసత్వం నాది అనేస్మృతి ఉంటుంది. మనస్సులో మనోభిరాముడే ఉంటారు. ఇక ఏదీ ఉండదు. ఎటువంటి స్మృతియో అటువంటి స్థితి మరియు ఎటువంటి స్థితియో అటువంటి కర్మ స్వతహాగా జరుగుతుంది. భక్తిమార్గంలో భక్తి యొక్క నిశ్చయం చూపించడానికి మా హృదయంలో ఎవరున్నారో చూడండి అని అంటారు కదా! మీరు చెప్పటంలేదు కానీ స్వతహాగానే మీ హృదయంలో అందరికీ మనోభిరాముడే అనుభవం అవుతున్నారు మరియు కనిపిస్తున్నారు. సత్యమైన సహయోగులు ప్రతి అడుగులో బాబా సమానంగా మాస్టర్ సర్వశక్తివంతులుగా ఉంటారు.

ఈరోజు బాప్‌దాదా పిల్లలకు శుభాకాంక్షలు ఇచ్చేటందుకు వచ్చారు. సహయోగి మరియు తోడుగా ఉండే పిల్లలందరు తమ ఉత్సాహ, ఉల్లాసాలతో స్మృతిలో, సేవలో ముందుకు వెళ్తున్నారు. ప్రతి ఒక్కరి మనస్సులో విజయీజెండా ఎగురవేయవలసిందే అనే ఒకే ధృడసంకల్పం ఉంది. విశ్వంలో ఒకే ఆత్మిక తండ్రి యొక్క ప్రత్యక్షతా జెండా ఎగురవేయాలి అని. ఆ ఉన్నతమైన జెండా క్రింద విశ్వాత్మలందరు ఒకే తండ్రి వచ్చారు అనే పాట పాడతారు. మీరు కూడా జెండా ఎగురవేసేటప్పుడు అందరు జెండా క్రింద పాట పాడతారు మరియు ఇంకేమి చేస్తారు? జెండా ఎగురవేసిన తర్వాత అందరిపై పూల వర్షం పడుతుంది. అలాగే బాబా ప్రత్యక్షతా జెండా


Created by Universal Document Converter

ఎగిరినప్పుడు అందరి మనస్సు నుండి సర్వులకు తండ్రి ఒక్కరే, గతి, సద్గతి దాత ఒక్కరే అనే పాట పాడుతూ అవినాశి సుఖ, శాంతి యొక్క వారసత్వం పుష్పాల వర్షంగా అనుభవం చేసుకుంటారు. బాబా అనగానే వారసత్వం అనుభవం చేసుకుంటారు. అందరి మనస్సులో ఇవే ఉత్సాహ, ఉల్లాసాలు ఉంటాయి అందువలనే బాప్‌దాదా పిల్లల ఉత్సాహ, ఉల్లాసాలకు శుభాకాంక్షలు చెప్తున్నారు. వీడ్కోలు అయితే ఇవ్వరు కదా! శుభాకాంక్షలే ఇస్తారు. సంగమయుగం అంటే ప్రతి సమయం శుభాకాంక్షల సమయం. మనస్సు యొక్క సంలగ్నతకు, సేవ యొక్క సంలగ్నతకు బాప్‌దాదా పిల్లలందరికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. సేవలో సదా ముందుకు వెళ్ళాలని అందరికి ఉత్సాహం ఉంది. సేవ యొక్క ఉత్సాహం లేకుండా ఎవరు ఉండరు. ఉత్సాహం లేకపోతే కనుక ఇక్కడికి ఎలా వస్తారు! ఇది కూడా ఉత్సాహానికి గుర్తు కదా! ఉత్సాహ, ఉల్లాసాలు ఉన్నాయి మరియు సదా ఉంటాయి. ఈ ఉత్సాహ, ఉల్లాసాలతో సదా ముందుకి వెళ్తూ సేవలో సదా నిర్విఘ్నంగా ఉంటున్నారా? ఉత్సాహ, ఉల్లాసాలు చాలా మంచిగా ఉన్నాయి కానీ నిర్విఘ్నసేవలో మరియు విఘ్నాలు దాటుతూ, దాటుతూ సేవ చేయటంలో తేడా ఉంటుంది కదా! నిర్విఘ్నం అంటే ఎవ్వరికి విఘ్నరూపంగా అవ్వరు మరియు ఏ విఘ్నానికి భయపడరు. ఉత్సాహ, ఉల్లాసాలతో పాటు ఈ విశేషతను కూడా అనుభవం చేసుకుంటున్నారా? లేక విఘ్నాలు వస్తున్నాయా? ఒకటి, విఘ్నం పాఠం చదివించడానికి వస్తుంది మరియు రెండు, విఘ్నం చలింపచేయడానికి వస్తుంది. ఆ పాఠం చదువుకుని పక్కాగా అయిపోతే ఆ విఘ్నం సంలగ్నతగా మారిపోతుంది. విఘ్నానికి భయపడితే రిజిష్టర్‌లో మచ్చపడిపోతుంది. తేడా వచ్చేస్తుంది కదా!

బ్రాహ్మణులుగా అవ్వటం అంటే విఘ్నం వచ్చినా మేము విజయీగా అవుతాము, నీవు ఏమీ చేయలేవు అని మాయకు ప్రతిజ్ఞ చేయటం. మొదట్లో మాయకు స్నేహితులుగా ఉండేవారు. ఇప్పుడు ప్రతిజ్ఞ చేస్తున్నారు కనుక మాయాజీత్‌గా అవుతున్నారు. ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా? లేకపోతే విజయం ఎవరిపై విజయం పొందుతారు? మీపై పొందుతారా? విజయీరత్నంగా అవుతున్నారు అంటే మాయ పైనే విజయం పొందుతున్నారు కదా! విజయీమాలలో పూసగా అవుతున్నారు మరియు పూజింపబడుతున్నారు. మాయాజీత్‌గా అవ్వటం అంటే విజయీగా అవ్వటం. బ్రాహ్మణులుగా అవ్వటం అంటే మాయకు ప్రతిజ్ఞ చేయటం. ప్రతిజ్ఞ చేసేవారు ఆడుకుంటారు. వస్తుంది మరియు వెళ్ళిపోతుంది. దూరం నుండే గ్రహిస్తారు మరియు దూరం నుండే పారద్రోలతారు. సమయం వ్యర్థం చేసుకోరు. సేవలో అందరు మంచిగా ఉన్నారు. సేవతో పాటు నిర్విఘ్న సేవ యొక్క రికార్డ్ ఉండాలి. ఎలా అయితే ఆది నుండి పవిత్రత యొక్క రికార్డ్ పెట్టుకుంటున్నారు కదా! సంకల్పంలో కూడా ఆది నుండి ఇప్పటి వరకు అపవిత్రంగా కాకూడదు, ఈ విశేషత చూస్తారు కదా! కేవలం ఈ పవిత్రత విషయం ద్వారానే పాస్ విత్ ఆనర్‌గా అవ్వరు కానీ సేవలో, స్వ స్థితిలో, సంపర్కంలో, సంబంధంలో, స్మృతిలో అన్నింటిలో ఆది నుండి ఇప్పటి వరకు అచంచలంగా ఉండాలి, అలజడిలోకి రాకూడదు, విఘ్నాలకు వశీభూతం కాకూడదు. విన్నారు కదా, విఘ్నాలకు వశం కాకూడదు మరియు ఎవరి ముందు స్వయం విఘ్నరూపంగా అవ్వకూడదు. దీనికి కూడా మార్కులు జమ అవుతాయి. ఒకటి, పవిత్రత మరియు రెండవది, అవ్యభిచారి స్మృతి. స్మృతి మధ్యలో ఏ విఘ్నం కూడా రాకూడదు. అలాగే సేవలో కూడా సదా నిర్విఘ్నంగా ఉండాలి మరియు గుణాలలో సదా సంతుష్టంగా ఉండాలి మరియు సంతుష్టం


Created by Universal Document Converter

చేయాలి. సంతుష్టతా గుణం అన్ని గుణాల ధారణకు దర్పణం కనుక గుణాలలో స్వయం నుండి మరియు ఇతరుల నుండి సంతుష్టత యొక్క సర్టిఫికెట్ తీసుకోవాలి. ఇదే పాస్‌విత్ ఆనర్‌కు గుర్తు. అష్టరత్నాలకు గుర్తు. అన్నింటిలో నెంబర్ తీసుకుంటారా లేక ఒక దానిలోనే మంచిగా ఉంటారా? సేవలో మంచిగా ఉన్నారు దీనికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. అష్టరత్నాలుగా అవ్వాలి మరియు ఇష్టదేవతగా అవ్వాలి. అష్టరత్నాలుగా అయితే ఇష్టదేవతగా మహాన్‌గా అవుతారు. దీని కొరకు మూడు విషయాలు సంవత్సరమంతా స్మృతి ఉంచుకోవాలి మరియు పరిశీలించుకోవాలి. ఒకవేళ ఈమూడు విషయాలు కొద్దిగా సంకల్పంలో అయినా ఉండిపోతే వీడ్కోలుఇచ్చేయాలి. ఈరోజు శుభాకాంక్షల రోజు కదా! శెలవు ఇచ్చేటప్పుడు వీడ్కోలులో ఏమి చేస్తారు? ( పటికిబెల్లం, బాదంపప్పు, యాలకులు ఇస్తారు) దానిలో మూడు వస్తువులుఉంటాయి. మరి బాప్‌దాదాకి కూడా మూడు వస్తువులు ఇస్తారు కదా! ఇది వీడ్కోలుకాదు, శుభాకాంక్షలు కనుకనే నోటిని మధురంగా చేస్తున్నారు. అక్కడ ఆ మూడు వస్తువులు ఎందుకు ఇస్తారు? మరలా త్వరగా రావటం గుర్తు ఉంటుంది అని. అలాగే బాప్‌దాదా కూడా ఈ రోజు మూడు విషయాలు చెప్తున్నారు. సేవలో అప్పుడప్పుడు విఘ్నాలు వస్తున్నాయి కదా కనుక బాప్‌దాదా విశేషంగా మూడు విషయాలపై ధ్యాస ఇప్పిస్తున్నారు.వీటిపై ధ్యాస పెట్టుకోవటం ద్వారా స్వతహాగానే పాస్‌విత్ ఆనర్‌గా అయిపోతారు.

మొదటి విషయం – ఏ రకమైన హద్దు యొక్క తగుల్పాటు ఉండకూడదు. బాబాతో తగుల్పాటు అనేది వేరే విషయం కానీ ఏ హద్దు యొక్క తగుల్పాటు ఉండకూడదు.

రెండవది – ఏ రకంగా అయినా స్వయం మరియు ఇతరుల యొక్క లాగులాట అంటే ఆకర్షణ ఉండకూడదు.మాయతో యుద్ధం చేయడానికి బదులు పరస్పరంలో ఆకర్షణ ఉండకూడదు.

మూడవది – ఏ రకమైన బలహీన స్వభావం ఉండకూడదు.తగుల్పాటు, లాగులాట మరియు బలహీన స్వభావం. వాస్తవానికి స్వభావం అనే మాట చాలా మంచిది. స్వభావం అంటే స్వ భావం. ఆత్మాభిమానం. శ్రేష్టభావం, స్వయం యొక్క భావం, ఆత్మాభిమానం. కానీ భావ, స్వభావాలు అంటుంటారు కదా! ఇదే బలహీన స్వభావం. ఈ బలహీన స్వభావమే సమయానుసారం ఎగిరేకళలో విఘ్నరూపంగా అవుతుంది. దీనినే మీరు రాయల్‌గా నా సంస్కారమే అంత అంటారు. సంస్కారం శ్రేష్టంగా ఉంటే బాబా సమానంగా అయిపోతారు. విఘ్నరూపంగా అయితే అదే బలహీన స్వభావం. మూడు మాటల యొక్క అర్ధం తెలుసుకున్నారు కదా! అనేక రకాలైన లాగులాట ఉంటుంది, ఈ లాగులాట కి ఆధారం – నేను అనే భావన. నేను ఇది చేసాను, నేను ఇది చేయగలను, నేనే చేస్తాను ఇలా ఈ నేను అనే భావన లాగులాటను కలిగిస్తుంది. నేను అనేది దేహాభిమానానికి సంబంధించినది. ఒకటి, నేను శ్రేష్టాత్మను, మరొకటి, నేను ఫలానా, నేను తెలివైనవాడిని, నేను జ్ఞానీని, నేను యోగిని, నేను సేవలో మొదటి నెంబర్ ఇవన్నీ లాగులాటని తీసుకువస్తాయి. దీని కారణంగానే సేవలో అక్కడక్కడ తీవ్రవేగంతో వెళ్ళడానికి బదులు వేగం తగ్గిపోతుంది. నడుస్తూ ఉంటారు కానీ వేగం ఉండదు. వేగాన్ని పెంచుకునేటందుకు ఆధారం – ఇతరులు ముందుకు వెళ్ళటం చూసి, ఇతరులు ముందుకు వెళ్ళటమే స్వయం ముందుకు వెళ్ళటం అనుకోవాలి. కనుక సేవలో నేను అనే భావన ఎలా వస్తుందో అర్ధమైంది కదా! ఈ నాది అనే భావనయే తీవ్రతను సమాప్తి చేస్తుంది.


Created by Universal Document Converter

ఈ మూడు విషయాలు ఇచ్చేస్తారా లేక వెంట తీసుకువెళ్తారా! దీనినే త్యాగం ద్వారా లభించిన భాగ్యం అని అంటారు. సదా పంచుతూ తినండి మరియు పెంచుకోండి. త్యాగానికి భాగ్యం లభిస్తుంది. సేవా సాధనాలు త్యాగానికి భాగ్యంగా లభించాయి కానీ ఈ భాగ్యాన్ని నాది అనే దానిలో కలిపేస్తే అది పెరగదు. సదా త్యాగం ద్వారా వచ్చిన భాగ్యం యొక్క ఫలాన్ని ఇతరులను సహయోగిగా చేసి పంచుతూ ముందుకు వెళ్ళండి. కేవలం నేను, నేను అనకండి, మీరు కూడా తినండి మరియు ఇతరులకు పంచుతూ చేతిలో చేయి కలుపుతూ ముందుకు వెళ్ళండి. ఇప్పుడు సేవలో ఈ వైబ్రేషన్స్ కనిపిస్తున్నాయి. దీనిలో విశాలహృదయులు అవ్వండి. దీనినే అర్జునిగా అవ్వటం అంటారు. ఒకరినొకరు చూసుకోకండి.వారు కూడా ఇలా చేస్తున్నారు కదా, ఇదైతే జరుగుతూనే ఉంది అనుకోకూడదు కానీ నేను విశేషత చూపించడానికి నిమిత్తంగా అవ్వాలి అనుకోవాలి. బ్రహ్మాబాబా యొక్క విశేషత ఏమి ఉండేది? సదా పిల్లలను ముందు పెట్టారు. నా కంటే పిల్లలు తెలివైనవారు అనేవారు. పిల్లలు చేస్తారు అనేవారు. ఇంతగా బాబా త్యాగం యొక్క భాగ్యాన్ని కూడా త్యాగం చేసారు. ఒకవేళ ఎవరైనా ప్రేమతో అయినా, ప్రాప్తి యొక్క కోరికతో అయినా బ్రహ్మాబాబాని మహిమ చేస్తే వారికి కూడా శివబాబా యొక్క స్మృతి ఇప్పించేవారు. బ్రహ్మ ద్వారా వారసత్వం రాదు, బ్రహ్మ యొక్క ఫోటో పెట్టుకోకూడదు, బ్రహ్మయే అన్నీ అని అనుకోకూడదు అని చెప్పేవారు దీనినే త్యాగం ద్వారా లభించిన భాగ్యాన్ని కూడా త్యాగం చేసి సేవలో నిమగ్నమవ్వటం అంటారు.దీనిలో డబుల్ మహాదానిగా అవుతున్నారు. స్వయం వారు అవకాశం ఇచ్చినా మీరు వారిని మీ వైపు ఆకర్షితం చేసుకోకూడదు.మీరు స్వయం మీ చేసుకుంటున్నారు, మీ వైపు ఆకర్షితం చేసుకుంటున్నారు అంటే వారిని ఏమంటారు! మురళీలలో విన్నారు కదా! ఏ విషయంలో కూడా స్వయానికి ఆకర్షితం అయ్యేలా ఆకర్షించుకోకండి. సహజంగా లభించిన దానిని శ్రేష్టభాగ్యం అంటారు, ఆకర్షించి పొందిన దానిని శ్రేష్టభాగ్యం అని అనరు. దీనిలో సిద్ధి ఉండదు. శ్రమ ఎక్కువ, సఫలత తక్కువ వస్తుంది ఎందుకంటే అందరి ఆశీర్వాదాలు లభించవు. సహజంగా లభించే దానిలో అందరి ఆశీర్వాదాలు నిండి ఉంటాయి. అర్థమైందా!

లాగులాట అంటే అర్థమైందా! తగుల్పాటు గురించి అయితే ఆరోజే చెప్పాను. ఏ బలహీన స్వభావం కూడా ఉండకూడదు. నేను ఈ దేశంలో ఉండేవాడిని కనుక నా స్వభావం, నా నడవడిక, నేను ఇలానే ఉంటాను అని అనుకోకండి. దేశం వలన, ధర్మం వలన, సాంగత్యం వలన నా స్వభావం ఇలా ఉంది అని అనకూడదు. మీరు ఏ దేశవాసీయులు? ఇదైతే సేవ కొరకు నిమిత్తంగా స్థానం లభించింది. ఎవరు విదేశీయులు కాదు, భారతవాసీయులు కాదు. అందరు ఒకే తండ్రి పిల్లలు. భారతవాసీయులు కూడా బ్రాహ్మణాత్మలు మరియు విదేశంలో ఉండేవారు కూడా బ్రాహ్మణాత్మలే. తేడా ఏమీ లేదు. భారతవాసీయులు ఇలా ఉండాలి, విదేశీయులు ఇలా ఉండాలి అనేది లేదు. ఈ మాట ఎప్పుడు అనకండి. అందరు బ్రాహ్మణాత్మలే ఇవన్నీ సేవాస్థానాలు. మీరు విదేశానికి ఎందుకు వెళ్ళారు? అక్కడే ఎందుకు జన్మ తీసుకున్నారు? భారతదేశంలో ఎందుకు తీసుకోలేదు? ఇవన్నీ చెప్పాను కదా! అక్కడికి సేవాస్థానం తెరిచేటందుకు వెళ్ళారు మీరు లేకపోతే భారతవాసీయులకు వీసా రావటం ఎంత సమస్యగా ఉంటుంది! మీరైతే సహజంగా ఉంటున్నారు. ఎన్ని దేశాలలో సేవ జరుగుతుంది! సేవ కొరకే విదేశానికి వెళ్ళారు కానీ అందరు బ్రాహ్మణాత్మలే కనుక ఎవరు ఏ ఆధారంగా స్వభావాన్ని తయారుచేసుకోకూడదు. బాబా యొక్క స్వభావమే


Created by Universal Document Converter

పిల్లల స్వభావం. బాబా స్వభావం ఏమిటి? సదా ప్రతి ఆత్మ పట్ల కళ్యాణ భావన మరియు దయాభావన యొక్క స్వభావం, ప్రతి ఒక్కరిని ఉన్నతంగా తీసుకువెళ్ళే స్వభావం, మధురత యొక్క స్వభావం, నిర్మాణత యొక్క స్వభావం. నా స్వభావం ఇంతే అనే మాట ఎప్పుడు అనకూడదు.నాది అనేది ఎక్కడి నుండి వచ్చింది! నాది గట్టిగా మాట్లాడే స్వభావం, నాది ఆవేశంలోకి వచ్చే స్వభావం అంటున్నారు. ఇది మాయ.కొంతమందికి అభిమానం యొక్క స్వభావం, కొంతమందికి ఈర్ష్య, ఆవేశంలోకి వచ్చే స్వభావం, కొంతమందికి బలహీనంగా అయ్యే స్వభావం ఉంటుంది. మంచి ఉన్నప్పటికీ స్వయాన్ని మంచిగా అనుకోరు. సదా స్వయాన్ని బలహీనంగానే భావిస్తారు. నేను ముందుకు వెళ్ళలేను, చేయలేను, ఇలా ఈ బలహీన స్వభావం కూడా తప్పే. ఈ రకమైన స్వభావాన్ని బలహీన స్వభావం అని అంటారు. అభిమానంలోకి రాకండి కానీ స్వమానంలో ఉండండి. ఈ సంవత్సరం ఈ మూడు విషయాల యొక్క ధ్యాస పెట్టుకోండి. ఈ మూడు విషయాలతో రక్షణగా ఉండండి.కష్టం కాదు కదా! సహయోగి బాబా అంతిమం వరకు తోడుగా, సహయోగిగా ఉంటున్నారు. తోడుగా ఉండేవారు సమానంగా ఉండాలి కదా! సహయోగులలో సమానత లేకపోతే సహయోగి ప్రీతి యొక్క రీతి నిలుపుకోరు. ఈ మూడు విషయాలపై ధ్యాస పెట్టుకోండి కానీ ఈ మూడు విషయాలను సదాకాలికంగా తొలగించుకునేటందుకు మూడు విషయాలను స్మృతి ఉంచుకోవాలి. ఈ రోజు మూడు విషయాల యొక్క పాఠం చదివిస్తున్నాను. సదా మీ జీవితంలో ఒకటి, సమానత ఉంచుకోవాలి, అన్ని విషయాలలో సమానత ఉండాలి. స్మృతిలో, సేవలో సమానత ఉండాలి. స్వమానం అభిమానాన్ని సమాప్తి చేస్తుంది. స్వమానంలో స్థితులై ఉండాలి. ఈ అన్ని విషయాలు స్మృతిలో ఉండాలి. ఎక్కువ రమణీయకంగా కూడా ఉండకూడదు, ఎక్కువ గంభీరంగా కూడా ఉండకూడదు. సమానత ఉండాలి. సమయానికి రమణీయకంగా ఉండాలి, సమయానికి గంభీరంగా ఉండాలి. కనుక ఒకటి - సమానత, రెండు - సదా అమృతవేళ విశేషంగా బాబా నుండి ఆశీర్వాదాలు తీసుకోవాలి.రోజు అమృతవేళ బాప్‌దాదా పిల్లల కోసం ఆశీర్వాదాల జోలెను తెరిచి ఉంచుతారు. దాని నుండి ఎంతగాకావాలంటే అంతగా తీసుకోవచ్చు. సమానత, ఆశీర్వాదాలు మరియు దయాహృదయం. ఈ మూడు విషయాలు స్మృతి ఉంచుకోవటం ద్వారా ఈ మూడు విషయాలపై ఏదైతే ధ్యాస పెడుతున్నారో అది స్వతహాగాసమాప్తి అయిపోతుంది.అర్థమైందా! మరొక మూడు విషయాలు వినండి!

ఈ మూడు విషయాలను లక్ష్యంగా పెట్టుకుని ధారణ చేసే విశేష ధ్యాస పెట్టుకోండి. కొన్ని వదలాలి మరియు కొన్ని ధారణ చేయాలి. వదలవలసినవి సదాకాలికంగా వదిలేసారు కదా! వాటిని స్మృతి చేయాల్సిన అవసరం లేదు కానీ ఈ మూడు విషయాలు ఏవైతే చెప్పానో వాటిని జ్ఞాపకం ఉంచుకోవాలి మరియు ధారణ చేయాలి. ఒకటి - అన్ని విషయాలలో సత్యత ఉండాలి, కల్తీ ఉండకూడదు. దానినే సత్యత అని అంటారు. సంకల్పంలో, మాటలో అన్ని విషయాలలో సత్యంగా ఉండాలి. సత్యమైన మనస్సుకే యజమాని రాజీ అవుతారు. సత్యతకు గుర్తు ఏమిటి? సత్యత ఉన్నవారు నాట్యం చేస్తూ ఉంటారు. ఎవరైతే సత్యంగా ఉంటారో వారు సదా సంతోషంతో నాట్యం చేస్తూ ఉంటారు. ఒకటి, సత్యత మరియు రెండవది, రాయల్టీ (వ్యక్తిత్వం). చిన్న, చిన్న విషయాలలో ఎప్పుడు బుద్ధి లాగులాటలోకి రాకూడదు. ఉన్నతమైన పిల్లలకు ఎప్పుడు చిన్న, చిన్న విషయాలలో దృష్టి వెళ్ళదు. ఒకవేళ దృష్టి వెళ్తే వారిని ఉన్నతకుటుంబీకులుఅని అనరు.


Created by Universal Document Converter

అలాగే మీకు కూడా చిన్న, చిన్న విషయాలలో బుద్ధి లాగుతూ ఉంటే వారిని ఉన్నతమైన ఆత్మలు అని అనరు.ఉన్నతమైన ఆత్మలు సదా ప్రాప్తిస్వరూపులుగా ఉంటారు.ఇది స్థూలంగా దుస్తుల ద్వారా వచ్చే రాయల్టీ కాదు, ఆత్మిక రాయల్టీ. సత్యత, వ్యక్తిత్వం మరియు మూడవది, ఐక్యత. ప్రతి విషయంలో, ప్రతి మాటలో, సంకల్పంలో,కర్మలో కూడా సదా ఒకరికొకరికి ఐక్యత ఉండాలి. బ్రాహ్మణులు అంటే ఒకటే. లక్షమందిలా అనిపించకూడదు, ఒకటిగా అనిపించాలి. దీనినే ఐక్యత అని అంటారు. బయట ప్రపంచంలో రకరకాల స్థితులతో ఉంటారు కనుక ఒకరు కూడా అనేకమందిలా అనిపిస్తారు. ఇక్కడ అనేకమంది ఉన్నప్పటికీ ఒకటిగా ఉంటారు దీనినే ఐక్యత అంటారు. ఇతరులను చూడకూడదు. మేము ఐక్యతగా ఉంచాలనుకుంటున్నాము కానీ వారు ఉండటంలేదు అని అనకండి. మీరు ప్రయత్నిస్తూ ఉంటే వారికి అనైక్యంగా ఉండే అవకాశమే లభించదు. ఒకరు చేయి కదిపారు కానీ రెండవవారు కదపకపోతే శబ్దం రాదు. ఎవరైనా అనైక్యంగా ఉండే కార్యం ఏదైనా చేస్తున్నా, మీరు ఐక్యతతో పని చేస్తే అది సమాప్తి అయిపోతుంది. వారు కూడా ఐక్యతలోకి వచ్చేస్తారు. కనుక మూడు విషయాలు అంటే సత్యత, వ్యక్తిత్వం మరియు ఐక్యత.ఈ మూడు విషయాలు సదా బాబా సమానంగా చేయటంలో సహయోగిగా అవుతాయి. అర్థమైందా! ఈరోజుమూడు విషయాల యొక్క పాఠం చదివించాను కదా! ఇంత యోగ్యమైన మరియు యోగీ పిల్లలు ఏ తండ్రికి ఉండరు.యోగ్యులు, యోగీలు మరియు పదమాపద భాగ్యవాన్ ఆత్మలు. కల్పమంతటిలో ఈవిధమైన మరియు ఇంతమంది పిల్లలు ఎవరికి ఉండరు. అందువలనే విశేషంగా అమృతవేళ సమయం బాప్‌దాదా పిల్లల కోసమే పెట్టారు. ఎందుకంటే విశేషంగా బాప్‌దాదా అమృతవేళ ప్రతి బిడ్డ యొక్క విశేషతను, సేవను, గుణాన్ని ఎదురుగా తెచ్చుకుంటారు. ఇంకేమి చేస్తారు? ప్రతి బిడ్డ యొక్క విశేషతను, గుణాన్ని, సేవను విశేష వరదానంతో అవినాశిగా చేస్తారు అందువలనే విశేషంగా ఈ సమయం పిల్లల కోసం పెట్టారు. అమృతవేళ బాప్‌దాదా ప్రతి ఒక్కరికి విశేషంగా స్నేహం యొక్క, సహయోగం యొక్క,వరదానాల యొక్క పాలన ఇస్తున్నారు.మీరేమి చేస్తున్నారు మరియు బాప్‌దాదా ఏమి చేస్తున్నారు అనేది అర్థమైందా! శివబాబాని సుఖదాత, శాంతిదాత ... అని అంటారు కదా! బాబా పాలన కూడా ఇస్తున్నారు. ఎలా అయితే తల్లి పిల్లలను ఉదయమే స్నానం చేయించి తయారుచేసి రోజంతా తింటూ, త్రాగుతూ ఉండండి అని పంపిస్తుందో అలాగే బాప్‌దాదా కూడా అమృతవేళ పాలన చేసి రోజంతటి కొరకు శక్తిని నింపుతున్నారు. ఇది విశేష పాలనా సమయం. ఎక్స్‌ట్రా వరదానం ద్వారా పాలన పొందే సమయం. అమృతవేళ వరదానాల యొక్క జోలెను తెరిచి ఉంచుతున్నారు. సత్యమైన మనస్సుతో ఎవరు, ఎంతగా వరదానాలు తీసుకోవాలంటే అంతగా తీసుకోవచ్చు. అవసరం కోసం కాదు. అవసరం కోసం మాకు ఇది ఇవ్వు అని అడగకండి. అవసరం కోసం అడిగితే బాప్‌దాదా ఏం చేస్తారు? ఆ అవసరం పూర్తి అవ్వటంకోసం కొద్దిగా శక్తిని ఇస్తారు మరలా అవసరం పూర్తి కాగానే అది సమాప్తి అయిపోతుంది. పిల్లలే కనుక బాబా ఏదీ కాదు అని అనరు కానీ సదావరదానాలతో పాలింపబడుతూ ఉండండి, నడుస్తూ ఉండండి, ఎగురుతూ ఉండండి. దీని కొరకు అమృతవేళను శక్తిశాలిగా చేసుకోండి. అమృతవేళను శక్తిశాలిగా చేసుకుంటే రోజంతా సహజం అయిపోతుంది. అర్థమైందా! ఇప్పుడు ఈ సంవత్సరం గోల్డెన్‌జూబ్లీ చేస్తున్నారు కదా కానీ ఈ సంవత్సరంలో ప్రతి సేవాకేంద్రంలో ఇంకేమి విశేషత తీసుకురావాలో చెప్తున్నాను. గోల్డెన్‌జూబ్లీ అయితే చేయాలి ఇది మర్చిపోకండి కానీ వెనువెంట బాప్‌దాదా అన్ని స్థానాలు చక్రం తిరుగుతూ క్లాసులు చూస్తున్నారు.


Created by Universal Document Converter

రోజు క్లాసుకి వచ్చే వారిని చూస్తున్నారు,అప్పుడప్పుడు వచ్చేవారిని చూస్తున్నారు మరియు సంపర్కంలోకి వచ్చేవారిని కూడా చూస్తున్నారు. అన్నీ చూస్తూ ఈ సంవత్సరం అందరు ఇదే లక్ష్యం పెట్టుకోండి - ప్రతి సేవాకేంద్రంలో అన్ని రకాలైన వారు ఉండాలి. లాయర్ కూడా ఉండాలి, జడ్జ్ కూడాఉండాలి, వైద్యుడు కూడా ఉండాలి, వైజ్ఞానికులు కూడాఉండాలి.....అందరు ఉండాలి. అన్ని ధర్మాల వారు ఉండాలి. అన్ని, రకాలైన వారు ఎక్కువ మంది కాకపోయినా తక్కువలో తక్కువ ప్రతి వృత్తి వారు ఒక్కొక్కరైనా ప్రతి స్థానంలో ఉండాలి. విద్యార్థి, ముసలివారు, యువకులు, పిల్లలు కూడా ఉండాలి. అన్ని రకాలైన వారు ఉండాలి. కుటుంబంలో ఉండే దంపతులు కూడా ఉండాలి. మీరు ఒకటి, ఆయుషు లెక్కతో రకరకాల వారిని తయారుచేస్తున్నారు మరియు సేవా లెక్కతో వర్గాల వారిని తయారుచేస్తున్నారు. ఏ వృత్తి వారు తక్కువగా ఉండకూడదు. దీనినే రకరకాలైన పుష్పగుచ్ఛం అని అంటారు. ఒక రంగు, రూపం యొక్క పుష్పం కూడా తక్కువ అవ్వకూడదు. ప్రతి సేవాకేంద్రం వారు ఈవిధంగా అన్ని రకాలైన వారి సంఖ్యను పెంచండి. ఎంతగా పెంచుతారో అంత మీ నెంబర్ ముందు ఉంటుంది. ఈ సంవత్సరం ఇలా రకరకాలైన విద్యార్థులను తయారుచేయండి. ఎవరు ఏ క్లాస్‌కి వచ్చినా వారికి అన్ని రకాలైన వృత్తుల వారు కనిపించాలి మరియు వారు ఒకరు మరలా వారి ఇరుగుపొరుగు వారికి సేవ చేసినా సంఖ్య కూడా పెరుగుతుంది మరియు రకరకాలైన వారు కూడా వస్తారు. వి.ఐ.పి సేవ అయితే చేస్తూనే ఉన్నారు. దానిలో కూడా ఇది కలపండి. బాప్‌దాదా చెప్పారు కదా - కేవలం వినేటందుకు రావటం కాదు కానీ తీసుకునేటందుకు రావాలి. తయారై వెళ్ళాలి. కేవలం విని చాలా బావుంది అనటం కాదు. కొంచెం తీసుకుని వెళ్తున్నాము, తయారై వెళ్తున్నాము అని అనాలి. వి.ఐ.పి సేవ ఎంతగా పెరిగితే అంతగా పేరు ప్రసిద్ధం అవుతుంది. నెమ్మది, నెమ్మదిగా పేరు ప్రసిద్ధం అవుతుంది కానీ ఒకే వైపు నుండి వచ్చే ఒకే ధ్వని పెద్దగా వస్తుంది. అన్ని వైపుల నుండి రావటంలేదు. ఒక వైపు నుండి వచ్చే ధ్వని దాగిపోతుంది. నలువైపుల నుండి ప్రత్యక్షతా ధ్వని వచ్చినప్పుడే విజయీనగాడా మ్రోగుతుంది. విజయీ నగాడా మ్రోగినప్పుడే నలువైపుల చక్రం తిరుగుతారు. నలువైపుల ధ్వని వ్యాపిస్తుంది. సేవలో ఏమి చేయాలో అర్థమైందా! స్వ ఉన్నతి మరియు సేవా ఉన్నతి. స్వ ఉన్నతియే సేవా ఉన్నతికి సహజసిద్ధి లేదా సహజ సాధనం. స్వ ఉన్నతి లేకుండా సేవా ఉన్నతి నిర్విఘ్నంగా, అవినాశిగా ఉండదు. అందువలనే రెండింటి సమానత ఉండాలి. స్వ ఉన్నతి వదిలేసి కేవలం సేవా ఉన్నతి చేయకండి. లేకపోతే కనుక మీరు ఎవరికి నిమిత్తం అవుతారో వారు కూడా బలహీనంగా అయిపోతారు. వారు కూడా చాలా శ్రమ చేయాల్సి వస్తుంది. అందువలన స్వ ఉన్నతి మరియు సేవా ఉన్నతి సదా వెంట ఉంచుకుంటూ ఎగురుతూ ఉండండి. మంచిది.

సదా స్వయాన్ని పాస్ విత్ ఆనర్‌గా చేసుకునే లక్ష్యం మరియు లక్షణాలలో నడిచేవారికి, సదా స్వయం బ్రహ్మాబాబా సమానంగా త్యాగం యొక్క భాగ్యాన్ని పంచిపెట్టేవారికి, నెంబర్ వన్ త్యాగి, శ్రేష్ఠ భాగ్యాన్ని తయారుచేసుకునేవారికి, సదా సహజ ప్రాప్తికి అధికారిగా అయ్యి స్వ ఉన్నతి మరియు సేవా ఉన్నతి చేసుకునేవారికి, ప్రతి అడుగులో సహయోగిగా, తోడుగా అయ్యి ముందుకు వెళ్ళేవారికి, స్మృతిని, స్థితిని శక్తిశాలిగా చేసుకుని సదా తండ్రిని అనుసరించే వారికి, ఇలా సదా సహయోగిగా– తోడుగా, ఆజ్ఞాకారిగా, నమ్మకదారిగా, సంతుష్టంగా, సర్వులను రాజీ చేసుకునే రహస్యం తెలుసుకునేవారికి, ఇటువంటి శ్రేష్ఠాత్మలకు, మహాన్ పుణ్యాత్మలకు, డబుల్ మహాదాని పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# ముఖ్యమైన సోదరీ, సోదరుల మీటింగ్‌లో అవ్యక్తబాప్‌దాదా తెలియచేసిన మహావాక్యాలు...... 11-4-85

ఈరోజు విశేషంగా విశ్వ పరివర్తకులు, ఆధార స్వరూపులు, విశ్వ బేహద్ సేవకి ఆధార స్వరూపులు, శ్రేష్ట స్మృతి, బేహద్ వృత్తి, మధుర అమూల్య మాటల ద్వారా ఇతరులకు కూడా ఉత్సాహ, ఉల్లాసాలు ఇప్పించే ఆధార స్వరూపులు, నిమిత్తులు, నిర్మాణ స్వరూప విశేషాత్మలను కలుసుకోవటానికి వచ్చారు. ఇలా స్వయాన్ని ప్రతి ఒక్కరు ఆధార స్వరూపులుగా అనుభవం చేసుకుంటున్నారా? ఆధారమూర్తి ఆత్మల యొక్క ఈ సంఘటనపై ఇంత పెద్ద బేహద్ బాధ్యత ఉంది. ఆధారమూర్తులు అంటే సదా స్వయాన్ని ప్రతి సమయం, ప్రతి సంకల్పం, ప్రతి కర్మలో బాధ్యతగా భావించి నడిచేవారు. ఈ సంఘటనలోకి రావటం అంటే బేహద్ బాధ్యత కిరీటధారిగా అవ్వటం. ఈ సంఘటననే మీటింగ్ అంటున్నారు. మీటింగ్‌కి రావటం అంటే సదా బాబాతో, సేవతో, పరివారంతో స్నేహం యొక్క శ్రేష్ట సంకల్పం అనే దారంతో బంధింపబడటం మరియు బంధించటం. దీనికి మీరు ఆధారమూర్తులు. ఈ నిమిత్త సంఘటనలోకి రావటం అంటే స్వయం సర్వుల ముందు ఉదాహరణగా అవ్వటం. ఇది మీటింగ్ కాదు కానీ సదా మర్యాదాపురుషోత్తములుగా అయ్యే శుభ సంకల్పం యొక్క బంధనలో బంధింపబడటం. ఈ అన్ని విషయాల ఆధారస్వరూపంగా అవ్వటం అంటే సర్వులపట్ల స్వయాన్ని ఉదాహరణగా చేసుకోవటం. ఇది మీటింగ్ కాదు కానీ సదా మర్యాదా పురుషోత్తములుగా అయ్యే శుభ సంకల్పం యొక్క బంధనలో బంధింపబడటం. ఈ అన్ని విషయాల ఆధార స్వరూపం అవ్వాలి దీనినే ఆధారమూర్తుల యొక్క సంఘటన అని అంటారు. నలువైపుల విశేషంగా ఎన్నుకున్న రత్నాలు అందరు కలిసారు. బాబా ద్వారా ఎన్నుకోబడటం అంటే బాబా సమానంగా అవ్వటం. సేవకి ఆధారమూర్తులు అంటే స్వ ఉద్ధరణ మరియు సర్వుల ఉద్ధరణ చేయటం. ఎవరు స్వయం యొక్క ఉద్ధార స్వరూపంగా అవుతారో అంతగానే సర్వుల ఉద్ధరణకి నిమిత్తం అవుతారు. బాప్‌దాదా ఈ సంఘటన యొక్క ఆధాంమూర్తులను మరియు ఉద్ధారమూర్తి పిల్లలను చూస్తున్నారు. విశేషమైన విశేషత ఏమిటంటే, ఆధారమూర్తిగా కూడా అయ్యారు మరియు ఉద్ధారమూర్తిగా కూడా అయ్యారు. ఈ రెండు విషయాలలో సఫలత పొందటానికి మూడవ విషయం ఏమి కావాలి? ఆధారమూర్తులు కనుకే ఆహ్వానంతో అందరు ఇక్కడికి వచ్చారు కదా! మరియు ఉద్ధారమూరులు కనుకనే ప్లాన్స్ తయారు చేసారు. ఉద్ధరణ చేయటం అంటే సేవ చేయటం. మూడవ విషయం ఏమి చూసారు? ఎంత విశేషమైన సంఘటనయో అంత ఉదారచిత్ (విశాలహృదయులు)గా ఉండాలి. ఉదారమైన మనస్సు,ఉదారమైన మాటలు, ఉదారమైన భావన ఎంత వరకు వచ్చింది? అని పరిశీలించుకోండి. ఉదారమనస్సు అంటే ప్రతి విషయంలో విశాల హృదయం మరియు ఉన్నతమైన మనస్సు కలిగి ఉండాలి. ఏ విషయంలో విశాలహృదయం మరియు ఉన్నతమైన మనస్సు ఉండాలి? సర్వులను శుభభావనతో ముందుకు తీసుకువెళ్ళటంలో విశాలహృదయం ఉండాలి. నాదే నీది, నీదే నాది. ఎందుకంటే అందరు ఒకే బాబా పిల్లలం. ఈ బేహద్ సంకల్పంలో విశాలహృదయం, ఉన్నతమైన మనస్సు ఉండాలి. విశాలహృదయం అంటే దాత బావన యొక్క హృదయం.. మీకు లభించిన గుణాలు, శక్తులు, విశేషతలు అన్నింటిలో మహాదాని అవ్వటంలో విశాల హృదయం ఉండాలి. వాక్కు ద్వారా జ్ఞానధనం



Created by Universal Document Converter

దానం చేయటం ఇదేమీ గొప్ప విషయం కాదు. కానీ గుణదానం లేక గుణాలు ఇచ్చే సహయోగి అవ్వాలి. ఈ దానం అనే మాట బ్రాహ్మణులకి యోగ్యమైనది కాదు. మీ గుణం ద్వారా ఇతరులని గుణవంతులుగా చేసే సహయోగి అవ్వటం, విశేషత నింపటంలో సహయోగి అవ్వటం - వీరినే మహాదాని, విశాలహృదయులు అని అంటారు. ఇలా విశాలమైన మనస్సు, విశాలహృదయం కలిగిన వారిగా అవ్వటమే బ్రహ్మాబాబాని అనుసరించటం ఇలా విశాలమైన హృదయం కలిగిన ఆత్మల గుర్తులు ఏమిటి?

మూడు విశేషతలు విశేషంగా ఉంటాయి. అటువంటి ఆత్మ ఈర్ష్య, అసహ్యం మరియు దెప్పి పొడవటం అనే మూడు విషయాల నుండి ముక్తిగా ఉంటుంది. వీరినే విశాలహృదయులు అని అంటారు. ఈర్ష్య స్వయాన్ని మరియు ఇతరులను కూడా అలజడి చేస్తుంది. క్రోధం ఎలా అయితే అగ్నియో అలాగే ఈర్ష్య కూడా అగ్నిలా పని చేస్తుంది. క్రోధం మహాగ్ని, ఈర్ష్య చిన్న అగ్ని. అలాగే అసహ్యం ఎప్పుడు కూడా శుభచింతన, శుభచింతక స్థితిని అనుభవం చేయించదు. అసహ్యం అంటే స్వయం కూడా పడిపోవటం మరియు ఇతరులను కూడా పడవేయటం. దెప్పి పొడవటం ఎటువంటిది అంటే - ఇది నవ్వుతూ చేసినా, సీరియస్‌గా చేసినా అది ఎలాంటి దు:ఖాన్ని ఇస్తుందంటే నడుస్తున్నవారిని త్రోసేసి పడేయటం. ఎవరైనా పడిపోతే చిన్నగా దెబ్బ తగిలినా, పెద్దగా దెబ్బ తగిలినా కానీ ధైర్యహీనులుగా అయిపోతారు. ఆ దెబ్బ గురించే ఆలోచిస్తారు. ఎప్పటి వరకు ఆ దెబ్బ యొక్క బాధ ఉంటుందో అంతవరకు ఆ బాధ కలిగించినవారు జ్ఞాపకం వస్తూ ఉంటారు.ఇది సాధారణ విషయం కాదు.ఎవరికైనా చెప్పటం అయితే సహజమే కానీ నవ్వుతూ దెప్పి పొడిచినా అది కూడా దు:ఖం ఇచ్చినట్లు అవుతుంది ఇది కూడా దు:ఖం ఇవ్వటమనే లిస్ట్‌లోకి వస్తుంది. కనుక ఎంత ఆధారస్వరూపులో అంత ఉద్ధారస్వరూపులుగా, విశాలహృదయులుగా, విశాలమైన మనస్సుతో నిమిత్త స్వరూపంగా ఉండాలి. గుర్తులు అర్థం చేసుకున్నారు కదా! విశాలహృదయులుగా, విశాలమనస్సుతో ఉండాలి.

ఈ సంఘటన చాలా మంచిది. అందరు ప్రసిద్ధమైన వారు వచ్చారు. మంచి మంచి ప్లాన్స్ కూడా తయారుచేసారు. ప్లాన్స్‌ను ప్రత్యక్షంలోకి తీసుకురావటానికి నిమిత్తం అయ్యారు. ఎంత మంచి ప్లాన్స్ వేస్తున్నారో అంత స్వయం కూడా మంచిగా అవ్వాలి. బాబాకి కూడా మంచిగా అనిపించాలి. సేవ యొక్క సంలగ్నత చాలా మంచిగా ఉంది. సేవ యొక్క సదాకాలిక సఫలతకు ఆధారం - ఉదారత. అందరి లక్ష్యం, శుభ సంకల్పం చాలా మంచిది మరియు అందరిదీ ఒకే సంకల్పం కానీ దీనిలో కేవలం ఒక మాట కలపాలి. ఒక్క బాబానే ప్రత్యక్షం చేయాలి. ఒకటిగా అయ్యి ఒకనినే ప్రత్యక్షం చేయాలి. కేవలం ఇది కలపాలి. ఒక్క బాబా పరిచయం ఇవ్వటానికి గుర్తుగానే అజ్ఞానీ ప్రజలు కూడా ఒకే వ్రేలు చూపిస్తారు.రెండు వ్రేళ్ళు చూపించరు. సహయోగి అయిన దానికి గుర్తుగా ఒక వ్రేలే చూపించారు. విశేషాత్మలైన మీ విశేషతయే అలా నడుస్తూ వచ్చింది.

ఈ గోల్డెన్ జూబ్లీ జరుపుకోవటానికి లేక ప్లాన్ తయారు చేయటానికి రెండు విషయాలు సదా స్మృతి ఉంచుకోవాలి - ఏకత మరియు ఏకాగ్రత. కార్యంలో సఫలత పొందటానికి ఈ రెండు మాటలే శ్రేష్ఠ భుజాలు. ఏకాగ్రత అంటే సదా వ్యర్థం లేని సంకల్పం మరియు నిర్వికల్పంగా అవ్వటం. ఎక్కడ ఏకత మరియు ఏకాగ్రత ఉంటుందో అక్కడ సఫలత కంఠహారం అవుతుంది. గోల్డెన్ జూబ్లీ యొక్క కార్యం విశేషంగా ఈ రెండు భుజాలతో చేయాలి. రెండు భుజాలు అందరికి


Created by Universal Document Converter

ఉన్నాయి వాటితో ఈ రెండు భుజాలు కలుపుకుంటే చతుర్భుజి అవుతారు. సత్యనారాయణునికి మరియు మహాలక్ష్మికి నాలుగు భుజాలు చూపించారు. ఇప్పుడు అందరు సత్యనారాయణులు, మహాలక్ష్ములు. చతుర్భుజి అయ్యి ప్రతి కార్యం చేయాలి అంటే సాక్షాత్కార స్వరూపం అవ్వాలి. కేవలం రెండు భుజాలతో కార్యం చేయకూడదు. నాలుగు భుజాలతో చేయాలి. ఇప్పుడు గోల్డెన్ జూబ్లీకి శ్రీ గణేషుడిని చేసారు కదా? గణేషునికి కూడా నాలుగు భుజాలు చూపిస్తారు. బాప్‌దాదా రోజూ మీటింగ్‌కి వస్తున్నారు. ఒకసారి చక్రం తిరిగేసరికి మొత్తం సమాచారం తెలిసిపోతుంది. బాప్‌దాదా కూడా పిల్లలు ఎలా ఎలా కూర్చున్నారు అని అందరి ఫోటో తీస్తున్నారు. శరీరరూపంలో కాదు. మనస్సు స్థితి యొక్క ఫోటో తీస్తున్నారు. నోటి ద్వారా ఎవరు ఏమి మాట్లాడినా కానీ మనస్సు తో ఏమి మాట్లాడుతున్నారు అనేది చూస్తున్నారు. అది టేప్ చేస్తున్నారు. బాప్‌దాదా దగ్గర అందరివి టేపు అయిన క్యాసెట్స్ ఉన్నాయి. చిత్రాలు కూడా ఉన్నాయి. వీడియో, టీ.వి. మొదలైనవి ఏమి కావాలంటే అవి ఉన్నాయి. మీ దగ్గర ఎవరి క్యాసెట్ వారి దగ్గర ఉంది కదా! కానీ కొందరికి తమ మనస్సు యొక్క మాటలు, సంకల్పం తెలియటం లేదు.

యువకులు తయరుచేసిన ప్లాన్ అందరికి మంచిగా అనిపిస్తుంది. ఇది కూడా ఉత్సాహ, ఉల్లాసాల యొక్క విషయం. హఠం యొక్క విషయం కాదు. ఎవరికైతే మనస్సు యొక్క ఉత్సాహం ఉంటుందో వారు స్వతహాగానే ఇతరులలో కూడా ఉత్సాహం యొక్క వాతావరణం తయారుచేస్తారు. ఇది పాదయాత్ర కాదు కానీ ఉత్సాహం యొక్క యాత్ర. పాదయాత్ర అనేది కేవలం నిమిత్తమాత్రం. నిమిత్తమాత్రంగా కార్యం చేస్తున్నారు కనుక దానిలో ఉత్సాహ ఉల్లాసాల యొక్క విశేషత ఉండాలి. అందరికి ప్లాన్ మంచిగా అనిపిస్తుంది.ఇక ముందు కూడా చతుర్భుజధారి అయ్యి ప్లాన్‌ని ప్రత్యక్షంలోకి తీసుకువస్తే దానిలో ఇంకా ఎక్కువ కలుస్తుంది. బాప్‌దాదాకి అన్నింటికంటే ఏ విషయం మంచిగా అనిపిస్తుందంటే, అందరికి గోల్డెన్ జూబ్లీ మంచిగా జరుపుకోవాలనే ఉత్సాహ, ఉల్లాసాల సంకల్పం ఒకటే ఉంది. ఈ మాటను అండర్‌లైన్ చేసుకుని ముందుకు వెళ్ళండి. ఒకటే, ఒకని కార్యమే. ఏ మూల జరుగుతున్నా, దేశంలో జరుగుతున్నా, విదేశంలో జరుగుతున్నా, ఏ జోన్‌లో జరుగుతున్నా, దక్షిణంలో జరుగుతున్నా, ఉత్తరంలో జరుగుతున్నా అందరు ఒకటే, ఒక్కని కార్యమే చేస్తున్నారు. ఇదే అందరి సంకల్పం కదా! మొదట ఈ ప్రతిజ్ఞయే చేసారు కదా! నోటితో చేసే ప్రతిజ్ఞ కాదు కానీ మనస్సు యొక్క ప్రతిజ్ఞ అంటే స్థిర సంకల్పం ఉండాలి. ఏది జరిగినా కానీ చలించకూడదు. స్థిరంగా ఉండాలి. ఈ విధంగా అందరు ప్రతిజ్ఞ చేసారా? ఏదైనా శుభకార్యం చేస్తుంటే ప్రతిజ్ఞ చేయటానికి అందరు మొదట మనస్సులో సంకల్పం చేసిన దానికి గుర్తుగా కంకణం కట్టుకుంటారు. కార్యకర్తలు దారంతో కానీ, వేరే దేనితో అయినా కానీ కంకణం కట్టుకుంటారు. ఇక్కడ ఇది శ్రేష్ఠ సంకల్పం యొక్క కంకణం కదా! ఎలా అయితే ఈరోజు బండారీలో చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో శ్రీగణేష్‌ని చేసారో అలాగే ఇప్పుడు ఈ ఖజానా మీ దగ్గర ఉండాలి. దీనిలో కూడా మీరు స్థిరమైన ప్రతిజ్ఞ చేసి ఈ చీటీ కూడా వేయండి, ఈ రెండు బండారీలు వెనువెంట ఉంటే సఫలత లభిస్తుంది. మనస్సులో ఉండాలి. పై,పైకి చూపించడానికి కాదు. ఇదే పునాది. గోల్డెన్ (బంగారంగా) అయ్యి గోల్డెన్ జూబ్లీ జరుపుకోవటానికి ఇదే ఆధారం. దీనిలో కేవలం ఒక సూక్తి స్మృతి ఉంచుకోవాలి - "సమస్యగా అవ్వను మరియు సమస్యను చూసి అలజడి అవ్వను అని. స్వయం కూడా సమాధాన స్వరూపంగా ఉంటాము మరియు ఇతరులకు కూడా సమాధానం చెప్తాము అని. ఈ స్మృతి


Created by Universal Document Converter

సహజంగానే గోల్డెన్ జూబ్లీని సఫలతా స్వరూపంగా చేస్తుంది. ఎప్పుడైతే అంతిమంగా గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటారో అప్పుడు అందరికి మీ యొక్క గోల్డెన్ స్వరూపం (స్వర్ణిమ స్వరూపం) అనుభవం అవుతుంది. మీలో స్వర్ణిమ ప్రపంచం చూస్తారు. కేవలం స్వర్ణిమ ప్రపంచం వస్తుంది అని చెప్పటం కాదు, ప్రత్యక్షంగా చూపిస్తారు. ఎలాగైతే గారడీ చేసేవారు చెప్తూ ఉంటారు, చూపిస్తూ ఉంటారు ఇది చూడండి, ఇది చూడండి... అని అలాగే మీ యొక్క స్వర్ణిమ ముఖం, మెరుసే మస్తకం, మెరిసే కళ్ళు, మెరిసే పెదాలు ఇవన్నీ స్వర్ణిమ ప్రపంచాన్ని సాక్షాత్కారం చేయిస్తాయి. చిత్రం తయారుచేస్తారు కదా! ఆ చిత్రంలో ఇప్పుడిప్పుడే బ్రహ్మ కనిపిస్తారు, ఇప్పుడిప్పుడే కృష్ణుడు కనిపిస్తాడు, ఇప్పుడిప్పుడే విష్ణువు కనిపిస్తాడు అలాగే మీ సాక్షాత్కారం కూడా జరుగుతుంది. ఇప్పుడిప్పుడే ఫరిస్తా, ఇప్పుడిప్పుడే విశ్వ మహారాజు, విశ్వ మహారాణి యొక్క రూపం, ఇప్పుడిప్పుడే సాధారణ తెలుపు వస్త్రధారులుగా ఇలా రకరకాల స్వరూపాలు మీ యొక్క స్వర్ణిమమూర్తి ద్వారా కనిపిస్తాయి. అర్థమైందా!

ఇప్పుడు బాబా ద్వారా ఎన్నుకోబడిన ఆత్మిక గులాబీల పుష్పగుచ్ఛం అందరు కలిసారు. ఒక ఆత్మిక గులాబి యొక్క సువాసన ఎంత ఉంటుంది! మరి ఇప్పుడు ఇక్కడ ఇంత పెద్ద పుష్పగుచ్ఛం కలిస్తే ఎంత అద్భుతం చేస్తుంది? మరియు ఒక్కొక్క సితారలో ప్రపంచం కూడా ఉంది. ఒంటరిగా లేరు. ఆ సితారలలో ప్రపంచం లేదు కానీ మీ సితారలలో ప్రపంచం ఉంది కదా! అద్భుతం జరిగే ఉంది. నిర్ణయం అయ్యే ఉంది కానీ అర్జునునిగా అవ్వాలి. అర్జునుడు అంటే మొదటి నెంబర్. ఇప్పుడు దీనికి బహుమతి ఇవ్వాలి. పూర్తి గోల్డెన్ జూబ్లీలో - సమస్యగా అవ్వకూడదు, సమస్యను చూడకూడదు, నిర్విఘ్న, నిర్వికల్ప, నిర్వికారి మూడు విశేషతలు ఉండాలి. ఇలా గోల్డెన్ స్థితిలో ఉండేవారికి బహుమతి ఇవ్వాలి. బాప్‌దాదాకి కూడా సంతోషమే. విశాలబుద్ధి గల పిల్లలను చూస్తే సంతోషంగా ఉంటుంది కదా! ఎంత విశాలబుద్ధియో అంత విశాల హృదయం కూడా ఉండాలి. అందరు విశాలబుద్ధి కలిగినవారు కనుకనే ప్లాన్ తయారు చేయటానికి వచ్చారు.

సదా స్వయం ఆధారమూర్తులుగా, ఉద్ధారమూర్తులుగా, సదా ఉదారత కలిగినవారిగా, విశాల మనస్సు,విశాల హృదయం, సదా ఒకటిగా ఉంటూ ఒకని కార్యం చేసేవారికి, ఈవిధంగా ఏకీరస స్థితిలో స్థితులయ్యేవారికి, సదా ఏకత మరియు ఏకాగ్రత స్థితిలో స్థితులయ్యే విశాలబుద్ధి, విశాలమనస్సు కలిగిన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# దాదీజీకి విదేశీ యాత్రకు శెలవు ఇస్తూ అవ్యక్త బాప్‌దాదా మాట్లాడిన మహావాక్యాలు.....2-9-85

ఈరోజు తన సహాయకారి పిల్లలకు స్నేహానికి బదులు ఇచ్చేటందుకు వచ్చారు. మధువనం వారికి అలసిపోని సేవకు విశేషఫలం ఇచ్చేటందుకు కేవలం కలుసుకునేటందుకు వచ్చారు.ఇది స్నేహం యొక్క ప్రత్యక్ష ప్రమాణ రూపం. బ్రాహ్మణ పరివారానికి విశేషమైన పునాదియే - ఈ విశేషమైనస్నేహం. వర్తమాన సమయంలో స్నేహమనేది సేవాకార్యంలో సహజ సఫలతకు సాధనం. యోగి జీవితానికి పునాది -నిశ్చయం కానీ పరివారానికి పునాది - స్నేహం. స్నేహమే ఎవరి మనస్సుకి అయినా సమీపంగా తీసుకువెళ్తుంది. వర్తమాన సమయంలో స్మృతి మరియు సేవ యొక్క సమానతతో పాటు స్నేహం మరియు సేవ యొక్క సమానతయే సఫలతకు సాధనం. దేశం యొక్క సేవ అయినా, విదేశం యొక్క సేవ అయినా రెండింటి సఫలతకు సాధనం - ఆత్మికస్నేహం. జ్ఞానం మరియు యోగం అనే మాటలైతే చాలా మంది నుండి విన్నారు కానీ దృష్టి ద్వారా, శ్రేష్ట సంకల్పం ద్వారా ఆత్మలకు స్నేహం యొక్క అనుభూతి అవ్వటం, ఇది విశేషత మరియు నవీనత.మరియు ఈరోజు విశ్వానికి స్నేహమే అవసరం. ఎంత అభిమానంతో ఉన్న ఆత్మనైనా స్నేహం సమీపంగా తీసుకువస్తుంది. స్నేహం యొక్క బికారీలుగా, శాంతి యొక్క బికారీలుగా ఉన్నారు కానీ శాంతి యొక్క అనుభవం కూడా స్నేహం యొక్క దృష్టి ద్వారానే చేసుకోగలరు. స్నేహం శాంతిని స్వతహాగా అనుభవం చేయిస్తుంది. ఎందుకంటే స్నేహంలో లీనమవ్వటం ద్వారా కొద్దిసమయానికి స్వతహాగా అశరీరీగా అవుతున్నారు. అశరీరీగా అయిన కారణంగా శాంతి యొక్క అనుభవం సహజంగా అవుతుంది. బాబా కూడా స్నేహానికే బదులు ఇస్తున్నారు. రథం నడిచినా, నడవకపోయినా బాబాకి స్నేహానికి ఋజువు ఇవ్వవలసిందే. పిల్లలలో ఇదే స్నేహం యొక్క ప్రత్యక్ష ఋజువు చూడాలనుకుంటున్నారు. కొంతమంది ( గుల్జార్ దాదీ, జగదీష్ భాయ్,నిర్వైర్ భాయ్)విదేశీ సేవ చేసి తిరిగి వచ్చారు, కొంతమంది ( దాదీజీ మరియు మోహిని అక్కయ్య) వెళ్తున్నారు.ఇది కూడా ఆ ఆత్మ యొక్క స్నేహ ఫలం వారికి లభిస్తుంది. డ్రామానుసారం ఆలోచిస్తున్నారు కానీ వేరేది జరుగుతుంది. అయినప్పటికీ ఫలం లభిస్తుంది. అందువలనే ప్రోగ్రామ్ తయారయ్యింది. అందరు తమ,తమ మంచి పాత్రను అభినయించి వచ్చారు. తయారైపోయిన డ్రామా నిర్ణమైపోయి ఉంది కనుక సహజంగా బదులు లభిస్తుంది. విదేశం వారు కూడా మంచి సంలగ్నతతో ముందుకు వెళ్తున్నారు. ధైర్యం మరియు ఉల్లాసం వారిలో మంచిగా ఉంది. అందరి మనస్సుతో ధన్యవాదాలు చెప్పే సంకల్పం బాప్‌దాదా దగ్గరికి చేరుతుంది. ఎందుకంటే వారు కూడా అర్ధం చేసుకుంటున్నారు. భారతదేశంలో కూడా చాలా అవసరం ఉంది కానీ భారతదేశం యొక్క స్నేహమే మాకు సహయోగం ఇస్తుంది అని. భారతదేశంలో సేవ చేసే సహయోగి పరివారానికి మనస్సుతో ధన్యవాదాలు చెప్తున్నారు. దేశంతో ఎంత దూరంగా ఉన్నా మనస్సుతో పాలనకు పాత్రులుగా అవ్వటంలో సమీపంగా ఉన్నారు అందువలనే బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలకు ప్రియస్మృతులు మరియు ధన్యవాదాలు ఇస్తున్నారు.


Created by Universal Document Converter

# దీపావళి అంటే సమీపత, సంపన్నత మరియు సంపూర్ణతకు స్మృతిచిహ్నం.....11-11-85

సదా జాగృతి జ్యోతి అయిన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు విశ్వం యొక్క జ్యోతులను వెలిగించేటటువంటి, వెలిగి ఉన్న దీపాల యొక్క యజమాని దీపమాలని చూస్తున్నారు. దీపావళి మీ అందరి యొక్క స్మృతిచిహ్నం కనుక దీపాల యజమాని సత్యమైన దీపమాలను చూస్తున్నారు. ఈ దీపమాల విచిత్రమైనమాల. విచిత్రమైన యజమాని మరియు విచిత్రమైనమాల. ప్రపంచం వారు యజమాని గురించి తెలుసుకోవటంలేదు మరియు మాల గురించి కూడా తెలుసుకోవటంలేదు. యజమానిని తెలుసుకుంటే మాల గురించి కూడా తెలుస్తుంది. దీపావళి మీ అందరి యొక్క మూడు విశేషతలకు స్మృతిచిహ్నం-

ఒకటి - సమీపత - సమీపతలో స్నేహం నిండి ఉంది. ఒకవేళ మాలలో స్నేహం మరియు సమీపత యొక్క ఆధారం లేకుండా మాల తయారవ్వదు. మణికి మణి మరియు దీపానికి దీపం ఎప్పుడైతే స్నేహంతో సమీపంగా వస్తాయో అప్పుడే మాల అంటారు, స్నేహం అంటే సమీపత. స్నేహానికి గుర్తు సమీపతయే కనుక ఒకటి - సమీపత మరియు -

రెండవది - సంపన్నత - దీపావళి సంపన్నతకు గుర్తు. కేవలం ఒక లక్ష్మియే ధనదేవి కాదు కానీ మీరందరు ధనంతో సంపన్నదేవీలు. ధనదేవి అయిన కారణంగా ధన్యదేవిగా కూడా మహిమ చేయబడుతున్నారు కనుక ధనదేవి-ధన్యదేవి - ఇదే సంపన్నతకి గుర్తు.

మూడవది - సంపూర్ణత - సంపూర్ణత అంటే సదా వెలిగి ఉండే దీపాలు. ఆరిపోయిన దీపాలను దీపమాల అని అనరు. వెలిగి ఉన్న దీపాలనే దీపమాల అని అంటారు. కనుక సదా ఏకీరసంగా మరియు వెలిగి ఉన్న దీపాలకు గుర్తు - సవపూర్ణత కనుక దీపావళి అంటే సమీపత, సంపన్నత మరియు సంపూర్ణత యొక్క విశేషతలకు స్మృతిచిహ్నం అందువలనే దీపావళిని గొప్పరోజు అంటారు.

ఏదైనా పండుగ జరుపుకుంటే దానిని ఉన్నతమైనరోజు అంటారు. ఎందుకంటే విశ్వంలో ఉన్నతమైన ఆత్మల రోజు. విశ్వంలో అందరికంటే ఉన్నతమైనవారు ఎవరు? స్వయాన్ని ఉన్నతమైన వారిగా భావిస్తున్నారా? ఈ 3 విశేషతలు స్వయంలో అనుభవం చేసుకుంటున్నారా? మీ అందరి స్మృతిచిహ్నమే జరుపుకుంటున్నారు. స్మృతిస్వరూపంగా అయిన వారికే స్మృతిచిహ్నం తయారవుతుంది. ఈవిధంగా స్మృతి స్వరూపంగా అయ్యారా లేక ఇప్పుడిప్పుడే అవుతున్నాము అని అంటున్నారా? ఏమంటారు? మీరు మేల్కొన్నారు అంటే చీకటి సమాప్తి అయిపోయినట్లే కదా! మేల్కొన్నారు అంటే చీకటి సమాప్తి. మరి వెలుగుతూ ఉండే దీపాలా లేక టిమ్ టిమ్ అనేవారా? టిమ్ టిమ్ అనే దీపాలను ఎవరు ఇష్టపడరు. ఇప్పుడిప్పుడే ఆరిపోతాయి, ఇప్పుడిప్పుడే వెలుగుతాయి. లైట్ కూడా ఏకీరసంగా వెలగకపోతే ఎవరు ఇష్టపడరు. దానిని బంద్ చేసేస్తారు కదా! వెలుగుతూ ఉండే దీపాలు మరియు టిమ్ టిమ్ అనే దీపాలు అందరు వేటిని ఇష్టపడతారు?

ఉన్నతమైన రోజుని శెలవు రోజుగా ఎందుకు జరుపుకుంటారు? ఏదైనా ఉన్నతమైనరోజు వస్తే శెలవు వస్తుంది.శెలవు యొక్క సంతోషం ఉంటుంది. ప్రతి నెల క్యాలెండర్‌లో మొదట అందరూ ఏమి చూస్తారు? పండుగరోజులు ఎన్ని? శెలవలు ఎన్ని ? అని. కనుక పండుగరోజు


Created by Universal Document Converter

అంటే శెలవు రోజు. శ్రమ నుండి శెలవు తీసుకునే రోజు మరియు ప్రేమ యొక్క ఆనందంలో ఉండే రోజు. ఎప్పుడైతే బలహీనతలకు మరియు మాయకు శెలవు ఇచ్చేస్తారో అప్పుడు శ్రమ సమాప్తి అయ్యి ఆనందం యొక్క రోజులు ప్రారంభం అవుతాయి. పండుగ రోజు అంటే సెలవు యొక్క రోజు. అందువలన స్మృతిచిహ్నంలో కూడా ఆ రోజు కూడా శెలవు ఉంటుంది. శెలవు రోజు ఏమి చేస్తారు? ఆనందంలో ఉంటారు కదా! శెలవు రోజు విశ్రాంతి తీసుకుంటారు. మీకు విశ్రాంతి ఏమిటి? విశ్రాంతి తీసుకుంటున్నారా లేక రండి! రామ్ అంటున్నారా? విశాంత్రి కాదు, రండి, రామ్ అని బాబాని ఆహ్వానిస్తున్నారు కదా! ఇదే విశ్రాంతి తీసుకోవటం. దీపావళి రోజున ఇంకా ఏమి చేస్తారు? శుభాకాంక్షలు మరియు అభినందనలు చెప్పుకుంటారు కదా! ఏదైనా పండుగ రోజున ఒకరినొకరు కలుసుకున్నప్పుడు శుభాకాంక్షలు చెప్పుకుంటారు కదా! ఈ ఆచారం కూడా ఎందుకు వచ్చింది? ఎప్పుడైనా ఎవరికైనా శుభాకాంక్షలు ఇస్తే ఏ విధంగా ఇస్తారు? ఒకరినొకరు హత్తుకుంటారు, చేయి, చేయి కలుపుకుంటారు, మిఠాయి తినిపిస్తారు, సంతోషంతో జరుపుకుంటారు. మీరు స్మృతి మరియు ప్రేమను ఇవ్వటం మరియు తీసుకోవటం చేస్తారు ఇలా మీరు శుభాకాంక్షలు చెప్పుకుంటారు కనుక సంగమయుగంలో అంటే పండుగ రోజులలో మీరందరు సదాకాలికంగా మాయకు వీడ్కోలు ఇచ్చే శుభాకాంక్షలు చెప్పుకుంటున్నారు. విజయీ అవుతున్నారు. అందువలనే విజయీ పిల్లలకు బాప్‌దాదా సదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రియస్మృతులు ఇస్తున్నారు అంటే శుభాకాంక్షలు ఇస్తున్నారు. రోజు బాప్‌దాదా పిల్లలకు ప్రియస్మృతులు చెప్తూ ఏమి మాట అంటారు? “మధురాతి మధురమైన” పిల్లలు అనే మాటతో నోటిని మధురంగా చేస్తారు. బాప్‌దాదా రోజు మధురాతి మధురమైన పిల్లలు అనే మాటే అంటారు. ఇదే మధురతకు గుర్తు. నోటిని మధురంగా చేసుకుంటారు. ఈవిధమైన దీపావళి జరుపుకునేవారా లేక మీ దీపావళి జరుపుకునేటందుకు వెళ్తున్నారా? మీరు బాబాతో పాటు జరుపుకుంటున్నారు అందువలనే విశ్వం మీ యొక్క స్మృతిచిహ్నం జరుపుకుంటుంది. దీపావళి యొక్క అర్థం ఏమిటి అనేది అర్థమైందా! తయారవ్వటమే జరుపుకోవడం.

దీపావళి జరుపుకునేటందుకే వచ్చారు కదా! బాప్‌దాదా కూడా దీపాల యొక్క మాలను చూసి సంతోషిస్తున్నారు. కలుసుకోవటమే జరుపుకోవడం. అందరు ఆనందాల ఇంటికి చేరుకున్నారు కదా! మధువనం అంటే ఆనందాల ఇల్లు. మనస్సులో ఆనందం ఉంటే ప్రతి కార్యంలో ఆనందం ఉంటుంది. ఏవిధమైన అయోమయం ఉండదు. ఎందుకు? ఏమిటి? ఇదే అయోమయం. ఓహో! ఆహా! ఇదే ఆనందం. ఎందుకు? ఏమిటి? అనేవి ఇప్పుడు లేవు కదా! దసరా జరుపుకొని వచ్చారు కదా! ఇప్పుడు దీపావళి జరుపుకోవడానికి వచ్చారు. దసరా అవ్వకుండా దీపావళి రాదు. దసరా సమాప్తి చేసుకుని దీపావళి జరుపుకోవడానికి వచ్చారు. విజయీ అయిపోయారు కదా!

ఇప్పుడు పిల్లల వృద్ధి అవుతుంది మరియు ఇంకా అవుతుంది కూడా. వృద్ధిననుసరించి విధి కూడా తయారుచేయాల్సి ఉంటుంది. బ్రహ్మాబాబా అవ్యక్తం అయ్యి ఇప్పటికి 17 సం॥లు అయ్యింది, 17సం॥ల పాఠం పూర్తయ్యింది. ఇక ఏమి మిగిలింది? బాప్‌దాదాకి పిల్లలపై స్నేహం ఉన్న కారణంగా అవ్యక్తం అయినప్పటికీ కూడా వ్యక్తంలో ఇంకొక రథంలో 17 సం॥లు సవారీ చేసారు. 17 సం॥ తక్కువేమీ కాదు. సమయానికి మరియు శరీరానికి లెక్క కూడా ఉంటుంది. పేరుకి అవ్యక్తం అంటున్నారు కానీ వ్యక్తంలో కలయిక కావాలనుకుంటున్నారు. ఎందుకు? అంటే


Created by Universal Document Converter

సాకార కలయిక సహజంగా అనిపిస్తుందా? బాప్‌దాదా క్రొత్తక్రొత్త పిల్లలు నిందించకుండా వారి కోసం వస్తున్నారు. ఇప్పుడు 18వ తేదీ నుండి 18వ సం॥ ప్రారంభం అవుతుంది. 18వ అధ్యాయం ఏమిటి? అందరు తయారుగా ఉన్నారు కదా! సేవ సమాప్తి చేసేసారా? ఇప్పుడు బాబా సమానంగా అవ్యక్తరూపధారిగా అయిపోండి. అవ్యక్తరూపం యొక్క సేవ చేసారా? ఇప్పుడు అవ్యక్తబాబా వ్యక్తంలోకి రావల్సి ఉంటుంది. అవ్యక్తరూపధారి అయ్యి, నష్టోమోహ స్మృతిర్లబ్ధ అంటే స్మృతి స్వరూపంగా అవ్వాలి. ఇప్పుడు ఈ సేవ మిగిలిఉంది. పాదయాత్ర యొక్క సేవ అయితే చేసారు కానీ ఇప్పుడు ఆత్మిక యాత్ర యొక్క అనుభవం చేయించాలి. ఇప్పుడు ఈ యాత్ర యొక్క అవసరం ఉంది. అందువలనే ఇప్పుడు బాప్‌దాదా కూడా అవ్యక్త విధి ప్రమాణంగా పిల్లలని కలుసుకుంటారు. వృద్ధిననుసరించి విధిని కూడా పరివర్తన చేయాల్సే ఉంటుంది. పిల్లల రూపంలో అధికారం - మురళి. మురళి ద్వారా కలుసుకోవటం మరియు అవ్యక్త దృష్టి ద్వారా కలుసుకోవటం ఈ రెండు కలయికలు వరదానం యొక్క అనుభూతిని చేయిస్తాయి. అందువలన అవ్యక్త స్థితిలో స్థితులై ఇప్పుడు దృష్టి ద్వారా వరదానాల యొక్క అనుభవం చేసుకోండి. లేకపోతే వినే కోరికతో దృష్టి యొక్క గొప్పతానాన్ని తక్కువగా అనుభవం చేసుకుంటారు.

రెండు మహిమలు - ఒకటి - దృష్టి ద్వారా అద్భుతం మరియు రెండు - మురళి యొక్క అద్భుతం. అందువలన ఇప్పుడు దృష్టి ద్వారా వరదానం పొందే అధికారిగా అవ్వండి. ఎంత స్వయం అవ్యక్తస్థితిలో స్థితులౌతారో అంత అవ్యక్తదృష్టి యొక్క భాషని గ్రహించగలరు. ఈ దృష్టి యొక్క వరదానం సదాకాలిక పరివర్తన యొక్క వరదానం. నోటితో ద్వారా లభించే వరదానం అయితే అప్పుడప్పుడు జ్ఞాపకం ఉంటుంది మరియు అప్పుడప్పుడు మర్చిపోతారు కానీ, అవ్యక్త రూపంగా అయ్యి అవ్యక్త దృష్టి ద్వారా లభించిన వరదానం సదా స్మృతి స్వరూపంగా మరియు సమర్థస్వరూపంగా తయారుచేస్తుంది. ఇప్పుడు దృష్టి ద్వారా దృష్టి యొక్క భాష తెలుసుకోండి. స్థాపనలో ఏమి జరిగింది? దృష్టి యొక్క భాష ద్వారా మరియు దృష్టి యొక్క అద్భుతం ద్వారా స్థాపన కార్యం ప్రారంభమయ్యింది. అర్థమైందా! 18వ అధ్యాయం యొక్క సేవ ఏమిటి? అనేది మరోసారి చెప్తాను.

పిల్లలు బాబా ఇంటికి శృంగారం. మధువనం యొక్క శృంగారం మధువనానికి చేరుకున్నారు. భలే జరుపుకోండి. పాడండి, నాట్యం చేయండి. కానీ అవ్యక్త రూపంలో మరియు అతీతంగా, ప్రియంగా చేసుకోండి. ప్రపంచం వారు జరుపుకునే దానిలో అతీత స్థితి ఉండదు. మీరు ఆడుకోండి, తినండి, నవ్వుకోండి, నాట్యం చేయండి కానీ అతీతంగా మరియు ప్రియంగా ఉండండి. బాప్‌దాదా అన్ని సేవా కేంద్రాల యొక్క దేశ, విదేశాల పిల్లలను, తన యొక్క కంఠం యొక్క విజయీ మాలను, దీపమాలను చూసి సంతోషిస్తున్నారు మరియు ప్రతి ఒక్క విజయీ, వెలిగి ఉన్న దీపానికి సంగమయుగం మరియు క్రొత్త ప్రపంచం యొక్క అన్ని జన్మల యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. సదా సమీపంగా, సదా సంపన్నంగా మరియు సదా సంపూర్ణంగా ఇలా 3 విశేషతలతో నిండుగా ఉన్న పిల్లలకు త్రిమూర్తి సంబంధంతో సదాకాలిక శుభాకాంక్షలు, అభినందనలు, గ్రీటింగ్స్ సదా ఉన్నాయి మరియు సదా ఉంటాయి.

బాప్‌దాదా కూడా ధనవంతులైన పిల్లలకు "ధన్యులు ధన్యులు" అని శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాబా సదా మధురాతి మధురంగా తయారుచేసేవారు బాబా మధురమైన మాటలతో,


Created by Universal Document Converter

మధురమైన భావన ద్వారా అందరి మనస్సుని మరియు నోటిని మధురంగా చేసే సదా మధురభవ! అనే వరదానాన్ని ఇస్తున్నారు. బాప్‌దాదా సదా వెలుగుతున్న జ్యోతులను చూస్తున్నారు. దూరంగా ఉన్నప్పటికీ చాలా మంది పిల్లల వెలుగుతున్న జ్యోతులు సమూహం రూపంలో ఇప్పుడు కూడా బాబా ఎదురుగా ఉన్నాయి. పిల్లలందరి శుభాకాంక్షల సంకల్పాలు, మాటలు, పత్రాలు మరియు కార్డులు బాబా ఎదురుగా ఉన్నాయి. దేశ, విదేశాల పిల్లలందరికీ దీపావళి శుభాకాంక్షలకు బదులుగా 100 రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. పేరు చెప్పటం లేదు కానీ బాప్‌దాదా ఎదురుగా పేరు ఉంది. ప్రతి ఒక్కరి పేరుల మాల కూడా బాప్‌దాదా యొక్క కంఠహారంగా ఉంది. రకరకాలైన కార్డులన్నీ గోడలపై ఉన్నాయి కానీ మనస్సు యొక్క మాట మనోభిరాముడైన బాబా వరకు చేరుకుంది. దూరంగా ఉండి సమీపంగా ఉన్న పిల్లలకు మరియు సన్ముఖంగా వచ్చిన పిల్లలకు ఇద్దరకు స్నేహ సంపన్న మరియు సంపూర్ణతతో నిండిన ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంకల్పంలో, సంస్కారంలో, సంబంధంలో, మాటలో మరియు కర్మలో నవీనత తీసుకురండి! ......13-11-85

అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈ రోజు క్రొత్త ప్రపంచం యొక్క క్రొత్త రచన యొక్క రచయిత బాబా తన యొక్క క్రొత్త ప్రపంచం యొక్క అధికారి పిల్లలను అంటే క్రొత్త రచనను చూస్తున్నారు. క్రొత్త రచన సదా ప్రియంగా అనిపిస్తుంది.ప్రపంచం యొక్క లెక్కతో పాతయుగంలో క్రొత్త సంవత్సరం జరుపు కుంటున్నారు. కానీ మీరు క్రొత్త రచన యొక్క, క్రొత్త యుగం యొక్క, క్రొత్త జీవితం యొక్క అనుభవం చేసుకుంటున్నారు.అన్నీ క్రొత్తగా అయిపోయాయి. పాతది సమాప్తి అయిపోయి క్రొత్త జన్మ, క్రొత్త జీవితం ప్రారంభం అయ్యింది. జన్మ క్రొత్తదిగా అయితే జన్మతో జీవితం స్వతహాగానే మారిపోతుంది. జీవితం మారటం అంటే సంకల్పం, సంస్కారం, సంబంధం, అన్నీ మారిపోయాయి అంటే క్రొత్తగా అయిపోయాయి. ధర్మం క్రొత్తది, కర్మ క్రొత్తది. ప్రపంచం వారు కేవలం సంవత్సరాన్ని క్రొత్తది అంటారు కానీ మీకు అన్నీ క్రొత్తగా అయిపోయాయి. ఈ రోజు అమృతవేళ నుండి క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలు అయితే ఇచ్చారు కానీ కేవలం నోటితో చెప్పారా లేక మనస్సుతో చెప్పారా? నవీనత (క్రొత్తదనం) యొక్క సంకల్పం తీసకున్నారా? విశేషంగా ఈ 3 విషయాల నవీనత యొక్క సంకల్పం చేసారా? సంబంధం, సంస్కారం మరియు సంకల్పం. సంస్కారం మరియు సంకల్పం క్రొత్తగా అంటే శ్రేష్టంగా అయ్యాయి. మీది క్రొత్త జన్మ, క్రొత్త జీవితం అయినప్పటికి కూడా ఇప్పటివరకు పాత జన్మ లేదా జీవితం యొక్క సంస్కారం, సంకల్పం, సంబంధం లేదు కదా? ఒకవేళ ఈ మూడింటిలో ఏ విషయంలోనైనా అంశమాత్రంగా పాత స్థితి ఉన్నా ఈ అంశం క్రొత్త జీవితం యొక్క, క్రొత్త యుగం యొక్క, క్రొత్త సంబంధం యొక్క, కొత్త సంస్కారాల యొక్క సుఖం లేదా సర్వప్రాప్తుల నుండి వంచితం చేస్తుంది. కొంతమంది పిల్లలు బాప్‌దాదా ముందు మనస్సు యొక్క విషయాలు ఆత్మిక సంభాషణలో చెప్తూ ఉంటారు. బయటికి చెప్పరు. బయటికి ఎవరైనా ఎలా ఉన్నారు? అని అడిగితే అందరు చాలా మంచిగా ఉన్నాము అని


Created by Universal Document Converter

చెప్తారు. ఎందుకంటే బాహ్య ఆత్మలు లోపల విషయాలు తెలుసుకోలేరు అని తెలుసు. కానీ బాబాతో ఆత్మిక సంభాషణలో అవి దాగవు. మీ మనస్సు యొక్క విషయాలలో బాబాతో ఇది తప్పకుండా చెప్తారు- బ్రాహ్మణులుగా అయితే అయ్యాము, శూద్రత్వం నుంచి తొలగిపోయాము కానీ ఏదైతే బ్రాహ్మణ జీవితం యొక్క మహత్యం, విశేషత, సర్వశ్రేష్ఠప్రాప్తులు లేక అతీంద్రియ సుఖం, ఫరిస్తాస్థితి, డబల్ లైట్ జీవితం ఇలా విశేష అనుభవాలు ఎంత అవ్వాలో అంత అవ్వటం లేదు అని. ఏదైతే ఈ శ్రేష్ఠజీవితం యొక్క వర్ణన చేస్తున్నారో ఆ అనుభవం కొద్ది సమయమే ఉంటుంది. దీనికి కారణం ఏమిటి? బ్రాహ్మణులుగా అయినప్పటికీ బ్రాహ్మణ జీవితం యొక్క అనుభవం అవ్వటం లేదు ఎందుకు? రాజా పిల్లలు అయ్యుండి బికారీ సంస్కారం ఉంటే అటువంటి వారిని ఏమంటారు? రాజకుమారుడు అని అంటారా? అలాగే ఇది కూడా క్రొత్త జన్మ, క్రొత్త బ్రాహ్మణ జీవితం అయినప్పటికి కూడా పాత సంకల్పాలు, సంస్కారాలు ప్రత్యక్షం అవుతున్నాయి లేదా కర్మలోకి వస్తున్నాయి ఉంటే వారని బ్రహ్మాకుమారులు అని అంటారా? లేక సగం శూద్రకుమారులు, సగం బ్రహ్మాకుమారులు అని అంటారా? డ్రామాలో ఒక ఆట చూపిస్తారు కదా! సగం తెలుపు, సగం నలుపు. సంగమయుగం అంటే క్రొత్త యుగం, క్రొత్తయుగం అంటే అన్నీ క్రొత్తవే!

బాప్‌దాదా ఈరోజు క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలు అనే మాట అందరి ద్వారా వింటున్నారు. కార్డులు కూడా పంపిస్తున్నారు, పత్రాలు కూడా వ్రాస్తున్నారు కానీ చెప్పటం మరియు చేయడం రెండు ఒకే విధంగా ఉన్నాయా? శుభాకాంక్షలు అయితే ఇచ్చారు. చాలా మంచిగా చేసారు. బాప్‌దాదా కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాప్‌దాదా కూడా అందరి నోటి యొక్క మాటకు అవినాశి భవ అనే వరదానం ఇస్తున్నారు. మీరు నోటిలో గులాబ్‌జామ్ అంటారు కదా! బాప్‌దాదా అంటున్నారు - మీ నోటి యొక్క మాటలో అవినాశిభవ యొక్క వరదానం ఉండాలి అని. ఈరోజు కేవలం ఒక మాట స్మృతి ఉంచుకోవాలి - - "క్రొత్తది" - ఏ సంకల్పం చేసినా, మాట మాట్లాడినా, కర్మ చేసినా ఇది క్రొత్తదేనా అనిపరిశీలన చేసుకోండి మరియు ఇది జ్ఞాపకం ఉంచుకోండి. ఈ లెక్కలఖాతా పుస్తకం, రిజిష్టర్ ఈరోజు నుంచి ప్రారంభించండి. దీపావళి రోజు ఖాతా పుస్తకంలో ఏమి చేస్తారు? స్వస్తిక్ పెడతారు కదా! గణపుడిని పెడతారు మరియు నాలుగు యుగాలలో బిందువు తప్పకుండా పెడతారు. ఎందుకు పెడతారు? ఏదైనా కార్యం ప్రారంభించే సమయంలో స్వస్తిక్ పెడతారు లేదా గణేశాయనమ: అని తప్పకుండా అంటారు. ఇది దేనికి స్మృతిచిహ్నం? స్వస్తిక్‌ని కూడా గణేషుడు అని ఎందుకంటారు? స్వస్తిక్ అంటే - స్వస్థితిలో స్థితులైన దానికి మరియు పూర్తి రచన యొక్క జ్ఞాన స్వరూపానికి స్మృతిచిహ్నం.గణేషుడు అంటే జ్ఞానస్వరూపం.స్వస్తిక్ అనే ఒక చిత్రంలో పూర్తి జ్ఞానం నిండి ఉంది. జ్ఞానస్వరూప స్థితికి స్మృతిచిహ్నంగానే గణేషుడు లేదా స్వస్తిక్‌ని చూపిస్తారు. దీని అర్థం ఏమిటి? ఏ కార్యంలో అయినా సఫలతకి ఆధారం-నాలెడ్జ్‌ఫుల్ అంటే తెలివైనవారిగా, జ్ఞాన స్వరూపంగా అవ్వటం. జ్ఞాన స్వరూపంగా , తెలివైన వారిగా అయితే ప్రతీ కర్మ శ్రేష్టంగా మరియు సఫలంగా అవుతుంది కదా! ప్రపంచం వారైతె కేవలం కాగితంపై స్మృతిచిహ్నంగా పెడతారు కానీ బ్రాహ్మణాత్మలు స్వయం జ్ఞాన స్వరూపంగా అయ్యి సంకల్పం చేస్తే సంకల్పం మరియు సఫలత రెండు వెనువెంట అనుభవం చేసుకుంటారు కనుక ఈరోజు నుంచి ఈ ధృడ సంకల్పమనే రంగు ద్వారా మీ జీవితం యొక్క


Created by Universal Document Converter

ఖాతా పుస్తకంలో ప్రతీ సంస్కారం, ప్రతి సంకల్పం క్రొత్తగానే ఉండాలి. ఉంటుంది అని అనటం కాదు, ఉండాల్సిందే. స్వస్థితిలో స్థితులై శ్రీగణేష్ అంటే స్వయం శ్రీ గణేషునిగా అయ్యి ప్రారంభం చేయండి. ఇది అవుతూనే ఉంటుంది అని ఆలోచించకండి. సంకల్పాలు చాలా సార్లు చేస్తున్నారు కానీ ధృఢంగా ఉండాలి. ఏవిధంగా అయితే పునాదిలో గట్టి సిమెంట్ వేసి గట్టిగా చేస్తారు కదా! ఒకవేళ ఇసుకతో పునాది వేస్తే అది ఎంత సమయం ఉంటుంది? అలాగే సంకల్పం చేసే సమయంలో చేసి చూపిస్తాము, ఎంత చేయగలిగితే అంత చేస్తాము అని అంటున్నారు మరలా ఇతరులు కూడా ఇలాగే చేస్తున్నారు అనే ఈ ఇసుకని కూడా కలిపేస్తున్నారు అందువలన పునాది గట్టిగా ఉండటం లేదు. ఇతరులని చూడటం సహజం అవుతుంది. స్వయాన్ని చూసుకోవటంలో శ్రమ అనిపిస్తుంది. ఒకవేళ ఇతరులని చేసే అలవాటు ఉంటే బ్రహ్మాబాబాని చూడండి. బ్రహ్మాబాబా కూడా వేరేవారే కదా! అందువలన బాప్‌దాదా దీపావళి యొక్క లెక్కలఖాతా చూసారు. ఖాతాలో విశేష కారణం ఏమి చూసారంటే – బ్రాహ్మణులుగా అయినప్పటికి కూడా బ్రాహ్మణ జీవితం యొక్క అనుభూతి ఉండటం లేదు. ఎంత ఉండాలో అంత ఉండటం లేదు. దీనికి విశేష కారణం – పరదృష్టి, పరచింతన, పరసాంగత్యంలోకి వెళ్ళటం. పరిస్థితుల యొక్క వర్ణనలో మరియు మననంలో ఎక్కువ సమయం ఉంటున్నారు. అందువలన స్వదర్శన చక్రధారిగా అవ్వండి, స్వ స్థితి ద్వారా ఇతర విషయాలు సమాప్తి అయిపోతాయి. ఏవిధంగా అయితే ఈరోజు అందరు కలిసి క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలు ఇచ్చుకున్నారో అదేవిధంగా ప్రతి రోజు క్రొత్తరోజు, క్రొత్త జీవితం, క్రొత్త సంకల్పం, క్రొత్త సంస్కారం స్వతహాగానే అనుభవం చేసుకుంటారు మరియు మనస్సు ద్వారా ప్రతి సెకను బాబా పట్ల, బ్రాహ్మణ పరివారం పట్ల శుభాకాంక్షలు యొక్క శుభ ఉత్సాహ, ఉల్లాసాలు ఉత్పన్నం అవుతాయి. అందరి దృష్టిలో శుభాకాంక్షలు,అభినందనలు, గ్రీటింగ్స్ యొక్క అల వస్తుంది. ఈరోజు శుభాకాంక్షలు అనే మాటను అవినాశిగా చేసుకోండి. అర్ధమైందా! ప్రజలు లెక్కలఖాతా పెట్టుకుంటారు. బాబా కూడా లెక్కలఖాతా చూసారు. బాప్‌దాదాకి అంతా లభిస్తున్నప్పటికి సగమే ఎందుకు తీసుకుంటున్నారు? అని పిల్లలపై దయ వస్తుంది. బ్రహ్మాకుమారీ లేక కుమారులు అని మీది క్రొత్త పేరు మరి పనిలో కల్తీ ఎందుకు వస్తుంది? దాత యొక్క పిల్లలు, విధాత యొక్క పిల్లలు, వరదాత యొక్క పిల్లలు. క్రొత్త సంవత్సరంలో ఏమి స్మృతి ఉంచుకుంటారు? అన్నీ క్రొత్తగా చేయాలి అంటే బ్రాహ్మణ జీవితం యొక్క మర్యాదలన్నీ క్రొత్తవే. క్రొత్తవి అంటే ఏ కల్తీ చేయకూడదు. చాలామంది చతురంగా కూడా ఉంటున్నారు. బాబాని కూడా చదివిస్తున్నారు. కొంతమంది పిల్లలు బాబాయే క్రొత్తగా చేయమని చెప్పారు కదా కనుక మేము ఈ క్రొత్తదనం చేస్తున్నాము అని అంటారు కానీ బ్రాహ్మణ జీవితం యొక్క మర్యాదననుసరించి క్రొత్తదిగా ఉండాలి. బ్రాహ్మణ జన్మ తీసుకోగానే బాబా మర్యాద అనే రేఖను గీసారు, ఈ మర్యాదా రేఖయే బ్రాహ్మణ జీవితం. క్రొత్త సంవత్సరం ఎలా జరుపుకోవాలో అర్ధమైందా! 18వ అధ్యాయం ప్రారంభం అవుతుంది అని చెప్పాను కదా!

మీ గోల్డెన్ జూబ్లీ కంటే ముందు ఇది విశ్వవిద్యాలయం యొక్క గోల్డెన్ జూబ్లీ. 50 సంవత్సరాల వారికే గోల్డెన్ జూబ్లీ అని అనుకోకండి కానీ ఇది ఈశ్వరీయ కార్యం యొక్క గోల్డెన్ జూబ్లీ. స్థాపన కార్యంలో ఎవరు సహయోగి అయినా రెండు సంవత్సరాల వారైనా, 50 సంవత్సరాల వారైనా కానీ 2 సంవత్సరాల వారు కూడా స్వయాన్ని బ్రహ్మాకుమారీలు, కుమారులు అంటున్నారు


Created by Universal Document Converter

కదా లేక వేరే పేరు ఏదైనా ఉందా? కనుక ఇది బ్రహ్మ ద్వారా బ్రాహ్మణుల రచన యొక్క గోల్డెన్ జూబ్లీ. దీనిలో అందరు బ్రహ్మాకుమారీ, కుమారులే. గోల్డెన్ జూబ్లీలో మీలో గోల్డెన్ యుగం అంటే సత్వప్రధానమైన సంకల్పాలు, సంస్కారాలు ప్రత్యక్షం చేయాలి. ఈవిధమైన గోల్డెన్ జూబ్లీ జరుపుకోవాలి. ఇదైతే నిమిత్తమాత్రంగా విధానంగా జరుపుకుంటున్నారు. కానీ వాస్తవంగా గోల్డెన్ జూబ్లీ అంటే బంగారుయుగం తయారుచేసే గోల్డెన్ జూబ్లీ. కార్యం సఫలం అవ్వటం అంటే కార్యానికి నిమిత్తమైన ఆత్మలు సఫలస్వరూపంగా అయినట్లే. ఇప్పుడు కూడా సమయం ఉంది. ఈ 3 నెలలలో విశ్వమనే వేదికపై అతీతమైన గోల్డెన్ జూబ్లీ జరపండి. ప్రపంచం వారు గౌరవం ఇస్తారు మరియు మీరు ఇక్కడ సమాన స్థితిని ప్రత్యక్షం చేయాలి. గౌరవార్థం ఏది చేసినా అది నిమిత్తమాత్రం కానీ వాస్తవానికి ప్రపంచం ముందు చేసి చూపించాలి. మేమందరం ఒకటే! ఒకనికి సంబంధించిన వారము, ఏకీరసస్థితిలో ఉండేవారము ఇలా ఒకే సంలగ్నతలో నిమగ్నమై ఒకని పేరుని ప్రత్యక్షం చేసేవారము అనే ఈ అతీతమైన మరియు ప్రియమైన గోల్డెన్ స్థితి యొక్క జెండా ఎగరవేయండి. స్వర్ణిమ ప్రపంచం యొక్క దృశ్యాలు మీ నయనాల ద్వారా, మాట ద్వారా మరియు కర్మ ద్వారా స్పష్టంగా కనిపించాలి. ఈవిధమైన గోల్డెన్ జూబ్లీ జరుపుకోవాలి.

ఈవిధంగా సదా అవినాశి శుభాకాంక్షలకు పాత్రులైన శ్రేష్ఠ పిల్లలకు, స్వయం యొక్క ప్రతి సంకల్పం మరియు కర్మ ద్వారా క్రొత్త ప్రపంచం యొక్క సాక్షాత్కారం చేయించే పిల్లలకు, మీ స్వర్ణిమ స్థితి ద్వారా విశ్వాత్మలలో స్వర్ణిమ ప్రపంచం వచ్చేస్తుంది అనే శుభ ఆశా దీపం వెలిగించే వారికి, సదా వెలుగుతూ ఉండే సితారలకు, సఫలతా దీపాలకు, ధృఢ సంకల్పం ద్వారా క్రొత్త జీవితం యొక్క దర్శనం చేయించేవారికి, దర్శనీయమూర్తి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, అవినాశి శుభాకాంక్షలు, అవినాశి వరదానంతో పాటు నమస్తే.

## భగవంతుని యొక్క భాగ్యవంతులైన పిల్లల యొక్క లక్షణాలు.....18-11-85

భాగ్యవిధాత బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా పిల్లలందరి మస్తకంలో భాగ్యం యొక్క రేఖలు చూస్తున్నారు. ప్రతి ఒక్కరి పిల్లల మస్తకంలో భాగ్యం యొక్క రేఖలు ఉన్నాయి కానీ కొంతమంది పిల్లల రేఖలు స్పష్టంగా ఉన్నాయి మరియు కొంతమంది పిల్లలు యొక్క రేఖలు స్పష్టంగా లేవు. ఎప్పుడైతే భగవంతుని వారిగా అయ్యారో భగవంతుడు అంటే భాగ్యవిధాత! భగవంతుడు అంటే దాత, విధాత! అందువలన పిల్లలుగా అవ్వటం ద్వారా భాగ్యం యొక్క అధికారం అంటే వారసత్వం పిల్లలందరికి తప్పకుండా లభిస్తుంది. కానీ ఆ లభించిన వారసత్వాన్ని జీవితంలో ధారణ చేయటం, సేవలో ఉపయోగించి శ్రేష్టంగా చేసుకోవటం, స్పష్టంగా చేసుకోవటం దీనిలో నెంబర్‌వారీగా ఉన్నారు. ఎందుకంటే ఈ భాగ్యం ఎంతగా స్వయంపట్ల లేక సేవ పట్ల కార్యంలో ఉపయోగిస్తారో అంత పెరుగుతుంది అంటే రేఖ స్పష్టంగా ఉంటుంది. బాబా ఒక్కరే మరియు అందరికి ఒకే విధంగా ఇస్తున్నారు.


Created by Universal Document Converter

బాబా నెంబర్‌వారీగా భాగ్యం పంచడం లేదు కానీ, భాగ్యం తయారు చేసుకొనేవారు ఇంత ఉన్నతమైన భాగ్యం పొందడంలో శక్తినుసరించి తీసుకుంటున్నారు కనుక నెంబర్‌వారీగా అవుతున్నారు. అందువలన కొంతమంది రేఖ స్పష్టంగా ఉంది, కొంతమంది రేఖ స్పష్టంగా లేదు. రేఖ స్పష్టంగా ఉన్న పిల్లలు ప్రతి కర్మలో స్వయాన్ని భాగ్యవాన్ ఆత్మగా అనుభవం చేసుకుంటున్నారు. వెనువెంట వారి ముఖం ద్వారా మరియు నడవడిక ద్వారా భాగ్యం ఇతరులకి కూడా అనుభవం అవుతుంది. ఇతరులు కూడా ఈవిధమైన భాగ్యవంతమైన పిల్లలను చూసి ఈ ఆత్మలు చాలా భాగ్యవంతులు, వీరి భాగ్యం చాలా శ్రేష్టమైనది అని ఆలోచిస్తున్నారు మరియు అంటున్నారు. ప్రతి కర్మలో స్వయాన్ని భగవంతుని యొక్క భాగ్యవంతమైన పిల్లలుగా అనుభవం చేసుకుంటున్నారా?అని స్వయాన్ని అడగండి. భాగ్యమనేది మీ వారసత్వం. వారసత్వం ఎవ్వరికి లభించకుండా ఉండదు. భాగ్యాన్ని వారసత్వ రూపంలో అనుభవం చేసుకుంటున్నారా లేదా శ్రమ చేయాల్సివస్తుందా? వారసత్వం సహజంగా లభిస్తుంది. శ్రమ పడాల్సిన అవసరం ఉండదు. లౌకికంలో కూడా తండ్రి యొక్క ఖజానాపై, వారసత్వంపై పిల్లలకు స్వతహాగానే అధికారం ఉంటుంది. మరియు తండ్రి యొక్క వారసత్వం లబించింది అనే సంతోషం కూడా ఉంటుంది. ఈవిధంగా భాగ్యం యొక్క సంతోషం ఉంటుందా లేక ఎక్కుతూ, దిగుతూ ఉంటున్నారా? అవినాశి వారసత్వం లభిస్తుందంటే ఎంత సంతోషంగా ఉండాలి? ఒక జన్మ ఏమిటి, అనేక జన్మలు భాగ్యం మీ యొక్క జన్మసిద్ధ అధికారం. ఇలా నిశ్చయంతో వర్ణన చేస్తున్నారా? సదా భాగ్యం యొక్క మెరుపు ప్రత్యక్షరూపంలో ఇతరులకి కనిపించాలి. భాగ్యవంతులైన పిల్లల గుర్తు - భాగ్యవాన్ ఆత్మ సదా ఒడిలో పాలింపబడుతుంది. ఊయలలో ఊగుతుంది, మట్టిలో పాదం పెట్టదు, ఎప్పుడు పాదం మురికి అవ్వదు. ప్రపంచంలో భాగ్యవంతులైన పిల్లలు తివాచీలపై నడుస్తారు మరియు మీరు బుద్ధిరూపీ పాదం ద్వారా సదా చింతకి బదులు ఫరిస్తాల ప్రపంచంలో ఉంటారు. ఈ పాత మట్టి ప్రపంచంలో బుద్ధిరూపీ పాదం పెట్టరు అంటే బుద్ధిని మురికిగా చేసుకోరు. భాగ్యవంతులు మట్టిబొమ్మలతో ఆడుకోరు. సదా రత్నాలతో ఆడుకుంటారు. భాగ్యవంతులు సదా సంపన్నంగా ఉంటారు. అందువలన ఇచ్ఛా మాత్రం అవిద్యాస్థితిలో ఉంటారు. భాగ్యవాన్ ఆత్మ సదా మహాదాని పుణ్యాత్మగా అయ్యి ఇతరుల భాగ్యం కూడా తయారుచేస్తుంది. భాగ్యవాన్ ఆత్మ సదా కిరీటం, తిలకం మరియు సింహాసనాధికారిగా ఉంటుంది. భాగ్యవాన్ ఆత్మ ఎంత భాగ్య అధికారియో అంత త్యాగి ఆత్మగా ఉంటుంది. భాగ్యానికి గుర్తు-త్యాగం. త్యాగం భాగ్యాన్ని స్పష్టం చేస్తుంది. భాగ్యవాన్ ఆత్మ సదా భగవంతుని సమానంగా నిరాకారి, నిరహంకారి మరియు నిర్వికారి ఈ మూడు విశేషతలతో నిండుగా ఉంటుంది. ఈ అన్ని గుర్తులు మీలో అనుభవం చేసుకుంటున్నారా? భాగ్యవాన్ ఆత్మల లిస్ట్‌లో అయితే ఉన్నారు కదా! కానీ శక్తినుసరించి ఉన్నారా లేక సర్వశక్తివంతులుగా ఉన్నారా? మాస్టర్ కదా! బాబా మహిమలో ఎప్పుడు శక్తినుసరించి లేక నెంబర్‌వారీ అని ఉండదు బాబాని సర్వశక్తివంతుడు అని అంటారు. మరి మాస్టర్ సర్వశక్తివంతులైన మీరు శక్తినుసరించి ఎందుకు ఉంటున్నారు? సదా శక్తివంతులుగా ఉండాలి. శక్తినుసరించి అనే మాటకు బదులు సదా శక్తివంతులుగా అవ్వండి మరియు తయారుచేయండి.

ఏ జోన్ వారు వచ్చారు? అందరు వరదాన భూమికి చేరుకుని వరదానాలతో జోలెను నింపుకుంటున్నారు కదా! వరదాన భూమి యొక్క ఒక్కొక్క చరిత్రలో మరియు కర్మలో విశేష



Created by Universal Document Converter

వరదానం నిండి ఉంది. యజ్ఞభూమికి వచ్చి కూరగాయలు తరిగినా, బియ్యం శుభ్రం చేసినా దీనిలో కూడా యజ్ఞ సేవ యొక్క వరదానం నిండి ఉంటుంది. యాత్రలకు వెళ్ళినప్పుడు అక్కడ దేవాలయం శుభ్రం కూడా చాలా పుణ్యంగా భావిస్తారు. ఈ మహాతీర్థం లేదా వరదాన భూమి యొక్క ప్రతి కర్మలో ప్రతి అడుగులో వరదానమే వరదానం నిండి ఉంది. మరి ఎంతగా జోలె నిండింది? పూర్తిగా జోలె నింపుకొని వెళ్తారా లేక శక్తిననుసరించి నింపుకుంటారా? ఎవరు, ఎక్కడి నుండి వచ్చినా కలయిక జరుపుకోవడానికి వచ్చారు. మధువనంలో ఒక సంకల్పం లేక ఒక సెకను కూడా వ్యర్థంగా పోకూడదు. సమర్థంగా అయ్యే ఈ అభ్యాసం మీ స్థానంలో కూడా సహయోగం ఇస్తుంది.చదువు మరియు పరివారం. చదువు యొక్క లాభం కూడా తీసుకోవాలి మరియు పరివారం యొక్క విశేష అనుభవం కూడా చేసుకోవాలి.

బాప్‌దాదా అన్ని జోన్‌ల వారికి సదా వరదాని, మహాదాని అయ్యే శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రపంచం వారికి పండుగ అయిపోయింది. కానీ మీకు ఉత్సాహంతో నిండిన ఉత్సవం సదా ఉంటుంది.సదా మీకు పండుగే అందువలనే ప్రతి రోజు శుభాకాంక్షలే – శుభాకాంక్షలు! మహారాష్ట్ర వారు సదా మహాన్‌గా అయ్యి మహాన్‌గా చేసే వరదానాలతో జోలెను నింపుకునేవారు. కర్ణాటక వారు సదా తమ హర్షితముఖం ద్వారా స్వయం సదా హర్షితంగా ఉంటూ మరియు ఇతరులని సదా హర్షితంగా చేస్తూ జోలె నింపుకుంటూ ఉండాలి. ఉత్తరప్రదేశ్ వారు ఏమి చేస్తారు? సదా శీతల నదుల సమానంగా శీతలత యొక్క వరదానం ఇచ్చి శీతలదేవిగా అయ్యి శీతలదేవీలను తయారుచేయండి. శీతలత ద్వారా సదా సర్వాత్మలను అన్ని రకాల దు:ఖాలను దూరం చేయండి. ఈ విధంగా వరదానాలతో జోలెను నింపుకోండి.

సదా శ్రేష్ఠభాగ్యం యొక్క స్పష్ట రేఖధారులకు, సదా బాబా సమానంగా సర్వశక్తులతో సంపన్నంగా, సంపూర్ణ స్థితులై ఉండేవారికి, సదా ఈశ్వరీయ మెరుపు మరియు భాగ్యం యొక్క నిశ్చయంలో ఉండేవారికి, ప్రతీ కర్మ ద్వారా భాగ్యవంతులుగా అయ్యి భాగ్యం యొక్క వారసత్వం ఇప్పించే మాస్టర్ భగవంతులకు, శ్రేష్ఠ భాగ్యవంతులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణుల యొక్క సంగమయుగీ అతీతమైన, ప్రియమైన శ్రేష్ఠ ప్రపంచం.....20-11-85

సదా అతీతమైన మరియు ప్రియమైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బ్రాహ్మణుల రచయిత బాబా తన యొక్క చిన్న అలౌకిక సుందరమైన ప్రపంచాన్ని చూస్తున్నారు. ఈ బ్రాహ్మణుల ప్రపంచం సత్యయుగీ ప్రపంచం కంటే చాలా అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ఈ అలౌకిక ప్రపంచం యొక్క బ్రాహ్మణాత్మలు ఎంత శ్రేష్ఠమైవారు మరియు విశేషమైనవారు? దేవతారూపం కంటే కూడా ఈ బ్రాహ్మణ స్వరూపం విశేషమైనది. ఈ ప్రపంచం యొక్క మహిమ–అతీత స్థితి. ఈ ప్రపంచం యొక్క ప్రతి ఆత్మ విశేషమైనది. ప్రతి ఆత్మ స్వరాజ్యాధికారి రాజులు. ప్రతి ఆత్మ స్మృతి తిలకధారులు, అవినాశి తిలకధారులు, స్వరాజ్య


Created by Universal Document Converter

తిలకధారులు, పరమాత్మ హృదయ సింహాసనాధికారులు. కనుక అందరు ఈ సుందర ప్రపంచం యొక్క కిరీటధారులు,సింహాసనాధికారులు మరియు తిలధారులు. ఈవిధమైన ప్రపంచం కల్పమంతటిలో చూసారా? విన్నారా? ఈ ప్రపంచంలో ప్రతి బ్రాహ్మణాత్మ ఒకే బాబా, ఒకే పరివారం, ఒకే భాష, ఒకే జ్ఞానం, జీవితం యొక్క శ్రేష్ట లక్ష్యం ఒక్కటే, ఒకే వృత్తి, ఒకేదృష్టి, ఒకే ధర్మం మరియు ఒకే ఈశ్వరీయ కర్మ. ఈ ప్రపంచం ఎంత చిన్నదో అంత ప్రియమైనది. బ్రాహ్మణాత్మలందరు మా యొక్క చిన్న ప్రపంచం చాలా అతీతమైనది మరియు ప్రియమైనది అని పాట పాడుతున్నారు కదా! ఈ పాట పాడుతున్నారా? ఈ సంగమయుగీ ప్రపంచం చూసి సంతోషిస్తున్నారా? ఎంత అతీతమైన ప్రపంచం. ఈ ప్రపంచం యొక్క దినచర్యయే అతీతమైనది. మీ రాజ్యం, మీ నియమాలు, మీ విధి, విధానం అన్నీ అతీతమైనవి కానీ విధానం కూడా అతీతమైనది మరియు ప్రీతి కూడా ప్రియమైనది. మీరు ఇటువంటి ప్రపంచంలో ఉండే బ్రాహ్మణాత్మలు కదా! ఈ ప్రపంచంలో ఉంటున్నారు కదా? ఎప్పుడు ఈ ప్రపంచాన్ని వదిలి పాత ప్రపంచంలోకి వెళ్ళిపోవటంలేదు కదా? అందువలనే పాత ప్రపంచం వారికి ఈ బ్రాహ్మణులు ఏమిటి? అనేది అర్థం కావటంలేదు.బ్రహ్మాకుమారీ నడవడికయే వేరు అని అంటారు కదా! వారి జ్ఞానం వారిదే. ప్రపంచమే అతీతమైనది అయినప్పుడు అన్నీ క్రొత్తగా, అతీతంగా ఉంటాయి కదా! క్రొత్త ప్రపంచం యొక్క క్రొత్త సంకల్పం, క్రొత్త భాష, క్రొత్త కర్మ ఇలా అతీతంగా అయ్యానా? అని స్వయాన్ని చూసుకోండి. ఏవిధమైన పాతస్థితి ఉండిపోలేదు కదా! కొద్దిగా అయినా పాత సంస్కారం ఉంటే అది పాత ప్రపంచం వైపు ఆకర్షితం చేస్తుంది మరియు ఉన్నతమైన ప్రపంచం నుండి నీచ ప్రపంచంలోకి వెళ్ళిపోతారు. ఉన్నతం అంటే శ్రేష్టంగా ఉన్న కారణంగా స్వర్గాన్ని ఉన్నతంగా చూపిస్తారు మరియు నరకాన్ని క్రింద చూపిస్తారు. సంగమయుగీ స్వర్గం సత్యయుగీ స్వర్గం కంటే కూడా ఉన్నతమైనది. ఎందుకంటే ఇప్పుడు రెండు ప్రపంచాల యొక్క జ్ఞాన స్వరూపంగా అయ్యారు. ఇక్కడ ఇప్పుడు చూస్తూ, తెలుసుకుంటూ అతీతంగా, ప్రియంగా ఉంటున్నారు. అందువలనే మధువానాన్ని స్వర్గంగా అనుభవం చేసుకుంటున్నారు. అంటారు కదా స్వర్గాన్ని చూడాలంటే ఇప్పుడే చూడండి అని. అక్కడ స్వర్గం యొక్క వర్ణన చేయలేరు కానీ ఇప్పుడు నోటి ద్వారా నిశ్చయంతో మేము స్వర్గం చూసాము అని చెప్తున్నారు. ప్రతిజ్ఞ చేస్తున్నారు. స్వర్గం చూడాలంటే ఇక్కడికి వచ్చి చూడండి అని ప్రతిజ్ఞ కూడా చేస్తున్నారు.ఇలా వర్ణన చేస్తున్నారు కదా! మొదట్లో స్వర్గం యొక్క ఫరిస్తాలు చాలా సుందరంగా ఉంటాయి అని విన్నారు మరియు ఆలోచించారు కానీ ఎవరు చూడలేదు. స్వర్గంలో అవి ఉంటాయి, ఇవి ఉంటాయి అని చాలా విన్నారు కానీ ఇప్పుడు స్వయం స్వర్గం యొక్క ప్రపంచంలోకి చేరుకున్నారు. స్వయమే స్వర్గ ఫరిస్తాలుగా అయిపోయారు. నల్లగా ఉండేవారు సుందరంగా అయిపోయారు కదా! రెక్కలు లభించాయి కదా! జ్ఞానం మరియు యోగమనే అతీతమైన రెక్కలు లభించాయి వీటి ద్వారా మూడు లోకాలు చక్రం తిరుగుతున్నారు. వైజ్ఞానికుల దగ్గర కూడా ఇటువంటి వేగవంతమైన సాధనాలు లేవు. అందరికి రెక్కలు లభించాయా? ఎవరు మిగలలేదు కదా! అప్రాప్తి వస్తువు అనేది ఏదీ లేదు అనే మహిమ బ్రాహ్మణ ప్రపంచానికే ఉంది అందువలనే ఒక బాబా లభిస్తే అన్నీ లభించినట్లే అనే మహిమ ఉంది. ఒక ప్రపంచానికే కాదు, మూడు లోకాలకి యజమాని అవుతున్నారు. ఈ ప్రపంచం యొక్క మహిమ - సదా అన్ని రకాలైన ఊయలలో ఊగుతూ ఉండటం. ఊయలలో ఊగటం


Created by Universal Document Converter

అనేది భాగ్యానికి గుర్తు. ఈ ప్రపంచం యొక్క విశేషత ఏమిటి? అప్పుడప్పుడు అతీంద్రియ సుఖం యొక్క ఊయలలో ఊగుతున్నారు, అప్పుడప్పుడు జ్ఞానం యొక్క ఊయలలో, అప్పుడప్పుడు ఆనందం యొక్క ఊయలలో, అప్పుడప్పుడు పరమాత్మ ప్రేమ యొక్క ఊయలలో, పరమాత్మ ఒడి అనే ఊయలలో ఊగుతున్నారు. పరమాత్మ ఒడి అంటే - స్మృతి యొక్క లవలీన స్థితిలో ఊగటం, ఎలా అయితే ఒడిలో ఇమిడిపోతున్నారో అదేవిధంగా పరమాత్మ స్మృతిలో ఇమిడి పోతున్నారు మరియు లవలీనం అయిపోతున్నారు. ఈ అలౌకిక ఒడి సెకనులో అనేక జన్మల యొక్క దు:ఖాన్ని మరియు జబ్బుని మరిపింప చేస్తుంది. ఇలా అన్ని ఊయలలలో ఊగుతున్నారా!

ఎప్పుడైనా ఈవిధమైన ప్రపంచానికి అధికారి అవుతాము అని కలలో అయినా ఆలోచించు కున్నారా? బాప్‌దాదా ఈరోజు తన ప్రియమైన ప్రపంచాన్ని చూస్తున్నారు. ఈ ప్రపంచం ఇష్టమేనా? ప్రియంగా అనిపిస్తుందా? అప్పుడప్పుడు ఒక పాదం ఈ ప్రపంచంలో ఒక పాదం ఆ ప్రపంచంలో పెట్టడం లేదు కదా? 63 జన్మలు ఆ ప్రపంచాన్ని చూసారు, అనుభవం చేసుకున్నారు. దాని ద్వారా మీకు ఏమి లభించింది? ఏమైనా లభించిందా లేక పోగొట్టుకున్నారా? తనువుని కూడా పోగొట్టుకున్నారు, మనస్సు యొక్క సుఖ,శాంతులను పోగొట్టుకున్నారు మరియు ధనం కూడా పోగొట్టుకున్నారు. సంబంధాలను కూడా పోగొట్టుకున్నారు. బాబా ఇచ్చిన సుందరమైన తనువుని ఏమి చేసుకున్నారు? ధనాన్ని కూడా ప్రోగుచేసుకుంటున్నారు అది కూడా నల్లధనం, స్వచ్ఛమైనధనం ఏమైంది? ఒకవేళ ఇప్పుడు ధనం ఉన్నా అది దేనికి పనికిరానిదిగా ఉంది. పేరుకి కోటీశ్వరులు కానీ అవి కనిపిస్తున్నాయా? అన్నీ పోగొట్టుకున్నా కానీ బుద్ధి దానివైపే వెళ్తుంది అంటే మిమ్మల్ని ఏమంటారు? తెలివైనవారు అని అంటారా? అందువలన మీ ఈ శ్రేష్ఠ ప్రపంచాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. ఈ ప్రపంచం యొక్క మరియు ఈ జీవితం యొక్క విశేషతలను సదా స్మృతిలో ఉంచుకొని సమర్థంగా అవ్వండి. స్మృతి స్వరూపంగా అయితే స్వతహాగానే నష్టోమోహాలుగా అయిపోతారు. పాత ప్రపంచం యొక్క ఏ వస్తువును బుద్ధితో స్వీకరించకండి. స్వీకరించారు అంటే మోసపోయినట్లే. మోసపోవటం అంటే దు:ఖం పొందటం. కనుక ఎక్కడ ఉండాలి? శ్రేష్ఠ ప్రపంచంలోనా లేక పాత ప్రపంచంలోనా? ఈ ప్రపంచం ఏమిటి? ఆ ప్రపంచం ఏమిటి? అనే తేడాను సదా ప్రత్యక్షంగా ఉంచుకోండి.

ఈవిధంగా చిన్న మరియు ప్రియమైన ప్రపంచంలో ఉండే విశేష బ్రాహ్మణాత్మలకు, సదా హృదయసింహాసనాధికారి ఆత్మలకు, సదా ఊయలలలో ఊగే ఆత్మలకు, సదా అతీతమైన మరియు పరమాత్మకు ప్రియమైన ఆత్మలకు పరమాత్మ స్మృతి, పరమాత్మ ప్రేమ మరియు నమస్తే.


Created by Universal Document Converter

# నిశ్చయబుద్ధి విజయీ రత్నాలు యొక్క గుర్తులు .....25-11-85

సర్వులకి తోడు, దయాసాగరుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క నిశ్చయబుద్ధి విజయీరత్నాల మాలను చూస్తున్నారు. పిల్లలందరు స్వయాన్ని నేను నిశ్చయంలో పక్కా అని భావిస్తున్నారా?స్వయాన్ని నిశ్చయబుద్ధిగా భావించని వారు ఎవరైనా ఉన్నారా? ఈవిధంగా కొంతమంది అతీతంగా ఉంటారు. తమని తాము నిశ్చయబుద్ధి అనుకోవటం లేదు. ఎవరినైనా నిశ్చయం ఉందా? అని అడిగితే నిశ్చయం లేకపోతే బ్రహ్మాకుమారీ, కుమారులుగా ఎలా అవుతాము అంటారు కదా! నిశ్చయం ఉందా అనే ప్రశ్నకు అందరు ఉంది అని చెప్తున్నారు. అందరు నిశ్చయబుద్ధి అయ్యి కూర్చున్నాము అంటారు కదా! ఇంకా నిశ్చయం పెట్టుకుంటాము అనేవారు చేతులు ఎత్తండి! అందరు నిశ్చయబుద్ధి ఆత్మలే. మరి అందరికి పక్కా నిశ్చయం ఉండే మరలా విజయీమాలలో నెంబర్ ఎందుకు వస్తుంది?నిశ్చయంలో అందరు ఒకే జవాబు చెప్తున్నారు కదా!అష్టరత్నాలు ఎక్కడ, 100 మంది రత్నాలు ఎక్కడ, 16,000 మంది రత్నాలు ఎక్కడ! దీనికి కారణం ఏమిటి? అష్టదేవతల పూజ యొక్క మహిమకి, 16,000 మాల యొక్క పూజ మరియు మహిమలో ఎంత తేడా ఉంది? బాబా ఒక్కరే మరియు అందరికి ఒకనిపైనే నిశ్చయం ఉంది అయినప్పటికి తేడా ఎందుకు? నిశ్చయబుద్ధిలో శాతం ఉంటుందా? నిశ్చయంలో శాతం ఉంటే దానిని నిశ్చయం అంటారా? అష్టరత్నాలను కూడా నిశ్చయబుద్ధి అని అంటారు 16,000 మందిని కూడా నిశ్చయబుద్ధి అని అంటారు కదా!

నిశ్చయబుద్ధికి గుర్తు - విజయీ. అందువలనే నిశ్చయబుద్ధి విజయంతి అనే మహిమ ఉంది. కనుక నిశ్చయం అంటే విజయమే. అప్పుడప్పుడు విజయం, అప్పుడప్పుడు విజయం లభించకపోవటమనేది ఉండదు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా కానీ నిశ్చయబుద్ధి పిల్లలు పరిస్థితులలో కూడా తమ స్వస్థితి యొక్క శక్తి ద్వారా విజయాన్ని అనుభవం చేసుకుంటారు. ఎవరైతే విజయీరత్నాలు అంటే విజయీ మాల యొక్క మణులుగా అయ్యారో, కంఠహారంగా అయ్యారో వారు ఎప్పుడు మాయతో ఓడిపోరు. ప్రపంచం వారు లేదా బ్రాహ్మణ పరివారం యొక్క సంబంధ సంపర్కంలో ఇతరులు వీరు ఓడిపోయారు అని అంటారు కానీ అది ఓటమి కాదు. విజయం. ఎందుకంటే అక్కడక్కడ చూసేవారు లేక చేసేవారు కూడా అపార్థం చేసుకుంటారు. నమ్రచిత్త్, నిర్మాణం లేక “అలాగే” అనే పాఠం చదువుకునే ఆత్మలను అపార్థం చేసుకుని ఓడిపోయారు అని భావిస్తారు. ఇతరులకి అది ఓటమిలా కనిపిస్తుంది కానీ వాస్తవానికి అది విజయం. ఆ సమయంలో ఇతరులకి చెప్పటం లేక వాయు మండలంలో స్వయం నిశ్చయబుద్ధికి బదులు సంశయ రూపంగా అవ్వకండి! ఓటమియో లేదా గెలుపో తెలియదు అని అనకూడదు. ఈ సంశయాన్ని పెట్టుకోకుండా మీ నిశ్చయంలో గట్టిగా ఉండండి. ఈరోజు ఎవరైతే ఓటమి అన్నారో రేపు వారే ఓహో-ఓహో అనే పుష్పాలు వేస్తారు.

విజయీ ఆత్మకు మనస్సులో స్వయం యొక్క కర్మ పట్ల ఎప్పుడు చింత ఉండదు. సరిగ్గా చేస్తున్నానా? లేక తప్పుగా చేస్తున్నానా? అని. ఇతరాత్మలు చెప్పటం వేరే విషయం. ఇతరాత్మలు కొంతమంది సత్యం చెప్తారు, కొంతమంది అసత్యం చెప్తారు. కానీ నేను విజయీని అని మనం

Created by Universal Document Converter

మనస్సుతో నిశ్చయబుద్ధిగా ఉండాలి. బాబాపై నిశ్చయంతో పాటు స్వయంపై కూడా నిశ్చయం ఉండాలి. నిశ్చయబుద్ధి అంటే విజయీ మనస్సు అంటే సంకల్పశక్తి సదా స్వచ్ఛంగా ఉన్న కారణంగా అవునా లేక కాదు అనే నిర్ణయం స్వయంపట్ల, ఇతరులపట్ల సహజంగా, స్పష్టంగా, సత్యంగా ఉంటుంది. అందువలన తెలియదు అనే చింత ఉండదు.నిశ్చయబుద్ధి విజయిరత్నాల గుర్తు - నిర్ణయం సత్యంగా ఉన్న కారణంగా మనస్సు కొంచెం కూడా అయోమయం అవ్వదు. సదా ఆనందం ఉంటుంది. సంతోషం యొక్క అల ఉంటుంది. అగ్ని సమానమైన పరిస్థితులు వచ్చినా కానీ వారికి ఆ అగ్ని పరీక్ష కూడా విజయం యొక్క సంతోషాన్ని అనుభవం చేయిస్తుంది. ఎందుకంటే పరీక్షల్లో విజయీ అవుతారు కదా! లౌకికంలో ఏ విషయంలోనైనా విజయం పొందితే సంతోషంగా నవ్వుతూ, నాట్యం చేస్తూ చప్పట్లు కొడతారు. ఇదే సంతోషానికి గుర్తు. నిశ్చయబుద్ధి ఆత్మలు ఎప్పుడు కూడా ఏ కార్యంలో స్వయాన్ని ఒంటరిగా అనుభవం చేసుకోరు. అందరు ఒకవైపు ఉన్నా, నేను ఒంటరిగా మరోవైపు ఉన్నా, ఒకవైపు చాలా మంది ఆత్మలు మరియు విజయీరత్నం ఒకరే ఒకవైపు ఉన్నా,వారు స్వయాన్ని ఒంటరిగా అనుభవం చేసుకోరు, బాబా నా తోడు ఉన్నారు అని భావిస్తారు.బాబా ముందు వంద మంది ఏమీ ఎక్కువ కాదు. ఎక్కడ బాబా ఉంటారో అక్కడ మొత్తం ప్రపంచం బాబాలో ఉంది. బీజం ఉంటే వృక్షం దానిలోనే ఉంటుంది, విజయీ నిశ్చయబుద్ధి ఆత్మ స్వయాన్ని బాబా తోడు వెంట ఉన్నట్లు అనుభవం చేసుకుంటుంది. తోడు ఇచ్చే దాత నా వెంట ఉన్నారు అని స్వతహాగా అనుభవం చేసుకుంటుంది. అంతే కానీ సమస్య వచ్చినప్పుడు బాబా నీవు నా తోడు కదా, నీవే సహాయకారివి కదా, ఇప్పుడు నీవే తోడు అని కష్టం వచ్చినప్పుడే సహాయం తీసుకునేలా ఉండదు. నీవే కదా అని అంటున్నారంటే దీని అర్థం ఏమిటి? ఇది నిశ్చయం అయ్యిందా? బాబా నీవే తోడు అని బాబాకి కూడా స్మృతి ఇప్పిస్తున్నారు. నిశ్చయబుద్ధి ఆత్మలు ఎప్పుడు ఈ సంకల్పం చేయరు. వారి మనస్సులో కొంచెం కూడా ఎవరు తోడు లేనట్లు, ఒంటరిగా ఉన్నట్లు, సంకల్పంలో కూడా అనుభవం చేసుకోరు. నిశ్చయబుద్ధి విజయీగా ఉన్న కారణంగా సదా సంతోషంతో నాట్యం చేస్తూ ఉంటారు. అప్పుడప్పుడు ఉదాసీనంగా లేక అల్పకాలిక హద్దు యొక్క వైరాగ్యంతో ఉండటం ఇలా ఈ అలలోకి రారు. కొన్ని సార్లు మాయ తీవ్రంగా యుద్ధం చేసినప్పుడు అల్పకాలిక వైరాగ్యం వస్తుంది, కానీ అది హద్దు యొక్క అల్పకాలిక వైరాగ్యం, సదా బేహద్ వైరాగ్యం ఉండదు. బలహీనతతో వైరాగ్యవృత్తి వస్తుంది. ఆ సమయంలో దీనితో విడిపించేయండి అని అంటారు. సేవ కూడా వదిలేస్తాము, ఇది కూడా వదిలేస్తాము అంటారు. ఇలా వైరాగ్యవృత్తి వస్తుంది, కానీ అది బేహద్‌గా ఉండదు. విజయీ రత్నాలు సదా ఓటమిలో కూడా విజయం, విజయంలో కూడా విజయం అనుభవం చేసుకుంటారు. హద్దు యొక్క వైరాగ్యంతో వేరు అయిపోవాలి అని అనుకుంటారు. పేరుకి వైరాగ్యం అని అంటారు కానీ వేరు అయిపోతారు. విజయీరత్నాలు ఏ కార్యం నుండి,సమస్య నుండి, వ్యక్తి నుండి వేరు అవ్వరు. కానీ ప్రతి కర్మ చేస్తూ, ఎదుర్కుంటూ సహయోగిగా అవుతూ బేహద్ వైరాగ్యవృత్తిలో ఉంటారు. సదాకాలికంగా ఉంటారు. నిశ్చయబుద్ధి విజయీ ఆత్మలు ఎప్పుడు తమ విజయాన్ని వర్ణన చేయరు. ఇతరులను నిందించరు. నేను సత్యం అని వర్ణన చేయటం, నిందించటం ఇది ఖాళీ స్థితికి గుర్తు. ఖాళీ వస్తువు ఎక్కువ ఊగుతుంది కదా! ఎంత నిండుగా ఉంటుందో అంత ఊగదు. విజయీ ఆత్మలు సదా ఇతరులకి కూడా ధైర్యాన్ని పెంచుతారు.


Created by Universal Document Converter

నీచంగా చూసే ప్రయత్నం చేయరు. ఎందుకంటే విజయీరత్నాలు బాబా సమానంగా మాస్టర్ సహయోగానిచ్చే దాతలు. క్రింద పడిపోయిన వారిని పైకి తీసుకువస్తారు. నిశ్చయబుద్ధి ఆత్మలు వ్యర్థం నుంచి సదా దూరంగా ఉంటారు. వ్యర్థ సంకల్పాలు, మాట, కర్మలో వ్యర్థాన్ని తొలగించుకోవటం అంటే విజయీగా అవ్వటం. వ్యర్థం కారణంగానే అప్పుడప్పుడు ఓటమి, అప్పుడప్పుడు విజయం వస్తుంది. వ్యర్థం సమాప్తి అయిపోతే ఓటమి సమాప్తి అయిపోతుంది. వ్యర్థం సమాప్తి అవ్వటమే విజయీ రత్నాలకు గుర్తు. నిశ్చయబుద్ధి విజయీరత్నం యొక్క గుర్తులు అనుభవం అవుతున్నాయా? అని పరిశీలించుకోండి. నిశ్చయబుద్ధిగా ఉన్నాము అని సత్యం చెప్తున్నారు. కానీ నిశ్చయబుద్ధి అవ్వటం అంటే ఒకటి తెలుసుకోవటం ద్వారా అవ్వటం, తర్వాత అంగీకరించటం వరకు అవ్వటం మరియు నడుచుకునేంత వరకు అవ్వటం. అందరు భగవంతుడు లభించారు, భగవంతుని వారిగా అయ్యాము అని అంగీకరిస్తున్నారు తెలుసుకోవటంలో మరియు అంగీకరించటంలో ఒకే విధంగా ఉన్నారు కానీ నడవడికలో నెంబర్ వచ్చేస్తుంది. తెలుసు కుంటున్నారు. అంగీకరిస్తున్నారు. దీనిలో మంచిగా ఉన్నారు కానీ, మూడవ స్థితి ఏమిటంటే అంగీకరించి, తెలుసుకుని అలా నడవాలి. ప్రతి అడుగులో నిశ్చయం యొక్క మరియు విజయం యొక్క గుర్తులు ప్రత్యక్షంగా కనిపించాలి. దీనిలో తేడా వస్తుంది. అందువలనే నెంబర్ తయారయ్యింది. నెంబర్ ఎందుకు తయారయ్యిందో అర్థమైందా!

దీనినే నష్టోమోహ స్థితి అంటారు. నష్టోమోహస్థితి యొక్క వివరణ చాలా గుహ్యమైనది. అది మరోసారి చెప్తాను. నిశ్చయబుద్ధి నష్టోమోహ స్థితికి మెట్టు. ఈరోజు రెండవ గ్రూప్ వారు వచ్చారు. ఇంటికి పిల్లలే యజమానులు కనుక యజమానులు తమ ఇంటికి వచ్చారు. మీ ఇంటికి వచ్చారా లేక మీ ఇంటి నుండి వచ్చారా? ఆ ఇంటిని మీ ఇల్లుగా భావిస్తే మమత్వం వస్తుంది. కానీ అది మీకు కృత్రిమ సేవాస్థానం. అందరి ఇల్లు మధువనం కదా! ఆత్మ సంబంధంతో అందరి ఇల్లు పరంధామం. బ్రాహ్మణుల సంబంధంతో మన అందరి ఇల్లు మధువనం. మధువనం ముఖ్య కేంద్రం అయితే మీరు ఉండే స్థానం ఏమయ్యింది? ఆఫీస్ అయ్యింది కదా!కనుకనే ముఖ్య కేంద్రం అని అంటున్నారు కనుక మీరు ఇంటి నుండి రాలేదు, మీ ఇంటికి వచ్చారు. ఆఫీస్ నుండి అయితే అప్పుడప్పుడు మారుస్తూ ఉంటారు కానీ ఇంటి నుంచి అయితే ఎవరు పంపలేరు. ఆఫీస్ నుండి అయితే మారుస్తూ ఉంటారు.నా ఇల్లు అనుకుంటే "నాది" అనే భావన ఉంటుంది. సేవాకేంద్రాన్ని కూడా ఇల్లుగా చేసుకుంటున్నారు. కనుకనే "నాది" అనేది వస్తుంది. సేవాకేంద్రం అనుకుంటే "నాది" అనేది ఉండదు. సేవాకేంద్రాన్ని ఇల్లుగా చేసుకుంటున్నారు కనుక అది విశ్రాంతి స్థానంగా అవుతుంది కనుకనే నాది అనేది వస్తుంది. కనుక మీ ఇంటి నుండి వచ్చారు. మా ఇల్లు దాత యొక్క ద్వారం అని అంటారు కదా! ఈ మహిమ ఏ స్థానానికి? వాస్తవానికి దాత యొక్క ద్వారం మీ ఇల్లు అయిన మధువనమే కదా!మీ ఇంటికి అంటే దాత యొక్క ఇంటికి వచ్చారు. ఇల్లు లేదా ద్వారం ఏదైనా ఒకటే. మీ ఇంటికి అంటే దాత ఇంటికి వచ్చారు. మీ ఇంటికి రాగానే విశ్రాంతి లభిస్తుంది కదా! తనువుకి, మనస్సుకి కూడా విశ్రాంతి లభిస్తుంది. ధనానికి కూడా విశ్రాంతి లభిస్తుంది అంటే సంపాదించడానికి వెళ్ళవలసిన అవసరం ఉండదు కదా! భోజనం తయారుచేసుకుని తినాల్సిన పని కూడా లేదు కనుక దీని నుండి కూడా విశ్రాంతి లభిస్తుంది. పళ్ళెంలో తయారైపోయిన భోజనం లభిస్తుంది. ఇక్కడ మీరు విగ్రహంగా అయిపోతున్నారు.


Created by Universal Document Converter

మందిరాలలో విగ్రహాల దగ్గర గంట కొడతారు కదా! ఆ దేవతలని నిద్రపుచ్చడానికి, లేపటానికి గంట మ్రోగిస్తారు. భోగ్ (నైవేద్యం) పెట్టేటప్పుడు కూడా గంట కొడతారు. మీరు కూడా గంట కొడతారు కదా! ఈరోజుల్లో పాట పెట్టటం ఫ్యాషన్ అయిపోయింది. పాటతో నిద్రపోతున్నారు, మరలా పాటతో లేస్తున్నారు అంటే విగ్రహంగా అయిపోయారు కదా! ఇక్కడి విషయాలే భక్తి మార్గంలో కాపీ చేసేసారు. ఇక్కడ కూడా 3-4 సార్లు భోగ్ (నైవేద్యం)పెడుతున్నారు. చైతన్య విగ్రహాలకు కూడా 4 గంటల నుండి భోగ్ చేయటం ప్రారంభిస్తున్నారు,అమృతవేళ నుండి భోగ్ చేయటం ప్రారంభిస్తున్నారు. చైనత్యరూపంలో భగవంతుడు పిల్లలకు సేవ చేస్తున్నారు. భగవంతుడు సేవ అందరూ చేస్తున్నారు, కానీ భగవంతుడు ఇక్కడ సేవ చేస్తున్నారు ఎవరికి? చైతన్య దేవతలైన మీకు సేవ చేస్తున్నారు. ఈ నిశ్చయం సదా సంతోషంలో ఊగేలా చేస్తుంది.అర్ధమైందా! ఈ జోన్‌లో అందరు ప్రియమైనవారు. ఎప్పుడు ఏ జోన్ వారు వచ్చినా అందరు ప్రియమైనవారే. ప్రియమైనవారే కానీ కేవలం బాబాకి ప్రియమైనవారిగా అవ్వండి. మాయకి ప్రియమైనవారిగా కాదు. మాయకి ప్రియమైనవారిగా అయితే చాలామందికి ప్రియంగా అవ్వాల్సి ఉంటుంది. అందరు భగవంతుడి దగ్గరకి భాగ్యవంతులుగా వచ్చారు.

సదా ప్రతి సంకల్పంలో నిశ్చయబుద్ధి విజయిరత్నాలకు, సదా భగవంతుడు మరియు భాగ్యం యొక్క స్మృతిస్వరూప ఆత్మలకు, సదా ఓటమిలో మరియు గెలుపులో విజయం అనుభవం చేసుకునే ఆత్మలకు, సదా తోడు అంటే సహయోగం ఇచ్చే మాస్టర్ సహయోగి దాత ఆత్మలకు, సదా స్వయాన్ని బాబా వెంట అనుభవం చేసుకునే శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పురాతన ప్రపంచాన్ని మరియు పురాతన సంస్కారాలను మర్చిపోయే ఉపాయం .....27-11-85

సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా నిశ్చయబుద్ధి పిల్లల నిశ్చయం యొక్క ప్రత్యక్ష జీవితం యొక్క స్వరూపాన్ని చూస్తున్నారు. నిశ్చయబుద్ధి యొక్క విశేషతలు అందరు విన్నారు. ఈ విశేషతలతో సంపన్న నిశ్చయబుద్ధి విజయీరత్నాలు ఈ బ్రాహ్మణ జీవితంలో లేక పురుషోత్తమ సంగమయుగీ జీవితంలో సదా నిశ్చయం అనుసరించే ఆత్మిక నషాలో ఉంటారు. ఆత్మిక నషా అనేది నిశ్చయం యొక్క దర్పణ స్వరూపం. నిశ్చయమనేది కేవలం బుద్ధిలో స్మృతి వరకు కాదు కానీ ప్రతి అడుగులో ఆత్మిక నషా రూపంలో, కర్మ ద్వారా ప్రత్యక్ష స్వరూపంలో స్వయానికి కూడా అనుభవమౌతుంది మరియు ఇతరులకి కూడా అనుభవం అవుతుంది. ఎందుకంటే ఇది జ్ఞానం మరియు యోగం యొక్క జీవితం. వినటం, వినిపించటం వరకు కాదు, జీవితాన్ని తయారుచేసుకోవాలి. జీవితంలో స్మృతి అంటే సంకల్పం, మాట, కర్మ, సంబంధం అన్నీ వస్తాయి. నిశ్చయబుద్ధి అంటే నషాతో నిండిన జీవితం. ఇలా ఆత్మిక నషాతో ఉండే ఆత్మ యొక్క ప్రతి సంకల్పం సదా నషాతో సంపన్నంగా ఉంటుంది. సంకల్పం, మాట, కర్మ మూడింటి ద్వారా నిశ్చయం యొక్క నషా అనుభవం అవుతుంది.


Created by Universal Document Converter

ఏవిధమైన నషాయో ఆవిధమైన సంతోషం యొక్క మెరుపు ముఖం ద్వారా, నడవడిక ద్వారా ప్రత్యక్షం అవుతుంది. నిశ్చయం ఆధారంగా నషా మరియు నషా ఆధారంగా సంతోషం ఉంటుంది. నషా అనేది ఎన్ని రకాలుగా ఉంటుంది, దీని విస్తారం చాలా పెద్దది. కానీ సారరూపంలో ఒక నషా - అశరీరీ ఆత్మిక స్వరూపం యొక్క నషా ఉండాలి. దీని విస్తారం తెలుసు కదా? అందరూ ఆత్మలే కానీ నేను ఏవిధమైన ఆత్మను? ఈ స్మృతిలో ఉన్నప్పుడే ఆత్మిక నషా అనుభవం అవుతుంది. దీని విస్తారం గురించి పరస్పరం ఆలోచించి పాయింట్స్ తీయండి లేదా స్వయం మననం చేయండి.

రెండవ నషా యొక్క విశేష రూపం - సంగమయుగం యొక్క అలౌకిక జీవితం. ఈ జీవితం ఏవిధమైన జీవితం? దీని విస్తారం గురించి కూడా ఆలోచించండి. కనుక 1.ఆత్మిక స్వరూపం యొక్క నషా 2. అలౌకిక జీవితం యొక్క నషా 3. ఫరిస్తా స్థితి యొక్క నషా ఫరిస్తా అని ఎవరిని అంటారు దీని విస్తారం గురించి కూడా ఆలోచించండి. 4. భవిష్యత్తు యొక్క నషా. ఈ నాలుగు రకాల అలౌకిక నషాలలో ఏ నషా జీవితంలో ఉన్నా స్వతహాగానే సంతోషంతో నాట్యం చేస్తారు. నిశ్చయం ఉంది కానీ సంతోషం లేదు అంటే కారణం ఏమిటి? నషా లేనట్లే. నషా సహజంగానే పాత ప్రపంచాన్ని మరియు పాత సంస్కారాన్ని మరిపింపచేస్తుంది. ఈ పురుషార్థీ జీవితంలో 1. పాత ప్రపంచం 2. పాత సంస్కారాలు ఈ రెండు ముఖ్యమైన విఘ్నాలు. ప్రపంచం అనగా దేహ సంబంధాలు మరియు దేహ పదార్థాలు రెండు వస్తాయి. వెనువెంట ప్రపంచం అంటే పాత సంస్కారాలు ఎక్కువగా విఘ్నరూపంగా అవుతాయి. ప్రపంచాన్ని మర్చిపోతున్నారు కానీ సంస్కారాలను మర్చిపోవటం లేదు. సంస్కారాలు పరివర్తన అవ్వటానికి సాధనం - ఈ నాలుగు నషాలలో ఏదో ఒక నషా సాకారరూపంలో ఉండాలి. కేవలం సంకల్ప స్వరూపంలో కాదు. సాకారంలో ఉండటం ద్వారా ఎప్పుడు విఘ్నరూపంగా అవ్వవు. ఇప్పటి వరకు సంస్కారాలు పరివర్తన కాకపోవడానికి కారణం ఇదే. ఈ నషాలను సంకల్పరూపంలో అంటే జ్ఞానరూపంలో బుద్ధి వరకే ధారణ చేశారు. అందువలన ఎప్పుడైనా ఈ పాత సంస్కారాలు ప్రత్యక్షం అయినప్పుడు నేను అన్నీ అర్థం చేసుకుంటున్నాను, మారాలి అని కూడా అంటున్నారు, అర్థం చేసుకుంటున్నారు, తెలివి కూడా ఉంది కానీ తెలివి ఉండటం కాదు, కర్మ అంటే జీవితం వరకు రావాలి. జీవితం ద్వారా పరివర్తన అనుభవంలోకి రావాలి. దీనినే సాకారస్వరూపంలోకి తీసుకురావటం అంటారు. ఇప్పుడు బుద్ధిలో పాయింట్స్ రూపంలో ఆలోచించటం మరియు వర్ణన చేయటం వరకు ఉన్నారు. కానీ ప్రతీ కర్మలో, సంపర్కంలో పరివర్తన కనిపించాలి. దీనినే సాకార రూపంలో అలౌకిక నషా అని అంటారు. ఇప్పుడు ప్రతి ఒక్క నషాని జీవితంలోకి తీసుకురండి. ఎవరైనా మీ మస్తకం వైపు చూడగానే మస్తకం ద్వారా ఆత్మిక నషా యొక్క వృత్తి అనుభవమవ్వాలి.వారు వర్ణన చేసినా, చేయకపోయినా కానీ వృత్తి, వాయుమండలం మరియు తరంగాలలో వ్యాపిస్తుంది. మీ వృత్తి ఇతరులకి కూడా సంతోషం యొక్క వాయుమండలాన్ని, సంతోషం యొక్క తరంగాలను అనుభవం చేయించాలి. దీనినే నషాలో స్థితులవ్వటం అంటారు.అలాగే దృష్టి ద్వారా, ముఖం యొక్క చిరునవ్వు ద్వారా, నోటి మాటల ద్వారా ఆత్మిక నషా సాకార రూపంలో అనుభవమవ్వాలి. అప్పుడే నషాలో ఉండే నిశ్చయబుద్ధి విజయీరత్నాలు అని అంటారు. దీనిలో గుప్తంగా ఉండకూడదు. కొంతమంది మేము గుప్తంగా ఉన్నాము అని చతురతతో చెప్తున్నారు. సూర్యుడిని ఎవరు దాచలేరు అని అంటారు

Created by Universal Document Converter

కదా! ఎన్ని మేఘాలు అడ్డు వచ్చినా సూర్యుడు తన ప్రకాశాన్ని వదలడు. సూర్యుడు తొలగిపోతాడా లేక మేఘాలు తొలగిపోతాయా? మేఘాలు వస్తాయి, తొలగిపోతాయి కానీ సూర్యుడు తన ప్రకాశ స్వరూపంలో స్థితులై ఉంటాడు. అలాగే ఆత్మిక నషాతో ఉండేవారి ఆత్మిక మెరుపు దాగదు. వారి ఆత్మిక నషా యొక్క మెరుపు ప్రత్యక్షరూపంలో తప్పకుండా అనుభవమౌతుంది. వారి తరంగాలు స్వతహాగానే ఇతరులను ఆకర్షితం చేస్తాయి. ఆత్మిక నషాలో ఉండేవారి తరంగాలు స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల ఛత్రచ్ఛాయ రూపంగా పనిచేస్తాయి. కనుక ఇప్పుడు ఏమి చేయాలి? నషాని సాకారంలోకి తీసుకురండి. జ్ఞానం యొక్క లెక్కతో జ్ఞాన స్వరూపంగా అయిపోయారు కానీ జ్ఞానాన్ని జీవితంలోకి తీసుకురావటం ద్వారా జ్ఞాన స్వరూపంతో పాటు విజయీలుగా మరియు ఆశీర్వాదం పొందేవారిగా అనుభవం చేసుకుంటారు. విజయీ స్వరూపం మరియు ఆశీర్వాదాల స్వరూపం ఏమిటి? అనేది తర్వాత చెప్తాను.

ఈరోజు ఆత్మిక నషా యొక్క విషయం చెప్తున్నాను. అందరికీ నషా అనుభవమైందా? ఈ నాలుగు నషాలలో ఒక్కొక్క నషాని రకరకాల రూపాలలో ఉపయోగించండి. ఎంత ఈ నషాని జీవితంలో అనుభవం చేసుకుంటారో అంత చింత నుండి అతీతంగా నిశ్చింత చక్రవర్తులుగా అవుతారు. అందరు మిమ్మల్ని నిశ్చింత చక్రవర్తి రూపంలో చూస్తారు. ఇప్పుడు విస్తారం తీసి అభ్యాసంలోకి తీసుకురావాలి. ఎక్కడ సంతోషం ఉంటుందో అక్కడ మాయ యొక్క టక్కరితనం నడవదు. నిశ్చింత చక్రవర్తుల దగ్గరకి మాయ రాదు. వస్తుంది మరలా పారద్రోలుతున్నారు, మరలా వస్తుంది మరలా పారద్రోలుతున్నారు. అప్పుడప్పుడు దేహరూపంలో వస్తుంది, అప్పుడప్పుడు దేహసంబంధాల రూపంలో వస్తుంది. ఒక్కోసారి మహారధి ఏనుగుగా అయ్యి వస్తుంది, ఒక్కోసారి పిల్లిగా, ఒక్కోసారి ఎలుకగా వస్తుంది. అప్పుడప్పుడు ఎలుకను తరుముతున్నారు, అప్పుడప్పుడు పిల్లిని తరుముతున్నారు. వీటిని తరమటంలోనే సమయమంతా గడిచిపోతుంది. అందువలన సదా ఆత్మికనషాలో ఉండండి. మొదట స్వయాన్ని ప్రత్యక్షం చేయండి, అప్పుడే బాబా యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. ఎందుకంటే మీ ద్వారానే బాబా ప్రత్యక్షం అవ్వాలి.

సదా స్వయం ద్వారా సర్వశక్తివంతుడిని ప్రత్యక్షం చేసేవారికి, సదా మీ సాకార జీవితం యొక్క దర్పణం ద్వారా ఆత్మిక నషా యొక్క విశేషత ప్రత్యక్షం చేసేవారికి, సదా నిశ్చింత చక్రవర్తిగా అయ్యి మాయకి వీడ్కోలు ఇచ్చేవారికి, సదా జ్ఞానాన్ని స్వరూపంలోకి తీసుకువచ్చేవారికి, ఈవిధంగా నిశ్చయబుద్ధి నషాలో ఉండేవారికి, సదా సంతోషం యొక్క ఊయలలో ఊగే ఆత్మలకు, ఈవిధమైన శ్రేష్ఠాత్మలకు, విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# బంధనాల నుంచి ముక్తి అయ్యే యుక్తి - ఆత్మిక శక్తి...... 2-12-85

ముక్తి, జీవన్ముక్తి దాత శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా తన ఆత్మిక పిల్లల యొక్క ఆత్మికశక్తిని చూస్తున్నారు. ప్రతీ ఒక్క ఆత్మిక బిడ్డ ఆత్మిక తండ్రి ద్వారా ఆత్మికశక్తి యొక్క సంపూర్ణ అధికారాన్ని పిల్లల సంబంధంతో పొందే ఉన్నారు కానీ ప్రాప్తి స్వరూపంగా ఎంత వరకు అయ్యారు? అనేది చూస్తున్నారు. పిల్లలందరు ప్రతి రోజు స్వయాన్ని ఆత్మిక పిల్లలుగా భావించి ఆత్మిక తండ్రి ఇచ్చే ప్రియస్మృతులకు బదులు నోటి ద్వారా లేక మనస్సు ద్వారా ప్రియస్మృతులు లేక నమస్తే చెప్తున్నారు.బదులు ఇస్తున్నారు కదా! ఫిర్యాదు కూడా చేస్తున్నారు. దీని రహస్యం ఏమిటంటే రోజు ఆత్మిక తండ్రి ఆత్మిక పిల్లలూ అంటూ ఆత్మికశక్తి యొక్క వాస్తవికస్వరూపాన్ని స్మృతి ఇప్పిస్తున్నారు. ఎందుకంటే ఈ బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతయే - ఆత్మీయత. ఈ ఆత్మికశక్తి ద్వారా స్వయాన్ని మరియు సర్వులను పరివర్తన చేస్తున్నారు. ముఖ్య పునాదియే-ఆత్మికశక్తి. ఈ శక్తి ద్వారానే అనేకరకాల శారీరక బంధనాల నుంచి ముక్తి లభిస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు - ఇప్పటివరకు కొన్ని సూక్ష్మబంధనాలు ఉన్నాయి ఈ బంధనాల నుంచి ముక్తి అవ్వాలి అని స్వయం కూడా అనుకుంటున్నారు కానీ ముక్తి అయ్యే యుక్తిని ప్రత్యక్షంలోకి తీసుకురావటం లేదు. కారణం ఏమిటి?ప్రతి కర్మలో ఆత్మిక శక్తిని ఉపయోగించడం రావటంలేదు. ఒకే సమయంలో సంకల్పం, మాట, కర్మ, మూడు వెనువెంట శక్తిశాలిగా చేసుకోవాలి. కానీ దేనిలో లూజ్‌గా (వదులుగా) అయిపోతున్నారు? సంకల్పాన్ని శక్తిశాలిగా చేసుకుంటుంటే మాటలో కొంచెం లూజ్ అయిపోతున్నారు, అప్పుడప్పుడు మాటను శక్తిశాలిగా చేసుకుంటే కర్మలో లూజ్ అయిపోతున్నారు కానీ, ఒకే సమయంలో ఈ మూడింటిని ఆత్మికంగా శక్తిశాలిగా చేసుకోవాలి ఇదే ముక్తి అయ్యే యుక్తి. ఎలా అయితే సృష్టి రచనలో స్థాపన, పాలన మరియు వినాశనం,ఈ మూడు అవసరమో అలాగే సర్వ సంబంధాల నుంచి ముక్తి అయ్యే యుక్తి - మనసా, వాచా, కర్మణా ఈ మూడు ఆత్మిక శక్తులు వెనువెంట ఉండాలి. అప్పుడప్పుడు మనస్సుని సంభాళించుకోవడంలో మాటలో లోపం వచ్చేస్తుంది, ` మరలా ఇలా ఆలోచించలేదు కానీ ఎందుకు ఇలా అయిపోతుందో తెలియదు అంటారు. మూడింటిపై పూర్తి ధ్యాస ఉండాలి. ఎందుకంటే ఈ మూడు సాధనాలే సంపన్న స్థితిని మరియు బాబాని ప్రత్యక్షం చేస్తాయి. ముక్తి పొందడానికి మూడింటిలో ఆత్మీయత అనుభవం అవ్వాలి. ఎవరైతే మూడింటిలో యుక్తీయుక్తంగా ఉంటారో వారే జీవన్ముక్తిని పొందుతారు. కనుక బాప్‌దాదా సూక్ష్మబంధనాలను చూస్తున్నారు. సూక్ష్మ బంధనాలలో కూడా విశేషంగా ఈ మూడింటికి సంబంధం ఉంది.

బంధనకు గుర్తు- బంధన ఆత్మలు సదా ఇతరులకు వశం అయ్యి ఉంటారు. బంధనాత్మలు స్వయం ఆంతరంగిక సంతోషాన్ని మరియు సుఖాన్ని అనుభవం చేసుకోలేరు. లౌకిక ప్రపంచంలో అల్పకాలిక సాధనాలు అల్పకాలిక సంతోషాన్ని లేక సుఖాన్ని అనుభవం చేయిస్తాయి కానీ వాటి ద్వారా ఆంతరంగిక, అవినాశి సుఖం అనుభవం అవ్వదు. అలాగే సూక్ష్మ బంధనాలో బంధింపబడిన ఆత్మ ఈ బ్రాహ్మణ జీవితంలో కూడా కొద్ది సమయం కొరకు సేవా సాధనాల ఆధారంగా, సంఘటన శక్తి యొక్క సాధన ఆధారంగా, ఏదోక ప్రాప్తి యొక్క సాధన ఆధారంగా, శ్రేష్టసాంగత్యం యొక్క సాధన ఆధారంగా ఇలా ఈ సాధనాల ఆధారంగా నడుస్తుంది. ఎప్పటివరకు సాధనాలు


Created by Universal Document Converter

ఉన్నాయో అప్పటి వరకు సంతోషం మరియు సుఖాన్ని అనుభవం చేసుకుంటుంది కానీ సాధనాలు సమాప్తి అయిపోతే సంతోషం కూడా సమాప్తి అయిపోతుంది. సదా ఏకీరసంగా ఉండటం లేదు. అప్పుడప్పుడు సంతోషంలో ఇటువంటి ఆత్మలు ఎవరూ లేరు అనే విధంగా నాట్యం చేస్తారు. కానీ, మరలా ఆగిపోతే చిన్న రాయి వంటి పరిస్థితిని కూడా పెద్ద పర్వతంగా అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే వాస్తవిక శక్తి లేని కారణంగా సాధనాల ఆధారంగా సంతోషంలో నాట్యం చేస్తున్నారు. సాధనాలు తొలగిపోతే ఎక్కడ నాట్యం చేస్తారు? అందువలన అంతరంగిక ఆత్మిక శక్తి మూడు రూపాలలో సదా వెనువెంట ఉండాలి. ముఖ్య బంధన-మనసా సంకల్పాలను అదుపు చేసుకునే శక్తి లేదు. స్వయం సంకల్పాలకు వశం అయిపోయిన కారణంగానే ఇతరులకు వశం అయిపోతున్నారు. ఎవరైతే స్వయం సంకల్పాల యొక్క బంధనలో ఉంటారో వారు చాలా సమయం దానిలోనే నిమగ్నం అయి ఉంటారు.మీరు అంటారు కదా, గాలిలో మేడలు కడుతున్నారు అని. మేడ కడుతున్నారు మరియు కూలగొట్టుకుంటున్నారు. చాలా పెద్ద గోడలతో మంచిగా నిలబెడుతున్నారు అందువలనే వాటిని గాలి మేడలు అని అంటారు. ఎలా అయితే భక్తిలో దేవతా విగ్రహాలకు పూజ చేసి, అలంకరించి మరలా వాటిని నీటిలో ముంచేస్తారు కదా! అలాగే సంకల్పాల బంధనలో బంధించబడిన ఆత్మ కొంచెం తయారు చేసుకుంటుంది మరలా కొంచెం పోగొట్టుకుంటుంది ఇలా స్వయం ఈ వ్యర్థ కార్యంతో అలసిపోతుంది. బలహీనంగా కూడా అయిపోతుంది. మరియు అప్పుడప్పుడు అభిమానంలోకి వచ్చి తన పొరపాటుని ఇతరులపై పెట్టేస్తుంది.తర్వాత కొంచెం సమయం అయిపోయిన తరువాత నేను సరిగా చేయలేదు అని లోపల అర్థం చేసుకుంటుంది. కానీ అభిమానంతో ఇతరులకు వశం అయిపోయిన కారణంగా తనని తాను రక్షించుకోవడానికి ఇతరులనే దోషిగా ఆలోచిస్తుంది. అన్నింటికంటే కఠినమైన బంధన - ఈ మనసా బంధన. వారి బుద్ధికి తాళం వేసేస్తుంది అందువలన వారికి ఎంత అర్థం చేయించటానికి ప్రయత్నం చేసినా కానీ అర్థం కాదు. మనసా బంధనకి విశేష గుర్తు-అనుభూతి శక్తి సమాప్తి అయిపోతుంది. అందువలన ఈ సూక్ష్మ బంధనని సమాప్తి చేసుకోకుండా ఆంతరిక సంతోషాన్ని మరియు సదాకాలికంగా అతీంద్రియ సుఖాన్ని అనుభవం చేసుకోలేరు.

సంగమయుగం యొక్క విశేషతయే అతీంద్రియ సుఖంలో ఊగటం. సదా సంతోషంలో నాట్యం చేయటం. సంగమయుగీ అయ్యి ఈ విశేషత అనుభవం చేసుకోకపోతే ఏమంటారు? అందువలన ఏ రకమైన సంకల్పాల బంధనలో లేను కదా! అని స్వమాన్ని పరిశీలించుకోండి. వ్యర్థ సంకల్పాల బంధన. ఈర్ష్య, ద్వేషం యొక్క సంకల్పాలు,ఇలా ఏ రకమైన సంకల్పాలు ఉన్నా ఇవి కూడా మనసా బంధనకు గుర్తు. కనుక ఈ రోజు బాప్‌దాదా బంధనాలను చూస్తున్నారు మరియు ఎన్ని ఆత్మలు ముక్తి అయ్యారు అనేది కూడా చూస్తున్నారు.

పెద్ద పెద్ద త్రాళ్ళు అయితే తెగిపోయాయి కానీ ఇప్పుడు లోతైన చిన్న దారపు పోగులు ఉండిపోయాయి.అది సన్నని దారమే కానీ బంధనలో బంధించటంలో తెలివైనది. మేము బంధనలో బంధించబడి ఉన్నాము అని కూడా తెలియడం లేదు. ఎందుకంటే ఈ బంధన అల్పకాలిక నషాని కూడా ఎక్కిస్తుంది. ఎలా అయితే వినాశీ నషాలో (త్రాగినవారు) ఉన్నవారు ఎప్పుడు కూడా స్వయాన్ని నీచంగా భావించరు. వారు ఉండేది మురికి కాలవలో, కానీ మహల్‌లో ఉన్నామని అనుకుంటారు. వారు ఉండేది ఖాళీ చేతులతో కానీ స్వయాన్ని రాజుగా అనుకుంటారు అలాగే


Created by Universal Document Converter

ఈ నషాలో ఉన్న ఆత్మలు కూడా స్వయాన్ని ఎప్పుడు అసత్యంగా భావించరు. సదా స్వయాన్ని సత్యంగా సిద్ధి చేసుకుంటారు మరియు ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది, ఇలా నడవాల్సిందే అనే సోమరితనాన్ని కూడా చూపిస్తారు. అందువలన ఈ రోజు కేవలం మనసా బంధన గురించి చెప్పాను. తర్వాత మరోసారి వాచా మరియు కర్మణా బంధన గురించి కూడా చెప్తాను. అర్థమైందా!

– ఆత్మిక శక్తి ద్వారా ముక్తి పొందుతూ ముందుకు నడవండి. సంగమయుగంలో జీవన్ముక్తి యొక్క అనుభవం చేసుకోవటమే భవిష్యత్తులో జీవన్ముక్తిని పొందటం. గోల్డెన్ జూబ్లీని కేవలం జరుపుకుంటారా లేక జీవన్ముక్తిని పొందుతారా! తయారవ్వటమే జరుపుకోవటం. ప్రపంచం వారు కేవలం జరుపుకుంటున్నారు కానీ మీరు ఇక్కడ తయారవుతున్నారు. ఇప్పుడు మీరు త్వర, త్వరగా తయారైపోతే మీ ముక్తి ద్వారా అందరు ముక్తి అయిపోతారు. వైజ్ఞానికులు కూడా స్వయం వారు తయారు చేసిన సాధనాల యొక్క బంధనలో బంధింపబడి పోయారు. అధికారులను చూడండి, వారు ఆ బంధనాల నుండి రక్షించుకోవాలి అని అనుకుంటున్నారు కానీ ఆ బంధనలో బంధింపబడిపోయారు. ఆలోచిస్తున్నప్పటికి చేయలేకపోతున్నారు ఎందుకంటే బంధించబడి పోయారు కదా! సర్వాత్మలను రకరకాల బంధనాల నుంచి ముక్తి చేసే మీరు స్వయం ముక్తి అయ్యి అందరిని ముక్తి చేయండి. అందరూ ముక్తి కావాలి,ముక్తి కావాలి అంటూ అరుస్తున్నారు. కొంత మంది బీదతనం నుండి ముక్తి కావాలి అని కోరుకుంటున్నారు, కొంత మంది కుటుంబం నుంచి ముక్తి కోరుకుంటున్నార్తు, కానీ అందరి మాట ఒకటే, ముక్తి కావాలి అని. కనుక ఇప్పుడు ముక్తి దాత అయ్యి అందరికి ముక్తి మార్గం చెప్పండి లేక ముక్తి యొక్క వారసత్వం ఇవ్వండి. అందరి మాట అయితే వినిపిస్తుంది కదా! ఇది బాబా పని, మా పని కాదు అని అనుకోవటం లేదు కదా! ప్రాప్తి మీరే పొందాలి కానీ బాబా పొందరు కదా! ప్రజలు మరియు భక్తులు కూడా మీకే కావాలి. బాబాకి అవసరం లేదు. ఎవరైతే మీకు భక్తులుగా అవుతారో వారు స్వతహాగానే బాబాకి భక్తులుగా అవుతారు. ఎందుకంటే ద్వాపర యుగంలో మీరే మొదటి భక్తులుగా అవుతారు. మొదట బాబా యొక్క పూజయే ప్రారంభం చేస్తారు. కనుక మిమ్మల్ని ఇప్పుడు అందరు అనుసరిస్తున్నారు. అందువలన ఇప్పుడు ఏం చేయాలి? పిలుపు వినండి మరియు ముక్తి దాత అవ్వండి.

సదా ఆత్మిశక్తి యొక్క యుక్తి ద్వారా ముక్తి పొందే ఆత్మలకు, సదా స్వయాన్ని సూక్ష్మ బంధనాలతో ముక్తి చేసుకుని ముక్తి దాత అయ్యేవారికి, సదా స్వయం ఆంతరంగిక సంతోషం మరియు అతీంద్రియ సుఖం యొక్క అనుభూతితో చాలా,చాలా ముందుకి వెళ్ళే ఆత్మలకు, సదా సర్వులను ముక్తి ఆత్మగా చేసే శుభభావన పెట్టుకునే ఆత్మికశక్తి కలిగిన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే!


Created by Universal Document Converter

# సంకల్ప భాష - సర్వ శ్రేష్ఠ భాష...... 4-12-85

సర్వ సమర్థుడు, సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా ఎదురుగా రెండు రూపాలలో రెండు రకాలైన సభ ఉంది. రెండు సభలుస్నేహి పిల్లల యొక్క సభలే. 1. సాకారి రూపధారి పిల్లల యొక్క సభ 2. ఆకారీ స్నేహ స్వరూపధారి పిల్లల యొక్క సభ. స్నేహ సాగరుడైనటువంటి బాబాని కలుసుకోవడానికి నలువైపుల ఉన్న ఆకారీ రూపధారి పిల్లలు తమ యొక్క స్నేహాన్ని బాప్‌దాదా ముందు ప్రత్యక్షం చేస్తున్నారు. బాప్‌దాదా పిల్లందరి యొక్క స్నేహం యొక్క సంకల్పం, మనస్సు యొక్క రకరకాల ఉత్సాహ ఉల్లాసాల యొక్క సంకల్పం, మనస్సు యొక్క భిన్న భిన్న భావనతో పాటు స్నేహ సంబంధం యొక్క అధికారంతో తమ మనస్సు యొక్క పరిస్థితి,తమ యొక్క రకరకాల కుటుంబం యొక్క పరిస్థితుల యొక్క స్థితి,సేవా సమాచారాల యొక్క పరిస్థితి, నయనాల భాష ద్వారా, శ్రేష్ట స్నేహం యొక్క సంకల్పాల యొక్క భాష ద్వారా బాబా ముందు స్పష్టం చేస్తున్నారు. బాప్‌దాదా పిల్లలందరి యొక్క ఆత్మిక సంభాషణ మూడు రూపాల ద్వారా వింటున్నారు. 1. నయనాల యొక్క భాషలో మాట్లాడుతున్నారు. 2. భావన యొక్క భాషలో, 3. సంకల్పాల యొక్క భాషలో మాట్లాడుతున్నారు. నోటి భాష అయితే సాధారణ భాషే, కానీ ఈ మూడు రకాల భాష ఆత్మిక యోగీ జీవితం యొక్క భాష. ఇది ఆత్మిక తండ్రి మరియు ఆత్మిక పిల్లలే తెలుసుకుంటారు మరియు అనుభవం చేసుకుంటారు. ఎంతెంత అంతర్ముఖీ, మధురమైన శాంతి స్వరూపంలో స్థితులౌతారో అంత మూడు భాషల ద్వారా సర్వ ఆత్మలకి కూడా అనుభవం చేయించగలరు. ఈ అలౌకిక భాషలు ఎంత శక్తిశాలి!నోటి యొక్క భాష విని, ఇతరులకి వినిపించి అలసిపోయారు. నోటి యొక్క భాషలో ఏ విషయాన్నైనా స్పష్టం చేయటంలో సమయం కూడా పడుతుంది. కానీ నయనాల యొక్క భాష సైగ ఇచ్చేటటువంటి భాష, మనస్సు యొక్క భావన యొక్క భాష. ముఖం ద్వారా భావం రూపంలో ప్రకటితం అవుతుంది. ముఖం యొక్క భావం మనస్సు యొక్క భావాన్ని ఋజువు చేస్తుంది. ఏవిధంగా అయితే ఎవరైనా ఎదురుగా వెళ్తున్నప్పుడు వారు స్నేహంతో వెళు న్నా లేక శతృత్వంతో వెళ్తున్నా, లేక స్వార్థంతో వెళ్తున్నా వారి మనస్సు యొక్క భావం ముఖం ద్వారా కనిపిస్తుంది.ఎవరు ఏ భావనతో వచ్చారు అనేది వారి ముఖ,కవళికలు చెప్తాయి కనుక భావన యొక్క భాష ముఖం యొక్క భావన ద్వారా తెలుసుకోగలుగుతారు మరియు చెప్పగలరు కూడా! అదేవిధంగా సంకల్పం యొక్క భాష - ఇది కూడా చాలా శ్రేష్ట భాష! ఎందుకంటే సంకల్పశక్తి అన్నింటికంటే శ్రేష్ఠశకి! ముఖ్యశక్తి మరియు అన్నింటికంటే తీవ్రగతి యొక్క భాష! ఈ సంకల్పం యొక్క భాష. ఎవరు ఎంత దూరంగా ఉన్నా కానీ, ఏ సాధనాలు లేకపోయినా కానీ, సంకల్పం యొక్క భాష ద్వారా ఎవరికైనా సందేశాన్ని ఇవ్వవచ్చు. అంతిమంలో ఈ సంకల్పం యొక్క భాషే ఉపయోగపడుతుంది. విజ్ఞాన సాధనాలు ఫెయిల్ అయినప్పుడు, ఈ శాంతి సాధనమే పని చేస్తుంది. కానీ ఎవరి సంబంధమైనా జోడించడానికి లైన్ స్పష్టంగా ఉండాలి. ఎంతెంత ఒక్క బాబా మరియు బాబా ద్వారా లభించిన జ్ఞానంలో లేక ఆ జ్ఞానం ద్వారా సేవలో సదా నిమగ్నం అయ్యే అభ్యాసిగా ఉంటారో అంత శ్రేష్ట సంకల్పాల కారణంగా లైన్ స్పష్టంగా ఉంటుంది. వ్యర్థ సంకల్పాలే అలజడులు. ఎంత వ్యర్థం సమాప్తి అయిపోతుందో, సమర్థ సంకల్పాలు నడుస్తాయో,


Created by Universal Document Converter

అంత సంకల్పాల యొక్క శ్రేష్ఠ భాష స్పష్టంగా అనుభవం చేసుకుంటారు. నోటి యొక్క భాష ద్వారా అనుభవం చేసుకుంటున్నారు. కానీ సంకల్పం యొక్క భాష ఒక్క సెకనులో నోటి యొక్క భాష కంటే ఎక్కువ అనుభవం చేయిస్తుంది. మూడు నిమిషాల ఉపన్యాసం యొక్క సారం సెకనులో సంకల్పాల యొక్క భాష ద్వారా అనుభవం చేయించగలరు. సెకంపులో జీవన్ముక్తి యొక్క మహిమ ఏదైతే ఉందో అది అనుభవం చేసుకోగలరు.

అంతర్ముఖి ఆత్మల యొక్క భాషయే అలౌకిక భాష. ఇప్పుడు సమయానుసారంగా ఈ మూడుభాషల ద్వారా సహజ సఫలత పొందగలరు. శ్రమ కూడా తక్కువ. సమయం కూడా తక్కువ. కానీ సఫలత సహజంగా వస్తుంది. అందువలన ఇప్పుడు ఆ ఆత్మికభాష యొక్క అభ్యాసిగా అవ్వండి! ఈరోజు బాప్‌దాదా కూడా పిల్లల యొక్క ఈ మూడు రకాలైన భాషని వింటున్నారు మరియు పిల్లలందరికి బదులు ఇస్తున్నారు. అందరి యొక్క అతి స్నేహం యొక్క స్వరూపం బాప్‌దాదా చూసి స్నేహాన్ని స్నేహసాగరంలో ఇముడ్చుకుంటున్నారు. అందరి స్మృతులకి సదాకాలికంగా స్మృతిచిహ్నంగా అయ్యే శ్రేష్ఠ వరదానం ఇస్తున్నారు. అందరి మనస్సు యొక్క భిన్నభిన్న భావాలను తెలుసుకుని పిల్లలందరికీ అన్ని భావాలకు బదులుగా "సదా నిర్విఘ్న భవ!" "సర్వ శక్తి సంపన్న భవ!" యొక్క శుభ భావన ఈ రూపంలో ఇస్తున్నారు. బాబా యొక్క శుభభావన పిల్లలందరి యొక్క శుభ కామనలు, పరిస్థితి ప్రమాణంగా సహయోగం యొక్క భావన లేక శుభకామన. ఈ అన్నీ శుభకోరికలు బాప్‌దాదా యొక్క శ్రేష్ఠ భావన ద్వారా సంపన్నం అవుతాయి. నడుస్తూ నడుస్తూ అప్పుడప్పుడు కొద్దిమంది పిల్లలు పాత కర్మలఖాతాతోనే కోరిక పెట్టుకుంటున్నారు. అందరు నాట్యం చేస్తూ పాడుతూ ముందుకి వెళ్తున్నారు. ఈరోజుల్లో (సంపర్కంలోకి వచ్చిన ఆత్మలుమంచి సహాయకారి అవుతున్నారు, స్వయమే అన్ని పద్ధతులు తయారుచేస్తున్నారు) ఇలాగే ఉండాలి. అప్పుడే మీరు వానప్రస్త స్థితిలోకి వెళ్తారు. వాణీకి అతీతమైన స్థితికి వెళ్ళాలి. ఎప్పుడైతే ఇతరులు బాధ్యత తీసుకుంటారో అప్పుడు మీరు వానప్రస్థీగా అయ్యి అందరినీ వానప్రస్థ స్థితిలోకి తీసుకువెళ్తారు. ఇప్పుడు మీరు వేదిక తయారు చేసుకోవాల్సి వస్తుంది. ముందుముందు తయారైన వేదిక లభిస్తుంది. ఇదే సేవ యొక్క సఫలత. తయారు చేసేవారు వేరేవారు ఉంటారు మీరు కేవలం ఆశీర్వాదాలు ఇచ్చి రండి!

అందరికి సేవ చేయటం నేర్పించారు కదా! ఏదైతే నేర్పించారో అది ఎందుకొరకు నేర్పించారు? చేయడానికి నేర్పించారు కదా! ఇప్పుడు ఎక్కువ తలబరువు చేసుకోవలసిన అవసరం లేదు. ఏవిధంగా అయితే స్వర్గంలో అన్నీ తయారుచేసినవి లభిస్తాయి. మనం కేవలం నడవమని చెపితే నడుస్తారు. కూర్చోమని చెబితే కూర్చుంటారు. అదేవిధంగా ఇప్పుడు కూడా అన్నీ తయారైనవి లభిస్తాయి. ఇక్కడే సేవ యొక్క వేదికపై పునాది పడుతుంది. సత్యయుగంలో ఏమైనా శ్రమ చేయవలసి ఉంటుందా? శ్రమ యొక్క సఫలతకు ఫలితం ఇప్పటి నుండే ప్రత్యక్షరూపంలో అనుభవం చేసుకుంటారు. అప్పుడే ఆ సంస్కారం ప్రత్యక్షంలోకి వస్తుంది. ఇప్పుడు ఎక్కువగా తల బరువు చేసుకునే సేవా స్వరూపాన్నిత మార్చుకావాలి. ఎక్కడైతే తల బరువు అయిపోతుందో అక్కడ స్వభావాల యొక్క బరువు కూడా ఎక్కువ అయిపోతుంది. అప్పుడు సహజంగా సఫలత లభించదు. దాదీకి తోడుగా అయ్యారు, ఇది కూడా మంచిది. ఇది కూడా డ్రామాలో పాత్ర. అలాగే ఒకరికొకరి సంకల్పం ఎగిరింపచేస్తుంది. సంకల్పం చేరగానే ప్రత్యక్షంలోకి తీసుకురండి. ఒకరు చెప్పగానే


Created by Universal Document Converter

ఇంకొకరు అంగీకరించడం ఈవిధంగా శ్రేష్ఠ కర్మ చేయడానికి నిమిత్తంగా అవ్వండి. ఎందుకు? ఏమిటి? అనటం లేదు కదా! అలాగే అంటున్నారు కదా! ఈవిధంగా అందరు తేలికగా అయిపోతే ఎలా ఉంటుంది. అందరూ ఎగిరే పక్షి అయిపోతారు. ఈరోజు ఇక్కడ, రేపు అక్కడ ఉంటారు. ఏవిధంగా అయితే పక్షి ఒక్కొక్కసారి ఒక కొమ్మపైన, ఇంకొకసారి ఇంకొక కొమ్మపైన కూర్చుంటుంది. ఇలా ఎగిరే పక్షిగా అయిపోతారు. ఏ కొమ్మపైన కూర్చుంటే అదే మీకు ఇల్లు. ఈవిధమైన సంస్కారం నింపుకోవాలి. ఈవిధంగా అందరు నేర్చుకున్నారు కదా! ఎప్పుడైనా ఆజ్ఞ రాగానే ఎందుకు? ఏమిటి? అనరు కదా! సేవాస్థానం అని అంటున్నారు కదా మరి సేవాస్థానం అంటే అర్థం ఏమిటి? ఎప్పుడు ఏ సేవాకేంద్రాన్ని ఇల్లు అని అనరు కదా! కుటుంబంలో ఉండేవారికైనా బ్రాహ్మణులుగా అయిన తర్వాత ఆ ఇల్లు కూడా సేవా స్థానం. సేవాస్థానం అంటే సేవ కొరకు ఉన్న స్థానం. ఎక్కడ సేవ ఉన్నా అక్కడికి వెళ్ళాలి. ఇల్లు అనుకుంటే వదలడం కష్టమౌతుంది. సేవా స్థానమైతే ఎక్కడ సేవ ఉన్నా అది సేవాస్థానం. ఈవిధంగా అందరూ ఎవరెడిగా అవ్వండి. మంచిది.

## పిల్లలనుండి యజమానిగా అవ్వండి ....... 9-12-85

అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క శక్తి సేనని చూస్తున్నారు. ఈ ఆత్మికశక్తి సేన మాయని, విశ్వాన్ని జయించారా? అని. మనస్సుని జయించడం అంటే మనస్సు యొక్క వ్యర్థ సంకల్పాలను, వికల్పాలను జయించడం. ఇలా వీటిని జయించిన పిల్లలే విశ్వ రాజ్యాధికారిగా అవుతారు. అందువలనే మనస్సుని జయించినవారే విశ్వాన్ని జయించగలరు అనే మహిమ ఉంది. ఎంత ఈ సమయంలో సంకల్పశక్తి అంటే మనస్సుని స్వ - అధికారంలో పెట్టుకుంటారో అంతగానే విశ్వరాజ్యాధికారి అవుతారు. ఇప్పుడు ఈ సమయంలో మీరు ఈశ్వరుని పిల్లలు మరియు ఇప్పుడు పిల్లలుగా ఉన్నవారే విశ్వానికి యజమాని అవుతారు. పిల్లలుగా కాకుండా యజమానిగా కాలేరు. హద్దు యొక్క యజమాని స్థితి యొక్క నషాని సమాప్తి చేసుకుని పిల్లలుగా అవ్వాలి. అప్పుడే పిల్లల నుండి యజమానిగా అవుతారు. అందువలన భక్తి మార్గంలో కూడా ఏ దేశం యొక్క యజమాని అయినా, వారి కుటుంబం యొక్క యజమాని అయినా కానీ బాబా ముందు అందరు " మేము నీ పిల్లలం" అంటూ ప్రార్థన చేస్తారు. నేను ఫలానా యజమానిని అని అనరు. బ్రాహ్మణ పిల్లలయిన మీరు కూడా బాబాకి పిల్లలుగా అవుతున్నారు. అందువలనే ఇప్పుడు కూడా నిశ్చింతాచక్రవర్తులుగా అవుతున్నారు. "పిల్లల నుండి యజమానులం అనే ఈ స్మృతి సదా నిరహంకారి, నిరాకారి స్థితిని అనుభవం చేయిస్తుంది. బాబాకి పిల్లలుగా అవ్వటం అంటే హద్దు యొక్క జీవితం పరివర్తన అవ్వాలి. ఎప్పుడైతే బ్రాహ్మణులుగా అయ్యారో బ్రాహ్మణ జీవితం యొక్క మొదటి పాఠం ఏమి చదువుకున్నారు? పిల్లలు బాబా అన్నారు మరియు బాబా పిల్లలు అన్నారు. ఈ ఒక్క మాట యొక్క పాఠం జ్ఞానస్వరూపంగా చేస్తుంది. పిల్లలు అనే ఈ ఒక్క మాట ద్వారా ఈ విశ్వం యొక్క జ్ఞానమే కాకుండా మూడు లోకాల యొక్క జ్ఞానం చదువుకున్నారు. ఈ ప్రపంచంలో ఎంత జ్ఞానం


Created by Universal Document Converter

తెలిసిన వారైనా మూడు లోకాల యొక్క జ్ఞానం తెలుసుకోలేరు. ఒక్క మాట యొక్క పాఠం చదువుకున్న మీ ముందు ఎంత జ్ఞానసాగరులైనా తెలివితక్కువ వారే! ఈవిధంగా మాస్టర్ జ్ఞానస్వరూపంగా ఎంత సహజంగా అయ్యారు. బాబా మరియు పిల్లలు ఈ ఒక్క మాటలో అన్నీ నిండి ఉన్నాయి. ఎలాగైతే బీజంలో మొత్తం వృక్షం అంతా నిండి ఉంటుందో అలాగే పిల్లలుగా అవ్వటం అంటే సదాకాలికంగా మాయ నుండి రక్షించుకోవడం. మాయ నుంచి రక్షించుకోవాలి అంటే మేము పిల్లలం అని సదా ఈ స్మృతిలో ఉండండి. సదా ఇదే స్మృతి ఉంచుకోండి. పిల్లలుగా అయ్యాము అంటే రక్షింపబడ్డాము అని. ఈ పాఠం కష్టమా? సహజమే కదా! అయినప్పటికీ ఎందుకు మర్చిపోతున్నారు? కొంతమంది పిల్లలు మరిచిపోవాలి అని అనుకోవటం లేదు కానీ మరచిపోతున్నాము అని అంటున్నారు. ఎందుకు మర్చిపోతున్నారు? చాలా సమయం యొక్క సంస్కారం, పాత సంస్కారం అని అంటున్నారు కానీ ఎప్పుడైతే మరజీవ అయిపోయారో చనిపోయిన తరువాత ఏమి చేస్తారు? అగ్ని సంస్కారం చేస్తారు కదా! పాత వాటిని సంస్కారం చేసారు అప్పుడే క్రొత్త జన్మ తీసుకున్నారు. ఎప్పుడైతే దహనం చేసేసారో అప్పుడు పాత సంస్కారాలు ఎక్కడి నుండి వచ్చాయి? శరీరాన్ని దహనం చేస్తే నామ రూపాలు ఉండవు. ఒకవేళ ఎవరైనా ఫలానా వారు అని అంటే వారు ఉండేవారు ఇప్పుడు లేరు అని చెప్తారు. శరీరం దహనం చేసిన తర్వాత శరీరం సమాప్తి అయిపోతుంది. మరి బ్రాహ్మణ జీవితంలో ఏమి దహనం చేయాలి? శరీరం అయితే అదే. కానీ పాత సంస్కారాలని, పాత స్మృతులని, స్వభావ సంస్కారాలని దహనం చేస్తున్నారు. అప్పుడే మరజీవ అంటారు. ఎప్పుడైతే దహనం చేసేసారో అప్పుడు పాత సంస్కారాల ఎక్కడ నుండి వస్తాయి? ఒకవేళ దహనం చేసిన మనుష్యులు మరలా మీ ఎదురుగా వస్తే ఏమంటారు? భూతం అంటారు కదా!అలాగే ఇక్కడ కూడా పాత సంస్కారాలను దహనం చేసిన తర్వాత మరలా మేల్కొంటే వాటిని ఏమంటారు?దీనిని కూడా మాయ యొక్క భూతం అని అంటారు కదా! భూతాలను పారద్రోలుతారు కదా! వాటి గురించి వర్ణన కూడా చేయరు. మీరు పాత సంస్కారాలు అంటూ మిమ్మల్ని మీరు మోసం చేసుకుంటున్నారు. ఒకవేళ మీకు పాత విషయాలు ఇష్టంగా అన్పిస్తే చాలా పురాతనమైన ఆది సంస్కారాలని జ్ఞాపకం చేసుకోండి. ఇవి మధ్య కాల సంస్కారాలు.పురాతనమైనవి కావు. మీరు మధ్య వాటిని జ్ఞాపకం చేయటం అంటే అలజడి అవ్వటం. అందువలన ఎప్పుడు కూడా ఈ బలహీన విషయాలు ఆలోచించకండి. సదా ఇవే రెండు మాటలు జ్ఞాపకం ఉంచుకోండి – పిల్లల నుండి యజమానిగా అవ్వాలి అని. పిల్లలం అనే స్మృతి ద్వారానే యజమానులం అని స్మృతి స్వతహాగా వస్తుంది. పిల్లలుగా అవ్వటం రావటంలేదా?

పిల్లలుగా అవ్వండి అంటే అన్ని బరువుల నుండి తేలికగా అవ్వండి. అప్పుడప్పుడు నాది, అప్పుడప్పుడు నీది – ఇదే కష్టంగా చేస్తుంది. ఏదైనా కష్టం వచ్చినప్పుడు నీ పని నువ్వే చేయాలి అంటున్నారు. మరియు సహజమైనది అయినప్పుడు నాది అంటున్నారు. “నాది” అనేది సమాప్తి అవ్వడం అంటే పిల్లలు నుండి యజమానిగా అవ్వటం. బాబా బీదవారిగా అవ్వండి అని చెప్తున్నారు. ఈ శరీర రూపి ఇల్లు కూడా మనది కాదు. ఇది అద్దెకు లభించింది. కేవలం ఈశ్వరీయ సేవకి బాబా అద్దెకు ఇచ్చారు, నిమిత్తంగా చేసారు. ఇది ఈశ్వరుని తాకట్టు వస్తువు. మీరు అన్నీ నీవేనంటూ బాబాకి ఇచ్చేసారు. ఈ ప్రతిజ్ఞ చేసారు కదా లేక మర్చిపోయారా? సగం, నీది, సగం నాది అని ప్రతిజ్ఞ చేసారా? ఒకవేళ నీది అని చెప్పి నాదిగా భావించి కార్యంలో ఉపయోగిస్తే ఏమౌతుంది?


Created by Universal Document Converter

దాని ద్వారా సుఖం లభిస్తుందా? సఫలత లభిస్తుందా? అందువలన తాకట్టుగా భావించి నీది అని భావించి నడిస్తే పిల్లల నుంచి యజమాని అయ్యి సంతోషంలో స్వతహాగానే ఉంటారు అర్థమైందా! ఈ ఒక్క పాఠం పక్కాగా ఉంచుకోండి. పాఠం పక్కాగా చేసుకున్నారా? లేక మీ మీ స్థానాలకి వెళ్ళి మర్చిపోతారా? మర్చిపోనివారిగా అవ్వండి!

సదా ఆత్మిక నషాలో ఉంటూ పిల్లలు నుండి యజమానిగా అయ్యే పిల్లలకు, సదా పిల్లవాని స్థితి అంటే నిశ్చింత చక్రవర్తి యొక్క స్మృతిలో ఉండే వారికి, సదా లభించిన తాకట్టు వస్తువుని నిమిత్తంగా అయ్యి సేవలో ఉపయోగించే పిల్లలకు, సదా క్రొత్త ఉత్సాహం, క్రొత్త ఉల్లాసంలో ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సత్యమైన సేవాధారి యొక్క గుర్తులు.....11-12-85

సదా దాత శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు స్నేహ సాగరుడైన బాప్‌దాదా తన యొక్క స్నేహి పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డలో మూడు విశేషతలు చూస్తున్నారు. ప్రతీ ఒక్క బిడ్డ మూడు విశేషలతలో ఎంతవరకు సంపన్నంగా అయ్యారు అని. ఆ మూడు విశేషతలు 1. స్నేహం 2. సహయోగం అంటే సహజ యోగం మరియు 3.శక్తి స్వరూపం అంటే నడుస్తూ, తిరుగుతూ చైతన్య లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్. ప్రతి సంకల్పం, మాట, కర్మ ద్వారా ఈ మూడు స్వరూపాలు ప్రత్యక్ష స్వరూపంలో అందరికి అనుభవం అవ్వాలి. కేవలం స్వయానికే కాదు. ఇతరులకి కూడా ఈ మూడు విశేషతలు అనుభవం అవ్వాలి. ఏవిధంగా అయితే బాబా స్నేహ సాగరుడో అదేవిధంగా మాస్టర్ సాగరుని ముందు జ్ఞాని లేక అజ్ఞాని ఆత్మలు వచ్చినప్పుడు స్నేహాన్ని అనుభవం చేసుకోవాలి. స్నేహం యొక్క మాస్టర్ సాగరుని యొక్క అలలు స్నేహం యొక్క అనుభూతిని చేయిస్తాయి. ఎలా అయితే, లౌకిక ప్రకృతి యొక్క సముద్రం ఒడ్డుకి ఎవరు వెళ్ళినా కానీ శీతలత, శాంతి యొక్క అనుభవాన్ని స్వతహాగానే చేయిస్తుంది అదేవిధంగా మాస్టర్ స్నేహసాగరుని ద్వారా ఆత్మిక స్నేహం యొక్క అనుభూతి అవ్వాలి. సత్యమైన స్నేహం యొక్క ప్రాప్తి స్థానానికి చేరుకున్నాము అని అనుభవం చేసుకోవాలి. ఆత్మిక స్నేహం యొక్క అనుభూతి, ఆత్మిక సువాసన వాయుమండలంలో అనుభవం అవ్వాలి. బాబాకి స్నేహి అయ్యాము అని అందరు చెప్తారు, బాబాకి కూడా తెలుసు అందరికీ బాబాపై స్నేహం ఉంది అని. కానీ ఇప్పుడు స్నేహం యొక్క సువాసనని విశ్వంలో వ్యాపింపచేయాలి. ప్రతి ఆత్మకి ఈ సువాసన యొక్క అనుభవం చేయించాలి. ప్రతి ఒక్క ఆత్మ వీరు శ్రేష్ఠ ఆత్మ అని వర్ణన చేయాలి. కేవలం బాబాకి స్నేహిగా అవ్వటం కాదు, సర్వులకు సదా స్నేహిగా అవ్వాలి. ఈ రెండు అనుభూతులు సర్వులకి మరియు సదా ఎప్పుడైతే అవుతాయో అప్పుడే మిమ్మల్ని మాస్టర్ స్నేహసాగరులు అని అంటారు. ఈ రోజుల్లో ప్రపంచంలో ఆత్మలు సత్యమైన ఆత్మిక స్నేహం యొక్క ఆకలితో ఉన్నారు. స్వార్థం యొక్క స్నేహం చూసి చూసి ఆ స్నేహం ద్వారా మనస్సు అతీతం అయిపోయింది. అందువలన ఆత్మిక స్నేహం యొక్క కొన్ని ఘడియలు అనుభూతి


Created by Universal Document Converter

అయినా అది జీవితానికి తోడుగా భావిస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు- స్నేహం యొక్క విశేషతలో ఇతర ఆత్మల పట్ల, కర్మలో మరియు సేవలో ఎంతవరకు సఫలత పొందారు? అని. కేవలం మీ మనస్సులో మీరే సంతోష పడటం లేదు కదా! నేను చాలా స్నేహిని అని. ఒకవేళ స్నేహం లేకపోతే బాబా వారిగా ఎలా అవుతాము అని అంటారు. బ్రాహ్మణ జీవితంలో ఏవిధంగా ముందుకి వెళ్తాము అంటారు. ఇలా మీ మనస్సుతో మీరు సంతుష్టంగా ఉన్నారు. ఇది బాప్‌దాదాకి కూడా తెలుసు మరియు మీ వరకు సంతుష్టంగా ఉండటం ఇది మంచిదే! కానీ పిల్లలైన మీరందరూ బాబాతో పాటు సేవాధారులు. సేవ కొరకే ఈ తనువు, మనస్సు, ధనం సేవ కొరకే, మీ అందరిని బాబా నిమిత్తంగా చేసి ఇచ్చారు. సేవాధారి యొక్క కర్తవ్యం ఏమిటి? ప్రతి విశేషతను సేవలో ఉపయోగించడం. ఒకవేళ మీ విశేషతను సేవలో ఉపయోగించకపోతే ఆ విశేషత వృద్ధి అవ్వదు. కొంతమంది పిల్లలు మేము బాబావారిగా అయ్యాము, రోజూ వస్తున్నాము కూడా, పురుషార్థంలో కూడా నడుస్తున్నాము, నియమాలు పాలన చేస్తున్నాము కానీ పురుషార్థంలో ఏదైతే వృద్ధి పొందాలనుకుంటున్నామో అది అనుభవం అవ్వటంలేదు అని. నడుస్తున్నారు కానీ ముందుకి వెళ్ళటంలేదు. దీనికి కారణం ఏమిటి? విశేషతలను సేవలో ఉపయోగించడంలేదు. కేవలం జ్ఞానం చెప్పటం, 7 రో॥ల కోర్సు చెప్పటం ఇదే సేవ కాదు. వినిపించడం అనేది ద్వాపరయుగం నుంచి పరంపరగా వస్తూ ఉంది కానీ ఈ బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత వినిపించడం అంటే ఏదొకటి ఇవ్వటం, భక్తిమార్గంలో వినిపించటం అంటే ఏదొకటి తీసుకుంటారు కానీ ఇక్కడ వినిపించటం అంటే ఏదొకటి ఇవ్వటం. దాత యొక్క పిల్లలు, సాగరుని యొక్క పిల్లలు కనుక ఎవరైనా సంపర్కంలోకి వచ్చినా ఏదో ఒకటి తీసుకుని వెళ్తున్నాము అని అనుభవం చేసుకోవాలి. కేవలం విని వెళ్ళిపోకూడదు. జ్ఞానంతో అయినా, స్నేహం యొక్క ధనం తో అయినా లేదా స్మృతి బలం యొక్క ధనంతో అయినా, శక్తుల యొక్క ధనంతో అయినా, సహయోగం యొక్క ధనంతో అయినా చేయి అంటే బుద్ధి నింపుకుని వెళ్ళాలి. దీనినే సత్యమైన సేవ అంటారు. సెకను యొక్క దృష్టి లేక రెండు మాటల ద్వారా, మీ శక్తిశాలి సంకల్ప తరంగాల ద్వారా, సంపర్కం ద్వారా దాత అయ్యి ఇవ్వాలి. అటువంటి వారే సత్యమైన సేవాధారులు. ఈవిధంగా దాత అయ్యి ఇచ్చేవారు ప్రతి సమయం వృద్ధిని మరియు ఉన్నతిని పొందుతున్నట్లు అనుభవం చేసుకుంటారు. లేకపోతే వెనకకి వెళ్ళటంలేదు కానీ ఎంత ముందుకి వెళ్ళాలనుకుంటున్నామో అంత ముందెకి వెళ్ళటంలేదు అని. అందువలన దాతగా అవ్వండి. అనుభవం చేయించండి.ఇలా సహయోగి లేక సహజయోగిగా స్వయం కూడా అవ్వాలి మరియు ఇతరులను కూడా సహయోగం యొక్క ఉత్సాహ, ఉల్లాసాల అల సహయోగిగా చేస్తుంది. మీ సహయోగం యొక్క విశేషత ద్వారా సర్వ ఆత్మలకి వీరు మా సహయోగి అని అనుభవం అవుతుంది. ఏ బలహీనస్థితిలో ఉన్నా అయినా లేక పరిస్థితి యొక్క సమయంలో సహయోగం ద్వారా ముందుకి తీసుకువెళ్ళాలి. సహయోగం యొక్క విశేషత ద్వారా అందరికి మీ ఆత్మపట్ల విశేషమైన అనుభవం అవుతుంది. దీనినే విశేషతను సేవలోకి ఉపయోగించటం అంటారు. మీరు బాబాకి సహయోగియే కానీ బాబా విశ్వ సహయోగి పిల్లల పట్ల కూడా ప్రతి ఆత్మ నుండి వీరు కూడా బాబా సమానంగా సర్వులకి సహయోగి అవ్వాలి అనే అనుభవం యొక్క మాట రావాలి. వ్యక్తిగతంగా ఒకరికి, ఇద్దరికి సహయోగిగా కాదు. అది స్వార్థం యొక్క సహయోగం అవుతుంది. హద్దు యొక్క సహయోగం అవుతుంది. సత్యమైన


Created by Universal Document Converter

సహయోగిగా, అనంతమైన సహయోగిగా అవ్వాలి. మీ అందరి బిరుదు ఏమిటి? విశ్వకళ్యాణకారులా లేక కేవలం సేవాకేంద్రం యొక్క కళ్యాణకారులా? దేశం యొక్క కళ్యాణకారులా? లేక కేవలం క్లాస్‌కి వచ్చే విద్యార్థుల యొక్క కళ్యాణకారులా? ఈవిధమైన బిరుదు లేదు కదా! విశ్వకళ్యాణకారులు, విశ్వయజమానిగా అయ్యేవారా లేక కేవలం మీ మహల్‌కి యజమానిగా అయ్యేవారా? ఎవరైతే కేవలం సేవాకేంద్రం యొక్క హద్దులో ఉంటారో వారు కేవలం మహల్‌కి యజమానిగా అవుతారు. కానీ మీరు బేహద్ బాబా ద్వారా బేహద్ వారసత్వం తీసుకుంటున్నారు. హద్దు యొక్క వారసత్వం కాదు. కనుక సర్వులపట్ల సహయోగం యొక్క విశేషతను కార్యంలోకి తీసుకురావాలి. అటువంటి వారినే సహయోగి ఆత్మ అంటారు. ఈ విధి ద్వారా శక్తిశాలి ఆత్మ సర్వశక్తులను కేవలం స్వయం పట్లే కాకుండా సర్వులపట్ల సేవలో ఉపయోగిస్తుంది. కొందరిలో సహన శక్తి ఉండదు. మీ దగ్గర ఉంది. ఆశక్తి ఇతరులకి ఇవ్వాలి. ఇదే శక్తిని సేవలో ఉపయోగించటం.కేవలం నేను సహనశీలతతో ఉంటున్నాను అని ఆలోచించకండి. కానీ మీ సహనశీలత గుణం యొక్క లైట్, మైట్ ఇతరుల వరకు చేరాలి. లైట్ హౌస్ యొక్క ప్రకాశం కేవలం స్వయానికే ఉండదు. ఇతరులకి వెలుగు ఇచ్చేదిగా, మార్గం చెప్పేదిగా ఉంటుంది. ఈ విధంగా శక్తి రూపంగా అంటే లైట్-హౌస్, మైట్-హౌస్‌గా అయ్యి ఇతరులకి దాని లాభాన్ని అనుభవం చేయించాలి. వారు నిర్బలత యొక్క అంధకారం నుంచి శక్తి యొక్క వెలుగులోకి వచ్చినట్లు అనుభవం చేసుకోవాలి. ఈ ఆత్మ యొక్క శక్తి ద్వారా నన్ను కూడా శక్తివంతంగా చేయటంలో సహయోగి అయ్యింది అని అనుభవం చేసుకోవాలి. వారు నిమిత్తంగా అయ్యి బాబాతో సంబంధం జోడింపచేస్తారు. సహయోగం ఇచ్చి తమతో తగుల్కొనేటట్లు చేయరు. బాబా ఇచ్చిన బహుమతిని ఇస్తున్నాను అనే ఈ స్మృతి మరియు శక్తిద్వారా విశేషతలని సేవలో ఉపయోగిస్తారు. ఇదే సత్యమైన సవాధారికి గుర్తు. ప్రతి కర్మలో వారి ద్వారా బాబా కనిపిస్తారు. వారి ప్రతి మాట ప్రతి ఒక్కరికి బాబా స్మృతి ఇప్పిస్తుంది. ప్రతి విశేషత ద్వారా దాత వైపు సైగ చేయిస్తుంది.సదా బాబాయే కనిపిస్తారు. వారు మిమ్మల్ని చూడకుండా బాబాని చూస్తారు. నా సహయోగి అనుకోవటం - ఇదే సత్యమైన సేవాధారికి గుర్తు కాదు. సంకల్పమాత్రంగా కూడా నా విశేషత కారణంగా వీరు నాకు చాలా సహయోగి అయ్యారు అని అనుకోకూడదు. సహయోగికి సహయోగం ఇవ్వటం నా పని అని అనుకోవాలి. ఒకవేళ బాబాని చూడకుండా మిమ్మల్ని చూస్తే అది సేవ కాదు. ఇది ద్వాపరయుగం గురువుల వలె బాబాకి విమ్ముఖంగా చేసినట్లు. బాబాని మరిచిపోతే అది సేవ కాదు. ఇది పడేయటం, పైకి ఎక్కించటం కాదు. ఇది పుణ్యం కాదు, పాపం. ఎందుకంటే బాబా లేకపోతే పాపం తప్పకుండా ఉంటుంది. కనుక సత్యమైన సేవాధారి సత్యం వైపే సంబంధం జోడిస్తారు.

బాప్‌దాదాకి అప్పుడప్పుడు పిల్లల యొక్క లక్ష్యం, లక్షణాలు చూసి నవ్వు వస్తుంది. బాబా దగ్గరికి చేర్చాలి, కానీ తమ దగ్గరకి చేర్చుకుంటున్నారు. ధర్మపితలు గురించి చెప్తారు కదా - వారు పై నుండి క్రిందకు తీసుకువచ్చేస్తారు అని. పైకి తీసుకువెళ్ళరు. ఈవిధమైన ధర్మపితలుగా అవ్వకండి. పిల్లలు అక్కడక్కడ స్పష్టమార్గంలో వెళ్ళడానికి బదులు సందుల్లో చిక్కుకుపోతున్నారు. మార్గం మారిపోతున్నారు. అందువలన నడుస్తున్నారు కానీ గమ్యానికి చేరుకోవడం లేదు. సత్యమైన సేవాధారి అని ఎవరిని అంటారో? అర్థమైందా! ఈ మూడు శక్తులను లేక విశేషతలను బేహద్ దృష్టి ద్వారా బేహద్ వృత్తి ద్వారా సేవలో ఉపయోగించండి. మంచిది.


Created by Universal Document Converter

సదా దాత యొక్క పిల్లలు దాతగా అయ్యి ప్రతి ఆత్మను నిండుగా చేసేవారికి, ప్రతి ఖజానాను సేవలో ఉపయోగించి ప్రతి సమయం వృద్ధి పొందేవారికి, సదా బాబా ద్వారా లభించిన విశేషతలను ప్రభు ప్రసాదంగా భావించి ఇతరులకు కూడా ప్రభు ప్రసాదం ఇచ్చేవారికి, సదా ఒకనివైపే సైగ ఇచ్చి ఏకీరసంగా చేసేవారికి, ఇలా సదా మరియు సత్యమైన సేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మధువనం నివాసియులతో అవ్యక్త బాప్‌దాదా యొక్క ఆత్మిక సంభాషణ ...... 14-12-85

ఈరోజు విశ్వరచయిత బాబా తన యొక్క మాస్టర్ రచయిత పిల్లలను చూస్తున్నారు. మాస్టర్ రచయితలు తమ యొక్క రచన స్మృతిలో ఎంతవరకు స్థితులై ఉంటున్నారు అని చూస్తున్నారు. రచయిత అయిన మీ అందరి మొదటి రచన ఈ దేహం. ఈ దేహరూపి రచన యొక్క రచయితగా ఎంతవరకు అయ్యారు? దేహరూపి రచన అప్పుడప్పుడు రచయిత అయిన మిమ్మల్ని ఆకర్షితం చేసుకుని రచన స్థితిని మరిపింపచేయటం లేదు కదా? యజమాని అయ్యి ఈ రచనని సేవలో ఉపయోగిస్తున్నారా? ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఏది కావాలంటే అది యజమాని అయ్యి చేస్తున్నారా? మొట్టమొదట ఈ దేహం యొక్క యజమాని స్థితి యొక్క అభ్యాసమే ప్రకృతికి యజమానిగా, విశ్వానికి యజమానిగా చేస్తుంది. ఒకవేళ దేహం యొక్క యజమాని స్థితిలో సంపూర్ణ సఫలత పొందకపోతే విశ్వానికి యజమాని స్థితిలో కూడా సంపన్నంగా కాలేరు. వర్తమాన సమయం యొక్క ఈ జీవితమే భవిష్యత్తుకి అద్దం వంటిది. ఈ అద్దం ద్వారా స్వయం యొక్క భవిష్యత్తు స్పష్టంగా చూడవచ్చు. మొదట ఈ దేహం యొక్క సంబంధం మరియు సంస్కారానికి అధికారి అవ్వటం ఆధారంగానే యజమాని స్థితి సంస్కారం తయారౌతుంది. సంబంధంలో అతీతస్థితి మరియు ప్రియమైన స్థితి ఇదే యజమాని స్థితికి గుర్తు. సంస్కారాలలో నిర్మాణ స్థితి(గౌరవం కోరుకోకుండా ఉండటం) మరియు నిర్మాణం (సత్యయుగం యొక్క స్థాపన) ఈ రెండు విశేషతలు యజమాని స్థితికి గుర్తు. వెనువెంట సర్వ ఆత్మల సంపర్కంలోకి రావడం, స్నేహి అవ్వడం. మనస్ఫూర్వక స్నేహం యొక్క ఆశీర్వాదాలు మరియు శుభభావన సర్వుల మనస్సు నుండి ఈ ఆత్మకి వస్తాయి. తెలిసినా, తెలియకపోయినా, దూర సంబంధీకులైనా, సంపర్కంలో వారైనా కానీ వీరు నా వారు అని అనుభవం చేసుకుంటారు. స్నేహం ద్వారా "నాది" అనేది అనుభవం అవుతుంది. దూర సంబంధం అయినా కానీ స్నేహం సంపన్నతని అనుభవం చేయిస్తుంది. విశ్వ యజమాని లేక దేహం యొక్క యజమాని స్థితి యొక్క అభ్యాసీ ఆత్మల ద్వారా వారు ఎవరి సంపర్కంలోకి వచ్చినా ఆ విశేష ఆత్మ ద్వారా దాత స్థితి అనుభవం అవుతుంది, ఈ విశేషత వారిలో ఉంటుంది. వీరు తీసుకునేవారు అని. ఎవరి సంకల్పంలో కూడా రాదు. ఆ ఆత్మ ద్వారా సుఖం యొక్క దాత స్థితి లేక శాంతి, ప్రేమ, ఆనందం, సంతోషం, సహయోగం, ధైర్యం, ఉత్సాహ, ఉల్లాసాలు ఏదో ఒక విశేషత యొక్క దాత స్థితి అనుభవం అవుతుంది. సదా విశాలబుద్ధి మరియు విశాల హృదయం యొక్క అనుభవం అవుతుంది.దీనినే మీరు పెద్ద మనస్సు అని


Created by Universal Document Converter

అంటారు కదా! ఇలా అనుభవం అవుతుంది. ఇప్పుడు ఈ గుర్తులు ద్వారా నేను ఏవిధంగా అవుతాను? అని స్వయాన్ని పరిశీలించుకోండి. అద్దం అందరి దగ్గర ఉంది. ఎంత స్వయాన్ని స్వయం తెలుసుకుంటారో అంత ఇతరులు తెలుసుకోలేరు కనుక స్వయాన్ని తెలుసుకోండి.

ఈరోజు కలుసుకోవడానికి వచ్చారు. అయినప్పటికి అందరు వచ్చారు కనుక బాప్‌దాదా కూడా పిల్లలందరికి స్నేహంతోపాటు గౌరవం కూడా ఇస్తున్నారు. అందువలనే ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. మధువనం వారు తమ అధికారాన్ని వదిలి పెట్టడంలేదు. సమీపంగా కూర్చున్నారు. అన్ని విషయాలలో నిశ్చింత అయ్యి కూర్చున్నారా? బయట ఉండేవారికి శ్రమ చేయవలసి ఉంటుంది. సంపాదించడం మరియు తినడం, ఇది తక్కువ శ్రమ కాదు. మధువనంలో సంపాదించాలనే చింతే లేదు కదా! కుటుంబం వారు సహించవలసి వస్తుంది మరియు ఎదుర్కోవల్సి కూడా వస్తుంది ఇది బాప్‌దాదాకి కూడా తెలుసు.హంసలు మరియు కొంగల మధ్య ఉంటూ మీ ఉన్నతి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. కానీ, మీరు కొన్ని విషయాలలో స్వతహాగానే అతీతంగా అయిపోయారు. విశ్రాంతితో ఉంటున్నారు, విశ్రాంతితో తింటున్నారు మరియు విశ్రాంతితో చేస్తున్నారు. బయట ఆఫీసుకి వెళ్ళేవారు, రోజంతటిలో విశ్రాంతిగా ఉంటారా? ఇక్కడ శరీరానికి కూడా విశ్రాంతి, బుద్ధికి కూడా విశ్రాంతి లభిస్తుంది. కనుక మధువనం నివాసీల స్థితి అందరికంటే మొదట నెంబర్ అయ్యింది కదా! ఎందుకంటే ఒకే పని. చదువుకుంటున్నా బాబా చదువు చదువుకుంటున్నారు, సేవ కూడా యజ్ఞ సేవ చేస్తున్నారు. ఇది అనంతమైన తండ్రి యొక్క అనంతమైన ఇల్లు. ఒకే విషయం. రెండవది ఏమి లేదు. నా సేవాకేంద్రం అనేది కూడా ఉండకూడదు. మధువన నివాసీలకు కొన్ని విషయాలలో సహజ పురుషార్థం మరియు సహజ ప్రాప్తి ఉంది. మధువనం వారు గోల్డెన్ జూబ్లీ ప్రోగ్రామ్ తయారుచేసారు కదా! కేవలం ఉత్సవం కాదు. దీనికి కరపత్రాలు ముద్రించారు ఇది విశ్వసేవ. స్వయం స్థితికి ఏమి తయారుచేసుకున్నారు? స్వయం వేదికపై ఏ పాత్ర అభినయిస్తారు? ఆ వేదికపైకి అయితే ఉపన్యాసకులను తయారుచేసుకునే ప్రోగ్రామ్ తయారుచేసుకున్నారు కానీ స్వయం యొక్క స్థితికి ఏమి ప్రోగ్రామ్ తయారుచేసుకున్నారు? ఇంటి నుంచే ఉద్ధరణ ప్రారంభించేవారు అంటే మధువనం నివాసీలే కదా! ఏదైనా ఉత్సవం జరిగితే ఏమి చేస్తారు? (దీపం వెలిగిస్తారు). గోల్డెన్ జూబ్లీ యొక్క దీపం ఎవరు వెలిగిస్తారు? ప్రతి విషయం ఎవరు ప్రారంభిస్తారు? మధువనం నివాసీయులలో ధైర్యం, ఉల్లాసం, వాయుమండలం అన్నీ సహయోగిగా ఉన్నాయి. ఎక్కడ అన్ని సహయోగిగా ఉంటాయో అక్కడ అన్నీ సహజం అవుతాయి. కేవలం ఒక విషయం చేయాలి అది ఏమిటి?

బాప్‌దాదా పిల్లలందరిపై ఇదే శ్రేష్ఠ ఆశ పెట్టుకుంటారు - ప్రతి ఒక్కరు బాబా సమానంగా అవ్వాలి అని. సంతుష్టంగా ఉండటం మరియు సంతుష్టంగా చేయటం ఇదే విశేషత. మొదటి ముఖ్య విషయం- స్వయంతో అంటే మీ పురుషార్థంతో, మీ స్వభావ, సంస్కారాలతో బాబాని ఎదురుగా పెట్టుకుని సంతుష్టంగా ఉన్నానా? అని పరిశీలించుకోండి. నేను సంతుష్టంగా ఉన్నాను అని అనుకోవటం కాదు. శక్తిననుసరించి చేసుకోవటం ఇది వేరే విషయం. కానీ స్వయం సంతుష్టంగా ఉండటం మరియు ఇతరులని సంతుష్టం చేయటం ఇదే సంతుష్టత యొక్క మహానత. వీరు యదార్థ రూపంలో సంతుష్ట ఆత్మ అని ఇతరులు కూడా అనుభవం చేసుకోవాలి. సంతుష్టతలో అన్నీ వచ్చేస్తాయి. అలజడి అవ్వకూడదు మరియు అలజడి చేయకూడదు ఇదే సంతుష్టత. అలజడి


Created by Universal Document Converter

చేసేవారు చాలా మంది ఉంటారు కానీ స్వయం అలజడి కాకూడదు. అగ్ని యొక్క సెగ నుండి స్వయాన్ని స్వయం రక్షణగా ఉంచుకోవాలి. ఇతరులను చూడకూడదు. నేను ఏమి చేయాలి అని స్వయాన్ని చూసుకోవాలి. నేను నిమిత్తంగా అయ్యి ఇతరులకు శుభభావన, శుభకామన యొక్క సహయోగం ఇవ్వాలి. ఇదే విశేష ధారణ.దీనిలో అన్నీ వచ్చేస్తాయి. వీరి యొక్క గోల్డెన్ జూబ్లీ కూడా చేస్తారు కదా! నిమిత్తంగా మధువనం నివాసీయులది కానీ అందరిది. మోహజీత్ యొక్క కథ విన్నారు కదా! అలా సంతుష్టత యొక్క కథ తయారుచేయండి. ఎవరికి దగ్గరికి ఎవరు వెళ్ళినా, ఎవరు ఎంతగా లోతుగా పరీక్షించినా అందరి నోటి నుండి, అందరి మనస్సు నుండి సంతుష్టత యొక్క విశేషత అనుభవం అవ్వాలి.వీరు ఇంతే అని అనకూడదు. నేను ఎలా అయినా తయారై ఇతరులను కూడా తయారుచేయాలి అనే సంకల్పం ఉండాలి.ఈ చిన్న విషయం వేదికపై చూపించండి. మంచిది!

## కుడిభుజంగా ఎలా అవ్వాలి? ....16-12-85

సదా ముక్తుడు, సదా సమర్ధుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన అనేక భుజాలను చూస్తున్నారు. 1.భుజాలు అంటే ప్రత్యక్ష కర్మ చేయడానికి ఆధారం, ప్రతి ఆత్మ భుజాల ద్వారానే కర్మ చేస్తుంది. 2. భుజాలు అంటే సహయోగానికి గుర్తు. సహయోగి ఆత్మను కుడిభుజం అని అంటారు. చేతులు భుజాలకు సాధనం. 3.భుజాలు అంటే శక్తి రూపంలో కూడా చూపిస్తారు. అందువలనే బాహుబలం అని అంటారు. 4.భుజం అంటే చేయి – స్నేహానికి గుర్తు.అందువలనే ఎప్పుడైనా స్నేహంతో కలుసుకునేటప్పుడు పరస్పరం చేయి, చేయి కలుపుకుంటారు.భుజాల యొక్క విశేష స్వరూపం మొదట చెప్పాను కదా– సంకల్పాన్ని కర్మలో ప్రత్యక్షం చేయటం. మీరందరు బాబాకి భుజాలు. కనుక ఈ నాలుగు విశేషతలు మీలో కనిపిస్తున్నాయా?ఈ నాలుగు విశేషతల ద్వారా నేను ఏ భుజాన్ని? అని స్వయానికి స్వయం తెలుసుకోగలుగుతారు. అందరు భుజాలే కానీ ఈ విశేషతలతో కుడి భుజమా? లేక ఎడమభుజమా? అనేది పరిశీలించుకోండి.

మొదటి విషయం – బాబా యొక్క ప్రతి శ్రేష్టసంకల్పాన్ని, మాటను కర్మలో అంటే ప్రత్యక్ష జీవితంలోకి ఎంత వరకు తీసుకువచ్చాను? అని చూసుకోండి. కర్మ అనేది అన్నింటిని ప్రత్యక్షంగా చూపించే వస్తువు.కర్మని అందరు చూస్తారు మరియు సహజంగా తెలుసుకోగలుగుతారు, కర్మ ద్వారా అనుభవం చేసుకోగలుగుతారు. అందువలనే అందరు చెప్పటం అందరు చెప్తారు కానీ చేసి చూపించండి అని అంటారు. ప్రత్యక్ష కర్మని చూసి వీరు ఏది చెప్తున్నారో అది సత్యం అని అంగీకరిస్తారు. కర్మ, సంకల్పంతో పాటు మాట కూడా ప్రత్యక్ష రూపాన్ని స్పష్టం చేస్తుంది. ఇలా కుడిభుజంగా అయ్యి ప్రతి కర్మ ద్వారా బాబాని ప్రత్యక్షం చేస్తున్నారా? కుడిభుజం యొక్క విశేషత – వారి ద్వారా సదా శుభమైన మరియు శ్రేష్టమైన కర్మజరుగుతుంది. కుడిభుజం యొక్క కర్మ గతి ఎడమభుజం కంటే వేగంగా ఉంటుంది. సదా శుభమైన మరియు శ్రేష్ట కర్మ వేగంగా జరుగుతుందా? అని పరిశీలించుకోండి. శ్రేష్టకర్మ చేసే కుడిభుజాలేనా! ఒకవేళ ఈ విశేషతలు లేకపోతే స్వతహాగానే


Created by Universal Document Converter

ఎడమభుజాలుగా అయిపోతారు ఎందుకంటే ఉన్నతోన్నతమైన బాబాని ప్రత్యక్షం చేసేది ఉన్నతోన్నతమైన కర్మ. ఆత్మిక దృష్టి ద్వారా, మీ సంతోషం యొక్క ఆత్మిక ముఖం ద్వారా, బాబాని ప్రత్యక్షం చేస్తున్నారా! ఇది కూడా కర్మే కదా! ఇటువంటి శ్రేష్ఠ కర్మధారిగా అయ్యారా?

భుజం అంటే సహయోగానికి గుర్తు. ప్రతి సమయం బాబా కర్తవ్యంలో సహయోగి అయ్యానా? అని పరిశీలించుకోండి. తనువు, మనస్సు, ధనం మూడింటితో సహయోగి అయ్యారా? లేక అప్పుడప్పుడు సహయోగం చేసేవారా? లౌకికంలో కూడా కొంతమంది పూర్తి సమయం పని చేసేవారు ఉంటారు, కొంతమంది కొద్ది సమయం పని చేసేవారిగా ఉంటారు. వారిలో తేడా ఉంటుంది కదా! అప్పుడప్పుడు సహయోగిగా అయ్యేవారి ప్రాప్తిలో మరియు సదా సహయోగిగా అయ్యేవారి ప్రాప్తిలో తేడా ఉంటుంది. ఎప్పుడు సమయం లభిస్తే అప్పుడు సహయోగిగా అవుతున్నారు, ఉత్సాహం వచ్చినప్పుడు సహయోగిగా అవుతున్నారు, మూడ్ వచ్చినప్పుడు సహయోగిగా అవుతున్నారు లేకపోతే సహయోగికి బదులు వియోగిగా అయిపోతున్నారు. కనుక తనువు, మనస్సు, ధనం మూడు రూపాలతో పూర్తి సహయోగిగా అయ్యానా లేక సగమే అయ్యానా? అని పరిశీలించుకోండి. దేహం మరియు దేహ సంబంధీకులు దీనిలో ఎక్కువగా తనువు, మనస్సు, ధనం ఉపయోగిస్తున్నారా లేక బాబా యొక్క శ్రేష్ఠ కార్యంలో ఉపయోగిస్తున్నారా? దేహ సంబంధీకుల కుటుంబం ఎంత పెద్దదో అలాగే దేహం యొక్క కుటంబం కూడా చాలా పెద్దది. కొంతమంది పిల్లలు సంబంధీకుల కుటుంబం నుండి అతీతం అయిపోయారు కానీ దేహం యొక్క కుటుంబానికి తనువు, సంకల్పం, ధనం ఈశ్వరీయకార్యం కంటే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దేహ ప్రవృత్తి యొక్క గృహస్థం కూడా పెద్ద జాలం. ఈ జాలానికి కూడా అతీతంగా ఉండాలి. వీరినే కుడిభుజాలు అని అంటారు. కేవలం బ్రాహ్మణులుగా అయ్యాము, బ్రహ్మాకుమారీ, కుమారులు అని అనిపించుకోవడానికి అధికారిగా అయ్యాము, దీనిని సదాకాలిక సహయోగం అని అనరు. కానీ రెండు కుటుంబాలకు అతీతంగా మరియు బాబా కార్యంలో ప్రియంగా అవ్వాలి. రెండు కుటుంబాల పరిభాష చాలా విస్తారమైనది. దీని గురించి ఎప్పుడైనా స్పష్టంగా చెప్తాను. కానీ ఎంత వరకు సహయోగిగా అయ్యాను? అని స్వయాన్ని పరిశీలించుకోండి.

మూడవ విషయం, భుజం అంటే స్నేహానికి గుర్తు. స్నేహం అంటే కలయిక. దేహధారులు ఒకరికొకరు దేహంతో కలుసుకున్నప్పుడు చేయి, చేయి కలుపుకుంటారు. అలాగే కుడి చేయి అంటే కుడి భుజంగా ఉండేవారి గుర్తు – సంకల్పంలో కలయిక, మాటలో కలయిక, సంస్కారాలలో కలయిక ఉంటుంది.బాబా సంకల్పమే కుడి భుజాల సంకల్పంగా ఉంటుంది. బాబాకి వ్యర్ధ సంకల్పాలు ఉండవు. సదా సమర్ధ సంకల్పం ఉంటుంది ఇదే గుర్తు. బాబా మాట సదా సుఖదాయిగా,సదా మధురంగా, సదా మహావాక్యంగా ఉంటుంది,సాధారణంగా ఉండదు.సదా అవ్యక్త భావం, ఆత్మిక భావంతో ఉంటుంది. వ్యక్తభావంతో ఉండదు. దీనినే స్నేహం అంటే కలయిక అని అంటారు. అలాగే సంస్కారాల కలయిక ఉంటుంది.బాబా యొక్క సంస్కారాలు– సదా విశాలహృదయుడు, కళ్యాణకారి, నిస్వార్ధి ఇలా చాలా విస్తారం ఉంది. సారరూపంలో ఏవైతే బాబా సంస్కారాలు చెప్పానో అవే కుడిభుజాల సంస్కారాలుగా ఉంటాయి. ఇలా సమానంగా అవ్వటం అంటే స్నేహిగా అవ్వటం. కనుక ఎంత వరకు అయ్యాను. అని పరిశీలించుకోండి. నాల్గవ విషయం – భుజం అంటే శక్తి.కనుక ఎంత వరకు శక్తిశాలిగా అయ్యాను? అని ఇది కూడా


Created by Universal Document Converter

పరిశీలన చేసుకోండి. సంకల్పం శక్తిశాలిగా, దృష్టి, వృత్తి శక్తిశాలిగా ఎంత వరకు అయ్యాయి? అని పరిశీలించుకోండి. శక్తిశాలి సంకల్పం, వృత్తి,దృష్టికి గుర్తు. అవి శక్తిశాలిగా అయితే ఎవరినైనా పరివర్తన చేయగలరు. సంకల్పం ద్వారానే శ్రేష్టసృష్టి యొక్క రచన చేయగలరు. వృత్తి ద్వారా వాయుమండలాన్నిపరివర్తన చేయగలరు.దృష్టి ద్వారా అశరీరీ ఆత్మ యొక్క స్వరూపాన్ని అనుభవం చేయించగలరు. ఇటువంటి శక్తిశాలి భుజాలేనా? లేదా బలహీన భుజాలా? ఒకవేళ బలహీనంగా ఉంటే ఎడమ భుజాలు. కుడిభుజాలు అని ఎవరిని అంటారో ఇప్పుడు అర్థమైందా? అందరుభుజాలే కానీ ఏ భుజాలు? ఈ విశేషతలతో స్వయాన్ని తెలుసుకోండి. ఒకవేళ ఎవరైనా మీరు కుడిభుజం కాదు అంటే బుజువు కూడా చేస్తారు మరియు మొండిగా కూడా వాదిస్తారు కానీ స్వయాన్ని ఎవరు, ఏవిధంగా ఉండాలి అనేది తెలుసుకోండి. ఎందుకంటే ఇప్పుడు స్వయాన్ని పరివర్తన చేసుకోవడానికి ఇంకా కొంచెంసమయం ఉంది. నేను మంచిగానే ఉన్నాను అని సోమరితనంతో నడిపించేసుకోకండి.మనస్సు తినేస్తుంది కానీ అభిమానంతో,సోమరితనంతో పరివర్తన చేసుకోకుండా ముందుకి వెళ్ళలేకపోతున్నారు. అందువలన దీని నుండి ముక్తి అవ్వండి. యదార్ధంగా స్వయాన్ని పరిశీలించుకోండి. దీనిలోనే స్వ కళ్యాణం నిండి ఉంది. అర్థమైందా! మంచిది.

సదా స్వ పరివర్తనలో, స్వ చింతనలో ఉండేవారికి, సదా స్వయంలో సర్వ విశేషతలను పరిశీలించుకుని సంపన్నంగా చేసుకునేవారికి,సదా రెండు కుటుంబాలకు అతీతంగా, బాబా కార్యంలో ప్రియంగా ఉండేవారికి, అభిమానం మరియు సోమరితనం నుండి సదా ముక్తిగా ఉండే వారికి, ఇలా తీవ్ర పురుషార్ధి, శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఫాలోఫాదర్....19-12-85

విదేహి మరియు అవ్యక్తబాప్‌దాదా అన్నారు :-

ఈరోజు స్నేహి పిల్లలందరి స్నేహానికి బదులు ఇవ్వడానికి బాప్‌దాదా కలుసు కునేటందుకు వచ్చారు. విదేహి బాప్‌దాదాకి దేహాన్ని ఆధారంగా తీసుకోవలసి వస్తుంది; ఎందుకు? పిల్లలను కూడా విదేహిగా తయారు చేయడానికి. బాబా విదేహి, దేహంలోకి వస్తూ కూడా విదేహి స్వరూపంలో విదేహి స్థితిని అనుభవం చేయిస్తారు. అదేవిధంగా మీరందరు కూడా జీవితంలో ఉంటూ, దేహంలో ఉంటూ విదేహి అనగా ఆత్మ స్థితిలో స్థితులై ఈ దేహం ద్వారా చేయించేవారిగా అయ్యి కర్మ చేయించండి. ఈ దేహం చేసేది, మీరు చేయించే ఆత్మ. ఈ స్థితినే విదేహి స్థితి అని అంటారు. దీనినే ఫాలోఫాదర్ అని అంటారు. సదా తండ్రిని అనుసరించేటందుకు మీ బుద్ధిని రెండు స్థితులలో స్థితులు చేయండి. బాప్ అనగా శివబాబాని అనుసరించే స్థితి - సదా అశరీరి భవ! విదేహి భవ! నిరాకారి భవ! దాదా అనగా బ్రహ్మాబాబాను అనుసరించేటందుకు అవ్యక్త స్థితి భవ! ఫరిస్తా స్వరూప భవ! ఆకారి స్థితి భవ! ఈ రెండు స్థితులలో స్థితులవ్వటమే ఫాలోఫాదర్. వీటి నుండి క్రిందకి అనగా వ్యక్త భావం, దేహాభిమానంలోకి, వ్యక్తి భావంలోకి రాకండి. వ్యక్తి భావం లేదా వ్యక్త భావం అనేవి క్రిందకి తీసుకురావడానికి ఆధారం. అందువలన అన్నింటికీ అతీతంగా ఈ


Created by Universal Document Converter

రెండు స్థితులలో సదా ఉండండి. ఇక మూడవ వాటి గురించి బాప్‌దాదా ద్వారా బ్రాహ్మణ జన్మ తీసుకోగానే లభించిన శిక్షణ ఏమిటంటే పడిపోయే ఈ స్థితిలోకి సంకల్పం ద్వారా లేదా స్వప్నంలో కూడా వెళ్ళకూడదు. ఈ స్థితి పరాయిది. ఎవరైనా కానీ ఆజ్ఞ లేకుండా పరాయి దేశానికి వెళ్తే ఏమవుతుంది? బాప్‌దాదా కూడా ఆజ్ఞ అనే రేఖను గీసేశారు. దీని నుండి బయటకి వెళ్ళకూడదు. ఒకవేళ ఆజ్ఞను అతిక్రమిస్తే అలజడి కూడా అవుతారు, పశ్చాత్తాప పడతారు కూడా. అందువలన సదా గౌరవంలో ఉండేటందుకు, సదా ప్రాప్తి స్వరూప స్థితిలో ఉండేటందుకు సహజ సాధనం - తండ్రిని  అనుసరించండి. అనుసరించటం సహజంగా ఉంటుంది కదా! జీవితంలో బాల్యం నుండి కూడా అనుసరించే అనుభవీలే. బాల్యంలో కూడా నడవడంలో, లేవటంలో, కూర్చోవటంలో తండ్రి పిల్లల వ్రేలు పట్టుకుని అనుసరించమని అంటారు. గృహస్థిగా అయినప్పుడు భార్యాభర్తలను ఒకరినొకరు అనుసరించి నడవమని నేర్పిస్తారు. ఆ తర్వాత గురువుని అనుసరించే శిష్యులుగా అవుతారు ఇలా లౌకిక జీవితంలో కూడా ఆది నుండి అంతిమం వరకు అనుసరించటం ఉంటుంది. అదేవిధంగా అలౌకిక మరియు పారలౌకిక తండ్రి కూడా ఒకే సహజ విషయం యొక్క సాధన చెప్తున్నారు; ఏమి చేయను, ఎలా చేయను, ఇలా చేయనా, అలా చేయనా వీటి యొక్క విస్తారం నుండి విడిపిస్తున్నారు. ప్రశ్నలన్నింటికీ జవాబు ఒకే విషయం - తండ్రిని అనుసరించండి. సాకార రూపంలో కూడా నిమిత్తంగా అయ్యి కర్మను నేర్పించేటందుకు పూర్తి 84 జన్మలు తీసుకున్న బ్రహ్మా ఆత్మ నిమిత్తమయ్యింది.  కర్మలో కర్మబంధన నుండి ముక్తి అవ్వటంలో, కర్మ సంబంధాన్ని నిలుపుకోవటంలో దేహంలో ఉంటూ విదేహి స్థితిలో స్థితులవ్వటంలో, తనువు యొక్క బంధనాలను ముక్తి చేసుకోవటంలో, మనస్సు యొక్క సంలగ్నతలో నిమగ్నమై ఉండే స్థితిలో, ధనం యొక్క ప్రతి నయాపైసాను సఫలం చేసుకోవటంలో సాకార జీవితంలో సాకార బ్రహ్మా నిమిత్తమయ్యారు. కర్మ బంధనలో ఉన్న ఆత్మ కర్మాతీతంగా అయ్యే ఉదాహరణ అయ్యారు. సాకార జీవితాన్ని అనుసరించటం సహజం కదా! పాఠం ఇదే - తండ్రిని అనుసరించటం. తనువు గురించి లేదా సంబంధాల గురించి లేదా ధనం గురించి ప్రశ్నించినా అన్ని ప్రశ్నలకు జవాబు ఒక్కటే - బ్రహ్మాబాబా యొక్క జీవితం. ఈరోజుల్లో విజ్ఞానం వారు ప్రతి ప్రశ్నను కంప్యూటర్‌ని అడుగుతున్నారు. ఎందుకంటే మనుష్యుల బుద్ధి కంటే ఈ కంప్యూటర్ యథార్థమైనది అని అనుకుంటున్నారు. తయారుచేసిన వారికంటే కూడా తయారైన సాధనాన్ని యథార్థంగా భావిస్తున్నారు. శాంతిశక్తి సేన అయిన మీ కోసం అయితే బ్రహ్మాబాబా యొక్క జీవితమే యథార్థ కంప్యూటర్. అందువలన ఏమిటి, ఎలా అనే ప్రశ్నలకు సమాధానం బ్రహ్మాబాబా జీవితం యొక్క కంప్యూటర్‌లో చూడండి. అప్పుడు ఏమిటి, ఎందుకు అనే ప్రశ్నలు మారిపోతాయి. ప్రశ్నచిత్‌లకు బదులు ప్రసన్నచిత్‌లు అయిపోతారు. ప్రశ్నచిత్‌ల బుద్ధి అలజడిగా ఉంటుంది. అందువలనే ప్రశ్నార్థకం కూడా వంకరగా ఉంటుంది. ప్రశ్న రాస్తే వంకరగా ఉన్న ప్రశ్నార్థకం పెట్టాలి కదా? ప్రసన్నచిత్ అంటే బిందువు. బిందువు వంకరగా ఉంటుందా? నలువైపుల ఒకేలా ఉంటుంది. బిందువుని ఏ వైపు నుండి చూసినా కానీ నిదానంగానే ఉంటుంది మరియు ఒకేవిధంగా ఉంటుంది. ముందు నుండి, వెనుక నుండి కూడా ఒకేవిధంగా ఉంటుంది. ప్రసన్నచిత్ అంటే ఏకీరస స్థితిలో ఒకే బాబాని అనుసరించేవారు. అయినా కానీ సారం ఏమి వచ్చింది? సాకార రూపంలో లేదా ఆకార రూపంలో బ్రహ్మాబాబాను అనుసరించండి. బ్రహ్మాబాబాను అనుసరించినా, శివబాబాను అనుసరించినా పదం ఒక్కటే - ఫాలో ఫాదర్. అందువలనే బ్రహ్మా వందే జగద్గురు అని బ్రహ్మాకి మహిమ చేస్తారు. ఎందుకంటే


Created by Universal Document Converter

జగత్తుకంతటికీ అనుసరించడానికి సాకార రూపంలో బ్రహ్మాయే నిమిత్తమయ్యారు. మీరందరు కూడా మిమ్మల్ని మీరు శివకుమారి, శివకుమారులుగా పిలుచుకోవటం లేదు, బ్రహ్మాకుమారి, బ్రహ్మాకుమారులుగానే పిలుచుకుంటున్నారు. సాకార రచనకి నిమిత్తం, సాకార శ్రేష్ఠ జీవితానికి ఉదాహరణగా బ్రహ్మాయే అవుతారు. అందువలనే శివబాబాని సద్గురువు అని అంటారు. నేర్పించేవారిని కూడా గురువు అని అంటారు. జగత్తుకి నేర్పించేవారు బ్రహ్మాయే నిమిత్తమయ్యారు. అందువలన ప్రతి కర్మలో అనుసరించాలి. ఈ లెక్కప్రకారంగానే బ్రహ్మాని జగద్గురువు అని అన్నారు. అందువలనే జగత్తు అంతా బ్రహ్మాకి వందనం చేస్తారు. జగత్‌పిత అనే బిరుదు కూడా బ్రహ్మాకే ఉంది. విష్ణువుని లేదా శంకరుడిని ప్రజాపతి అని అనరు. యజమాని అనే లెక్కతో పతి అని అంటారు. కానీ అసలు పదం – పిత. ఈవిధంగా జగత్తుకి ఎంత ప్రియమో అంతగానే అతీతంగా అయ్యి ఇప్పుడు అవ్యక్త రూపంలో అవ్యక్త స్థితి యొక్క పాఠాన్ని చదివిస్తున్నారు. ఏ ఆత్మకి ఇంత అతీత స్థితి ఉండదు, బ్రహ్మా యొక్క అతీత స్థితి యొక్క కథ మరోసారి చెప్తాను. ఈరోజే చెప్పాలంటే శరీరాన్ని కూడా సంభాళించుకోవలసి ఉంటుంది కదా! అద్దెకు తీసుకున్నారు కనుక మంచి యజమానిగా ఉండటం అంటే శరీరాన్ని, శక్తిని బట్టి ఉపయోగించుకోవాలి. అయినా కానీ బాప్‌దాదాలు ఇద్దరి యొక్క శక్తిశాలి పాత్ర రథాన్ని నడిపించడానికి నిమిత్తమైంది. ఇది కూడా డ్రామాలో విశేష వరదానానికి ఆధారం. కొంతమంది పిల్లలకు ప్రశ్న కూడా వస్తుంది – ఈ రథమే (గుల్జార్‌దాది) ఎందుకు నిమిత్తమైంది? ఇతరులకు ఏమిటి, ఈమెకు కూడా (గుల్జార్‌దాదీకి) వస్తుంది. బ్రహ్మా తన యొక్క జన్మల గురించి ఎలాగైతే మర్చిపోయారో అదేవిధంగా ఈమె కూడా తన వరదానాన్ని మర్చిపోయింది. విశేషంగా సాకార బ్రహ్మా యొక్క ఆది సాక్షాత్కార పాత్ర సమయంలో ఈ బిడ్డకు వరదానం లభించింది. ఆది సమయంలో బ్రహ్మాబాబాతో పాటు ఏకాంత తపస్వి స్థానంలో ఈ ఆత్మ యొక్క విశేష సాక్షాత్కారాల పాత్రను చూసి బ్రహ్మాబాబా ఈ బిడ్డ యొక్క సరళ స్వభావం, అమాయక జీవితం యొక్క విశేషతను చూసి ఈ వరదానాన్ని ఇచ్చారు – ఎలా అయితే ఇప్పుడు ఆదిలో ఈ పాత్రలో బ్రహ్మాబాబాకి తోడు అయ్యింది మరియు తోడుగా కూడా ఉందో అదేవిధంగా ముమ్ముందు బాబాకి తోడుగా అయ్యే, సమానంగా అయ్యే భాద్యత వహిస్తుంది, సేవలో బ్రహ్మాబాబా సమానంగా పాత్ర అభినయిస్తుంది అని వరదానమిచ్చారు. ఆ వరదానమే భాగ్యరేఖ అయిపోయింది మరియు బ్రహ్మాబాబా సమానంగా రథంగా అయ్యే పాత్ర నిర్ణయించబడిపోయింది. ఈ పాత్రను అభినయిస్తున్నందుకు ఈ బిడ్డకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఇంత సమయం ఇంత శక్తిని సమకూర్చుకునే విశేషత ఉన్న కారణంగానే ఈ విశేష బహుమతి లభించింది. అయినా కానీ బాప్‌దాదా శరీరం గురించి అన్నీ చూసుకోవలసి ఉంటుంది. బాజా పాతది కానీ వాయించేవారు శక్తిశాలి. అలాగే, అలాగే అనే పాఠం కారణంగా మంచిగా నడుస్తుంది. కానీ బాప్‌దాదా కూడా విధి మరియు యుక్తీయుక్తంగానే పని చేస్తున్నారు. కలుసుకుంటాను అనే ప్రతిజ్ఞ అయితే ఉంది కానీ విధి సమయానుసారం పరివర్తన అవుతూ ఉంటుంది. 18వ సంవత్సరంలో అన్నీ చెప్తాను, 17వ సంవత్సరాన్ని పూర్తి చేయాల్సిందే. మంచిది.

ఫాలోఫాదర్ చేసే సహజ పురుషార్థి పిల్లలకు, సదా ప్రసన్నచిత్‌గా ఉండే విశేషాత్మలకు, సదా చేయించేవారిగా అయ్యి దేహంతో కర్మ చేయించే మాస్టర్ రచయిత పిల్లలకు, బాప్‌దాదాపై ఉన్న స్నేహాన్ని తమ జీవితం ద్వారా బదులు ఇచ్చే పిల్లలకు స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# కామజీత్ అంటే సదా సర్వ హద్దు కోరికలకు అతీతంగా ఉండేవారు.....23-12-85

దు:ఖహర్త, సుఖకర్త శివబాబా మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా తన చిన్న, శ్రేష్ఠ సుఖీ ప్రపంచాన్ని చూస్తున్నారు.ఒకవైపు చాలా పెద్ద అసారమైన ప్రపంచం, రెండవవైపు చిన్న సుఖీ ప్రపంచం. ఈ సుఖీ ప్రపంచంలో బ్రాహ్మణాత్మలైన మీరు సుఖ,శాంతులతో సంపన్నంగా ఉన్నారు. ఎందుకంటే పవిత్రత, స్వచ్ఛత ఆధారంగానే ఈ సుఖ, శాంతిమయ జీవితం ఉంటుంది. ఎక్కడ పవిత్రత మరియు స్వచ్ఛత ఉంటుందో అక్కడ దు:ఖం, అశాంతి నామమాత్రంగా కూడా ఉండదు.పవిత్రత యొక్క కోటలో ఈ చిన్న సుఖమయ ప్రపంచం ఉంది. ఒకవేళ ఈ పవిత్రత యొక్క కోట నుండి సంకల్పమాత్రంగా అయినా బయటికి వస్తే అప్పుడే దు:ఖం, అశాంతి యొక్క ప్రభావాన్ని అనుభవం చేసుకుంటారు. బుద్ధి రూపి పాదం కోట లోపల ఉంటే సంకల్పంలో ఏమిటి,స్వప్నంలో కూడా దు:ఖం,అశాంతి యొక్క అల రాదు.దు:ఖం, అశాంతి కొద్దిగా అయినా అనుభవం అవుతుంది అంటే తప్పకుండా ఏదోక అపవిత్రత యొక్క ప్రభావం ఉన్నట్లే. కేవలం కామ వికారాన్ని జయించటం, విశ్వాన్ని జయించటం ఇది పవిత్రత కాదు, కానీ కామ వికారం యొక్క వంశం,ఈ హద్దు కోరికలు. కామజీత్ అంటే అన్ని కోరికలను జయంచటం.ఎందుకంటే కోరికలనేవి చాలా విస్తారంగా ఉంటాయి. ఒకటి - వస్తువుల యొక్క కోరిక, రెండు - వ్యక్తి ద్వారా హద్దు ప్రాప్తి యొక్క కోరిక, మూడు - సంబంధం నిలుపుకోవటంలో అనేక రకాలైన హద్దు కోరికలు ఉత్పన్నం అవుతాయి.నాల్గవది - సేవా భావనలో కూడా హద్దు యొక్క కోరిక ఉత్పన్నం అవుతుంది. ఈ నాలుగు రకాలైన కోరికలను సమాప్తి చేసుకోవటం అంటే సదాకాలికంగా దు:ఖం, అశాంతిని జయించటం. ఇప్పుడు ఈ నాలుగు రకాలైన కోరికలను సమాప్తి చేసుకున్నానా? అని స్వయాన్ని అడగండి. ఏ వినాశి వస్తువైనా బుద్ధిని తన వైపు ఆకర్షితం చేసుకుంటుంది అంటే తప్పకుండా ఆ కోరిక యొక్కరూపం తగుల్పాటుగా మారినట్లే.రాయల్‌గా మాకు కోరిక లేదు కానీ మంచిగా అనిపిస్తుంది అని మాట మార్చి చెప్తారు.వస్తువైనా, వ్యక్తి అయినా కానీ ఎవరి పట్ల అయినా విశేష ఆకర్షణ ఉంటే ఆ వ్యక్తి మరియు వస్తువే మంచిగా అనిపిస్తున్నారు అంటే అదే కోరిక. అందరు, అన్నీ మంచిగా అనిపించటం అనేది యదార్థమైనది. కానీ వీరే మంచిగా అనిపిస్తున్నారు అనటం అయదార్థం.

ఈ కోరిక యొక్క రాయల్ రూపం ఏమిటంటే - ఎవరోఒకరి సేవ మంచిగా అనిపించటం, ఎవరోఒకరి పాలనే మంచిగా అనిపించటం, ఎవరోఒకరి గుణాలే మంచిగా అనిపించటం, ఎవరోఒకరి స్వభావమే మంచిగా అనిపించటం. మంచి యొక్క సువాసన తీసుకోవటం మరియు ఆ మంచిని స్వయంలో ధారణ చేయటం వేరే విషయం. కానీ ఈ మంచితనం కారణంగా వీరే మంచివారు - ఇలా మంచిగా అనటం కోరికలోకి మారిపోతుంది. వీరు దు:ఖం, అశాంతిని ఎదుర్కోలేరు. ఒకటి - ఆ మంచి వెనుక పడి స్వయం మంచిగా అవ్వటం నుండి వంచితం అవ్వటం. రెండవది - శత్రుత్వ భావన కూడా క్రిందికి తీసుకువచ్చేస్తుంది. ఒకటి,ప్రభావితం అయ్యే కోరిక, రెండవది, విరోధభావంతో లేదా ఈర్ష్య భావనతో కోరిక. అది కూడా సుఖ, శాంతినిసమాప్తి చేసేస్తుంది. సదా మనస్సు అలజడిలోకి వచ్చేస్తుంది. ప్రభావితం అయిన దానికి


Created by Universal Document Converter

గుర్తు - తగుల్పాటు మరియు లొంగుపాటు.ఇలా ఈర్ష్య లేదా శత్రుత్వ భావంతో ఉండేవారి గుర్తు - మొండితనంతో ఉండటం మరియు ఋజువు చేసుకోవటం. రెండు భావాలలో ఎంత శక్తి, ఎంత సమయం సమాప్తి చేసుకుంటున్నారు! ఇది తెలియటంలేదు. రెండు చాలా నష్టాన్ని ఇస్తాయి. స్వయం కూడా అలజడి అవుతారు మరియు ఇతరులను కూడా అలజడి చేస్తారు. ఆ స్థితి ఉన్న వారికి ఆ సమయంలో వారి నినాదమేమిటంటే - దు:ఖం ఇవ్వటం మరియు దు:ఖంతీసుకోవటమే. ఏది ఏమైనా చేయాల్సిందే, ఆ కోరిక ఆ సమయంలో అలా మాట్లాడుతుంది, బ్రాహ్మణాత్మ మాట్లాడదు. అందువలనే సుఖ,శాంతి యొక్క ప్రపంచం నుండి బుద్ధి రూపి పాదంతో బయటికి వచ్చేస్తుంది. అందువలన ఈ రాయల్ కోరికలపై కూడా విజయీగా అవ్వండి. ఈ కోరికలతో కూడా కోరికంటే ఏమిటో తెలియని స్థితిలోకి రండి.

రెండు భావాలలో నేను ఈ విషయంచేసి చూపిస్తాను అని సంకల్పం చేస్తారు, ఎవరికి చేసి చూపిస్తారు? బాబాకా లేక బ్రాహ్మణ పరివారానికా? ఎవరికి చేసి చూపిస్తారు? ఇది చేసి చూపించటం కాదు, పడిపోయి చూపించటం అనుకోండి. ఇదేమైనా చూపించడానికి అద్భుతమైన విషయమా ఏమిటి! పడిపోవటం ఏమైనా చూసే విషయమా ఏమిటి! నేను సేవ చేసి చూపిస్తాను, నేను పేరుని ప్రఖ్యాతి చేసి చూపిస్తాను ఇలా హద్దు ప్రాప్తి యొక్క నషాతో మాట్లాడుతున్నారు ఈ మాటలు ఉన్నతమైన మాటలా? పరిశీలన చేసుకోండి. మాట్లాడటం సింహంలా మాట్లాడుతున్నారు కానీ మేకలా అవుతున్నారు. ఎలా అయితే ఈరోజుల్లో కొంతమంది సింహం యొక్క, కొంతమంది ఏనుగు యొక్క, కొంతమంది రావణునియొక్క, కొంతమంది రాముడి యొక్క ముఖాలు పెట్టుకుంటున్నారు కదా! అలాగే మాయ సింహం యొక్క ముఖాన్ని పెడుతుంది. నేను ఇది చేసి చూపిస్తాను, ఇది చేస్తాను అంటారుకానీ మాయ తన వశం చేసుకుని మేకలా చేసేస్తుంది. నాది అనేది రావటం అంటే ఏదోక హద్దు కోరికకు వశీభూతం అవ్వటం.యుక్తీయుక్తమైన భాష మాట్లాడండి మరియు భావన కూడా యుక్తీయుక్తంగా పెట్టుకోండి. ఇది తెలివి కాదు కానీప్రతి కల్పం సూర్యవంశీ నుండి చంద్రవంశీగా అయ్యేటందుకు ఓడిపోవటం. కల్ప,కల్పం చంద్రవంశీగా అవ్వాల్సే ఉంటుంది. మరి ఇది ఓటమి అయ్యిందా లేక తెలివి అయ్యిందా? ఇటువంటి తెలివిని చూపించకండి. అభిమానంలోకి రాకండి, అవమానంలోకి రాకండి. కొద్దిగా కూడా సంకల్ప మాత్రంగా కూడా అభిమానం, అవమానం యొక్క భావన లేదు కదా? అని పరిశీలించుకోండి. ఎక్కడ అభిమానం మరియు అవమానం యొక్క భావన ఉంటుందో అక్కడ స్వమానం యొక్క స్థితిలో స్థితులుకాలేరు.స్వమానం అన్ని కోరికలను తొలగిస్తుంది. మరియు సదా సుఖ ప్రపంచంలలో సుఖ,శాంతి యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. దీనినే సర్వ కోరికలను జయించినవారే విశ్వాన్ని జయిస్తారు అని అంటారు. బాప్‌దాదా చిన్న సుఖీ ప్రపంచాన్ని చూస్తున్నారు. సుఖ ప్రపంచం నుండి మీ స్వదేశం నుండి పరాయి దేశంలోకి బుద్ధి రూపి పాదంతో ఎందుకు వెళ్తున్నారు? పరధర్మం, పరదేశం దు:ఖాన్నిచ్చేవి. స్వధర్మం, స్వదేశం సుఖాన్నిచ్చేవి. సుఖసాగరుని బాబా పిల్లలు, సుఖ ప్రపంచం యొక్క అనుభవీ ఆత్మలు, అధికారి ఆత్మలు కనుక సదా సుఖీగా ఉండండి, శాంతిగా ఉండండి.అర్ధమైందా!

దేశ, విదేశీ స్నేహి పిల్లలు తమ ఇంటికి మరియు బాబా ఇంటికి తమ అధికారం తీసుకునేటందుకు చేరుకున్నారు. అధికారి పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు.


Created by Universal Document Converter

ఎలా అయితే సంతోషంతో వచ్చారో అలాగే సదా సంతోషంగా ఉండే విధి, ఈ రెండు విషయాలను సంకల్పంలో కూడా త్యాగం చేసి, సదాకాలికంగా భాగ్యవంతులుగా అయ్యి వెళ్ళాలి. తీసుకునేటందుకు వచ్చారు కానీ తీసుకోవటంతో పాటు మనస్సుతో ఎగిరేకళలో ఏ బలహీనత విఘ్నరూపంగా అవుతుందో అది వదిలి వెళ్ళాలి. ఇది వదలటమే తీసుకోవటం. మంచిది.

సదా సుఖ ప్రపంచంలో ఉంటూ సర్వ కోరికలను జయించేవారికి, సదా సర్వాత్మల పట్ల శుభభావన, శుభకామన ఉంచుకునే శ్రేష్టాత్మలకు, సదా స్వమానమనే సీట్‌పై స్థితులై ఉండే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## విశాలబుద్ధి ఆత్మల యొక్క గుర్తులు.....30-12-85

దాత మరియు విధాత బాప్‌దాదా తన స్నేహి, సహయోగి మరియు సహజయోగి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు సర్వ స్నేహి, సహయోగి, సహజయోగి పిల్లలతో స్నేహసాగరుడు, సర్వ ఖజనాల విధాత, వరదాత బాబా ఆత్మిక కలయిక జరుపుకునేటందుకు వచ్చారు. ఈ ఆత్మికస్నేహం యొక్క కలయిక అంటే ఆత్మల కలయిక విచిత్ర కలయిక. మొత్తం కల్పంలో ఈవిధమైన ఆత్మిక కలయిక జరుగదు. ఈ సంగమయుగంలోనే ఈ ఆత్మిక కలయిక యొక్క వరదానం లభించింది. ఈ వరదాని సమయంలో వరదాత బాబా ద్వారా వరదాని పిల్లలు ఈ అవినాశి వరదానాన్ని పొందుతున్నారు. బాబాకి కూడా విధాత మరియు వరదాత యొక్క అవినాశి పాత్ర ఈ సమయంలోనే నడుస్తుంది. ఈ సమయంలోనే వరదానాలకు అధికారి ఆత్మలు తమ సదాకాలిక వరదానాలను పొందుతున్నారు. ఈవిధమైన ఆత్మిక కలయికను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు - ఎంత సాధారణ అమాయక ఆత్మలు ఇటువంటి శ్రేష్ఠ ప్రాప్తిని పొందడానికి నిమిత్తం అయ్యారు అని! ఎందుకంటే అందరు రాజ్య విద్య, విజ్ఞాన విద్య, అల్పకాలికి రాజ్యాధికారం, ధర్మనేతల అధికారం ఉన్నవారినే విశేషాత్మలుగా అనుకుంటారు.కానీ బాప్‌దాదా ఏ విశేషత చూస్తున్నారు? అన్నింటికంటే మొదటి విశేషత - స్వయాన్ని మరియు బాబాని తెలుసుకోవటం, ఈ విశేషత బ్రాహ్మణాత్మలైన మీలో తప్ప ఏ పేరున్న ఆత్మలలో లేదు. అందువలనే అమాయకంగా, సాధారణంగా ఉంటూ, వరదాత నుండి వరదానం తీసుకుని జన్మ,జన్మలకు విశేష పూజ్యాత్మలుగా అవుతున్నారు. ఈరోజుల్లో పేరున్న ఆత్మలు కూడా పూజ్యాత్మల ముందు నమస్కారం చేస్తారు. అటువంటి విశేషాత్మలుగా అయ్యారు. ఈవిధమైన ఆత్మిక నషా అనుభవం చేసుకుంటున్నారా? నిరాశావాదులను ఆశావాదులుగా చేయటమే బాబా యొక్క విశేషత. బాప్‌దాదా వతనంలో కూడా పిల్లలను చూసి నవ్వుకుంటున్నారు. ఏ అజ్ఞాని ఆత్మకైనా ఈ సభలో ఉన్నవారందరు విశ్వరాజ్యాధికారులు అని చెప్తే అంగీకరిస్తారా? ఆశ్చర్యపోతారు. కానీ బాబాకి మనస్ఫూర్వక స్నేహి ఆత్మలు, మనస్ఫూర్వక స్నేహ భావన ఉన్న పిల్లలంటేనే ఇష్టం. మనస్ఫూర్వక స్నేహమే శ్రేష్టప్రాప్తి పొందడానికి ఆధారం. మనస్ఫూర్వక స్నేహం దూరంగా ఉన్నవారిని కూడా మధువనం నివాసిగా చేస్తుంది. మనస్ఫూర్వకమైన స్నేహమే మనోభిరాముడైన బాబాకి ఇష్టం. అందువలనే ఎవరు, ఎలా


Created by Universal Document Converter

ఉన్నప్పటికి బాబాకి ఇష్టం, అందువలనే తన వారిగా చేసుకున్నారు. ప్రపంచం వారు ఇప్పుడు ఇంకా బాబా వస్తారు, ఆ సమయంలో ఇలా ఉంటుంది, అలా ఉంటుంది అని ఎదురు చూస్తూనే ఉన్నారు.కానీ మీ అందరి నోటి నుండి, మనస్సు నుండి ఏమి వస్తుంది? పొందాము అనే మాట వస్తుంది. మీరు సంపన్నంగా అయిపోయారు మరియు ప్రపంచంలో తెలివైనవారు ఇప్పటి వరకు పరిశీలనలోనే సమయం సమాప్తి చేసుకుంటున్నారు. అమాయకుడైన బాబా పిల్లలైన మీ అమాయకత్వమే విశేషాత్మగా చేసింది. గ్రహించారు మరియు పొందారు.ఇప్పుడు ఇకముందు ఏమి చేయాలి? సర్వాత్మలపై దయ వస్తుందా? అందరు ఆత్మలే, ఒకే బేహద్ పరివారం. మీ పరివారంలో ఏ ఆత్మ వరదానం నుండి వంచితం కాకూడదు. ఈవిధమైన ఉత్సాహ, ఉల్లాసాలు మనస్సులో ఉంటున్నాయా? లేదా మీ కుటుంబంలోనే బిజీ అయిపోయారా? బేహద్ స్టేజ్‌పై స్థితులై ఉన్నారు, బేహద్ ఆత్మల సేవ యొక్క శ్రేష్ఠ సంకల్పమే సఫలతకు సహజ సాధనం.

ఇప్పుడు సేవ యొక్క గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్నారు కదా! దాని కొరకు విశాలమైన ప్రోగ్రామ్ తయారుచేసారు కదా! ఎంత విశాలమైన ప్రోగ్రామ్ తయారుచేసారో అంత విశాలహృదయం, విశాల ఉత్సాహ,ఉల్లాసాలు మరియు విశాల రూపాన్ని తయారు చేసుకున్నారా? లేదా ఉపన్యాసం యొక్క అవకాశం లభిస్తే చెప్తాము అని ఆలోచిస్తున్నారా? పంచే అవకాశం లభిస్తే పంచుతాము అంటున్నారా దీనిని విశాల తయారీలు అని అంటారా? ఏ బాధ్యత లభిస్తే దానిని పూర్తి చేయడాన్ని విశాల ఉత్సాహం అని అనరు. బాధ్యత నిర్వర్తించటం ఇది ఆజ్ఞాకారి ఆత్మకు గుర్తు కానీ బేహద్ విశాల బుద్ధి, విశాల ఉత్సాహ, ఉల్లాసాలు అని వీటిని అనరు. విశాలతకు గుర్తు ఏమిటంటే - ప్రతి సమయం మీకు లభించిన బాధ్యతలో, సేవలో క్రొత్తదనాన్ని తీసుకురావాలి. భోజనం పెట్టే బాధ్యత అయినా, ఉపన్యాసం చెప్పే బాధ్యత అయినా కానీ ప్రతి సేవలో క్రొత్తతనాన్ని నింపాలి దీనినే విశాలత అని అంటారు. ఒక సంవత్సరం ముందు చేసిన దానిలో ఏదోక ఆత్మీయత కలపాలి. ఈవిధమైన ఉత్సాహ, ఉల్లాసాలు మనస్సులో వస్తున్నాయా? ఎలా జరిగితే అలా జరుగుతుంది అని ఆలోచిస్తున్నారా! ప్రతి సమయం విధి మరియు వృద్ధి మారుతూ ఉంటుంది. సమయం సమీపంగా వస్తుంది కనుక ప్రతి ఆత్మకు బాబా యొక్క మరియు పరివారం యొక్క క్రొత్తతనాన్ని అనుభవం చేయించండి. ఏమి నవీనత తీసుకురావాలి అని మననం చేయండి.ఇప్పుడు విశాల కార్యం చేస్తున్నారు కదా! అందరు చేస్తున్నారా లేక పెద్ద వారే చేస్తున్నారా! అందరి కార్యం కదా? ప్రతి ఒక్కరు నేను నవీనతను తీసుకువచ్చి కార్యాన్ని ముందుకు తీసుకువెళ్ళాలి అని ఆలోచించాలి. కొద్దిమందే నిమిత్తంగా అవుతారు, ఉపన్యాసం కొద్దిమందే చెప్తారు, సభలో అందరు చెప్తారా ఏమిటి! ప్రతి ఒక్కరు ఎవరి బాధ్యతను వారు పంచుకుంటేనే కార్యం సంపన్నం అవుతుంది. కానీ అందరు నిమిత్తంగా అవ్వాలి. ఏ విషయంలో?నలువైపుల ఎక్కడ,ఏ బాధ్యతకు నిమిత్తమైనా ఎక్కడ విశాలకార్యం జరుగుతుందో అక్కడికి దూరంగా ఉన్నా ఆ ప్రోగ్రామ్ జరిగినంత సమయం సదా ప్రతి ఒక్కరి మనస్సులో విశ్వకళ్యాణం యొక్క శ్రేష్ఠ భావన మరియు శ్రేష్ఠ కామన తప్పకుండా ఉండాలి. ఎలా అయితే ఈరోజుల్లో వి.ఐ.పిలు స్వయంగా రాలేకపోతే శుభకామనలు పంపిస్తున్నారు కదా! మీరు వారి కంటే తక్కువా ఏమిటి! మీ విశేషాత్మలందరి శుభభావన, శుభకామన ఆ కార్యాన్ని తప్పకుండా సఫలం చేస్తుంది. ఈ విశేషమైన రోజు విశేషమైన కంకణం కట్టుకోవాలి - ఏ హద్దు విషయాలలో సంకల్పశక్తిని, సమయాన్ని, వ్యర్థంగా పోగొట్టుకోకుండా, ప్రతి సంకల్పంతో,

Created by Universal Document Converter

ప్రతి సమయం విశాల సేవకు నిమిత్తంగా అయ్యి మనసాశక్తితో సహయోగి అవ్వాలి. ఆబూలో కాన్ఫ్రెన్స్ జరుగుతుంది మేము ఫలానా దేశంలో ఉన్నాము అని అనుకోకూడదు. మీరందరు విశాలకార్యంలో సమయోగులు. వాతావరణాన్ని, వాయుమండలాన్ని తయారుచేయండి. విజ్ఞాన శక్తి ద్వారా ఒక దేశంనుండి దూర దేశం వరకు రాకెట్‌ని పంపించగలిగినప్పుడు మీరు శాంతిశక్తితో మీ శుభభావన, కళ్యాణ భావన ద్వారా ఆబూలో జరిగే ప్రోగ్రామ్‌కి మనస్సు ద్వారా సహయోగి అవ్వలేరా? కొంతమంది సాకారంలో మాట ద్వారా, కర్మ ద్వారా నిమిత్తంగా అవుతారు, కొంతమంది మనస్సు ద్వారా సేవకు నిమిత్తంగా అవుతారు. కానీ ఎన్ని రోజులు ప్రోగ్రామ్ జరుగుతుందో, 5 రోజులు జరుగుతున్నా, 6 రోజులు జరుగుతున్నా అంత సమయం ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ సేవా కంకణం కట్టుకోవాలి -నేను నిమిత్తంగా అయ్యి సఫలతను తీసుకురావాలి అని. ప్రతి ఒక్కరు స్వయం బాధ్యతగా భావించండి. ఉపన్యాసానికి అవకాశం లభించడమే బాధ్యత అని అనుకోకండి. లేదా విశేషమైన బాధ్యత లభిస్తేనే బాధ్యత అని అనుకోకండి. దీనిని బాధ్యత అని అనరు. ఎక్కడ ఉంటున్నా, ఏ బాధ్యత లభించినా దూరంగా కూర్చునే బాధ్యత అయినా, వేదికపైకి వచ్చే బాధ్యత అయినా నేను సహయోగిగా అవ్వాలి అని అనుకోండి. దీనినే మొత్తం విశ్వంలో ఆత్మీయత యొక్క అలను వ్యాపింపచేయటం అని అంటారు. సంతోసం యొక్క, ఉత్సాహ, ఉల్లాసాల యొక్క అల వ్యాపింపచేయాలి, ఇలా సహయోగి అయ్యారా? ఈ కాన్ఫ్రెన్స్‌లో నవీనత చూపిస్తారు కదా? గోల్డెన్‌జూబ్లీలో గోల్డెన్ ప్రపంచం రానున్నది అనే సంతోషం యొక్క అల వ్యాపింపచేయండి.భయభీత ఆత్మలలో, నిరాశా ఆత్మలలో శ్రేష్ట భవిష్యత్తు యొక్క ఆశను కలిగించండి. భయభీత ఆత్మలలో సంతోషం యొక్క అల ఉత్పన్నం అవ్వాలి. ఇదే గోల్డెన్‌జూబ్లీలో విశేషమైన సేవ. ఈ లక్ష్యం పెట్టుకోండి. స్వయం కూడా ప్రతి కార్యంలో మలుచుకునే సత్యమైన బంగారంగా అయ్యి గోల్డెన్ జూబ్లీ జరుపుకోవాలి. అర్ధమైందా! ఇప్పటి వరకు ఏదైతే చేయలేదో అది చేసి చూపించాలి. ఒకరు అనేకాత్మలకు నిమిత్తం అవ్వాలి అటువంటి ఆత్మలకు నిమిత్తం అవ్వాలి. ఆలోచిస్తూనే ఉంటారు, చేస్తాము, చేస్తాము అంటూ సమయం గడిపేస్తారు. అంతిమంలో అందరు వస్తారు సంఖ్య అయితే పెరుగుతుంది కానీ విశాల ప్రోగ్రామ్ ఎందుకు పెడతారంటే ఒకరు అనేకాత్మలకు నిమిత్తమయ్యే ఆత్మలు రావాలి. నలువైపుల సేవ జరుగుతుందికదా!మీ,మీ స్థానాలలో కూడా అటువంటి ఆత్మల కార్యం చేస్తున్నారు కదా! అందువలన ఇప్పటి నుండిగోల్డెన్ జూబ్లీలో స్వయం యొక్క సేవ మరియు స్వయంతో పాటు ఇతరాత్మల సేవ యొక్క అల వ్యాపింపచేయండి. ఏమి చేయాలో అర్ధమైందా?

ప్రేమతో శ్రమించండి. స్నేహమనేది ఎలాంటిది అంటే కాదు అనేవారు కూడా అవును అని అంటారు. సమయం లేనప్పటికి సమయాన్ని తీస్తారు. ఇదే ఆత్మిక స్నేహం. భూమిని తయారుచేయండి, ఈ భూమియే ఇంత అని ఆలోచించకండి. ఈ ప్రజలే అంత అని అనకండి. మీరు ఎలా ఉండేవారు? మారిపోయారు కదా! శుభభావనకు సదా శ్రేష్టఫలం లభిస్తుంది. మంచిది.

మీ ఇంటికి వచ్చారు బాబాకి కూడా సంతోషంగా ఉంది. కానీ సమయం హద్దుగా ఉంది కదా! ఎంతమంది సంఖ్యయో అంత పంచాలి కదా! వస్తువులే 4 ఉండి తీసుకునేవారు 5గురు ఉంటే ఏమి చేస్తారు? ఆ విధితోనే చేస్తారు కదా! బాప్‌దాదా కూడా విధి ప్రకారమే నడవాల్సి ఉంటుంది. ఇంతమంది ఎందుకు వచ్చారు అని బాప్‌దాదా అనరు.భలే వచ్చారు, స్వాగతం కానీ


Created by Universal Document Converter

సమయానుసారం విధి తయారుచేయాల్సి వస్తుంది. అవ్యక్త వతనంలో సమయం యొక్క లెక్క ఉండదు.

మహారాష్ట్ర వారు కూడా అద్భుతం చేసి చూపిస్తారు. ఏదోక మహాన్ ఆత్మను నిమిత్తంగా చేసి చూపించాలి అప్పుడే మహారాష్ట్ర అని అంటారు.ఢిల్లీ వారు కూడా నిమిత్తంగానే అయ్యారు. ఇప్పుడు కాన్ఫ్రెన్స్‌లు చాలా చేసాము అని అనుకోకండి. ఎంత వరకు అయ్యింది అనికాదు, ప్రతి సంవత్సరం ఇంకా ముందుకి వెళ్ళాలి.ఇప్పుడు అనేకాత్మలను నిమిత్తంగా చేయాలి. ఢిల్లీ వారు కూడా విశేషంగా నిమిత్తం అవ్వాలి.రాజస్థాన్ వారు ఏం చేస్తారు? రాజస్థాన్ వారు ప్రతి కార్యంలో నెంబర్‌వన్ అవ్వాలి. ఎందుకంటే రాజస్థాన్ లో నెంబర్‌వన్ ముఖ్యకేంద్రం ఉంది. సంఖ్యలో మరియు లక్షణాలలో రెండింటిలో నెంబర్‌వన్ అవ్వాలి. డబుల్ విదేశీయులు కూడా నవీనత చూపిస్తారు కదా! ప్రతి దేశంలో ఈ శుభవార్త వ్యాపింపచేస్తే అందరు మీకు మనస్సుతో ఆశీర్వాదాలు ఇస్తారు. ప్రజలు చాలా భయంతో ఉన్నారు కదా! అటువంటి ఆత్మలకు ఆత్మిక సంతోషం యొక్క అల వ్యాపింపచేయండి. అల్పకాలిక సంతోషం కాదు. ఆత్మిక సంతోషం యొక్క అల వ్యాపింపచేయాలి.వీరు ఫరిస్తా అయ్యి శుభసందేశం ఇవ్వడానికి నిమిత్తమైన ఆత్మలు అని వారు అనుకోవాలి. అర్ధమైందా! ఇప్పుడు ఏ జోన్ వారు నవీనత చేసి చూపిస్తారో చూస్తాను. సంఖ్యను తీసుకువస్తారా, లేక లక్షణాలు కలిగినవారిని తీసుకువస్తారా! అని.తర్వాత బాప్‌దాదా ఫలితం వినిపిస్తారు.నవీనత కూడా తీసుకురావాలి,నవీనతకు కూడా నెంబర్ లభిస్తుంది. మంచిది.

సర్వ స్వరాజ్యాధికారి, విశ్వరాజ్యాధికారి ఆత్మలకు,సదా బేహద్ సేవలో, బేహద్ వృత్తిలో ఉండే శ్రేష్టాత్మలకు,విశాల హృదయంతో, విశాల బుద్ధితో,విశాల ఉత్సాహ, ఉల్లాసాలతో ఉండే విశేషాత్మలకు, సదా స్వయం ప్రతి సేవకు నిమిత్తంగా భావించి నిర్మాణం చేసేవారికి, సదా శ్రేష్ట మరియు బాబా సమానంగా సేవలో సఫలత పొందేవారికి, ఈవిధమైన ఆత్మిక ఆత్మలకు ఆత్మిక తండ్రి యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పండుగరోజున అవ్యక్త బాప్‌దాదా యొక్కమహావాక్యాలు....25-12-85

సదా జ్ఞానరత్నాలతో బుద్ధి రూపి జోలెను నింపే రత్నాగరుడైన శివబాబా మాట్లాడుతున్నారు–

ఈరోజు ఉన్నతోన్నతమైన తండ్రి, గ్రాండ్ ఫాదర్ తన ఉన్నతమైన, ప్రియమైన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. గ్రేట్, గ్రేట్ గ్రాండ్‌ఫాదర్ అని బ్రహ్మకే మహిమ ఉంది. నిరాకార బాబా సాకార సృష్టి యొక్క రచనకు బ్రహ్మను నిమిత్తంగా చేసారు. మనుష్య సృష్టికి రచయిత అయిన కారణంగా, మనుష్య సృష్టిని వృక్ష రూపంలో స్మృతిచిహ్నంగా చూపించారు. బీజం గుప్తంగా ఉంటుంది, మొదటి రెండు ఆకుల ద్వారానే కాండం వస్తుంది. వారే వృక్షం యొక్క ఆదిదేవ్ మరియు ఆదిదేవి తల్లి,తండ్రి రూపంలో వృక్షం యొక్క పునాదికి నిమిత్తంగా అవుతారు. వారి ద్వారా వృక్షం యొక్క కాండం వస్తుంది మరియు బ్రాహ్మణాత్మలైన మీ కాండం నుండి అనేక శాఖలు వస్తాయి. అందువలనే బ్రహ్మని గ్రేట్,గ్రేట్ గ్రాండ్‌ఫాదర్ అని అంటారు. బ్రహ్మ యొక్క అవతరణ అంటే చెడు రోజులు సమాప్తి అయ్యి మంచి రోజులు ప్రారంభం అవ్వటం. రాత్రి


Created by Universal Document Converter

సమాప్తి అయ్యి బ్రహ్మముహూర్తం ప్రారంభం అవుతుంది. వాస్తవానికి బ్రహ్మముహూర్తం కానీ బ్రహ్మముహూర్తం అని అంటారు. అందువలనే బ్రహ్మని ముసలివానిగా చూపించారు. గ్రాండ్‌ఫాదర్ నిరాకార తండ్రి, తన గ్రాండ్ పిల్లలకు ఎన్ని బహుమతులు ఇస్తున్నారంటే 21 జన్మలు తింటూ ఉంటారు. దాత కూడా, విధాత కూడా! జ్ఞానరత్నాల సంచెలను నింపి ఇస్తున్నారు. శక్తుల స్వర్ణిమ బహుమతిని లెక్కలేనంతగా ఇస్తున్నారు.గుణాల నగలు అనే పెట్టెను నింపి ఇస్తున్నారు. మీ దగ్గర ఎన్ని రకాలైన శృంగారాల పెట్టెలు ఉన్నాయి!రోజూ క్రొత్తగా శృంగారించుకున్నా ఇంకా లెక్కలేనన్ని ఉంటాయి. ఈ బహుమతి సదా వెంట తీసుకువెళ్ళచ్చు.స్థూల బహుమతి అయితే ఇక్కడే ఉండి పోతుంది. కానీ ఇది వెంటే ఉంటుంది. ఈ భగవంతుని బహుమతితో ఎంత సంపన్నంగా అవుతున్నారంటే సంపాదించుకోవాల్సిన అవసరమే ఉండదు. బహుమతితోనే తింటూ ఉంటారు. శ్రమ నుండి విడిపించబడతారు.

అందరు విశేషంగా క్రిస్‌మస్ రోజు జరుపుకునేటందుకు వచ్చారు కదా!బాప్‌దాదా కిస్‌మిస్ రోజు అని అంటున్నారు. కిస్‌మస్ రోజు అంటే మధురత యొక్క రోజు.సదా మధురంగా అయ్యే రోజు. మదురంగా ఉండేవే సదా తింటూ, అందరికి తినిపిస్తారు కదా! నోరు అయితే కొద్ది సమయమే మధురంగా ఉంటుంది కానీ స్వయమే మధురంగా అయిపోతే సదా నోటి ద్వారా మధుర మాటలే వస్తాయి. ఎలా అయితే స్వీట్ తినటం వలన మరియు తినిపించటం వలన సంతోషం అయిపోతారు కదా అలాగే మధురమైన మాట స్వయాన్ని కూడా సంతోషం చేస్తుంది మరియు ఇతరులను కూడా సంతోషం చేస్తుంది. కనుక దీని ద్వారా సదా సర్వుల నోటిని మధురంగా చేస్తూ ఉండండి. సదా మధుర దృష్టి, మధుర మాట, మధుర కర్మ ఉండాలి. ఇదే కిస్‌మిస్ రోజు జరుపుకోవటం.జరుపుకోవటం అంటే తయారవ్వటం. ఎవరికైనా రెండు ఘడియలు మధురదృష్టి ఇవ్వండి, మధుర మాట మాట్లాడండి, వాటి ద్వారా ఆ ఆత్మను సదాకాలికంగా నిండుగా చేయాలి. ఆ రెండు ఘడియల మధురదృష్టి, మాట ఆ ఆత్మ యొక్క సృష్టిని మార్చేస్తుంది. రెండు మధుర మాటలు సదాకాలిక పరివర్తనకు నిమిత్తం అవుతాయి. మధురత అనేది ఎంత విశేష ధారణ అంటే కఠినమైన భూమిని కూడా మధురంగా చేస్తుంది. మీరందరు పరివర్తన అవ్వడానికి ఆధారం - బాబా యొక్క రెండు మధుర మాటలే కదా! మదురమైన పిల్లలూ! మీరు మధురమైన శుద్ధ ఆత్మ! ఈ రెండు మధుర మాటలే మార్చేసాయి కదా! మధుర దృష్టి మార్చేసింది కదా! అలాగే మధురత ద్వారా ఇతరులను కూడా మధురంగా చేయండి. ఇలా నోటిని మధురంగా చేసుకోండి. క్రిస్‌మస్ జరుపుకున్నారు కదా? బహుమతులతో మీ జోలెను నింపుకున్నారా? సదా మధురత యొక్క బహుమతిని వెంట ఉంచుకోండి. దీని ద్వారా సదా మధురంగా ఉండాలి మరియు మధురంగా చేయాలి. మంచిది.

సదా జ్ఞానరత్నాలతో బుద్ధి రూపి జోలెను నింపుకునేవారికి, సదా సర్వశక్తులతో శక్తిశాలి ఆత్మగా అయ్యిశక్తులతో సదా సంపన్నంగా అయ్యేవారికి, సర్వగుణాల నగలతో సదా శృంగారించ బడేవారికి, శ్రేష్ఠాత్మలకు, సదా మధురత ద్వారా నోటిని మధురంగా చేసుకునే మధురమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter